
ఆదివారం 27-11-2022

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14+6+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00
సంపుటి: 15
సంచిక: 246


'పారదర్శకతతో పథకాలు అమలు చేస్తే చిట్టచివరి వ్యక్తికి కూడా సంక్షేమం అందుతుంది'


అమెరికాలో ఎవియన్ ఫ్లూ... 5 కోట్ల కోళ్లు బలి... -6లో


కోవిడ్ వ్యాక్సిన్ ఇచ్చాక... గొంతు క్యాన్సర్ చికిత్స మరింత ప్రభావవంతంగా! -7లో

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL




పోకెట్‌లో
పక్కా పడుతుంది


ఇల్లు
మెరిసిపోతుంది


ACE
SHYNE
asianpaints
ACE
SHYNE
EXTERIOR EMULSION
ఎంతో షైన్!
TRACTOR
SHYNE
asianpaints
TRACTOR
EMULSION
SHYNE


A quality product from
PAN BAHAR
చెక్కు చెదరని మనోబలం
ఆలోచనల్లో ఉన్నతం
ప్రతి హృదయంలో మా
బాహుబలి స్థానం
పదిలం
Bahubali
PAN MASALA
NO TOBACCO NICOTINE
CHEWING OF PAN MASALA IS INJURIOUS TO HEALTH. NOT FOR MINORS


'సంపద అట్టడుగు వర్గాలకు చేరితే వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+6+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 15 సంచిక: 246

SUNDAY Special | ఆదివారం 27-11-2022

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | DELHI | BANGALORE | CHENNAI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



అరేబియా ఆటకట్టు

ఆసియా జట్టు సౌదీ అరేబియాపై 2-0 గోల్స్ తేడాతో గెలిచిన పోలాండ్.. ఫుట్‌బాల్ ప్రపంచ కప్‌లో లెవన్ డౌస్కీ తొలి గోల్. కీపర్ జెక్‌జెస్నీ అద్భుత ప్రదర్శన.

- వివరాలు 8లో



పసిడి పంచ్

స్పెయిన్‌లో జరుగుతున్న ప్రపంచ యూత్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు మూడు స్వర్ణ పతకాలు.. సత్తా చాటిన వన్షజ్, దేవిక, రవీనా.. రజతంతో సరిపెట్టుకున్న ఆశిష్

- వివరాలు 8లో



'మద్యం కేసు'లో తొలి చార్జ్‌షీటు

ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఇండోస్పిరిట్ ప్రమోటర్ సమీర్ మహేంద్రుతోపాటు మరో ఇద్దరిని ఈడీ నిందితులుగా పేర్కొంది.

వివరాలు 6లో



జైలులో సత్యేంద్ర జైన్ దిలాసా

ఢిల్లీ రాష్ట్ర మంత్రి సత్యేంద్ర జైన్ జైలులోనూ స్వేచ్ఛా జీవితం అనుభవిస్తున్నారని నిర్ధారించే మరో వీడియో బహిర్గతమైంది.

వివరాలు 6లో



20 లక్షల ఉద్యోగాలిస్తాం

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను బీజేపీ విడుదల చేసింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది.

వివరాలు 6లో




విదేశీ విద్యార్థుల కట్టడికి స్కెచ్!

విదేశీ విద్యార్థుల వలసల కట్టడి కోసం.. నిబంధనలు కఠినతరం చేయాలని బ్రిటన్ ప్రధాని రిషి భావిస్తున్నట్లు సమాచారం.

వివరాలు 6లో

విజయవాడలో జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సీఎం జగన్. చిత్రంలో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ తదితరులు



ప్రజాయుధం రాజ్యాంగం

దేశంలో విభిన్న వర్గాల ప్రజలను ఒక్కటి చేసిన రూల్ బుక్.. రాజ్యాంగ దినోత్సవంలో సీఎం జగన్

ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలో గొప్ప చారిత్రక గ్రంథం

- రాజ్యాంగాన్ని నూరు శాతం అమలు చేస్తున్నది మన రాష్ట్రంలోనే..
- పదవులు, పనుల్లోనూ 50 శాతానికి పైగా రిజర్వేషన్లు
- బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల వారు మంత్రిమండలిలో 70%
- ఐదుగురు డిప్యూటీ సీఎంలలో నలుగురు ఆ వర్గాల వారే
- స్పీకర్ పదవి కూడా బీసీ వర్గానికే..
- మహిళా సాధికారతకు అర్థం చెబుతూ ఎన్నో సంక్షేమ పథకాలు
- 35 నెలల పాలనలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా రూ.3,18,037 కోట్ల పంపిణీ
- వేదకాలం నుంచీ మనది ప్రజాస్వామ్య దేశం: గవర్నర్ విశ్వభూషణ్

2లో

"అధికార దుర్వినియోగం జరిగినప్పుడు, ప్రభుత్వాల ఇనుప పాదాల కింద నలిగిపోయే వారి రక్షణకు ధైవమిచ్చిన ప్రజా ఆయుధం మన రాజ్యాంగమే. నిరుపేదలు, అణగారిన వర్గాలు, నిస్సహాయులకు ఇది రక్షణగా ఉంది. రాజ్యాంగంలోని మహోన్నత ఆశయాలకు ప్రతిరూపమైన, ఆకాశమంతటి మహా మనిషి బాబాసాహెబ్ అంబేద్కర్‌కు అంజలి ఘటిస్తూ 2023 ఏప్రిల్‌లో విజయవాడలో మహా విగ్రహాన్ని ఆవిష్కరించనున్నాం. అంబేద్కర్ భావజాలాన్ని, మన రాజ్యాంగ స్ఫూర్తిని మనసా, వాచా, కర్మణా గౌరవించే ప్రభుత్వంగా ఈ మూడున్నరేళ్ల పాలనలో ముందడుగు వేశాం.

– ముఖ్యమంత్రి వైఎస్ జగన్

జయహో.. ఇస్రో

పీఎస్ఎల్వీ ప్రయోగం సక్సెస్.. కక్ష్యలోకి 9 ఉపగ్రహాలు

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ విజయవిహారం కొనసాగుతోంది. తిరుపతి జిల్లా సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి శనివారం ఉదయం 11.56 గంటలకు ప్రయోగించిన 44 మీటర్ల ఎత్తయిన పీఎస్ఎల్వీ సీ54 రాకెట్ విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ద్వారా ఓషన్‌శాట్–03 సహా 9 ఉపగ్రహాలను ఇస్రో నిర్దిష్ట కక్ష్యల్లో ప్రవేశపెట్టింది. భిన్న బరువుల ఉపగ్రహాలను వేర్వేరు కక్ష్యల్లోకి చేర్చేందుకు శాస్త్రవేత్తలు రాకెట్‌లో రెండు ఆర్బిట్ చేంజ్ థ్రస్టర్లను వాడటం ఇదే తొలిసారి.

- వివరాలు 6లో



నింగిలోకి దూసుకెళ్తున్న పీఎస్ఎల్వీ సీ54 రాకెట్

8న బీసీల ఆత్మీయ సమ్మేళనం

- కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌నూ ఆహ్వానిస్తాం
- మూడున్నరేళ్ల పాలనలో బీసీ వర్గాలకు జరిగిన మేలును గుర్తు చేసుకుంటాం
- పండుగలా సమావేశం నిర్వహిస్తాం
- బీసీ డిక్లరేషన్‌లో చెప్పిన ప్రతి మాటను సీఎం నెరవేరుస్తున్నారు
- చెప్పనివి కూడా అమలు చేస్తున్న ఘనత ఆయనదే.. బీసీలంతా 'క్విట్ బాబూ' అంటున్నారు
- బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు

3లో

న్యూస్‌రీల్

ప్రాథమిక విధులే ప్రాథమ్యం



ప్రాథమిక విధుల నిర్వహణే పౌరుల ప్రథమ ప్రాథమ్యంగా ఉండాలని.. వాటిని అంకిత భావంతో పాటించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. అప్పుడే మన దేశం ఉన్నత శిఖరాలకు చేరుతుందన్నారు.

వివరాలు 6లో ▸

క్షణికావేశంలో కన్న బిడ్డనే కడతేర్చాడు



ఓ తండ్రి క్షణికావేశం 3 నెలల చిన్నారి ప్రాణాలను బలి తీసుకొంది. భార్యతో గొడవ పడి సహనం కోల్పోయిన ఆ తండ్రి.. ఏడుస్తున్న బిడ్డను గోడకేసి కొట్టడంతో పసిప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఈ ఘటన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో జరిగింది.

వివరాలు 10లో ▸

నేడు, రేపు తేలికపాటి వానలు



రాష్ట్రంలో వీస్తున్న తూర్పు, ఈశాన్య గాలుల ఫలితంగా రెండు రోజుల పాటు కోస్తాంధ్ర, రాయలసీమల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం వెల్లడించింది.

వివరాలు 2లో ▸

రామలు రాలేదేంటో!



గోదావరి జిల్లాల్లో మాత్రమే లభించే అరుదైన చేప జాతుల్లో ఒకటైన 'రామలు' జాడ ఈ ఏడాది ఎక్కడా కనిపించలేదు. సముద్ర తీరాన గోదావరి పరీవాహక ప్రాంతంలోని మడ అడవులు, ఉప్పునీటి ఏరుల్లో మాత్రమే ఇవి అరుదుగా లభిస్తాయి.

వివరాలు 5లో ▸

NECC | Venkob Chicken
సూచించిన నేటి గుడ్డు & చికెన్ విజయవాడ జోన్ ధరలు

గుడ్డు రిటైల్ ధర ₹ 78 డజన్	ఫారం దగ్గర లైవ్ బర్డ్	109	డ్రెస్డ్ స్కిన్‌తో	190
	రిటైల్ లైవ్ బర్డ్	131	స్కిన్‌లెస్	216

వివేకాను హత్య చేయించింది అల్లుడు, పెద్ద బావమరిదే

ఈ కేసులో అరెస్టయిన శివశంకర్‌రెడ్డి భార్య కీలక వాంగ్మూలం

వివేకా రెండో వివాహం చేసుకోవడంతో ఆ కుటుంబంలో తీవ్ర విభేదాలు

- రాజకీయ వారసత్వం కోసం హత్యకు కుట్రపన్నిన అల్లుడు, పెద్ద బావమరిది
- పులివెందులలో ఆధిపత్యం కోసం కుట్రలో భాగస్వామి అయిన బీటెక్ రవి
- భూ వివాదాలు, రాజకీయ కారణాలతో సహకరించిన మరో ముగ్గురు
- ఉద్దేశ పూర్వకంగా కేసును తప్పుదారి పట్టిస్తున్న సీబీఐ
- వివేకా రాసినట్లు చెబుతున్న లేఖ, సెల్‌ఫోన్‌ను ఎందుకు వెంటనే పోలీసులకు అప్పగించలేదు?
- ఆ లేఖను వెంటనే పోలీసులకు ఇచ్చి ఉంటే అది హత్యేనని అప్పుడే తెలిసుండేది కదా?
- తులసమ్మ వాంగ్మూలాన్ని నమోదు చేసిన పులివెందుల న్యాయస్థానం

సాక్షి, అమరావతి/కడప అర్బన్: మాజీ ఎంపీ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తులో సీబీఐ ఉద్దేశ పూర్వకంగా విస్మరిస్తున్న కోణాలు తొలిసారిగా న్యాయస్థానం దృష్టికి వచ్చాయి. షమీమ్ అనే మహిళను వైఎస్ వివేకానందరెడ్డి రెండో వివాహం చేసుకోవడంతో ఆయన కుమార్తె, అల్లుడు, పెద్దబావమరిదితో తలెత్తిన ఆస్తి, రాజకీయ వారసత్వ విభేదాలే ఈ హత్యకు కారణమని ఈ కేసులో అరెస్టయిన దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి భార్య తులసమ్మ పులివెందుల మెజిస్ట్రేట్ కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. వైఎస్ వివేకానందరెడ్డి అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, పెద్ద బావమరిది నర్రెడ్డి శివ ప్రకాశ్‌రెడ్డే హత్యకు కుట్ర పన్నారని చెప్పారు.



కడపలో శనివారం తులసమ్మ వాంగ్మూలంలోని వివరాలు వెల్లడిస్తున్న న్యాయవాదులు

పులివెందులలో రాజకీయ ఆధిపత్యం కోసం టీడీపీ నేత బీటెక్ రవి, ఆర్థిక, రాజకీయ విభేదాలతో కొమ్మారెడ్డి పరమేశ్వరరెడ్డి, వైజీ రాజేశ్వరరెడ్డి, నీరుగట్టు ప్రసాద్‌లు ఈ హత్య కుట్రలో

మిగతా 2వ పేజీలో ▶

ఇదండీ జగత్



నిజమే... ఓడించమని ముందే చెప్పారు!!

రైతులే.. డ్రోన్ పైలట్లు



రైతు భరోసా కేంద్రాల్లో కిసాన్ డ్రోన్ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఈ డ్రోన్లను రైతులే నడిపేలా ఈ నెల 28 నుంచి శిక్షణ కూడా ఇవ్వబోతోంది. రైతు గ్రూపుల్లో డ్రోన్ పైలట్‌గా ఎంపికైన వారికి బ్యాచ్‌ల వారీగా శిక్షణ ఇవ్వనుంది. తొలి దశలో 2 వేల ఆర్బీకేల్లో కిసాన్ డ్రోన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది.

- వివరాలు 9లో ▸

ఏపీలో వైద్య విప్లవం



- ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆలోచనలు దేశానికే దిక్సూచి
- డా.వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం
- గ్రామీణ ప్రాంత ప్రజలకు చేరువగా వైద్య సేవలు
- రాష్ట్రంలో 3.5 కోట్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు
- ఇప్పటికే 1.5 కోట్ల మంది ఆరోగ్య వివరాల డిజిటలైజేషన్
- టైమ్స్ ఆఫ్ ఇండియా సమ్మిట్‌లో మంత్రి విడదల రజిని

- వివరాలు 3లో ▸

"ఈ పాలసీలో, పెట్టుబడి పోర్టుఫోలియోలో పెట్టుబడి రిస్కును పాలసీదారు భరించాలి"

అన్నింటి కన్నా ముందు లైఫ్ ఇన్సూరెన్స్

రేపటి సురక్షితమైన భవిష్యత్తుకు, నేటి తెలివైన పెట్టుబడి.

ఎల్ఐసి వారి న్యూ పెన్షన్ ప్లస్

Plan No.: 867 UIN: 512L347V01

(యూనిట్ లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్ పెన్షన్ ప్లాన్)



ఎల్ఐసి వారి న్యూ పెన్షన్ ప్లస్‌తో మీ సొంత పెన్షన్‌ని ప్రణాళిక చేసుకోండి

- వయో పరిమితి: 25-75 సంవత్సరాలు
- ఫ్లెక్సిబుల్ ప్రీమియం చెల్లింపు
- గ్యారంటీడ్ అడిషన్‌లు
- డిఫర్డ్ యాన్యుటీ
- మార్కెట్ లింక్డ్ పేఅవుట్
- పాక్షిక విత్‌డ్రాయల్స్

LIC | లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా | LIFE INSURANCE CORPORATION OF INDIA

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ 'LIC Customer' | సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827

మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512

ప్రతి క్షణం మీకు తోడుగా

LIC / P1 / 2022 - 23 / 13 / Tel

క్లుప్తంగా

సీఎం జగన్‌ను కలిసిన కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్

- ఏపీలో రక్షణ శాఖకు చెందిన ప్రాజెక్టులపై చర్చ
- రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపిన సీఎం



సాక్షి, అమరావతి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని శనివారం తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్ అరమణె (ఆంధ్రప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి) కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లో రక్షణ శాఖకు సంబంధించిన ప్రాజెక్టులపై చర్చించారు. ఏపీలో రక్షణ శాఖ ప్రాజెక్టులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని సీఎం జగన్ తెలిపారు. ఈ సందర్భంగా గిరిధర్‌ను సీఎం జగన్ సన్మానించి శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేశారు. ముఖ్యమంత్రితో సమావేశం అనంతరం గిరిధర్ మచిలీపట్నంలోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ యూనిట్ పరిశీలనకు వెళ్లారు. అక్కడ జరిగిన ఎన్‌సీసీ పునీత్ సాగర్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగం మనది

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

సాక్షి, అమరావతి : దేశాన్ని ఒకే తాటిపై నడిపించే రాజ్యాంగం ఆవిర్భవించిన రోజు నవంబర్ 26 అని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను స్మరించుకుంటూ రాష్ట్ర ప్రజలందరికీ రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.. అంటూ శనివారం ట్వీట్ చేశారు.

ఇస్రో శాస్త్రవేత్తలకు సీఎం జగన్ అభినందనలు

సాక్షి, అమరావతి: పీఎస్ఎల్వీ సీ–54ను విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తల బృందాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ శనివారం అభినందించారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

పలువురు ఐఏఎస్‌ల బదిలీ

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్‌శర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీరాజ్ శాఖ అదనపు కమిషనర్‌గా మహేశ్ కుమార్, సీసీఎల్ఏలో విజిలెన్స్ సంయుక్త కార్యదర్శిగా చామకూరి శ్రీధర్, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఎన్.తేజ్ భరత్, కృష్ణా జిల్లా జేసీగా అపరాజిత సింగ్, నంద్యాల జిల్లా జేసీగా టి.నిశాంతిని నియమిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. సెలవుల తర్వాత తిరిగి విధులకు హాజరవుతున్న నారపురెడ్డి మౌర్యను సాధారణ పరిపాలనశాఖకు రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో ఆదేశించారు.

కేంద్ర సర్వీసులకు ముగ్గురు ఏపీ క్యాడర్ ఐఏఎస్‌లు

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర ఆర్థిక వ్యవహారాల సంయుక్త కార్యదర్శిగా ఏపీ కేడర్‌కు చెందిన 2000 సంవత్సరం బ్యాచ్ ఐఏఎస్ అధికారి సాల్మన్ ఆరోఖ్యరాజ్‌ను కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఐదేళ్లపాటు సాల్మన్ ఈ పదవిలో కొనసాగుతారు. ఈ మేరకు కేబినెట్ అపాయింట్మెంట్స్ కమిటీ సెక్రటేరియట్ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. అంతేగాక డీవోపీటీలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ అడిషనల్ సెక్రటరీగా ఏపీ కేడర్‌కు చెందిన 2005 బ్యాచ్ ఐఏఎస్ అధికారి ఎస్.జానకి, పెట్రోలియం–సహజవాయు మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శిగా ఏపీ కేడర్‌కు చెందిన 2006 బ్యాచ్ ఐఏఎస్ అధికారి సుజాత శర్మను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

కొనసాగుతున్న తూర్పు, ఈశాన్య గాలులు

నేడు, రేపు తేలికపాటి వానలు



సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో దిగువస్థాయి నుంచి తూర్పు, ఈశాన్య గాలులు వీస్తున్నాయి. ఇవి మరికొద్ది రోజులు కొనసాగనున్నాయి. వీటి ఫలితంగా రానున్న రెండు రోజులు కోస్తాంధ్ర, రాయలసీమల్లో ఒకటి, రెండు చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) శనివారం రాత్రి నివేదికలో తెలిపింది. అనంతరం పొడి వాతావరణం మొదలయ్యాక రాష్ట్రంలో చలి ప్రభావం అధికమవుతుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. కాగా శనివారం తిరుపతి జిల్లా ఇనుగుంటలో 7.6 సెం.మీల భారీ వర్షం కురిసింది.



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న సీఎం వైఎస్ జగన్



రాజ్యాంగ పీఠికను పఠిస్తున్న హైకోర్టు న్యాయమూర్తులు తదితరులు



గవర్నర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న సీఎం జగన్

ప్రజాయుధం రాజ్యాంగం

దేశంలో విభిన్న వర్గాల ప్రజలను ఒక్కటి చేసిన రూల్ బుక్ / రాజ్యాంగ దినోత్సవంలో సీఎం వైఎస్ జగన్

సాక్షి, అమరావతి: విభిన్న వర్గాలకు చెందిన భారతీయులను ఒక్కటిగా ఉంచే గొప్ప గ్రంథం భారత రాజ్యాంగమని, నిస్సహాయులకు దైవమిచ్చిన ప్రజాయుధం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని నూరు శాతం పాటించి అమలు చేస్తున్నది మన ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌తో కలిసి పాల్గొన్న సీఎం జగన్.. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులు అర్పించి, రాజ్యాంగ పీఠికను చదివి వినిపించారు. అనంతరం మాట్లాడుతూ.. మన రాజ్యాంగం ఎంతో గొప్పదన్నారు. 28 రాష్ట్రాలు 8 కేంద్ర పాలిత ప్రాంతాలు, 3 వేల కులాలు, ఉప కులాలతో కలిపి 25 వేల కులాలు, ఏడు ప్రధాన మతాలు, 121 భాషలు, యాసలతో కలిపి 19,500 భాషలు మాట్లాడే మన దేశానికి వేర్వేరు చరిత్రలు, భిన్న భౌగోళిక స్వభావాలున్నాయని చెప్పారు. మన రాజ్యాంగం.. ప్రభుత్వాలకు, దేశంలోని 140 కోట్లకు పైగా ఉన్న ప్రజలకు క్రమశిక్షణ నేర్పే రూల్‌బుక్‌గా కొనసాగుతోందన్నారు. మనకు దిశానిర్దేశం చేసే గైడ్, ఫిలాసఫర్, టీచర్‌గా దారి చూపుతోందని వివరించారు. దాదాపు 80 దేశాల రాజ్యాంగాల అధ్యయనం తర్వాత తయారైన ప్రజల స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వాల మాగ్నాకార్టా మన రాజ్యాంగమని తెలిపారు. ప్రపంచ మానవ చరిత్రలో, ప్రజాస్వామ్య చరిత్రలో, సమానత్వ చరిత్రలో, సామ్యవాద చరిత్రలో, సంఘ సంస్కరణల చరిత్రలో అత్యంత గొప్పదైన ఒక చారిత్రక గ్రంథం అని అభివర్ణించారు. దీనిని 1949 నవంబర్ 26న మన కోసం మనం సమర్పించుకున్నామని చెప్పారు. ఈ సందర్భంగా సీఎం ఇంకా ఏమన్నారంటే..

72 ఏళ్లుగా మన సంఘ సంస్కర్త

- పుస్తకం ముట్టుకోవడానికి వీలులేని సమాజంలో జన్మించి, ఎన్నో డిగ్రీలు, విదేశీ డిగ్రీలు సైతం సంపాదించుకుని.. ఈ దేశం మారడానికి, నిలబడడానికి, ప్రపంచంతో సైతం పోటీ పడేందుకు, ప్రగతిపథంలో పరుగెత్తడానికి కావాల్సిన ఆలోచనలతో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఇంత గొప్పదైన రాజ్యాంగాన్ని రచించారు.



గవర్నర్, హైకోర్టు న్యాయమూర్తులతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

> రాజధాని కోసం సేకరించిన భూముల్లో పేదలకు ఇళ్ల స్థలాలిస్తే సామాజిక సమతుల్యం దెబ్బ తింటుందని వాదించిన దుర్మార్గం భారతదేశంలో మొలకెత్తుతుందని బహుశా రాజ్యాంగ నిర్మాతలు ఆ రోజు ఊహించి ఉండకపోవచ్చు. ఇలాంటి వాదాలు, వాదనలతో కూడా మనం యుద్ధం చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు అన్నింటా పెద్ద పీట వేస్తున్నాం. - ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- 72 ఏళ్లుగా మన సామాజిక వర్గాల చరిత్రను తిరగరాసింది.. రాస్తూనే ఉంది. ఈ పుస్తకం మన ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, మహిళా చరిత్ర గతిని మార్చింది.. మారుస్తూనే ఉంటుంది. మన భావాలను, భావజాలాల్ని మార్చింది.. మారుస్తూనే ఉంటుంది. 72 ఏళ్లుగా మన రాజ్యాంగమే మన సంఘ సంస్కర్త. మన మధ్య ఎన్ని భిన్నత్వాలు ఉన్నా, ఈ వజ్రోత్సవ దేశ స్వాతంత్ర్యాన్ని నిలబెట్టింది. ఇక మీదట కూడా నిలబెడుతూనే ఉంటుంది.

గ్రామ స్వరాజ్యానికి రూపకల్పన

- రాజ్యాంగంలో చెప్పిన గ్రామ స్వరాజ్యానికి రూపకల్పన చేసి, దేశంలోనే తొలిసారిగా గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థను అమలు చేస్తున్న ప్రభుత్వం బహుశా మనదే. ప్రభుత్వ బడుల్లో పేదలు ఇంగ్లిష్ మీడియంలో చదువుకునే అవకాశం కల్పించాం.

- ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీల పట్ల పాటిస్తున్న నయా అంటరానితనం మీద సీబీఎస్ఈ ఇంగ్లిష్ మీడియంతో మొదలు, బైలింగ్యువల్ టెక్ట్స్ బుక్స్, డిజిటల్ క్లాస్‌రూముల వరకు విద్యా రంగంలో సంస్కరణల ద్వారా దండయాత్ర చేస్తున్న ప్రభుత్వం మనది.
- నామినేటెడ్ పదవులు, పనులలో 50 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసి, అమలు చేసిన తొలి ప్రభుత్వం కూడా మనదే. అందులోనూ 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించిన మొట్టమొదటి ప్రభుత్వం కూడా మనదే.

మహిళా సాధికారతకు నిజమైన అర్థం

- జగనన్న అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నా వడ్డీ, అక్క చెల్లెమ్మల పేరిట 30 లక్షల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్, 21 లక్షల ఇళ్ల నిర్మాణం, దిశ యాప్, దిశ పోలీస్ స్టేషన్ తదితర అనేక విధాలుగా ముందడుగులు వేసిన మహిళా ప్రభుత్వం కూడా మనదే.
- వాహనమిత్ర, రైతు భరోసా, పెన్షన్ కానుక, ఆసరా, సున్నా వడ్డీ, లా నేస్తం, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ, ఆరోగ్య ఆసరా, విద్యా దీవెన, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, విద్యా కానుక, గోరుముద్ద, బడులలోనూ, ఆస్పత్రుల్లోనూ నాడు–నేడు.. పథకాలు అమలుచేస్తున్నాం. తద్వారా పేదలు పేదరికం నుంచి బయట పడేందుకు చిత్తశుద్ధితో గట్టి ప్రయత్నం చేస్తున్నాం.

మన పాలనలో రూ.3,18,037 కోట్ల పంపిణీ

- మన 35 నెలల పాలనలో డీబీటీ ద్వారా అంటే నేరుగా బటన్ నొక్కి, ప్రజల బ్యాంక్ అకౌంట్లలోకి వెళ్లే గొప్ప వ్యవస్థను తీసుకువచ్చాం. లంచాలకు, వివక్షకు తావు లేకుండా నేరుగా ప్రజలకు అందించిన మొత్తం ఇప్పటి వరకు రూ.1,76,517 కోట్లు. గత 35 నెలల్లో డీబీటీ, నాన్ డీబీటీల ద్వారా రూ.3,18,037 కోట్లు అందించాం.
- ఇందులో ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనార్టీ వర్గాలకు అందినది 79 శాతం. సామాజిక న్యాయానికి ఎంతగా కట్టుబడి ఉన్నామో ఈ అంకెలే సాక్ష్యం. నా మంత్రివర్గ సహచరులనే తీసుకుంటే మొత్తం మంత్రిమండలిలో దాదాపు 70 శాతం ఈ సామాజిక వర్గాలవారే. రెండు మంత్రివర్గాలలోనూ ఐదుగురికి డిప్యూటీ సీఎం పదవులిస్తే అందులో నలుగురు.. అంటే 80 శాతం నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకే అవకాశం కల్పించాం.
- శాసనసభ స్పీకర్‌గా బలహీన వర్గాలకు చెందిన వ్యక్తిని, శాసనమండలి చైర్మన్‌గా ఒక ఎస్సీని నియమించాం. శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా మైనార్టీ వర్గానికి చెందిన నా అక్కను ఆ స్థానంలో కూర్చోబెట్టాం. సామాజిక న్యాయ చరిత్రలో ఇదొక సరికొత్త అధ్యాయం.
- ఈ మూడేళ్లలో రాజ్యసభకు 8 మందిని పంపితే అందులో నలుగురు బీసీలే. శాసన మండలికి అధికార పార్టీ నుంచి 32 మందిని పంపిస్తే అందులో 18 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారే. 13 జిల్లా పరిషత్ చైర్మన్ పదవుల్లో 9 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకే కేటాయించిన ప్రభుత్వం మనది. మున్సిపల్ కార్పొరేషన్లలో 86 శాతం, మున్సిపాల్టీలలో 69 శాతం, మండల ప్రజా పరిషత్ చైర్మన్లలో 67 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకే కేటాయించాం.

ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం: గవర్నర్

సమాజంలో సామరస్యతను నెలకొల్పేందుకు రాజ్యాంగ నిర్మాతల కృషిని ప్రజలు ఎప్పటికీ మరువలేరని గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ పేర్కొన్నారు. వేదకాలం నుంచి ప్రజాస్వామ్య భావన ప్రబలంగా ఉందని చాటి చెప్పేందుకు ఈ ఏడాది రాజ్యాంగ దినోత్సవాన్ని 'భారత్: ప్రజాస్వామ్యానికి తల్లి' అనే నినాదంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వేద కాలం నుంచి భారతీయులు సమానత్వ స్ఫూర్తితో ఉంటున్నారని, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా ఉంటూ నేడు ప్రపంచంలోనే అతిపెద్ద విజయవంతమైన ప్రజాస్వామ్య దేశంగా ఉందన్నారు. ధర్మం, నైతికత, వేదాల నుంచి ఉద్భవించిన మన దేశం భారతీయ సమాజానికి గొప్ప రాజ్యాంగాన్ని ప్రసాదించిందని చెప్పారు. పౌరుల హక్కులను పరిరక్షించడం ద్వారా రాజ్యాంగం వారికి అధికారం ఇస్తోందని, పౌరులు తమ విధులకు కట్టుబడి రాజ్యాంగానికి సాధికారత కల్పించారన్నారు. ఎమర్జెన్సీ కాలం నాటి చీకటి రోజుల్లోనూ రాజ్యాంగం ప్రజల ప్రాథమిక హక్కులు, వాక్ స్వాతంత్ర్య హక్కును కాపాడిందని ఈ సందర్భంగా గవర్నర్ గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచ వేదికపై భారతదేశం శక్తివంతమైన క్రియాశీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఇది యుద్ధాల యుగం కాదని కౌన్సెలింగ్ ద్వారా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు ప్రధాని చొరవ చూపించారన్నారు.

కార్పొరేషన్ల చైర్మన్లుగానూ వారే అధికం

- వివిధ ప్రభుత్వ కార్పొరేషన్లలో 137 చైర్మన్ పదవుల్లో 58% పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే ఇచ్చాం. బీసీలకు 56 కార్పొరేషన్లు, ఎస్సీలకు మూడు కార్పొరేషన్లు, ఎస్టీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. శాశ్వత ప్రాతిపదికన బీసీ కమిషన్‌నూ నియమించాం. ఈ 35 నెలల్లో సామాజిక న్యాయంలో మనందరి ప్రభుత్వం మనసుపెట్టి తీసుకువచ్చిన మార్పులివి. రాజ్యాంగ స్ఫూర్తిని తూచా తప్పకుండా పాటిస్తున్న ప్రభుత్వం మనది.

మంత్రులు కొట్టు సత్యనారాయణ, ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, తానేటి వనిత, సీఎస్ సమీర్‌శర్మ, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సత్తి సుబ్బారెడ్డి, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ బి.శ్యాంసుందర్, జస్టిస్ చాగరి ప్రవీణ్‌కుమార్, జస్టిస్ డి.వెంకటరమణ, మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ ఎం.సీతారామమూర్తి, కమిషన్ సభ్యులు దండే సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

వివేకాను హత్య చేయించింది అల్లుడు, పెద్ద బావమరిదే

▶ మొదటి పేజీ తరువాయి

భాగస్వాములయ్యారని తెలిపారు. వారిని విచారిస్తే ఈ హత్య కేసును ఛేదించవచ్చన్నారు. సీబీఐ ఉద్దేశ పూర్వకంగానే వాస్తవాలను విస్మరిస్తూ నిరపరాధులను అరెస్టులతో వేధిస్తోందని ఆమె వివరించారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కుట్ర కోణాన్ని వివరించడంతోపాటు.. సాగాల్సిన రీతిలో సీబీఐ దర్యాప్తు సాగడం లేదని తులసమ్మ ఈ ఏడాది ఫిబ్రవరి 21న పులివెందుల న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. దానిపై స్పందించిన న్యాయస్థానం ఆమె వాంగ్మూలాన్ని శనివారం నమోదు చేసింది. దాంతో ఇన్నాళ్లు సీబీఐ కప్పిపుచ్చేందుకు యత్నించిన కీలక వాస్తవాలు న్యాయస్థానంతోపాటు యావత్ ప్రజల దృష్టికి వచ్చాయి. పులివెందుల న్యాయస్థానం నమోదు చేసిన తులసమ్మ వాంగ్మూలంలోని వివరాలను ఆమె న్యాయవాదులు రవీంద్రారెడ్డి, కోదండరామిరెడ్డిలు కడపలో మీడియాకు వెల్లడించారు. తదుపరి విచారణను డిసెంబర్ 24కు వాయిదా వేశారని తెలిపారు. న్యాయవాదులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఈ ప్రశ్నలకు బదులేదీ?

- వివేకా రాసినట్లు చెబుతున్న లేఖ, సెల్‌ఫోన్‌ను ఎందుకు వెంటనే పోలీసులకు అప్పగించలేదు?
- నర్రెడ్డి రాజశేఖరరెడ్డి వచ్చాక సెల్‌ఫోన్‌లోని డేటాను డిలీట్ చేయడం నిజం కాదా?
- ఆ లేఖను వెంటనే పోలీసులకు ఇచ్చి ఉంటే అది హత్యేనని అప్పుడే తెలిసుండేది కదా?
- రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహం ఫొటోలు చూసి కూడా అది హత్య అని శివప్రకాష్‌రెడ్డికి తెలియలేదా?
- అయినా గుండెపోటుతో మృతి చెందాడని అప్పటి మంత్రి ఆదినారాయణరెడ్డికి ఎందుకు చెప్పినట్లు?
- వివేకా రెండవ భార్య షమీమ్, వివేకా కూతురు సునీతల మధ్య వాట్సాప్ చాటింగ్‌లు సాగలేదా?
- వారి మధ్య జరిగిన చాటింగ్ వివరాలు ఎందుకు బయటకు వెల్లడించలేదు?
- నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, నర్రెడ్డి శివప్రకాష్‌రెడ్డిలు షమీమ్‌తో గొడవ పడలేదా?
- వివేకా.. షమీమ్‌కు ఇవ్వాలనుకున్న ఇంటిని వీరు లాక్కోవడం నిజం కాదా?

హత్య చేయించింది వారే..

- వైఎస్ వివేకానందరెడ్డి షమీమ్ అనే మహిళను రెండో వివాహం చేసుకోవడంతో ఆయన కుటుంబంలో తలెత్తిన విభేదాలే ఈ హత్యకు దారి తీశాయి. బెంగళూరులో భూ సెటిల్‌మెంట్ ద్వారా వచ్చే రూ.4 కోట్లను తన రెండో భార్య షమీమ్‌కు ఇస్తాననడంతోపాటు ఆమె ద్వారా తనకు కలిగిన కుమారుడిని తన వారసుడిగా ప్రకటిస్తానని వివేకానందరెడ్డి చెప్పారు.
- వివేకానందరెడ్డి రాజకీయ వారసత్వం ఆశిస్తున్న అల్లుడు నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, బావమరిది శివ ప్రకాశ్‌రెడ్డి ఆయనపై కక్ష పెంచుకుని హత్యకు కుట్రపన్ని ఉండొచ్చు. వివేకా హత్య అనంతరం ఆయన కుటుంబ సభ్యుల పాత్ర సందేహాస్పదంగా ఉంది.
- వివేకానందరెడ్డి చనిపోయిన విషయాన్ని పీఏ కృష్ణారెడ్డి మొదట ఆయన కుటుంబ సభ్యులకే తెలిపారు. రక్తపు మడుగులో పడి ఉన్న మృతదేహం, ఆ ప్రదేశాన్ని వివేకా అనుచరుడు ఇనయతుల్లా తన సెల్‌ఫోన్ ద్వారా ఫొటోలు, వీడియోలు తీసి నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, నర్రెడ్డి శివప్రకాశ్‌రెడ్డిలకు వాట్సాప్ చేశారు. వాటిని చూసిన తర్వాత కూడా శివప్రకాశ్‌రెడ్డి.. అప్పటి టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఆదినారాయణరెడ్డి తనకు ఫోన్ చేస్తే వివేకా గుండెపోటుతో చనిపోయారని చెప్పారు. అదే విషయాన్ని ఆదినారాయణరెడ్డి మీడియాకు వెల్లడించారు కూడా.
- వివేకా రాసినట్లు చెబుతున్న లేఖ, సెల్‌ఫోన్‌ను తాము వచ్చే వరకు పోలీసులకు అప్పగించవద్దని పీఏ కృష్ణారెడ్డికి రాజశేఖరరెడ్డి ఆదేశించారు. వారు పులివెందుల చేరుకున్న తర్వాత సెల్‌ఫోన్లోని మెసేజీలు, ఇతర వివరాలను డిలీట్ చేసిన తర్వాతే వాటిని పోలీసులకు అప్పగించారని అనుకుంటున్నారు. కాబట్టి నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, శివప్రకాశ్‌రెడ్డిలే కుట్ర పన్ని వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేయించారని స్పష్టమవుతోంది.

ఆధిపత్యం కోసం బీటెక్ రవి కుట్ర

- టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవికి వివేకాతో రాజకీయ విభేదాలున్నాయి. వివేకా ఉన్నంత కాలం తాను ఆధిపత్యం సాధించలేనని ఆయనకు తెలుసు. అందుకే అడ్డు తొలగించుకునేందుకు వివేకా హత్యకు సహకరించారు.
- వివేకానందరెడ్డికి ఆయన అనుచరుడిగా ఉన్న కొమ్మా పరమేశ్వరరెడ్డికి మధ్య ఆర్థిక విభేదాలు తలెత్తాయి. దాంతో పరమేశ్వరరెడ్డి కక్ష పెంచుకుని వివేకా రాజకీయ ప్రత్యర్థి బీటెక్ రవికి సన్నిహితుడిగా మారారు. వివేకా హత్యకు ముందు ఎలిబీ సృష్టించుకునేందుకు పరమేశ్వరరెడ్డి 2019 మార్చి 13న అనారోగ్యం నెపంతో కడపలోని సన్‌రైజ్ ఆస్పత్రి ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చేరారు. కానీ ఎవరికీ తెలియకుండా 2019 మార్చి 14 సాయంత్రం టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో హరిత హోటల్‌లో రెండుసార్లు సమావేశమయ్యాడు. ఈ భేటీలో పాల్గొన్న శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి తర్వాత కొద్ది రోజులకే అనుమానాస్పద రీతిలో మృతి చెందడం గమనార్హం. సిట్ దర్యాప్తులో నార్కో పరీక్షకు అతను తిరస్కరించడం సందేహాలకు తావిస్తోంది.

కక్షగట్టిన వైజీఆర్.. సహకరించిన నీరుగట్టు

- వైఎస్సార్ కడప జిల్లాకే చెందిన వైజీ రాజేశ్వరరెడ్డి అనంతపురం జిల్లా తాడిపత్రిలో స్థిరపడ్డాడు. ఆయన రాజకీయ ప్రత్యర్థి నారాయణరెడ్డిని వైఎస్సార్‌సీపీలోకి తీసుకురావాలని వివేకా భావించడంతో కక్ష పెంచుకున్నాడు. వైఎస్ వివేకాపై అప్పటికే కక్షగట్టిన నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, శివప్రకాశ్‌రెడ్డి హైదరాబాద్‌లో వైజీ రాజేశ్వరరెడ్డితో పలుమార్లు భేటీ అయ్యారు.
- మరోవైపు టీడీపీ ఎమ్మెల్సీ బీటెక్ రవితో టచ్‌లో ఉంటూ వచ్చారు. 2019 మార్చి 14న పులివెందులకు చెందిన నీరుగట్టు ప్రసాద్ ఉద్దేశ పూర్వకంగానే వివేకా ఇంటికి ఉత్తరం వైపు తలుపు గడియ పెట్టకుండా వెళ్లిపోయారు. దీంతో హంతకులు ఆ రోజు వివేకా ఇంటిలోకి ప్రవేశించి హత్య చేశారు.

దర్యాప్తును తప్పుదారి పట్టిస్తున్న సీబీఐ

- సీబీఐ ఉద్దేశ పూర్వకంగానే ఈ కేసు దర్యాప్తును తప్పుదారి పట్టిస్తోంది. హత్యలో స్వయంగా పాల్గొన్న దస్తగిరిని అప్రూవర్‌గా మార్చడంతోపాటు అతని ముందస్తు బెయిల్‌ను వ్యతిరేకించక పోవడం సీబీఐ దురుద్దేశాలను వెల్లడిస్తోంది. ఈ హత్యలో అసలు కుట్రదారులుగా భావిస్తున్న నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, శివప్రకాశ్‌రెడ్డి, కొమ్మా పరమేశ్వరరెడ్డి, బీటెక్ రవి, వైజీ రాజేశ్వరరెడ్డి, నీరుగట్టు ప్రసాద్‌లను సీబీఐ ఇప్పటి వరకు విచారించనే లేదు. విచారణ, అరెస్టుల పేరిట నిరపరాధులను వేధిస్తోంది.
- వివేకా హత్య కేసులో పలువురి కాల్ డేటాలు, సీసీ టీవీ ఫుటేజీలు, ఇతర శాస్త్రీయ ఆధారాలను సిట్ బృందాలు సేకరించాయి. కేసును దాదాపు ఓ కొలిక్కి తెచ్చేందుకు సిద్ధమైన తరుణంలో సిట్ దర్యాప్తును అడ్డుకుంటూ వివేకా సతీమణి సౌభాగ్యమ్మ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హత్య వెనుక తన కుటుంబ సభ్యుల పాత్ర బయటపడుతుందనే ఆమె సిట్ దర్యాప్తును అడ్డుకున్నారు. గతంలో ఈ కేసును దర్యాప్తు చేసిన సిట్ బృందం సేకరించిన శాస్త్రీయ ఆధారాలు, కీలక అంశాలను సీబీఐ అధికారులు కనీసం పరిగణనలోకి కూడా తీసుకోకపోవడం సందేహాలకు తావిస్తోంది.
- సిట్ బృందాలు గతంలో నమోదు చేసిన కేస్ డైరీలు రెండింటినీ న్యాయస్థానం తెప్పించుకుని పరిశీలించాలి. నిజాయితీగా దర్యాప్తు చేయాలి. ఆ ఆరుగురినీ విచారించాలి. అప్పుడే వైఎస్ వివేకానందరెడ్డి హత్య కుట్రను ఛేదించవచ్చు. దోషులను గుర్తించి శిక్షించవచ్చు.

పచ్చటి చిలుకలు.. తాచుకు చుక్కలు

బిడ్డల్ని రక్షించుకునేందుకు ఆ చిలుకమ్మలు ప్రాణాలను సైతం లెక్క చేయలేదు. తమ బిడ్డల్ని తినటానికి వచ్చిన నల్లతాచుకు కలసికట్టుగా చుక్కలు చూపించాయి. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలో శనివారం మధ్యాహ్నం ఈ ఘటన చోటుచేసుకుంది. కృష్ణదేవరాయ జంక్షన్ సమీపంలో ఎండిపోయిన కొబ్బరి చెట్టు తొర్రల్లో రామచిలుకలు గుడ్లు పెట్టి పిల్లల్ని పొదిగాయి. వీటిపై కన్నేసిన నల్లతాచు శనివారం మధ్యాహ్నం చిలుకలు లేని సమయంలో వాటి బిడ్డల్ని తినడానికి కొబ్బరిచెట్టుపైకి ఎగబాకింది. ఓ తొర్రలోకి ప్రవేశించబోతుండగా.. పసిగట్టిన తల్లి చిలుకలు పెద్దసంఖ్యలో అక్కడికి చేరుకున్నాయి. నల్లతాచు కాటుకు చిక్కకుండా ముక్కులతో పొడిచాయి. ప్రాణభయంతో విలవిల్లాడిన ఆ నల్లతాచు చెట్టుపై నుంచి వేగంగా కిందకు పడిపోయింది. ఈ దృశ్యాలను అటుగా వెళుతున్న వారు గమనించి సెల్‌ఫోన్లలో బంధించి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్‌గా మారాయి. - పెనుకొండ (శ్రీసత్యసాయి జిల్లా)



చిలుకల పిల్లల్ని తినేందుకు నల్లత్రాచు యత్నం



చిలుకల ప్రతిఘటనతో కిందకు పడిపోతున్న త్రాచు

క్లుప్తంగా

'కెనరా బ్యాంకు' జాతీయ మహాసభలు ప్రారంభం

సాక్షి, అమరావతి: ప్రభుత్వ రంగ కెనరా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ 19వ త్రైవార్షిక జాతీయ మహాసభలు శనివారం విజయవాడలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులు పాటు జరిగే ఈ సభలకు దేశంలోని 45,000 మందికిపైగా ఉన్న కెనరా బ్యాంకు ఆఫీసర్లు, బ్యాంకు యూనియన్ల నాయకులు హాజరయ్యారు. అసోసియేషన్ కార్యదర్శి రవి కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎల్.వి.ప్రభాకర్ కెనరా బ్యాంకు ఎండీ, సీఈవోగా వ్యవహరిస్తున్నారని, ఈ సమయంలో రాష్ట్రంలో సమావేశాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. తొలి రోజు పలు అంశాలపై చర్చలు, తీర్మానాలు చేసినట్లు చెప్పారు. అనంతరం ఉద్యోగులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం

అంబేడ్కర్‌కు మంత్రులు ఆదిమూలపు, చెల్లుబోయిన నివాళి




డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రులు, నాయకులు

సాక్షి, అమరావతి: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పలువురు నాయకులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర మున్సిపల్ శాఖమంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భావజాలాన్ని పుణికిపుచ్చుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాజ్యాంగ స్ఫూర్తిని తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నారని చెప్పారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ బీఆర్ అంబేడ్కర్ చూపిన బాటలో సీఎం జగన్ పరిపాలన అందిస్తూ.. అణగారిన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, పారిశ్రామికంగా అభివృద్ధిలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ నందిగం సురేష్, ప్రభుత్వ విప్ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ప్రభుత్వ సలహాదారులు జూపూడి ప్రభాకర్, నారమల్లి పద్మజ, మాల కార్పొరేషన్ చైర్‌పర్సన్ అమ్మాజీ, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు, రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదనరావు, వైఎస్సార్‌సీపీ వికలాంగు సెల్ అధ్యక్షుడు రాజ్ కిరణ్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు, నవరత్నాల అమలు ప్రోగ్రామ్ వైస్ చైర్మన్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఈసారి తూర్పు కాపుల ఓట్లు చీలకూడదు

తూర్పు కాపు నేతలతో పవన్ కళ్యాణ్




సాక్షి, అమరావతి: వచ్చే ఎన్నికల్లో తూర్పు కాపులందరూ వారి ఓట్లు చీలకుండా నచ్చిన ఒకే పార్టీకి ఓటు వేయాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తూర్పు కాపు సంక్షేమ సంఘం నేతలకు సూచించారు. శనివారం రాత్రి మంగళగిరిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తూర్పు కాపు సంక్షేమ సంఘంలోని పార్టీకి చెందిన నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో దాదాపు 35 మంది పాల్గొన్నారు. ఇప్పటివరకు తూర్పు కాపుల కోసం ఏ పార్టీ పని చేయలేదని, జనసేన ఈ కులానికి అండగా ఉంటుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. మిగిలిన పార్టీ నాయకులనుద్దేశించి 'వాళ్ల తేనె పూసిన కత్తులు' అంటూ వ్యాఖ్యానించారు. తనకు మాత్రం డ్రామాలు ఆడటం తెలియదని అన్నారు. కనీసం వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోనైనా ఈ కులం వారందరూ కలిసి బలంగా నిలబడాలని సూచించారు. తూర్పు కాపులకు ఓబీసీ సర్టిఫికెట్ల జారీ కేవలం ఉత్తరాంధ్ర ప్రాంతానికే ఎందుకు పరిమితం చేశారో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని పవన్ అన్నారు.

ఆ 3 జాతులు.. అత్యంత అరుదు!

గుడిస గ్రాస్ ల్యాండ్‌లో కనిపించిన సీతాకోక చిలుకలు

- తెలుగు రాష్ట్రాల్లోనే ఏకైక పర్వత ప్రాంత(షోలా) గ్రాస్‌ల్యాండ్
- 'అల్లూరి' జిల్లాలో అరుదైన జీవ వైవిధ్య వేదిక.. రికార్డు చేసిన వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రాఫర్



ఎల్లో పాషా



బ్రాండెడ్ ఆరెంజ్ ఆలెట్



ప్లెయిన్ పఫిన్



గుడిస కొండలు (ఇన్‌సెట్) వైల్డ్ లైఫ్ ఫొటోగ్రాఫర్ జిమ్మీకార్టర్

సాక్షి, అమరావతి: దేశంలోనే అత్యంత అరుదైన సీతాకోక చిలుకలు అల్లూరి సీతారామరాజు జిల్లా గుడిస గ్రాస్ ల్యాండ్‌లో కనువిందు చేస్తున్నాయి. వైల్డ్ లైఫ్ ఫొటో గ్రాఫర్, పర్యావరణవేత్త పాలిమాటి జిమ్మీకార్టర్ గుడిస ఘాట్ రోడ్, గ్రాస్ ల్యాండ్‌లో 70 జాతుల సీతాకోక చిలుకల్ని రికార్డు చేశారు. వాటిలో అత్యంత అరుదైన మూడు సీతాకోక చిలుక జాతులు ఉండటం విశేషం. బ్రాండెడ్ ఆరెంజ్ ఆలెట్(బురారా ఒడిపాడియా)ను ఇటీవలే ఆయన రికార్డు చేశారు. హెస్పెరిడే కుటుంబానికి చెందిన ఈ సీతాకోక చిలుకలు ఇప్పటివరకు హిమాలయాలు, ఈశాన్య రాష్ట్రాల్లో మినహా ఎక్కడా కనిపించలేదు. తొలిసారి దక్షిణాదిలోని గుడిసలో దర్శనమిచ్చాయి. శ్రీలంక, బర్మా, మలేషియా, థాయ్‌లాండ్, వియత్నాం దేశాల్లో ఆ జాతి సీతాకోక చిలుకలు ఎక్కువగా కనిపిస్తాయి. ఇవి ఉదయించే సమయంలోనూ, చీకటిపడే సమయంలోనూ చురుగ్గా ఉంటాయి. పగలు చాలా అరుదుగా కనిపిస్తాయి. హిస్టేజ్ కాంబ్రిటమ్ జాతుల మొక్కలపై జీవించే ఈ సీతాకోక చిలుక గుడిసలో లాంటనా మొక్కపై కనిపించింది. పశ్చిమ కనుమలు, ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రమే కనిపించే పియరిడే కుటుంబం, ఏపియాస్ ఇంద్రా జాతికి చెందిన ప్లెయిన్ పఫిన్‌ను గుడిసలో మొదటిసారి గుర్తించారు. హిమాలయాలు, ఈశాన్య రాష్ట్రాల్లో మాత్రమే కనిపించే నింఫాలిడ్ కుటుంబానికి చెందిన ఎల్లో పాషా(హెరోనా మరాథస్) ఇటీవల గుడిసలో రికార్డయింది. గతేడాది దీన్ని పాడేరు అడవుల్లో తిరుపతి ఐఐఎస్ఈఆర్ సిటిజన్ సైంటిస్ట్ రాజశేఖర్ బండి, ఈస్ట్‌కోస్ట్ కన్సర్వేషన్ టీమ్ వ్యవస్థాపకుడు శ్రీచక్ర ప్రణవ్ గుర్తించారు.

పర్యావరణ సమతుల్యం..

అత్యంత అరుదైన సీతాకోక చిలుకలు అక్కడ కనిపిస్తుండడాన్ని బట్టి గుడిస గ్రాస్‌ల్యాండ్ అత్యంత ప్రత్యేకమైనదిగా చెప్పుకోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ఏకైక పర్వత ప్రాంత(షోలా) గ్రాస్ ల్యాండ్ గుడిస. తూర్పు కనుముల్లో అత్యంత విశిష్టత కలిగిన మూగజీవాలు, అరుదైన మొక్కలు, పక్షులు, సీతాకోక చిలుకలకు ఇది ఆవాసంగా ఉంది. పర్యావరణ సమతుల్యంతో గొప్ప జీవవైవిధ్యం ఇక్కడ నెలకొందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. మారేడుమిల్లికి 40 కిలోమీటర్ల దూరంలో ఇది ఉంటుంది. దట్టమైన అడవి నుంచి ఈ కొండలపైకి వెళ్లే ఘాట్ రోడ్‌పై ప్రయాణం సరికొత్త అనుభూతినిస్తుంది. కొండలపైకి వెళ్లగానే సరికొత్త లోకంలోకి వెళ్లిన అనుభూతి కలుగుతుంది. చుట్టూ ఎత్తయిన కొండలు, ఆ కొండల్లోంచి ఉదయించే సూర్యుడిని చూడటం గుడిస గ్రాస్ ల్యాండ్‌లో మరచిపోలేని జ్ఞాపకంగా ఉంటుంది. ప్రకృతి ప్రేమికులు శీతాకాలం గుడిస అందాలను వీక్షించేందుకు సుదూర ప్రాంతాల నుంచి తరలివస్తున్నారు. కానీ పర్యాటకులు పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలు, మద్యం సీసాలతో కాలుష్యం పెరిగిపోతోందని, గుడిస వైవిధ్యాన్ని పరిరక్షించాలని పర్యావరణవేత్తలు కోరుతున్నారు.

8న బీసీల ఆత్మీయ సమ్మేళనం

బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధుల వెల్లడి

సాక్షి, అమరావతి: బీసీల ఆత్మీయ సమ్మేళనాన్ని వచ్చేనెల 8న విజయవాడలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని సంకల్పించినట్లు రాష్ట్ర బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు వెల్లడించారు. ఈ సమ్మేళనానికి సీఎం వైఎస్ జగన్‌ను కూడా ఆహ్వానిస్తామని వారు తెలిపారు. సీఎం జగన్ మూడున్నరేళ్ల పాలనలో బీసీ వర్గాలకు జరిగిన మేలును గుర్తుచేసుకుంటూ, గ్రామ సర్పంచ్ నుంచి పార్లమెంటు సభ్యుల వరకూ బీసీ ప్రజాప్రతినిధులంతా కలిసి ఒక పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు చెప్పారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో శనివారం వారు సమావేశమయ్యారు. రాబోయే రోజుల్లో బీసీల కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలనే అంశంపై చర్చించారు. తమది బీసీల ప్రభుత్వమని, బీసీ డిక్లరేషన్‌లో చెప్పిన ప్రతి మాటను సీఎం జగన్ నెరవేరుస్తున్నారని నేతలు తెలిపారు. రాష్ట్రంలో 139 కులాలకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని.. ఆయా కులాలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటుచేసిన ఘనత సీఎం జగన్‌దేనని వివరించారు. నామినేటెడ్ పదవులు, పనుల్లోనూ 50 శాతం బీసీలకే ఇచ్చారని గుర్తుచేశారు. అందువల్ల బీసీలంతా క్విట్ బాబూ... అంటున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశానికి బీసీ మంత్రులు బొత్స సత్యనారాయణ, బూడి ముత్యాలనాయుడు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జోగి రమేష్, గుమ్మనూరు జయరాం, ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, ఎంపీ మార్గాని భరత్, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్, పార్థసారథి, హాజరయ్యారు. వారు మీడియాతో మాట్లాడారు.

బీసీల కల ఇన్నాళ్లకు సాకారం



పాలనలో బడుగులకు భాగస్వాములుగా చేయాలని స్వాతంత్ర్య కాలం నుంచి పోరాటం జరుగుతోంది. కానీ, ఇన్నేళ్లకు సీఎం జగన్ సాకారం చేశారు. 25 మంది మంత్రుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన 17 మందికి స్థానం కల్పించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుంది. అంబేడ్కర్ స్ఫూర్తితో రాష్ట్రంలో పాలన సాగుతోంది. చంద్రబాబు ఆటలు ఇక ఏపీలో సాగవు. – విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ

బీసీలకు మేలు చేసింది జగనన్నే



రాష్ట్ర చరిత్రలో ఎవరూ చేయని విధంగా, బీసీలను గుర్తించి, బీసీలకు మేలు చేసింది జగనన్నే. కాబట్టి బీసీ సమాజం అంతా ఆయనకు అండగా నిలబడుతుంది. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఏపీ ఒక్కటే బీసీల రాష్ట్రం. భవిష్యత్తులో ఇంకా ఏం చేయాలన్న దానిపై బీసీల సమ్మేళనంలో మేధోమథనం చేస్తాం. విజయవాడలో 10 వేల మంది ప్రజాప్రతినిధులతో దీనిని నిర్వహించాలని నిర్ణయించాం. – కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం

చంద్రబాబు బీసీలకు చేసిన మేలు ఏమిటో చెప్పలగరా?



మధ్యవర్తుల ప్రమేయం లేకుండా బీసీలకు దాదాపు రూ.86 వేల కోట్లకు పైగా మూడున్నరేళ్లలో సీఎం ఇచ్చారు. చంద్రబాబు బీసీలకు చేసిన మేలు ఏమిటో చెప్పలగరా? జనాభా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని పార్లమెంటులో ప్రైవేటు బిల్లు పెట్టిన ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీనే. – మార్గాని భరత్, ఎంపీ, రాజమహేంద్రవరం

బీసీ కార్పొరేషన్లు ఏర్పడి రెండేళ్లు పూర్తి



మూడున్నరేళ్ల పాలనలో బీసీలకు జరిగిన మేలు, బీసీల జీవన ప్రమాణాలు ఎలా పెరిగాయి, గ్రామస్థాయి నుంచి బీసీ వర్గాలకు పెరిగిన రాజకీయ ప్రాధాన్యత.. తదితర అంశాలపై చర్చించాం. 139 బీసీ కులాలకు సంబంధించి 56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి, వందల మంది డైరెక్టర్లను నియమించాం. అన్ని స్థాయిల్లోని బీసీ ప్రజాప్రతినిధులతోపాటు కార్పొరేషన్ల చైర్మన్లు, సభ్యులు, డైరెక్టర్లు అందర్నీ ఈ సమ్మేళనానికి ఆహ్వానిస్తాం. – బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు

నీకా దమ్ము, ధైర్యం ఉందా బాబూ?



ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మంత్రివర్గంలో 70 శాతం పదవులిస్తానని చెప్పే దమ్ము, ధైర్యం ఉందా బాబు నీకు? 14 ఏళ్లు సీఎంగా పనిచేసిన నువ్వు ఏనాడైనా ఆ వర్గాల బాగును పట్టించుకున్నావా? మన సీఎంను చూసి ఇతర రాష్ట్రాలు కూడా ఆ బాటలో నడవాలని చూస్తున్నాయి. – గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్


చెప్పనివి కూడా చేస్తున్నాం



బీసీల అభ్యున్నతికి దిశ, దశ నిర్దేశించిన నాయకుడు సీఎం జగన్. గత ఎన్నికల ముందే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించి అధికారంలోకి వచ్చాక అందులో చెప్పిన ప్రతి అంశాన్నీ అమలుచేశారు. డిక్లరేషన్‌లో చెప్పని అంశాలనూ అమలుచేస్తున్నారు. మూడున్నరేళ్లలో ఈ ప్రభుత్వం రూ.1.76 లక్షల కోట్లను డీబీటీ ద్వారా ప్రజలకు అందిస్తే, అందులో 50 శాతానికి పైగా బీసీలకు అందాయి. – పార్టీ బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, విప్ జంగా కృష్ణమూర్తి

ఏపీలో వైద్య విప్లవం

- సీఎం వైఎస్ జగన్ ఆలోచనలు దేశానికే దిక్సూచి
- 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నాం
- టైమ్స్ ఆఫ్ ఇండియా సమ్మిట్‌లో మంత్రి విడదల రజిని



సమ్మిట్‌లో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

సాక్షి, అమరావతి: డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం, వైద్య కళాశాలల నిర్మాణం, నాడు–నేడు కింద ఆస్పత్రుల అభివృద్ధి వంటి కార్యక్రమాలతో ఆంధ్రప్రదేశ్‌లో వైద్య రంగంలో సరికొత్త విప్లవాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. సీఎం జగన్ ఆలోచనలు దేశానికే దిక్సూచి అని అన్నారు. న్యూఢిల్లీలో టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన టైమ్స్ నౌ సమ్మిట్–22లో మంత్రి రజిని నేతృత్వంలో ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జీఎస్ నవీన్‌కుమార్‌లతో కూడిన బృందం పాల్గొంది. వివిధ అంశాలపై సదస్సులో చర్చించారు. వైద్య రంగంలో డిజిటలైజేషన్‌పై జరిగిన చర్చలో రాష్ట్ర ప్రజలకు డిజిటల్ వైద్య సేవలు అందించడంలో వైఎస్ జగన్ ప్రభుత్వం చేస్తున్న కృషి అనిర్వచనీయమని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ చర్చలో మంత్రి రజిని మాట్లాడుతూ.. ప్రజలకు వైద్యం భారం కాకూడదన్నదే సీఎం జగన్ ఆకాంక్ష అని తెలిపారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద 2,200కు పైగా ఆస్పత్రుల్లో 3,255 చికిత్సలను ఉచితంగా పేదలకు అందిస్తున్నామని, ఇందుకు ఏటా రూ.3 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. శస్త్ర చికిత్స అనంతరం ఆరోగ్య ఆసరా కింద రోగులకు ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. వలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల సహకారంతో రాష్ట్రంలోని 3.5 కోట్ల మందికి డిజిటల్ హెల్త్ ఐడీలు సృష్టించామని, ఇప్పటికే 1.5 కోట్ల మంది ఆరోగ్య వివరాలను డిజిటలైజ్ చేశామని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో 10,032 వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, 1,142 పీహెచ్‌సీల నిర్మాణం, ఆధునికీకరణ ద్వారా ఆరోగ్య సేవలను బలోపేతం చేశామన్నారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశ పెట్టి, గ్రామీణులకు వైద్య సేవలను మరింత చేరువ చేశామని చెప్పారు. నాడు–నేడు కింద రూ.16 వేల కోట్లతో వైద్య రంగం రూపురేఖలు మారుస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఏకంగా రూ.8,500 కోట్లతో 17 కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి రజిని వివరించారు.

రెండో పంటకూ నీరు

- కసరత్తు చేస్తున్న ప్రభుత్వం
- ఖరీఫ్ పంటలు పూర్తయినా.. నిండుకుండల్లా జలాశయాలు
- కృష్ణా బేసిన్ ప్రాజెక్టుల్లో 506.97 టీఎంసీల నిల్వ
- పెన్నా బేసిన్ రిజర్వాయర్లలో 195.55 టీఎంసీలు
- ఇతర బేసిన్లలోని జలాశయాలలో 114.36 టీఎంసీల నిల్వ

సాక్షి, అమరావతి: ఖరీఫ్ పంట కాలం దాదాపుగా పూర్తయింది. ఇప్పటికీ జలాశయాలు నిండుకుండలను తలపిస్తున్నాయి. దీంతో లభ్యత ఆధారంగా రెండో పంటకూ నీళ్లందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గోదావరి నదీ పరివాహక ప్రాంతం (బేసిన్)లో ధవళేశ్వరం బ్యారేజ్, కొవ్వాడ కాల్వ రిజర్వాయర్ మినహా నీటి నిల్వ చేసే జలాశయాలు లేవు. వాటి సామర్థ్యం కూడా 3.65 టీఎంసీలే. ఆ రిజర్వాయర్లలో 3.58 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. గోదావరిలో సహజసిద్ధ ప్రవాహం, సీలేరులలో లభ్యత ఆధారంగా గోదావరి డెల్టాలో రెండో పంటకు ప్రభుత్వం నీటిని విడుదల చేయనుంది. కృష్ణా బేసిన్‌లో ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌తో పాటు పులిచింతల, గాజుల దిన్నె, భైరవానితిప్ప ప్రాజెక్టులలో 586.21 టీఎంసీలకుగాను 506.97 టీఎంసీలు (86.48%) నిల్వ ఉన్నాయి. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లపై ఆధారడిన ప్రాజెక్టులతోపాటు కృష్ణా డెల్టాలో ఖరీఫ్ పంటలు చివరి దశకు చేరుకున్నాయి. శ్రీశైలం, సాగర్‌లలో లభ్యత ఆధారంగా రెండు రాష్ట్రాలకు డిసెంబర్ 6న త్రిసభ్య కమిటీ నీటి పంపకాలు చేయనుంది. పులిచింతలలో 45.77 టీఎంసీలకుగానూ 45.31 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. ఈ నేపథ్యంలో కృష్ణా బేసిన్‌లోని ఆయకట్టుకు రెండో పంటకు కూడా నీరందించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. పెన్నా ప్రధాన పాయపై అప్పర్ పెన్నార్ నుంచి నెల్లూరు బ్యారేజ్ వరకూ అన్ని ప్రాజెక్టులు నిండుకుండల్లా ఉన్నాయి. ఈ జలాశయాల నిల్వ సామర్థ్యం 238.75 టీఎంసీలు. ప్రస్తుతం 195.55 టీఎంసీలు ఉన్నాయి. ఈ బేసిన్‌లోని సోమశిల, కండలేరు, పెన్నా డెల్టాలో పంటలకు నీటిని విడుదలకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

ఏలేరు, వంశధార, నాగావళి బేసిన్‌లలోనూ..

ఏలేరు, వంశధార, నాగావళి తదితర బేసిన్‌ల పరిధిలోని ప్రాజెక్టుల పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 154.87 టీఎంసీలు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుల్లో 114.36 టీఎంసీలు (73.86 శాతం) ఉన్నాయి. ఏలేరు, వంశధార, తోటపల్లి తదితర ప్రాజెక్టుల కింద నీటి లభ్యత ఆధారంగా ఆయకట్టుకు నీటిని విడుదల చేయడంపై ఐఏబీ(నీటిపారుదల సలహా మండలి) సమావేశాలలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

యాంటి బయోటిక్స్ అనధికార విక్రయాలకు కళ్లెం

- ఏఎంఆర్ కట్టడికి గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం
- వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కృష్ణబాబు



విజయవాడ డిక్లరేషన్‌ను విడుదల చేస్తున్న కృష్ణబాబు, ఇతర అధికారులు

సాక్షి, అమరావతి: యాంటి బయోటిక్స్ విచ్చలవిడిగా వినియోగించడం ప్రాణాంతకంగా మారుతోందని వైద్య, ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.టి. కృష్ణబాబు అన్నారు. ప్రపంచ దేశాలకు పెనుముప్పుగా మారుతున్న యాంటీ మైక్రోబియాల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్)ను నియంత్రించేందుకు అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు విజయవాడలో రెండు రోజులుగా జరుగుతున్న వర్క్‌షాప్ శనివారం ముగిసింది. 'యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ కాల్ ఫర్ యాక్షన్'ను ఆవిష్కరించిన కృష్ణబాబు ఏఎంఆర్ యాక్షన్ ప్లాన్‌ల బలోపేతానికి 'విజయవాడ డిక్లరేషన్'ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాలను రక్షించుకునేందుకు యాంటీ బయోటిక్స్ వినియోగం వల్ల పెరుగుతున్న ఏఎంఆర్‌ను కట్టడి చేయాలన్నారు. ఇందుకోసం యాంటి బయోటిక్స్ వినియోగాన్ని తగ్గించడంతోపాటు అనధికారిక విక్రయాలకు కళ్లెం వేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏఎంఆర్ కట్టడి కోసం గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఏఎంఆర్ కట్టడి కార్యాచరణ ప్రణాళికను ప్రయోగాత్మకంగా అమలుచేసేందుకు రాష్ట్రంలోని కృష్ణా జిల్లాను కేంద్రం ఎంపిక చేసిందని తెలిపారు. గత నాలుగేళ్లుగా అమలవుతున్న ఈ ప్రణాళిక ఫలితాలను సమీక్షించి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. ఫెడరేషన్ ఆఫ్ ఆసియన్ బయోటిక్ అసోసియేషన్స్ (ఫాబా), ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫ్ ఇండియా (ఇఫ్కాయ్), వరల్డ్ యానిమల్ ప్రొటెక్షన్ (డబ్ల్యూఏపీ) వంటి అంతర్జాతీయ సంస్థలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలిసి పనిచేయనున్నాయని చెప్పారు. వైద్య, ఆరోగ్య శాఖ కమిషనర్, ఏఎంఆర్ నోడల్ అధికారి జె.నివాస్, వైద్య విద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, డ్రగ్ కంట్రోల్ డీజీ రవిశంకర్ నారాయణ్, ఫాబా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ పి.రెడ్డన్న, సెక్రటరీ జనరల్ డాక్టర్ రత్నాకర్, ఇఫ్కాయ్ అధ్యక్షుడు డాక్టర్ రంగారెడ్డి పాల్గొన్నారు.

రీసర్వేలో మిగిలిన అంశాల పరిష్కారానికి కమిటీ

భూ సమస్యలన్నింటినీ తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు


సాక్షి, అమరావతి: భూముల రీసర్వేకి సంబంధించి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రీసర్వే పూర్తయిన గ్రామాల్లో పరిష్కారం కాకుండా మిగిలిపోయిన మూడుశాతం అంశాలను సైతం నిర్దిష్ట కాలపరిమితిలో క్లియర్ చేసేందుకు రాష్ట్రస్థాయి కమిటీని నియమించింది. సీసీఎల్ఏ కార్యాలయంలోని సంయుక్త కార్యదర్శి (ల్యాండ్స్) గణేష్‌కుమార్, సర్వే సెటిల్మెంట్, భూమి రికార్డులశాఖ అదనపు డైరెక్టర్ సభ్యులుగా ఈ కమిటీని ఏర్పాటుచేసింది. రీసర్వే పూర్తయిన గ్రామాల వారీగా పరిష్కారం కాని అంశాల జాబితాను తయారు చేయించి ఆయా జిల్లాల్లో నిర్దిష్ట కాలపరిమితిలో వాటిని పరిష్కరించేందుకు ఈ కమిటీ ప్రణాళిక రూపొందించాల్సి ఉంటుంది. ఇందుకోసం ఆయా జిల్లాల్లో ఈ కమిటీ తరచు పర్యటిస్తూ ఆ అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటుంది. ఆ తర్వాత ప్రతి 15 రోజులకు ఒకసారి ఈ అంశాలపై భూపరిపాలన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ)కి నివేదిక ఇస్తుంది. అనంతరం ఏపీ సర్వే అండ్ బౌండరీస్ చట్టం, ఏపీ రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్‌బుక్స్ చట్టానికి అనుగుణంగా ఆయా అంశాలను ఎలా పరిష్కరించాలనే దానిపై నిర్ణయం తీసుకుంటుంది. ఈ నిర్ణయాలను జిల్లాస్థాయిలో జాయింట్ కలెక్టర్ నేతృత్వంలోనే ఏర్పాటు చేసే కమిటీలకు పంపి అమలు చేయిస్తుంది.

భూ యజమానుల భాగస్వామ్యంతోనే..

రీసర్వే జరిగే క్రమంలో ప్రతి దశలోను రైతులను భాగస్వాములను చేస్తున్న ప్రభుత్వం చివర్లోను వారు కోరిన విధంగానే సానుకూలంగా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటోంది. అన్ని దశలను వారి సమక్షంలోనే సర్వే చేయడంతోపాటు చివరిగా ఏమైనా అభ్యంతరాలు వ్యక్తమైతే మొబైల్ మేజిస్ట్రేట్‌ల ద్వారా పరిష్కరిస్తోంది. సర్వే ముగిసినట్లు ఇచ్చే 13వ నంబరు నోటీసులు జారీచేయడానికి ముందే మొబైల్ మేజిస్ట్రేట్‌లు 97 శాతానికి పైగా అభ్యంతరాలు, వినతులను పరిష్కరించారు. ఆ తర్వాత సర్వే పూర్తయి తుది రెవెన్యూ రికార్డులు తయారయ్యాక ఎవరైనా రికార్డుల్లో మార్పులు చేయాలని కోరితే అందుకు అవకాశం కల్పించింది.

రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన

- 330 కేసుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు వచ్చాయి
- ప్రజాస్వామ్య పరిరక్షణకు మేము చేసే పోరాటానికి మద్దతివ్వాలి
- టీడీపీ అధినేత చంద్రబాబు బహిరంగ లేఖ



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన జరుగుతోందని ప్రతిపక్ష నేత చంద్రబాబు విమర్శించారు. అధికారంలో ఉన్నామని, ఏం చేసినా చెల్లుతుందనే అహంకారంతో రాజ్యాంగ నియమాలను తుంగలో తొక్కుతూ ప్రజల హక్కులు, స్వేచ్ఛను హరిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నుంచి శనివారం ఏపీ ప్రజలకు ఆయన బహిరంగ లేఖ రాశారు. రాజ్యాంగం ఎంత మంచిదైనా దాన్ని అమలు చేసే పాలకుడు చెడ్డవాడు అయితే అది చెడ్డ ఫలితాలనే ఇస్తుందని, రాజ్యాంగం ఎంత చెడ్డదైనా పాలకుడు మంచివాడైతే మంచి ఫలితాలిస్తుందని బీఆర్ అంబేడ్కర్ 1949 రాజ్యాంగ సభలో అభిప్రాయపడ్డారని తెలిపారు. జగన్ లాంటి చెడ్డ పాలకులు భవిష్యత్తులో వస్తారని ముందే ఊహించి ఆయన ఈ మాటలు చెప్పి ఉంటారన్నారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రశ్నించినా, విమర్శించినా అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నారని, ప్రజా సమస్యలపై రాజకీయ పక్షాలు నిరసనలు తెలిపే హక్కును హరిస్తున్నారని తెలిపారు. కొంతమంది కళంకిత అధికారులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీకి కొమ్ము కాస్తూ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ 42 నెలల్లో ప్రభుత్వ విధానాలపై 330కి పైగా కేసుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోర్టు తీర్పులు రావడం, వందల సంఖ్యలో కోర్టు ధిక్కార పిటీషన్లు గాడి తప్పిన పాలనకు నిదర్శనమన్నారు. ప్రజలంతా ఏకమై రాజ్యాంగ విలువల్ని కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజల హక్కుల రక్షణ కోసం ప్రతిపక్ష పార్టీగా తాము చేసే పోరాటానికి మద్దతు ఇవ్వాలని కోరారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా చంద్రబాబు హైదరాబాద్‌లోని తన నివాసంలో అంబేడ్కర్ చిత్ర పటం వద్ద నివాళులర్పించారు.

రాజ్యాంగ పరిరక్షణ ఎవరు చేశారో చర్చకు సిద్ధమా?

- చంద్రబాబుకు మాజీ మంత్రి కన్నబాబు సవాల్
- బాబు దళితులు, బీసీలపై అడ్డగోలు వ్యాఖ్యలు చేశారు
- రైతులపై కాల్పులు, మహిళలను గుర్రాలతో తొక్కించారు
- అలాంటి చంద్రబాబు రాజ్యాంగ స్ఫూర్తి గురించి మాట్లాడటమా?



కాకినాడ రూరల్: ఉదయం లేచినప్పటి నుంచి పచ్చి అబద్ధాలు మాత్రమే వల్లెవేసే చంద్రబాబు రాజ్యాంగ పరిరక్షణ అంటూ మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్టే ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కురసాల కన్నబాబు వ్యాఖ్యానించారు. ఆయన శనివారం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు రాసిన బహిరంగ లేఖపై మండిపడ్డారు. కొంత మంది స్వార్థం కోసం ఈ రోజును వాడుకుంటున్నారని వ్యాఖ్యానించారు. చంద్రబాబు తానొక గొప్ప రాజ్యాంగ ప్రేమికుడిలా లేఖ రాశారన్నారు. ఆయనకు రాజ్యాంగం పట్ల చిత్తశుద్ధి కంటే సీఎం వైఎస్ జగన్‌కు శాపనార్థాలు పెట్టడం, ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడమే ప్రధాన విధిగా ఉందన్నారు. ఆయనకు అధికారం లేనప్పుడు మాత్రమే రాజ్యాంగం గుర్తొస్తుందని, అధికారంలో ఉన్నప్పుడు స్వప్రయోజనాలే పరమావధిగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షణ ఎవరు చేశారో చర్చకు సిద్ధమా... అని సవాల్ విసిరారు. రాజ్యాంగ పరిరక్షణ అంటే పిల్లనిచ్చిన మామను గద్దె దించడం, ఎమ్మెల్యేలను కొనడం, ఓటుకు రూ.కోట్లు ఇవ్వడం కాదన్నారు. మీడియా స్వేచ్ఛ అంటే ఎల్లో మీడియా స్వేచ్ఛా అని నిలదీశారు. చంద్రబాబు అమరావతిలో ఇన్‌సైడర్ ట్రేడింగ్ చేసి ఓత్ ఆఫ్ సీక్రెసీకి తిలోదకాలిచ్చారని చెప్పారు. దళితులు, బీసీలపై అడ్డగోలు వ్యాఖ్యలు చేయడం, రైతులపై కాల్పులు, అంగన్‌వాడీలను లాఠీలతో కొట్టించడం, మహిళలను గుర్రాలతో తొక్కించడం, కుర్చీని కాపాడుకొనేందుకు హత్యలు చేయడం చంద్రబాబుకే చెల్లిందని, అటువంటి వ్యక్తి రాజ్యాంగ స్ఫూర్తి గురించి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. సీఎం జగన్‌మూడున్నరేళ్ల అంబేడ్కర్ ఆశయ సాధన దిశగా పరిపాలన సాగిస్తున్నారని వివరించారు. రాష్ట్రంలోని పదవుల్లో బీసీలు, ఎస్టీ, ఎస్సీలకు 50 శాతం, మహిళలకు 50 శాతం ఇచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఇది రాజ్యాంగ స్ఫూర్తి కాదా... అని ప్రశ్నించారు. జనం కోసం జగన్ పనిచేస్తున్నారని, చుట్టూ ఉండే పది మంది కోసం కాదని అన్నారు. కోర్టుల్లో కేసులు వేయించే చంద్రబాబు ఇప్పటం తీర్పుపై ఎందుకు మాట్లాడరని ప్రశ్నించారు. లోకేశ్ పాదయాత్ర కూడా అమరావతి యాత్రలాగే ఉంటుందని వ్యాఖ్యానించారు.





పనిలో జాగు చేయువాడు నష్టము చేయువానికి సోదరుడు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం, హేమంత ఋతువు మార్గశిర మాసం, **తిథి:** శు.చవితి రా.8.34 వరకు, తదుపరి పంచమి, **నక్షత్రం:** పూర్వాషాఢ సా.5.04 వరకు, తదుపరి ఉత్తరాషాఢ, **వర్జ్యం:** రా.12.30 నుండి 1.57 వరకు, **దుర్ముహూర్తం:** సా.3.50 నుండి 4.34 వరకు, **అమృతఘడియలు:** ప.12.34 నుండి 1.43 వరకు.

సూర్యోదయం : 6.15
సూర్యాస్తమయం : 5.20
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

రేవంత్ రెడ్డి (పీసీసీ చీఫ్)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

కాంగ్రెస్ ఎప్పుడూ విశిష్టమైన వ్యక్తులనే ఎంపిక చేసుకుంటుంది. ఆ విశిష్టమైన వ్యక్తులతో పార్టీలో అప్పటికే ఉన్న అతి విశిష్టులు విభేదిస్తూ ఉండొచ్చు గాక. కోపంగా వెళ్లి వేరే పార్టీలో చేరొచ్చు గాక. కాంగ్రెస్ తన విశిష్టతను చేజార్చుకోదు.

శశిధర్ రెడ్డి పార్టీ నుంచి వెళ్లిపోయినందుకు.. 'అయ్యో, ఊడల మర్రి.. వేళ్లు పెకిలించుకుందా..' అని కాంగ్రెస్ ఏమీ హుటాహుటిన ఢిల్లీలో స్టీరింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయలేదు. కాంగ్రెస్‌ను మించిన మహామర్రి దేశంలో ఎక్కడైనా ఉందా.. తెలంగాణలో ఉండటానికి?!

స్కూల్లో ఉన్నప్పుడు ఆర్.ఎస్.ఎస్. ఆకర్షిస్తుంది. ఆకర్షించేది ఆర్.ఎస్.ఎస్. కాదు. ఆర్.ఎస్.ఎస్. చేతిలోని ఆ పొడవాటి కర్ర. కాలేజ్‌లో ఉన్నప్పుడు రాడికల్స్ ఆకర్షిస్తారు. ఆకర్షించేది రాడికల్స్ కాదు. వారి భుజాలకు వేలాడే ఆ పొడవాటి తుపాకీ. భ్రమలన్నీ తొలగిపోయాక ఆకర్షించేది కాంగ్రెస్. కాంగ్రెస్ చేతిలో కర్రా ఉండదు, కాంగ్రెస్ భుజానికి తుపాకీ ఉండదు. అయినా ఆకర్షిస్తుంది. ఎందుకంటే.. కాంగ్రెస్ పార్టీకి



తను ఎంపిక చేసుకున్న విశిష్టమైన వ్యక్తులే ఆయుధాలు! ఆయుధం పేరు ఖర్గే కావచ్చు, రేవంత్‌రెడ్డి కావచ్చు. పదును మాత్రం పార్టీదే. వ్యక్తిగా ఎదగాలని అనుకున్న వాళ్లే పార్టీని వదిలి వెళ్తారు.

బీజేపీలో చేరడం కోసం శశిధర్ రెడ్డి ఢిల్లీ వెళ్లడానికి ముందు రోజు నేను ఢిల్లీలోని ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఉన్నాను. ఖర్గే పిలిపించారని చెబితే ఖర్గే కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాను.

"ఎంతసేపైంది రేవంత్‌గారూ మీరు వచ్చి?" అనే మాట వినిపించి అటు వైపు చూశాను. మాణిక్కం ఠాగూర్! తెలంగాణ స్టేట్ ఇంచార్జ్. ఆయన వెనకే బోసు రాజు, రోహిత్ చౌదరి, నదీమ్ జావెద్ వచ్చారు. వాళ్లు ముగ్గురూ తెలంగాణ స్టేట్‌ను, తెలంగాణ స్టేటస్‌ను చూస్తున్న ఏఐసీసీ కార్యదర్శులు.

మాణిక్కం ఠాగూర్ తమిళనాడు. బోసు రాజు కర్ణాటక, రోహిత్ చౌదరి ఢిల్లీ, నదీమ్ జావెద్ యూపీ. నలుగురూ నాతో చాలా ఆత్మీయంగా ఉన్నారు. నేను పార్టీలోకి వచ్చి ఐదేళ్లయింది. తెలంగాణలో ఒక్క సీనియర్ కూడా నాతో ఇంత ఆత్మీయంగా లేరు!

"శశి థరూర్‌రెడ్డి అలా సడన్‌గా పార్టీకి రిజైన్ చేసి ఎందుకు వెళ్లిపోయారు రేవంత్?" అని అడిగారు రోహిత్ చౌదరి!

శశి థరూర్‌రెడ్డి కాదు, శశిధర్‌రెడ్డి అని రోహిత్ చౌదరిని సరిదిద్దినందు వల్ల.. వచ్చే తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒనగూడే ప్రయోజనం ఏమీ లేదు కనుక నేను ఆ ప్రయత్నం మానుకున్నాను.

"రేవంత్ గారూ! మీరు పార్టీలో పెద్దల్ని గౌరవించడం లేదట! హనుమంతరావు గారిని గోడకేసి కొడతానన్నారట! స్టార్ క్యాంపెయినర్ వెంకట్‌రెడ్డి గారిని హోమ్ గార్డ్ అన్నారట!" అని అడిగారు బోసు రాజు.

నేను ఎవర్ని ఏం అనినా పార్టీ కోసమే అన్నాను అని చెప్పినందు వల్ల హనుమంత రావుకి గానీ, కోమటిరెడ్డి వెంకటరెడ్డికి గానీ కనువిప్పు కలిగి వారు నాతో కలిసి పనిచేసేది ఉండదు కనుక నేనేమీ మాట్లాడలేదు.

"రాజగోపాల్ రెడ్డిని పూర్తి పేరుతో ఎవరూ పిలవొద్దు. ఆర్.జి.పాల్ అనండి చాలు అని పార్టీ క్యాడర్‌కి మీరు పిలుపునిచ్చారట.." అన్నారు నదీమ్ జావెద్.

కేఏ పాల్‌తో పోల్చినందుకు ఆర్.జి.పాల్ అప్‌గ్రేడ్ అయినట్లు ఫీల్ అవాలి గానీ, అందులో డీగ్రేడ్ అవడానికి ఏముంది అని అనబోయి, కేఏ పాల్‌పై హై కమాండ్‌కు అనవసరంగా ఇంట్రెస్ట్ జనరేట్ చేసినట్లవుతుందని ఆగిపోయాను.

"గుడ్" అన్నారు మాణిక్కం ఠాగూర్! అంతకుమించి ఆయనేం మాట్లాడలేదు.

ఢిల్లీ నుంచి హైదరాబాద్ తిరిగొచ్చాక మాణిక్కం ఠాగూర్ నుంచి నాకు ఫోన్ వచ్చింది.

"రేవంత్ గారూ.. కంగ్రాట్స్.. ఖర్గేజీ మీ పనితీరు పట్ల పూర్తి సంతృప్తితో ఉన్నారు.." అని చెప్పారాయన.

పసుపురంగు దేవతావస్త్రం!



జనతంత్రం

వర్ధెల్లి మురళి

రాజుగారి దేవతా వస్త్రాల కథ మనందరికీ తెలిసిన వృత్తాంతమే. అనగనగా ఒక రాజు. ఆ రాజుకు డంబాచారం ఎక్కువ. అందరికంటే తానే గొప్పవాడని ప్రజలంతా నమ్మాలని అతనికి బలమైన కోరిక. ఒకసారి ఆయన కొలువుకు వచ్చిన ఒక పరదేశి మన రాజుగారికి ఒక వింత విషయం చెబుతాడు. 'రాజా! నాకు కొంత బంగారం, వెండి ఇప్పించండి. వాటితో నేను అద్భుతమైన దేవతా వస్త్రాలను జరీ అంచుతో తయారు చేస్తాను. అటువంటి వస్త్రాలను ధరించడానికి తమరు మాత్రమే యోగ్యులు. అయితే అవి తెలివైన వారికి మాత్రమే కనిపిస్తా య'ని నమ్మబలుకుతాడు. దేవతా వస్త్రాలను ధరించే అవకాశం తనకే వస్తుందన్న ఆత్రంతో రాజుగారు సదరు పరదేశీకి కావలసినంత బంగారాన్నీ, వెండినీ ఇప్పించాడు.

కొన్నాళ్ల తర్వాత పరదేశి రాజుగారి దగ్గరకొచ్చి 'రాజా! ఇదిగో వస్త్రాలు. ధరించండం'టాడు. దుస్తులు కనిపించడం లేదంటే తననందరూ తెలివితక్కువ వాడనుకుంటారన్న భయంతో రాజుగారు 'వాటిని' ధరించినట్టు నటిస్తాడు. అందరూ వింతగా చూస్తారే తప్ప ఎవరూ కనిపించడం లేదని చెప్పరు. తన రాజ్యంలో తెలివితక్కువ వాళ్లను గుర్తించాలన్న కోరికతో అవే 'వస్త్రాలతో' రాజుగారు రథం మీద కూర్చుని ఊరేగింపుగా బయల్దేరుతారు. వీధుల్లో గుమికూడిన జనం గుడ్లప్పగించి చూస్తారే తప్ప ఎవరూ మాట్లాడరు. నిజం చెబితే తెలివితక్కువ ముద్ర పడుతుందన్న భయంతో నటిస్తుంటారు. ఈ గొడవలేమీ తెలియని ఒక చిన్న పిల్లాడు మాత్రం పిల్లి మెడలో గంట కడతాడు. 'రాజుగారికి బట్టల్లేవోచ్... పప్పు షేమ్' అని అరుస్తాడు. జనంలో సంచలనం మొదలవుతుంది. నిజమే... రాజుగారికి బట్టల్లేవు. ఏమైందీయనకు అనుకుంటూ అందరూ నవ్వడం మొదలుపెడతారు. రాజుగారికి విషయం అర్థమవుతుంది. పరాభవ భారంతో మందిరానికి వెళ్లిపోతాడు.

క్రీస్తుశకం 1995. యువ నామ సంవత్సరం శ్రావణ మాసంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక అంతఃపుర కుట్ర జరిగింది. ఎల్లో మీడియాకు గ్యాంగ్ లీడర్‌గా లబ్ధప్రతిష్ఠులైన రామోజీరావు పౌరోహిత్యానికి పూనుకోగా చంద్రబాబు నాయుడు ఓ పచ్చల పిడిబాకును పూజించి, దాన్ని ఎన్టీ రామా రావు వెన్నులో దించడం, ఆయన్ను సింహాసనంపైనుంచి తోసే యడం జగమెరిగిన గబ్బు వ్యవహారం. ఆ గబ్బును కప్పేయ డానికి అదేరోజు నుంచి ఎల్లో మీడియా చంద్రబాబు చేత దేవతా వస్త్రాన్ని ధరింపజేయడం మొదలుపెట్టింది. ఆ దేవతా వస్త్రం పేరు – 'అభివృద్ధి'. కథలోని రాజుకు దేవతా వస్త్రం వెనుక ఉన్న మోసం గురించి తెలియదు. ఇక్కడ ఆ వస్త్రాన్ని కప్పించుకున్న కథానాయకుడూ, కప్పిన కథా రచయితలూ మోసంలో భాగస్వాములే!

అభివృద్ధి దేవతా వస్త్రాన్ని ఎల్లో మీడియా ఎంతగా ప్రచారంలో పెట్టిందంటే... ఎవరూ కూడా బుర్రను ఉపయో గించి 'ఏదీ... కనపడదే' అని గట్టిగా అడగలేనంతగా! 'చూడూ... మా చూపుడు వేలు వైపే చూడు... మరోవైపు చూడకూ' అన్న చందంగా ఎల్లో మీడియా నాటి తెలుగు పాఠక మహాశయులకు దిశానిర్దేశం చేసింది. ఒకవేళ ఎవరైనా ధైర్యంచేసి ఆ దేవతా వస్త్రాన్ని తదేకంగా చూసి ఉంటే అరివీర భయంకర నిజరూప దర్శనంతో మూర్ఛ రోగానికి లోనయ్యే వారు.

తెలుగు ప్రజల కోసం ఎల్లో మీడియా ఒక కొత్త డిక్షనరీని తయారుచేసింది. అందులో అభివృద్ధి అనే మాటకు చంద్రబాబు అనే అర్థాన్ని తగిలించింది. 'అన్న అడుగేస్తే అభివృద్ధి, అన్న మడతేస్తే అభివృద్ధి' అనే బృందగానాన్ని జనంలోకి వదిలింది. హైదరాబాద్‌లోని మాదాపూర్ ప్రాంతంలో కాంగ్రెస్ హయాం లోనే శంకుస్థాపన చేసిన సైబర్ టవర్ భవనాన్ని అనివార్యంగా కట్టాల్సి వచ్చింది. ఆ కట్టడాన్ని రెండేళ్లు ఆలస్యం చేసి, ఈలోగా తనవాళ్ల చేత చుట్టుపక్కల భూములన్నీ కారుచౌకగా కొనిపించారు. అమరావతి స్కెచ్‌కు హైటెక్ సిటీ మినియేచర్ అన్న మాట. సొంత మనుషుల చేత ఆ ప్రాంతంలో వెంచర్లు వేయించారే తప్ప మౌలిక వసతుల కల్పనపై పదేళ్ల దూరదృష్టిని కూడా ఆయన ప్రదర్శించలేదు. పదేళ్లు నిండకుండానే అక్కడ రోడ్లను విస్తరింపజేయాల్సి వచ్చిందంటేనే వారి విజన్ ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.

ఈమాత్రం ఘనకార్యానికే బాబును ఐటీ యుగకర్తగా ఎల్లో మీడియా కీర్తించడం మొదలుపెట్టింది. అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ హైదరాబాద్‌కు వస్తే అది బాబు ఘనతేనని ప్రచారం చేసింది. అమెరికా అధ్యక్షుడంతటోడు హైదరాబాద్‌కు రావడమేమిటి... బాబుగారి తావీజు మహిమ కాకపోతే... ఈతరహా ప్రజాభిప్రాయాన్ని వండి వార్చింది. ఆ కాలంలోనే మహిళా స్వయం సహాయక సంఘాలకు కేంద్రం శ్రీకారం చుట్టింది. అన్ని రాష్ట్రాల్లాగే ఆంధ్రప్రదేశ్‌లో కూడా ప్రారంభమయ్యాయి. వీటిని కనిపెట్టిన వ్యక్తిగా చంద్రబాబు పేరునే ఎల్లో

క్రీస్తుశకం 1995. యువ నామ సంవత్సరం శ్రావణ మాసంలో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక అంతఃపుర కుట్ర జరిగింది. ఎల్లో మీడియాకు గ్యాంగ్ లీడర్‌గా లబ్ధప్రతిష్ఠులైన రామోజీరావు పౌరోహిత్యానికి పూనుకోగా చంద్రబాబు నాయుడు ఓ పచ్చల పిడిబాకును పూజించి, దాన్ని ఎన్టీ రామారావు వెన్నులో దించడం, ఆయన్ను సింహాసనంపైనుంచి తోసేయడం జగమెరిగిన గబ్బు వ్యవహారం. ఆ గబ్బును కప్పేయడానికి అదేరోజు నుంచి ఎల్లో మీడియా చంద్రబాబు చేత దేవతా వస్త్రాన్ని ధరింపజేయడం మొదలుపెట్టింది. ఆ దేవతా వస్త్రం పేరు – 'అభివృద్ధి'. కథలోని రాజుకు దేవతా వస్త్రం వెనుక ఉన్న మోసం గురించి తెలియదు. ఇక్కడ ఆ వస్త్రాన్ని కప్పించుకున్న కథానాయకుడూ, కప్పిన కథా రచయితలూ మోసంలో భాగస్వాములే!

అభివృద్ధి దేవతా వస్త్రాన్ని ఎల్లో మీడియా ఎంతగా ప్రచారంలో పెట్టిందంటే... ఎవరూ కూడా బుర్రను ఉపయోగించి 'ఏదీ... కనపడదే' అని గట్టిగా అడగలేనంతగా! 'చూడూ... మా చూపుడు వేలు వైపే చూడు... మరోవైపు చూడకూ' అన్న చందంగా ఎల్లో మీడియా నాటి తెలుగు పాఠక మహాశయులకు దిశానిర్దేశం చేసింది. ఒకవేళ ఎవరైనా ధైర్యంచేసి ఆ దేవతా వస్త్రాన్ని తదేకంగా చూసి ఉంటే అరివీర భయంకర నిజరూప దర్శనంతో మూర్ఛ రోగానికి లోనయ్యే వారు.

మీడియా ప్రచారంలో పెట్టింది. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభమై పూర్తయిన ఔటర్ రింగ్‌రోడ్డు, షంషాబాద్ ఎయిర్ పోర్టులను కూడా బాబు ఖాతాలోనే వేసుకున్నారు. మరీ ఘోరమేమిటంటే కేసీఆర్ పట్టాలెక్కించిన మెట్రో ప్రాజెక్టు కూడా బాబు మెదడుకు పుట్టిన బిడ్డేనని చెబుతున్నారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా పనిచేసిన తొమ్మిదేళ్లలో వాస్తవానికి ఏం జరిగింది? సగం జనాభాను అక్కున చేర్చుకునే వ్యవసాయరంగం కుదేలైంది. పంటచేలలో మృత్యు కంకులు పాలు పోసుకున్నాయి. సస్య క్షేత్రం శ్మశానమైంది. వేలాదిమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కులవృత్తులు కూలిపోయాయి. వందలాదిమంది నేతన్నలు బలవన్మరణాన్ని ఆశ్రయించారు. పేద బిడ్డలు చదువుకు దూరమయ్యారు. ప్రభుత్వ పాఠశాలలు పాడుబడ్డాయి. లక్షలాది జనం వలసబాట పట్టారు. పల్లెలు బీళ్లయ్యాయి. ఇదీ నాటి సామాజిక నిజరూపం. దీనిపై ఎల్లోమీడియా 'అభివృద్ధి' అనే అంగవస్త్రాన్ని కప్పింది. ప్రచారం చేసింది. ప్రజలు నమ్మలేదు. ఎన్నికల్లో దారుణంగా దెబ్బతీశారు. అలిపిరి దాడి సాకుతో సానుభూతి డ్రామా నడిపినా జనం కనికరించలేదు.

మళ్లీ ఇప్పుడు ఆ దేవతా వస్త్రం చంద్రబాబుకు అవసరమైంది. ఎల్లో మీడియా ఇప్పుడు మరోసారి ఆ దేవతా వస్త్రాన్ని జనానికి చూపెట్టే ప్రయత్నం మొదలైంది. ఈసారి ఆయన అధికారంలోకి రాకపోతే నష్టపోయేది ఆంధ్రప్రదేశ్ ప్రజలే తప్ప ఆయన కాదట! ఎల్లో మీడియా ప్రజలను బెదిరించడం మొదలుపెట్టింది. సంకేతాన్ని గ్రహించిన చంద్రబాబు కూడా బెదిరిస్తున్నారు. 'నేను గెలవకపోతే మీకే నష్టమ'ని ప్రజల్నే దబాయిస్తున్నారు. ప్రజలు ఏరకంగా నష్టపోతారన్న ప్రశ్నకు అభివృద్ధి ఆగిపోతుందనేది వారి జవాబు. అసలు చంద్రబాబు చేసిన అభివృద్ధి ఏమిటి? ఈ ప్రశ్నకు వారి దగ్గర నుంచి వచ్చే సమాధానం పిట్టలదొర సంభాషణకు సరితూగుతుంది.

పీవీ సింధుకు బ్యాడ్మింటన్ నేర్పారట! సెల్‌ఫోన్ ఇండియాకు రావడానికి ఆయనే కారణమట! ఆయన లేకపోతే సెల్‌ఫోన్లను హిమాలయ పర్వతాలు అడ్డగించేవట! సానియా మీర్జాను టెన్నిస్‌లో ప్రోత్సహించిందీ, సత్య నాదెళ్లకు కంప్యూటర్‌లో ఆసక్తి కలిగించిందీ ఆయనేనని స్వయంగా వారే ప్రచారం చేసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించిన గ్రామ సచివాలయాలు కూడా తన ఐడియాయేనని ఈమధ్యనే చంద్రబాబు ఓ న్యూక్లియర్ మిసైల్‌ను జనం మీదకు వదిలారు. సచివాలయాలను ప్రారంభించినప్పుడు అదో పనికిరాని కార్యక్రమమని తానే దుమ్మెత్తి పోసిన వైనాన్ని ఆయన మరిచిపోయారు. దేశ విదేశాల నుంచి ప్రతినిధి బృందాలు వచ్చి ఈ వ్యవస్థను పరిశీలించి ప్రశంసిస్తుండటంతో బాబు బాణీ మారింది. ఇంకో రెండు మూడేళ్ల తర్వాత సచివాలయాలను, ఆర్బీకే కేంద్రాలను, వలంటీర్ వ్యవస్థను, ఫ్యామిలీ డాక్టర్‌ను, 'నాడు–నేడు' కార్యక్రమాలనూ ఎల్లో మీడియా చంద్రబాబు ఖాతాలో వేయకపోతే ఆశ్చర్యపడవలసిందే!

'అభివృద్ధి' అంటే ఏమిటనే ప్రశ్నకు ఈ ముఠా స్పష్టమైన సమాధానం ఎప్పుడూ చెప్పదు. అభివృద్ధి అనగా చంద్రబాబు అంతే! జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్ల కాలంలోనే (రెండేళ్లు కరోనా) ప్రభుత్వరంగంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని ప్రారంభించారు. అందులో ఐదు కాలేజీలు నిర్మాణం పూర్తిచేసుకొని వచ్చేయేడు తరగతులను ప్రారంభించబోతున్నాయి. చంద్రబాబు పద్నాలుగేళ్ల కాలంలో కట్టిన మెడికల్ కాలేజీ ఒక్కటి కూడా లేదు. 30 వేల కోట్ల ఖర్చుతో జగన్ ప్రభుత్వం నాలుగు గ్రీన్‌ఫీల్డ్ రేవు పట్టణాలను, తొమ్మిది ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని ప్రారంభించింది. పద్నాలుగేళ్ల బాబు పరిపాలనలో నిర్మించిన పోర్టు ఏమైనా ఉన్నదా? ఫిషింగ్ హార్బర్ ఒక్కటైనా ఉన్నదా? మత్స్యకారులు గుజరాత్ లాంటి దూరతీరాలకు వెళ్లి దోపిడీకి గురికావడమే కదా చంద్రబాబు హయాంలో జరిగింది.

భారీ పరిశ్రమలు, ఎమ్ఎస్ఎమ్ఈలు కలిసి ఈ మూడున్నరేళ్లలో కల్పించిన ఉద్యోగాలు 2,35,000. చంద్రబాబు మొన్నటి ఐదేళ్లలో ఇందులో సగం ఉద్యోగాలను కూడా పారిశ్రామికరంగంలో కల్పించలేదు. చంద్రబాబు ఐదేళ్ల కాలంలో సగటున ఏటా 11 వేల కోట్ల పెట్టుబడులు వస్తే, ఈ మూడున్నరేళ్లలో సగటున ఏటా 13 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. కోవిడ్ విజృంభించిన కాలం కూడా ఇదేనని గమనంలో ఉంచుకోవాలి. ఇవి కాకి లెక్కలు కావు, డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ అఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ గణాంకాల ఆధారంగా చెబుతున్నవి.

ఇక ప్రభుత్వరంగంలో చంద్రబాబు ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో చేసిన మొత్తం నియామకాలు 34 వేలు. ఈ మూడున్నరేళ్లలో ప్రభుత్వం చేసిన రెగ్యులర్ నియామకాలే 1,55,000. వీటికి అదనంగా 51 వేల మంది ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వోద్యోగులుగా మార్చడం జరిగింది. అదనంగా 38 వేల కాంట్రాక్టు ఉద్యోగులను నియమించారు. ఔట్‌సోర్సింగ్ ద్వారా 1,10,000 మందిని నియమించారు. గౌరవ వేతనంపై నియమితులైన 2,60,000 మంది వలంటీర్లు వీరికి అదనం. ఎక్కడైనా పోలిక ఉన్నదా? ఈ లెక్కలేవీ చంద్రబాబు పార్టీకీ, మీడియాకూ అవసరం లేదు. లెక్కల్లోకి పోతే బొక్కబోర్లా పడతామని తెలుసు. అభివృద్ధి అంటే చంద్రబాబు అనే నిర్వచనం చెప్పడం, దాన్ని బ్రాండింగ్ చేయడం, అమ్ముకోవడం, 'జయము జయము చంద్రన్న, జయము నీకు చంద్రన్న' అనే భజన గీతాన్ని పాడుకోవడం! ఎదుటి పక్షం మీద గోబెల్స్ ప్రచారం. అంతే! అదే వారి ఎజెండా!

అభివృద్ధి అంటే ఏమిటి? కొందరు కోటీశ్వరులు శత కోటీశ్వరులు, సహస్ర కోటీశ్వరులు కావడమా? బహుళ అంతస్తుల భవనాలు లేవడమా? ఇది కాదు అభివృద్ధి నిర్వచనమని ఇప్పుడు విజ్ఞులందరూ చెబుతున్నారు. ఈ భూమి,

'అభివృద్ధి' అంటే ఏమిటనే ప్రశ్నకు ఈ ముఠా స్పష్టమైన సమాధానం ఎప్పుడూ చెప్పదు. అభివృద్ధి అనగా చంద్రబాబు అంతే! జగన్‌మోహన్‌రెడ్డి మూడేళ్ల కాలంలోనే (రెండేళ్లు కరోనా) ప్రభుత్వరంగంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని ప్రారంభించారు. అందులో ఐదు కాలేజీలు నిర్మాణం పూర్తిచేసుకొని వచ్చేయేడు తరగతులను ప్రారంభించబోతున్నాయి. చంద్రబాబు పద్నాలుగేళ్ల కాలంలో కట్టిన మెడికల్ కాలేజీ ఒక్కటి కూడా లేదు. 30 వేల కోట్ల ఖర్చుతో జగన్ ప్రభుత్వం నాలుగు గ్రీన్‌ఫీల్డ్ రేవు పట్టణాలను, తొమ్మిది ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని ప్రారంభించింది. పద్నాలుగేళ్ల బాబు పరిపాలనలో నిర్మించిన పోర్టు ఏమైనా ఉన్నదా? ఫిషింగ్ హార్బర్ ఒక్కటైనా ఉన్నదా? మత్స్యకారులు గుజరాత్ లాంటి దూరతీరాలకు వెళ్లి దోపిడీకి గురికావడమే కదా చంద్రబాబు హయాంలో జరిగింది.

భారీ పరిశ్రమలు, ఎమ్ఎస్ఎమ్ఈలు కలిసి ఈ మూడున్నరేళ్లలో కల్పించిన ఉద్యోగాలు 2,35,000. చంద్రబాబు మొన్నటి ఐదేళ్లలో ఇందులో సగం ఉద్యోగాలను కూడా పారిశ్రామికరంగంలో కల్పించలేదు. చంద్రబాబు ఐదేళ్ల కాలంలో సగటున ఏటా 11 వేల కోట్ల పెట్టుబడులు వస్తే, ఈ మూడున్నరేళ్లలో సగటున ఏటా 13 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. కోవిడ్ విజృంభించిన కాలం కూడా ఇదేనని గమనంలో ఉంచుకోవాలి. ఇవి కాకి లెక్కలు కావు, డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ అఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ గణాంకాల ఆధారంగా చెబుతున్నవి.

భూమిపై ఉన్న గాలి, నీరు, వెలుతురు, చెట్టూ పుట్ట గుట్ట అన్నిటిపై సమస్త మానవాళితో పాటు జీవరాశి యావత్తు కూడా హక్కుదారులే. ఈతరం జీవులే కాదు, రానున్న వేలవేల తరాలకూ ఈ భూమాత ఆశ్రయం కల్పించవలసి ఉన్నది. అందువలన పర్యావరణ హితమైన అభివృద్ధి నమూనాను ఎంచుకోవలసి ఉన్నది. అభివృద్ధి కూడా సమ్మిళిత అభివృద్ధి కావాలి. సమాజ పరిణామ క్రమంలో వెనకబడిన జనసమూహాలన్నీ సాధికారతను సంతరించుకోవాలి. వారి శక్తి మేరకు పని దొరకాలి. అవసరం మేరకు భుక్తి దొరకాలి. ఈ భూగ్రహం అందరికీ ఉమ్మడి గృహం కావాలి. ఈ సదాశయంతోనే ఐక్యరాజ్య సమితి వారు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డిజి) పేరుతో ఒక ఆచరణీయ కార్యక్రమాన్ని 17 అంశాలతో ప్రతిపాదించారు. 2030లోగా అన్ని దేశాలూ ఈ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకూ – మన రాజ్యాంగ పీఠిక, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల్లోని అంశాలతో సాపత్యం కుదురుతుంది. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను దిక్సూచిగా ఎంచుకుంటూ బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఏకైక రాష్ట్రం మన దేశంలో ఆంధ్రప్రదేశ్ మాత్రమే. బడ్జెట్‌లకు ప్రేరణగా నిలుస్తున్న 'నవ రత్నాల' కార్యక్రమం గానీ, విద్యా రంగంలో, వైద్యరంగంలో, వ్యవసాయంలో తీసుకొస్తున్న విప్లవాత్మక సంస్కరణలు కానీ, ఇంటి గడపకు చేరుకుంటున్న పరిపాలనా, రాజకీయ సంస్కరణలు గానీ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలవైపు పడుతున్న అడుగులే! ఈ అడుగుజాడల్లో బురదను కూర్చడానికి బాబు సమేత ఎల్లో మీడియా ప్రయత్నిస్తున్నది. వారి అభివృద్ధి లక్ష్యం ఒక్కటే – 30 వేల ఎకరాల్లో తలపెట్టిన రియల్ ఎస్టేట్ వెంచర్ పునః ప్రారంభం కావడం!

vardhelli1959@gmail.com

కొత్త ప్రపంచాలకు కిటికీ

సందర్భం




కె.బి. గోపాలం

జేమ్స్ వెబ్‌స్పేస్ టెలిస్కోప్ 2022 జూలై నెలలో అంతరిక్షంలో అంతకుముందు అందని లోతుల చిత్రాలను పంపించింది. అందరూ ఆ దృశ్యాలను చూసి ఆనందించారు. చిత్రాలతోబాటే అప్పట్లో ఒక గ్రాఫ్‌ను కూడా ప్రకటించారు. అటువంటి వాటిని ఎవరూ పట్టించుకోకపోవడం మామూలే. ఆస్ట్రానమర్‌లు మాత్రం ఆ వంకర గీతను చూసి అవాక్కయినట్టు తరువాత తెలిసింది. మన గ్రహం మీద కాక మరెక్కడయినా జీవం కొరకు జరుగుతున్న వెదుకులాటలో ఈ గీత ఒక కొత్త అధ్యాయాన్ని మొదలుపెట్టింది.

ఎక్కడో మారుమూలన దాగి ఉన్న వాస్ప్ 96 బి అనే ఒక గ్రహం చుట్టూ వాతావరణంలో నీటి ఆవిరి ఉన్నట్టు ఈ గ్రాఫ్ ఆధారంగా అర్థమయింది. అసలు జేమ్స్ వెబ్ టెలిస్కోప్ వల్ల అవుతుంది అని ఎవరూ ఊహించని సమాచారాన్ని అది అందిస్తున్నది అంటున్నారు పరిశోధకులు. సుదూర ప్రాంతాల గ్రహాల చుట్టూ గల వాతావరణాల సంగతులను టెలిస్కోప్ తెలియజేస్తున్నదని అర్థం. కనిపించిన దృశ్యాల అందం కన్నా పరిశోధకులకు ఈ సమాచారం మరింత ఆసక్తికరంగా ఉంది అంటున్నారు. కనుకనే వారంతా గ్రాఫ్ గురించి మరింత పరిశోధనలకు పూనుకున్నారు. అంతకుముందెన్నడూ లేనంత వివరంగా, అజ్ఞాత ప్రపంచాల వాతావరణ సంగతులు తెలుసుకుంటున్నారు. అక్కడెక్కడయినా జీవం ఉంటేగింటే, వివరాలు తెలుసుకునే వీలు మాత్రం అందింది అంటున్నారు. అట్లాగని జీవం ఆనుపానులు దొరికినట్టే అనుకునే పద్ధతి సరికాదని మనకు తెలుసు.

గతంలో 2022లోనే హబుల్ టెలిస్కోప్ ఆధారంగా ఇటువంటి పరిశీలనలు సాగినాయి. కొత్త టెలిస్కోప్ హబుల్ కన్నా బలం గలది గనుక ఈసారి పరిశీలనలు మరింత బాగా సాగుతాయి. పరిశీలించదగిన గ్రహాలను ఇప్పటికే గుర్తించేశారు కూడా. జీవం ఉనికి పరిశోధన మరింత బాగా కొనసాగుతున్నది. 'గొప్ప ప్రయత్నం మరోసారి బలపడి ముందుకు జరిగే సందర్భం ఇది' అన్నారు జర్మనీ పరిశోధకురాలు లారా క్రెయిడ్‌బెర్గ్ ఈ మధ్యన.

కొంతకాలంగా సుదూర గ్రహాల వాతావరణంలోని మూలకాలు, రసాయన సమ్మేళనాల వివరాలు సేకరిస్తున్నారు. ఈ ప్రయత్నాలలో దుర్భిణీ యంత్రాల పాత్ర అందరికీ అర్థమయింది. ఇక జేమ్స్ వెబ్ టెలిస్కోప్ కారణంగా, మరింత లోతుగా అక్కడి వాతావరణాలలోకి చూడగలుగుతున్నారు. అందుకు ముఖ్యంగా మూడు కారణాలు



ఆధారంగా నిలిచి వీలు కలిగిస్తున్నాయి. ఈ టెలిస్కోప్ భూమి నుంచి చాలా దూరంలో ఉంది. గమ్యాలను నిశ్చలంగా, నిశితంగా గమనించి ఎక్కువ లోతైన వివరాలను సేకరించగలుగుతుంది. తక్కువ బలంగల సంకేతాలను గూడా అది గుర్తించ గలుగుతుంది. ఈ టెలిస్కోప్‌లోని అద్దం డయామీటర్ 6.5 మీటర్లు. హబుల్ అద్దం 2.4 మీటర్లు మాత్రమే. అంటే కొత్త టెలిస్కోప్ ఎక్కువ కాంతిని, మరీ చిన్న వివరాలను కూడా చూడగలదు. ఇక ఇన్‌ఫ్రారెడ్ వర్ణపటం మొత్తాల్ని జేమ్స్ వెబ్ పరిశీలించగలుగుతుంది అన్నది మూడవ అంశం. అంటే గ్రహాల వాతావరణాలలోని రసాయనాల వివరాలు మరింతగా అర్థం అవుతాయి.

ఒక నక్షత్రం చుట్టూ, సూర్య గోళం చుట్టూ మన భూగ్రహంలాగే తిరుగుతున్న గ్రహాలను మరింత బాగా పరిశీలించి జీవం ఉనికి నిర్ధారించడం సులభంగా వీలవుతుందని తేలిపోయింది. ఈ గమ్యం కొరకు పరిశీలించ వలసిన మరో రెండు మూడు సుదూర గ్రహాలు ఈ పట్టికలో ఉన్నాయి. ఇవన్నీ తమ తమ నక్షత్రాల చుట్టూ, జీవం ఉండగల దూరాలలో తిరుగుతున్నాయి. వాటి మీద నీరు ఉండే వీలు ఉందని అర్థం. అయితే అవన్నీ భూమికన్నా చిన్నవి అయితే, వాటి వాతావరణం కూడా తక్కువగా ఉంటుంది. అవి తిరుగుతున్న నక్షత్రాలు కూడా సూర్య గోళానికి సమంగా వేడి గలవి కావు. భూమి నుంచి నలభై కాంతి సంవత్సరాల దూరంలో ఉన్న ట్రాపిస్ట్ గ్రహాలు, తమ నక్షత్రాలకు మరీ దగ్గరగా ఉన్నాయి. ఆ నక్షత్రాలు చల్లగా ఉన్నాయి. అంటే సూర్యునితో పోలిస్తే, అంత వేడిగలవి కావు.

మనమిప్పుడు ఆక్సిజన్ పీల్చి బతుకుతున్నాము. కానీ భూమి మీద మొదట్లో ఉన్న జీవులు కిరణజన్య సంయోగ క్రియ ద్వారా శక్తిని సిద్ధం చేసుకుని ఆక్సిజన్‌ను, ఇప్పటి మొక్కల్లాగే వదిలిపెట్టేవి. ఆ వాయువును వాడుకుని బతికే జీవులు, ఆ తరువాత వచ్చాయి. మొత్తానికి సుదూర గ్రహాల వాతావరణంలో ఆక్సిజన్, మీథేన్ ఉన్నట్టు తెలిస్తే, అక్కడ జీవం ఉన్నదని సూచన అనుకోవచ్చు. జీవులుంటేనే ఈ వాయువులుంటాయి. 'అనుకోని చోట, జీవం సంకేతాలు కనబడితే, అంతకన్నా ఆశ్చర్యం లేదు' అంటారు పరిశోధకులు డెమింగ్.

నిజానికి ఈ పరిశోధన కొత్త దారులు తొక్కుతున్నది. మరిన్ని రకాల రసాయనాల ఆధారంగా జీవం ఉనికిని గుర్తించవచ్చు. జేమ్స్ వెబ్‌తో ఈ అవకాశం పెరుగుతున్నది. త్వరలోనే ఆశ్చర్యకరమైన సంగతులు తెలిసే అవకాశం ఉంది. విశ్వంలో మనకు తోడుగా మరెక్కడా జీవులు లేవా? లేరా? అన్న ప్రశ్నకు జవాబు దొరుకుతుందేమో! ఓపికగా ఎదురుచూడటం ఒకటే దారి.

వ్యాసకర్త రచయిత, అనువాదకుడు

వైరాగ్య స్థితి

శుక మహర్షులవారు ఆజన్మ బ్రహ్మచారులుగా, పరమ వైరాగ్య సంపన్నులుగా గణుతికెక్కినవారు. వారి పరమ వైరాగ్య స్థితికి అద్దం పట్టేదే ఈ సంఘటన.

నారద మహర్షి, శుక మహర్షి ఇద్దరూ కలిసి ఒకసారి జనక మహారాజు ఇంటికి వచ్చారు. వచ్చిన వారిద్దరిలో ఎవరికి ముందు అర్ఘ్యపాద్యాదులిచ్చి గౌరవించాలో ఆ మహారాజుకి అర్థం కాలేదు.

జ్యోతిర్మయం

అతడి భార్య అప్పుడే తలారా స్నానం చేసి, దొడ్లో కురులారబెట్టుకొంటోంది. భర్త పరిస్థితి గమనించి 'మీరు ఉండండి, నేను వెళ్లి తెలుసుకొని వస్తాను' అని ఎలాగ ఉన్న ఆమె అలాగే వారున్న చోటుకి వచ్చింది.

నారదుడేమో వృద్ధుడు. శుకుడు మంచి యౌవనంలో ఉన్నాడు. ఇద్దరూ కాస్త ఎడంగా పక్కపక్కనే కూర్చొని ఉన్నారు. ఆమె వచ్చి ఇద్దరి మధ్య కూర్చున్నది. ఆమె శరీరం ఎక్కడ తగులుతుందో అని నారదుడు పక్కకు ఒరిగాడు. శుకుడికి ఆ ధ్యాసే లేదు. అతడిలో ఏ వికారమూ కలగలేదు. కదలకుండా అలాగే కూర్చున్నాడు.

ఆ పుణ్యాత్మురాలు లోనికి వెళ్ళి భర్తతో చెప్పింది, 'చిన్నవాడైనా శుకుడికే ముందు అర్ఘ్య పాద్యాదులిచ్చి గౌరవించండి' అని!

– దీవి సుబ్బారావు

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

టోల్ ఫ్రీ నం: 1800 425 9899

శబరిమలకు ప్రత్యేక రైలు

లక్ష్మీపురం(గుంటూరువెస్ట్): శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్ మీదుగా ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు సీనియర్ డీసీఎం ఆంజనేయులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసాపురం–కొట్టాయం (07143) రైలు డిసెంబర్ 22న, కొట్టాయం–నరసాపురం (07144) రైలు డిసెంబర్ 24వ తేదీన నడుస్తాయని పేర్కొన్నారు.

మూడు రాజధానులకు విశాఖ జెడ్పీ మద్దతు

- సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

సాక్షి, విశాఖపట్నం: రాష్ట్రంలో మూడు రాజధానులకు మద్దతుగా విశాఖ జిల్లా పరిషత్ సభ్యులు తీర్మానం చేశారు. విశాఖ జెడ్పీ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఉమ్మడి విశాఖ జిల్లాలోని జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఇతర సభ్యులు హాజరయ్యారు. సమావేశం అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న మూడు రాజధానులకు మద్దతు తెలుపుతూ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గ్రామ/వార్డు సచివాలయాలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కింద మంజూరు చేసిన రూ.20 లక్షలను.. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సచివాలయాలకు రూ.40 లక్షలకు పెంచుతూ సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మరో తీర్మానం చేశారు. మరోవైపు విశాఖ జిల్లా పరిషత్ 2023–24 ఆర్థిక సంవత్సరానికి రూ.982.88 కోట్ల అంచనా బడ్జెట్‌కు సర్వసభ్య సమావేశం ఆమోదం తెలిపింది.

ఇంద్రజ వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరిస్తుంది

- కలెక్టర్ శ్రీకేశ్ బి.లాఠకర్
- సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.లక్ష అందజేత



ఇంద్రజ తల్లి కృష్ణవేణికి చెక్కు అందజేస్తున్న కలెక్టర్ శ్రీకేశ్ బి.లాఠకర్

శ్రీకాకుళం పాతబస్టాండ్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చిన్నారి మీసాల ఇంద్రజకు అవసరమైన వైద్యాన్ని ప్రభుత్వమే ఉచితంగా చేయిస్తుందని కలెక్టర్ శ్రీకేశ్ బి.లాఠకర్ అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.లక్ష చెక్కును ఇంద్రజ తల్లి కృష్ణవేణికి శనివారం తన చాంబర్‌లో కలెక్టర్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ చిన్నారి వైద్య పరీక్షలు, పర్యవేక్షణ కోసం జెమ్స్ ఆస్పత్రిలో ఉంచామని తెలిపారు. తల్లిదండ్రుల కోరిక మేరకు శ్రీకాకుళం, విశాఖపట్నం లేదా హైదరాబాద్ ప్రాంతాల్లో ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయిస్తామని చెప్పారు. న్యూరోసర్జన్ డాక్టర్ కృష్ణచైతన్య, జెమ్స్ ప్రాంతీయ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ పి.ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayIndia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును
ఓపెన్ ఇ-టెండరు నోటీసు నం. DRM/Works/SC/173/2022/OT, తేది : 26.11.2022

దిగువ తెలిపిన పనుల కోసం భారత రాష్ట్రపతి తరఫున దిగువ సంతకందారు 19.12.2022న 14.00 గం.వరకు ఇ-టెండరు కోరుతున్నారు.

1. ఇ-టెండరు నం. : 173_S_SC_22_OT. పని పేరు : SC డివిజన్ : KZJ-BZA సెక్షన్-LCలకు బదులుగా రోడ్ అండర్ బ్రిడ్జి (RUB) ప్రతిపాదిత నిర్మాణం 1) ఎయిర్ పుషింగ్ పద్ధతి ద్వారా CKN-BKL స్టేషన్ల మధ్య కి.మీ. 506/26-28 వద్ద ప్రికాస్ట్ RCC బాక్స్ సైజ్ 1X5.50X5.00m గా LC No. 114 (M) up, dn & మూడవ లైన్ పోర్షన్. 2. ఎయిర్ పుషింగ్ పద్ధతి ద్వారా CKN-BKL స్టేషన్ల మధ్య కి.మీ. 509/12-14 వద్ద ప్రికాస్ట్ RCC బాక్స్ సైజ్ 1X5.50X5.00mగా LC No. 115A(M) Up, Dn & మూడవ లైన్ పోర్షన్, 3) బాక్స్ పుషింగ్ పద్ధతి ద్వారా MDR-TNGM స్టేషన్ల మధ్య కి.మీ. 553/4-6 వద్ద ప్రికాస్ట్ RCC బాక్స్ సైజ్ 1X5.50X5.00M గా LC No. 124(M) Up, Dn & మూడవలైన్ పోర్షన్, 4) బాక్స్ పుషింగ్ పద్ధతి ద్వారా YP-GNN స్టేషన్ల మధ్య కి.మీ. 552/0-2 వద్ద ప్రికాస్ట్ RCC బాక్స్ సైజ్ 1X5.50X5.00M గా LC No. 134(M) Up, Dn & మూడవలైన్ పోర్షన్, 5) బాక్స్ పుషింగ్ పద్ధతి ద్వారా CVV-KI స్టేషన్ల మధ్య కి.మీ. 562/8-10 వద్ద LC No. 138(M) Up, Dn & మూడవలైన్ పోర్షన్. సుమారు టెండరు విలువ : రూ. 39,79,24,203/-. బయానా : రూ. 21,39,700/-. పూర్తి చేయవలసిన కాలం : 12 నెలలు. నిర్వహణ కాలం : 36 నెలలు.

1. టెండరుదారు ఇ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనవలెను మరియు మాన్యువల్ ఆఫర్లు పరిశీలించబడవు.
2. కాగోరు టెండరుదార్లందరూ ఆన్‌లైన్ చెల్లింపుల విధానం ద్వారా మాత్రమే బయానా మొత్తం చెల్లించవలసిందిగా కోరబడుచున్నారు.
3. ఎట్టి కారణాలు తెలియజేయకుండా టెండరును రద్దు చేయుటకు రైల్వేకు హక్కు కలదు.
4. కాగోరు టెండరుదార్లందరూ GSTIN ఐడెంటిఫికేషన్ నంబర్లను పొంది, తమ ఆఫర్లతో దాఖలు చేయవలసిందిగా సూచించబడుతున్నారు.

సీనియర్ DEN/కో-ఆర్డినేషన్/సికింద్రాబాద్
A1396

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

రామలు రాలేదేంటో!

గోదారి తీరంలో లభించే ప్రత్యేకమైన చేపలు 'రామలు'
ఎక్కడ పుట్టినా శ్రీరామ నవమి నాటికి భద్రాచలం చేరిక వీటి ప్రత్యేకత
గోదావరి.. ఉప్పుటేరులు.. మడ అడవులే వీటి ఆవాసం
రామల జాడలేక అల్లాడుతున్న మాంసాహార ప్రియులు
అంతరించిపోతున్న అరుదైన మత్స్య జాతి!



'రామలు'.. గోదావరి జిల్లాల్లో పులసలకు మించి క్రేజ్ ఉండే చిన్నపాటి చేపలివి. 9 అంగుళాల పొడవున.. పాము ఆకారంలో ఉండే ఈ జాతి చేపలు ఏ ప్రాంతంలో ఉన్నా.. నదుల ద్వారా ప్రయాణం సాగించి సీతారాముల కల్యాణం (శ్రీరామనవమి)లోగా భద్రాచలం చేరి తరిస్తాయన్నది ఓ కథనం. అందుకే వీటికి 'రామ'లు అనే పేరొచ్చిందని చెబుతారు. ఈ ఏడాది ఎక్కడా రామల జాడ కనిపించలేదు. సీజన్ ముగిసిపోతున్నా గోదావరి ఏ పాయలోనూ వాటి ఆచూకీ నేటికీ లభించలేదు

సాక్షి ప్రతినిధి, కాకినాడ: గోదావరి జిల్లాల్లో మాత్రమే లభించే అరుదైన చేప జాతుల్లో ఒకటైన 'రామలు' జాడ ఈ ఏడాది ఎక్కడా కనిపించకపోవడంతో మాంసాహార ప్రియులు అల్లాడిపోతున్నారు. సముద్ర తీరాన గోదావరి పరీవాహక ప్రాంతంలోని మడ అడవులు, ఉప్పునీటి ఏరుల్లో మాత్రమే ఇవి అరుదుగా లభిస్తాయి. వీటికి సుడపోక్రిప్టస్, ఇలాంగాటస్ అనే శాస్త్రీయ నామాలు ఉన్నాయి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని గోదావరి పరీవాహక ప్రాంతాల్లో లభించే ఈ అరుదైన చేపలకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఎంతోమంది ప్రియులున్నారు. కోనసీమ జిల్లా రాజోలు దీవిలోని గూడపల్లి, కాట్రేనిపాడు, గోగన్నమఠం, పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు తదితర ప్రాంతాలు రామలకు ప్రసిద్ధి. అక్టోబర్, నవంబర్ నెలల్లో రామలు లభిస్తాయి. నాచునే ఆహారంగా తీసుకుంటాయి.

పులసను మించి క్రేజ్

ఏడాదికి ఒకసారి మాత్రమే లభించే పులసలకు మించిన క్రేజ్ రామలకు ఉంది. రుచిలో మరే చేపలకు లభించని ఆదరణ వీటి సొంతం. రామల కూరకు ఈ ప్రాంతంలో మంచి డిమాండ్ ఉంది. మసాలా దట్టించి ఇగురు.. అదే సీజన్‌లో కాసే లేత చింతకాయలతో కలిపి పులుసు పెడితే ఆహా ఏమి రుచి అంటూ మాంసాహార ప్రియులు లొట్టలేసుకుని వీటిని ఆరగిస్తారు. చింతకాయలతో కలిపి వీటిని కూర వండితే ఆ వాసన ఊరి పొలిమేర దాటాల్సిందే. సీజన్ ముగిసిపోతున్నా గోదావరిలో ఏ పాయలోనూ రామలు ఆచూకీ ఇంతవరకు లభించలేదు. రామ సైజును బట్టి ధర పలుకుతుంది. సాధారణంగా రామ సైజు 9 అంగుళాల వరకు ఉంటుంది. ఒక్కో రామ ధర రూ.40 నుంచి రూ.50 పలుకుతుంది. సైజు చిన్నదైతే తక్కువ పరిమాణంలో ఉంటే రామ ఒక్కొక్కటీ రూ.18 నుంచి రూ.20 చొప్పున విక్రయిస్తారు.

ఈ ఏడాది వీటి జాడ లేదు

కొంతకాలంగా రామలు తగ్గిపోతున్నాయి. ఈ ఏడాది గోదావరి, సముద్ర తీరం చెంతన ఎలాంటి జల వనరుల్లోనూ వీటి జాడ కనిపించలేదు. ఈ మధ్య కాలంలో చేపల చెరువుల్లోనూ రామలను పెంచుతున్నారు. అయితే, గోదావరి వెంట సెలయేరులు, బోదెల్లో సహజంగా పెరిగే రామలకు ఉండే రుచి వీటికి రావడం లేదు.

చేదు కట్టుకు డిమాండ్ ఎక్కువ

సాధారణంగా చేపలలో ఉండే చేదు కట్టును తొలగించాకే వంటకు వినియోగిస్తారు. అయితే, రామలను చేదు కట్టుతోనే కూర వండుతారు. రామలలో ఉండే చేదు కట్టు జీర్ణాశయానికి, శరీర పటుత్వానికి ఉపయోగపడుతుందని మత్స్యశాఖ అధికారులు, మత్స్యకారులు చెబుతున్నారు.

ఇంటికొచ్చే వరకు బతికే ఉంటుంది



అక్టోబర్ నుంచి డిసెంబర్ మొదటి వారంలోపు మాత్రమే రామలు లభిస్తాయి. పులసలు మాదిరిగానే ఇవి రుచిలో మేటిగా ఉంటాయి. ఇటీవల వీటి జాడ తగ్గిపోయింది. అక్కడక్కడా చెరువుల్లో పెంచుతున్నా వాటికి పెద్దగా రుచి ఉండదు. చేప ఒకసారి రుచి చూస్తే ఇక వదలరు. రామలను నీటిలోనే ఉంచి విక్రయిస్తారు. ఇంటికి తీసుకువెళ్లే వరకు బతికి ఉండే అరుదైన చేప ఇది. **– చిట్టూరి గోపాలకృష్ణ, శాస్త్రవేత్త, మత్స్యశాఖ**

రామలు అంతరించిపోతున్నాయి



రామలు అంతరించిపోతున్నాయి. మాకు రామల సీజన్‌లో ఆదాయం బాగా వచ్చేది. వాటి ఆవాసాలకు ఇబ్బంది కలగడంతోపాటు చైనా గొరకలు విపరీతంగా పెరిగి ఇలాంటి చేపలను తినేస్తున్నాయి. దీనివల్ల అరుదైన రామల చేప అంతరించిపోయే పరిస్థితి ఏర్పడింది. **– ఓలేటి అమావాస్యరాజు, మత్స్యకారుడు, గోగన్నమఠం**

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత టీచర్లదే

- రాష్ట్ర పరీక్షల విభాగం డైరెక్టర్ డి.దేవానందరెడ్డి
- 13 జిల్లాల్లోని 13 మంది ఉపాధ్యాయులకు సన్మానం



13 జిల్లాల నుంచి ఎంపికైన రాష్ట్ర ఉత్తమ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు

రామవరప్పాడు: విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని రాష్ట్ర పరీక్షల విభాగం డైరెక్టర్ డి.దేవానందరెడ్డి అన్నారు. విజయవాడ రూరల్ మండలం నిడమానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర ఉత్తమ అవార్డుల ప్రదానం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవానందరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల స్థాయిని అంచనా వేసి విద్యాబోధన చేయాలన్నారు. ఏపీఎస్ఎస్‌టీఎఫ్ స్టేట్ జనరల్ సెక్రటరీ గుర్రం మురళీమోహన్ మాట్లాడుతూ 2010 నుంచి ఈ ఫోరం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం 13 జిల్లాల్లోని ఉత్తమ ఉపాధ్యాయులైన బండి రాము (గుంటూరు జిల్లా), దేవరకొండ శ్రీనివాస్ (వెస్ట్ గోదావరి), పి.ప్రవీణ్ గురు (నెల్లూరు), జెల్లీ శేఖర్ బాబు (ప్రకాశం), సురేషబాబు (కృష్ణా), ఎస్ఎంటీ బి.శ్రీవాణి (కర్నూల్), కె.శ్రీదేవి (అనంతపురం), ఎ.గోవిందరావు (విజయనగరం), బాడన రాజు (శ్రీకాకుళం), జాన్‌ప్రసాద్ (ఈస్ట్ గోదావరి), కె.హరి మధుసూదన్‌రావు (కడప), శేఖరమహంతి కృష్ణారావు (విశాఖపట్నం), సుధాకర్ (చిత్తూరు)లను ఘనంగా సన్మానించారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
ఇ-వేలం ప్రకటన
పని పేరు: M/s. APTS (కొనుగోలు), విజయవాడ వారి ద్వారా తిరుపతి వద్ద DPW స్టోర్స్ వద్ద ఉన్న స్క్రాప్ మెటీరియల్స్ అమ్మకం. స్క్రాప్ మెటీరియల్స్ తనిఖీ 05-12-2022 & 06-12-2022 నుండి ప్రారంభం అవుతుంది మరియు ఇ-వేలం 08-12-2022న ఉ.11.00 గం.లకు ప్రారంభమై సా.5.00 గం.ల వరకు జరుగును. నియమ నిబంధనలతో పాటు తదుపరి వివరాల కోసం https://konugolu.ap.gov.in/ దర్శించండి.
Roc No.PR4/13948/Adv.No.296/PRO/2022, Dt: 26.11.2022 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

సెంట్రల్ రైల్వే
రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్
OPM కన్వర్షన్ ఆఫీస్ బిల్డింగ్, P.D' మెల్లో రోడ్, వాడిబందర్, ముంబై – 400010
సూచనాత్మక ప్రకటన
ఎంప్లాయిమెంట్ ప్రకటన నం.RRC/CR/01/2022 తేది: 26/11/2022

స్లాట్ తెరుచు తేది మరియు సమయం	28/11/2022, 10.00 గం.
స్లాట్ ముగింపు తేది మరియు సమయం	12/12/2022, 18.00 గం.

2022-23 సంవత్సరానికి స్పోర్ట్స్ & గైడ్స్ కోటా క్రింద దిగువ తెలిపిన ఉద్యోగాలను భర్తీచేయడానికి అర్హతగల స్పోర్ట్స్ & గైడ్స్ కోటా అభ్యర్థుల నుండి సెంట్రల్ రైల్వే ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతోంది.

క్ర.సం.	ఉద్యోగం	లెవల్ (VIIth PC ప్రకారం)	కోటా	డిస్ట్రిబ్యూషన్
1	లెవల్-2 (Gr. C)	19,900 - 63,200	02	సెంట్రల్ రైల్వేలో ఎక్కడైనా
2	లెవల్-1 (ఇంతకుముందుGr. D)	18,000 - 56,900	10	BB, BSL, NGP, SUR & PA (*) ప్రతీ డివిజన్ కోసం 02 ఉద్యోగాలు

గమనిక: (*) BB- ముంబై, BSL- భుసావల్, NGP- నాగ్‌పూర్, SUR- సోలాపూర్, PA-పుణె
➢ సవివరమైన ప్రకటన కోసం దర్శించండి RRC/CR వెబ్‌సైట్: www.rrccr.com, సదరు ప్రకటన 26/11/2022 నుండి అందుబాటులో ఉంటుంది.
చైర్మన్, RRC
రైల్‌మదద్ హెల్ప్‌లైన్ 139 599

Roc. No. 1270/2022/E1, Dt: 26-11-2022.
PULIVENDULA MUNICIPALITY
TENDER NOTICE (Expression of Interest) 2nd Call
The Commissioner, Pulivendula Municipality invites 2nd Call sealed quotations to preparation of DPRs for the following works.
1. DPR Preparation for Strom Water Drains in Pulivendula Municipality.
2. DPR Preparation for CC roads and Developmental Works in Pulivendula Municipality.
3. Preparation of Designs for MEPMA Meeting Hall, Gayathri Temple, Formation of Retaining wall and Gravel road at Ulimella lake, construction of church at Yarragudipalli, Laying of CC road and pipeline at Pedda Kondappa colony, Nagarigutta in Pulivendula Municipality.
The interested firms having experience in the preparation of DPRs, to undertake the above scope of works. The sealed quotations are invited separately for each work and should reach this office along with relevant documents together with initial amount of Rs. 10,000/- in Demand Draft (Non-Refundable). For any details contact Municipal Engineer: 9866556185.
Start date of submission of bids : 28-11-2022 at 4.00 PM
Last date of Receipts of bids : 05-12-2022 at 4.00 PM
Opening of Bids : 05-12-2022 at 4.30 PM
COMMISSIONER
Pulivendula Municipality

విద్యార్థులు ప్రతిభకు పదును పెట్టాలి

- రేపటి తరానికి అవసరమైన టెక్నాలజీ రూపొందించాలి
- ఏపీ పాలిటెక్ ఫెస్ట్ ముగింపు వేడుకల్లో హోంశాఖ మంత్రి వనిత



చోడవరం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ విద్యార్థులకు మొదటి బహుమతి రూ.లక్ష చెక్కు అందజేస్తున్న మంత్రులు వనిత, జోగి రమేష్

లబ్బీపేట(విజయవాడతూర్పు): విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెట్టాలని, సృజనాత్మకంగా ఆలోచించి వచ్చే తరానికి అవసరమైన టెక్నాలజీని రూపొందించాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. విజయవాడలోని ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీ సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఏపీ పాలిటెక్ ఫెస్ట్ శనివారం ముగిసింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న తానేటి వనిత మాట్లాడుతూ విద్యార్థులు కాలేజీల్లో ఉండగానే టెక్నాలజీపై పట్టు సాధించాలని, సృజనాత్మకతను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. తద్వారా దేశ, విదేశాల్లో ఎక్కడికి వెళ్లినా రాణించగలరని చెప్పారు. అందరి కుటుంబాల్లో విద్యాదీపాలు వెలిగించాలనేది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని తెలిపారు. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నతంగా ఎదగాలని, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. అనంతరం పాలిటెక్ ఫెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. అనకాపల్లి జిల్లా చోడవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు మొదటి స్థానంలో నిలిచి రూ.లక్ష నగదు బహుమతి అందుకున్నారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ సి.నాగరాణి, సంయుక్త సంచాలకులు పద్మారావు, కార్యదర్శి విజయ్‌భాస్కర్, కాకినాడ ప్రాంతీయ సంచాలకులు సత్యనారాయణమూర్తి, నిర్మల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో పెరిగిన వైద్యులు

2015లో రాష్ట్రంలో పీహెచ్‌సీల్లో ఖాళీగా 858 వైద్య పోస్టులు

- అప్పట్లో 1,412 మంది వైద్యులు మాత్రమే అందుబాటులో ఉన్న పరిస్థితి
- 2021 నాటికి అందుబాటులోకి 2001 మంది వైద్యులు
- రాష్ట్రంలో 2018లో 29గా ఉన్న శిశు మరణాల రేటు
- 2020 నాటికి 24కు తగ్గుదల
- ఆర్బీఐ హ్యాండ్ బుక్ నివేదికలో వెల్లడి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రజలందరికీ ప్రభుత్వ వైద్యం అందాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆకాంక్షకు అనుగుణంగా ప్రభుత్వం వైద్య, ఆరోగ్య సేవలపై దృష్టి పెట్టింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంతో పోలిస్తే వైఎస్సార్‌సీపీ పాలనలో రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య సేవలు గణనీయంగా మెరుగుపడ్డాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యుల అందుబాటు పెరిగింది. శిశు మరణాల రేటు తగ్గింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన 'హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ఆన్ ఇండియన్ స్టేట్స్ 2021-22' నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం.. 2015లో అప్పటి ప్రభుత్వం 2,270 వైద్య పోస్టులను మంజూరు చేస్తున్నట్లు ఘనంగా ప్రకటించింది. వాస్తవానికి పీహెచ్‌సీల్లో 1,412 మంది వైద్యులు మాత్రమే ఉండేవారు. మిగిలిన 858 పోస్టులు ఖాళీగానే ఉండేవి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ పీహెచ్‌సీల్లో రెండు వైద్య పోస్టులను తప్పనిసరి చేసింది. ఇందుకు అనుగుణంగా చర్యలు కూడా చేపట్టింది. దీంతో 2015తో పోలిస్తే 2021 నాటికి పీహెచ్‌సీల్లో వైద్యుల సంఖ్య పెరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 1,142 పీహెచ్‌సీలకు 2146 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. 2021లో ఆర్బీఐ లెక్కలు చేపట్టే నాటికి 2,001 మంది వైద్యులు పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉన్నారు. 145 పోస్టులు ఖాళీగా ఉండేవి. ఈ ఖాళీ పోస్టులతో పాటు, ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు ఉండేలా అదనపు పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తోంది.

తగ్గిన శిశు మరణాలు

రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో శిశు మరణాల రేటు కూడా తగ్గింది. 2018లో సగటున వెయ్యి ప్రసవాలకు 29 శిశు మరణాలు ఉండేవి. ఈ రేటు 2019లో 25కు, 2020లో 24కు పడిపోయింది. జాతీయ స్థాయికన్నా మన రాష్ట్రంలో శిశు మరణాల రేటు తక్కువగా ఉంటోంది. 2020లో జాతీయ శిశు మరణాల రేటు 28గా నమోదైంది.

9 ఏళ్లు పెరిగిన ఆయుర్దాయం

వైద్య సౌకర్యాలు ప్రజలకు ఆరోగ్యంపై వ్యక్తిగత శ్రద్ధ పెరగడం వంటి కారణాలతో దేశ వ్యాప్తంగా ప్రజల సగటు ఆయుర్దాయం పెరిగింది. ఇదే పద్ధతిలో రాష్ట్రంలోనూ ఆయుర్దాయం పెరిగింది. 1991–95 మధ్య రాష్ట్రంలో మనిషి ఆయుర్దాయం 61.8 సంవత్సరాలు, దేశంలో 60.3 సంవత్సరాలుగా ఉండేది. 2015–19 నాటికి దేశంలో 69.7 సంవత్సరాలకు, రాష్ట్రంలో 70.3 సంవత్సరాలకు పెరిగింది. పురుషుల కంటే మహిళల ఆయుర్దాయం ఎక్కువగా నమోదైంది. 2015–19 మధ్య రాష్ట్రంలో పురుషుల ఆయుర్దాయం 68.9 సంవత్సరాలు, మహిళల్లో 71.8 ఏళ్లుగా నమోదైంది.

చినగంజాం-కరవది మధ్య మూడో లైన్ రెడీ

- విద్యుదీకరణ పూర్తి

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలోని చినగంజాం-కరవది సెక్షన్‌ల మధ్య 23.5 కిలో మీటర్లు విద్యుదీకరణతో మూడో లైన్ నిర్మాణం పూర్తయింది. ఈ నూతన మూడో లైన్‌పై శనివారం రైళ్ల రాకపోకలు ప్రారంభించారు. దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాలతో దక్షిణాది రాష్ట్రాలను అనుసంధానించడంలో కీలకపాత్ర పోషిస్తున్న విజయవాడ డివిజన్‌లో ప్రయాణికుల రైళ్లు, సరుకు రవాణా రైళ్లను క్రమబద్ధీకరించేందుకు దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నిత్యం రద్దీగా ఉండే విజయవాడ-గూడూరు సెక్షన్‌లోని గ్రాండ్ ట్రంక్ మార్గంలో 288 కిలో మీటర్ల మేర విద్యుదీకరణతో మూడో లైన్ నిర్మాణ పనులకు 2015–16 ఆర్థిక సంవత్సరంలో రూ.3,246 కోట్లు మంజూరు చేశారు. ఈ పనులను ఆర్‌వీఎన్‌ఎల్ సంస్థకు అప్పగించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే 2021 మార్చిలో ఉలవపాడు-కావలి సెక్షన్‌ల మధ్య 29 కిలో మీటర్లు, 2021 డిసెంబర్‌లో తలమంచి-బిట్రగుంట-వెంకటేశ్వరపాలెం మధ్య 24.8 కి.మీ., 2022 మార్చిలో వెంకటేశ్వరపాలెం-కావలి మధ్య 12.2 కి.మీ., 2022 సెప్టెంబర్‌లో తలమంచి-నెల్లూరు సెక్షన్‌ల మధ్య 17 కి.మీ. పనులను పూర్తిచేసి ప్రారంభించారు. మొత్తం 288 కిలో మీటర్లకు గానూ, తాజాగా చినగంజాం-కరవది సెక్షన్‌లతో కలిపి 106.5 కిలో మీటర్లు మూడో లైన్, విద్యుద్దీకరణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. చినగంజాం-కరవది సెక్షన్‌లో విద్యుదీకరణతో మూడో లైన్ నిర్మాణ పనులు పూర్తి చేసిన అధికారులు, ఆర్‌వీఎన్‌ఎల్ సంస్థ ప్రతినిధులను దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ అభినందించారు.

HEAVY WATER PLANT (MANUGURU)
NOTICE INVITING e-TENDERS
The General Manager, Heavy Water Plant, Manuguru invites on behalf of President of India, online item rate bids on two bid system for following work :

Tender No. :	HWPM/DGM(U)/CPP/EU/GR-II/2022-23/VFD Servicing/04, Dt. : 19-11-2022
Name of the Work :	"02 Years Servicing of Variable Frequency Drive "VFD" Panels at Captive Power Plant, HWP (M)".
Estimated Cost : ₹. 9,51,500/- Including GST.	Earnest Money Deposit : ₹. 19,030/-
Period of completion :	Work shall be completed within 02 Years (i.e. 24 Calendar Months) from the date of commencement/Start of Work.
Date of availability of Tender Documents :	25-11-2022 (10-00 hrs.) to 10-12-2022 (18-00 hrs.)
Last Date & Time of submission of bid :	On Dt. 10-12-2022 upto 18-45 hours.
Date & Time of online opening of Technical Bid (Part-1) :	On 20-12-2022 at 14-30 hrs.

The bid forms and other details can be obtained from the website https://eprocure.gov.in/eprocure/app.
The Notice is also available on www.hwb.gov.in
Sd/-
सं.No. आपवसं (म) HWP(M)/ प्रशा (सा) Admn(G)/एनआईटी NIT/19/2022/2133 Dt. 26-11-2022. (Signature of tender inviting authority)

తెలుగు తమ్ముళ్ల తన్నులాట!

- కొవ్వూరులో భగ్గుమన్న విభేదాలు
- జవహర్ వర్సెస్ వ్యతిరేకవర్గం
- దళితుడైనందునే అవమానించారని జవహర్ వర్గీయుల ఆగ్రహం
- సర్దిచెప్పిన గోరంట్ల బుచ్చయ్యచౌదరి



బుచ్చయ్య చౌదరి వాహనం ముందు బైఠాయించిన టీడీపీ కార్యకర్తలు

కొవ్వూరు: టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన నిమిత్తం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం తెలుగు తమ్ముళ్ల తన్నులాటకు దారి తీసింది. తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో లిటరరీ క్లబ్ కళ్యాణ మండపం ఇందుకు వేదికయ్యింది. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి సమక్షంలో ద్విసభ్య కమిటీ సభ్యులను వేదికపైకి ఆహ్వానించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కేఎస్ జవహర్‌ను వేదికపైకి ఆహ్వానించాలని కమిటీ సభ్యులకు బుచ్చయ్య చౌదరి సూచించారు. దీంతో ఆయన వ్యతిరేక వర్గీయులు జవహర్ గోబ్యాక్ అంటూ నినాదాలు ప్రారంభించారు. అదే సమయంలో జవహర్ వర్గీయులు గొంతెత్తారు. అరుపులతో సమావేశం రసాభాసగా మారింది. ఇరు పక్షాల మద్దతుదారులు వేదికను చుట్టుముట్టి పరస్పరం నెట్టుకున్నారు. దీంతో మైక్ బాక్సులు, సోఫా సెట్లు కిందపడి పోయాయి. ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో బుచ్చయ్య చౌదరి, ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి, ఇరుపక్షాలకు చెందిన ఇతర ముఖ్య నేతలతో రహస్యంగా గదిలో చర్చించారు. కాగా, ఇటీవల నిర్వహించిన అమరావతి పాదయాత్రలోనూ ఇరు పక్షాల మధ్య విభేదాలు వెలుగు చూశాయి. చర్చల అనంతరం బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ నాయకులంతా విభేదాలను పక్కన పెట్టి చంద్రబాబు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. దీంతో జవహర్, ఆయన వర్గీయులు జిల్లా పార్టీ అధ్యక్షుడికి ఇచ్చే గౌరవం ఇదేనా అంటూ బుచ్చయ్య చౌదరిని ప్రశ్నించారు. దళితులంటే చిన్నచూపా అంటూ ఆయన వర్గీయులు కేకలు వేశారు. దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నందుకేనా వేదికపై పిలవలేదంటూ నిలదీశారు. జవహర్ వర్గీయులు ఆగ్రహంతో సభ ప్రాంగణం నుంచి నిష్క్రమించారు. ద్విసభ్య కమిటీ సభ్యుడు జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరిని వెంట బెట్టుకుని జవహర్, ఆయన వర్గీయులు బుచ్చయ్య చౌదరి బయటికి వెళ్లిపోయారు. ప్రాంగణంలో బుచ్చయ్య చౌదరి కారుకు అడ్డంగా టీడీపీ కార్యకర్తలు బైఠాయించారు. బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ సమావేశంలో జరిగిన విషయాలను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. చంద్రబాబు దృష్టికీ తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. దీంతో పరిస్థితి సద్దుమణిగింది.

సమష్టి పోరాటంతోనే హక్కుల రక్షణ

- 790వ రోజు రిలే దీక్షలో బహుజన నాయకులు



రిలే దీక్షలో పాల్గొన్న బహుజన నేతలు

తాడికొండ: బాబా సాహెబ్ అంబేడ్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులను సాధించేందుకు బహుజనులంతా సమష్టిగా పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని బహుజన పరిరక్షణ సమితి నాయకులు స్పష్టం చేశారు. తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో మూడు రాజధానులకు మద్దతుగా బహుజన పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు శనివారం నాటికి 790వ రోజుకు చేరుకున్నాయి. పలువురు మాట్లాడుతూ ఆధిపత్యం కోసం రాష్ట్రంలో ఓ సామాజిక వర్గం కుల రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకుని బాబు కనుసన్నల్లో దానిని అమలు చేసేందుకు యత్నించడం సిగ్గుచేటని చెప్పారు. లాయర్ల ముసుగులో జేఏసీ పేరుతో టీడీపీ అనుకూల వాదులంతా కొలీజియం వ్యవస్థను కించపరిచేలా నిరసన తెలపడం అమానుషమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదిగాని గురునాథం, పెరికే వరప్రసాద్, నూతక్కి జోషి, బేతపూడి సాంబయ్య, పులి దాసు, ఈపూరి ఆదాం, కారుమూరి పుష్పరాజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీయుత ప్రత్యేక కలెక్టరు (F.A.C) (భూ.సే) టి.జి.పి. నెల్లూరు వారి కార్యవర్తనములు:- ప్రస్తుతము : శ్రీ M.V. సుధాకర్, M.A., B.Ed.,

ఆర్వో.సి1.105/2022 ఫారం నెం. VI(ఎ) తేది : 19.11.2022

(2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014 లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ నుదహరించిన షెడ్యూల్ దాఖలా ఎ.0.41 సెంట్లు భూములకు నెల్లూరు జిల్లా, చేజర్ల మండలము, చిత్తలూరు గ్రామం నందు ప్రజాహిత ఉపయోగార్థం అనగా కుడి ప్రధాన కాలువ కి.మీ.5.075 నుండి కి.మీ. 6.900 వరకు మరియు కి.మీ. 8.500 నుండి 14.300 వరకు కాలువ నిర్మాణము కొరకు భూమి కావలయునని శ్రీ ప్రత్యేక కలెక్టర్, తెలుగు గంగ ప్రాజెక్ట్, నెల్లూరు వారు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము భావించినందున, 2013 సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలననుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.

భూసేకరణ కొరకు సేకరింపబడిన భూములలో నిర్వాసితులు ఎవరు లేరు.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), తెలుగు గంగ ప్రాజెక్ట్, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు వారు పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్/12(3ఇ) క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించి ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ) తెలుగు గంగ ప్రాజెక్టు, రాపూరు ఎట్ నెల్లూరు వారికి, వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణకై పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి శ్రీ ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), తెలుగు గంగ ప్రాజెక్ట్, యస్.పి.యస్.ఆర్.నెల్లూరు / ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), తెలుగు గంగ ప్రాజెక్ట్, రాపూరు ఎట్ నెల్లూరు వారి ముందస్తు అనుమతిలేనిదే, ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏవిధమైన అమ్మకం/ కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు/ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురింపబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా శ్రీ ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), తెలుగు గంగ ప్రాజెక్ట్, యస్.పి.యస్.ఆర్.నెల్లూరు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూసేకరణ), తెలుగు గంగ ప్రాజెక్ట్, రాపూరు ఎట్ నెల్లూరు వారి యెదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు మండలం: చేజర్ల గ్రామం: చిత్తలూరు

క్రమ సంఖ్య	సర్వే నెం./ సబ్ డి.నెం.	మొత్తము విస్తీర్ణం (ఎ.-సెం.)	భూ సేకరణ క్రింద విస్తీర్ణం (ఎ.-సెం.)	తరగతి	సంబంధిత ఆసామి పేరు మరియు తండ్రి పేరు	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు, కట్టడములు, పంట వివరములు
1	141-1A2	1.50	0.41	పట్టా మెట్ట	శ్రీ తాళ్ళ శ్రీనివాసన్ తండ్రి పుల్లయ్య	140	అడవి	131/A	143	సాగు, నిమ్మచెట్లు-31
మొత్తం విస్తీర్ణం			0.41							

శ్రీ M. V. సుధాకర్, M.A., B.Ed.,
ప్రత్యేక కలెక్టర్ (F.A.C) (భూ.సే) తెలుగుగంగ ప్రాజెక్ట్, SPSR నెల్లూరు.

‘ముంబై’ మృతులకు... రాష్ట్రపతి నివాళులు



న్యూఢిల్లీ: 2008 నవంబర్ 26వ తేదీన దేశ వాణిజ్య రాజధాని ముంబైలో ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో నేలకొరిగిన అమాయక పౌరులను, భద్రతా బలగాలను జాతి కృతజ్ఞతతో స్మరించుకుంటుందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ‘ఈ దాడుల్లో ఎన్నో కుటుంబాలు తమ ప్రియమైన వారిని పోగొట్టుకున్నాయి. విధి నిర్వహణలో ఎందరో భద్రతా సిబ్బంది వీరమరణం పొందారు. వారందరికీ నా నివాళులు’అని తెలిపారు. ఆ దారుణ మారుణ హోమానికి 14 ఏళ్లు అవుతున్న సందర్భంగా రాష్ట్రపతి శనివారం ఈ మేరకు ట్వీట్ చేశారు. పాకిస్తాన్ వైపు సముద్ర మార్గంలో దొంగచాటుగా ప్రవేశించిన లష్కరే తోయిబా ఉగ్రమూకలు ముంబై విచ్చలవిడిగా జరిపిన కాల్పుల్లో 18 మంది భద్రతా సిబ్బంది సహా మొత్తం 166 మంది ప్రాణాలు కోల్పోగా పలువురు గాయపడ్డారు.

రాజభోగాలు విడిచి...

ఓస్లో: ఆమె ఒక దేశానికి యువరాణి. కనుసైగ చేస్తే చాలు వందిమాగధులు కోరినదేదైనా కాదనకుండా తెస్తారు. అష్టైశ్వర్యాలతో తులతూగే జీవితం. కానీ ఆమె కాబోయే భర్త కోసం అవన్నీ వదులుకుంది. అతను చేసే ఆల్టర్నేటివ్ మెడిసన్ వ్యాపారాలపై దృష్టి పెట్టడానికి యువరాణి బాధ్యతల్ని నుంచి బయటపడింది. ఆమే నార్వే యువరాణి మార్తా లూయిస్. ఆమెకు కాబోయే భర్త డ్యూరెక్ వెరెట్ మెడికల్ ప్రాక్టీస్ చేస్తుంటారు. ఇదేదో సంప్రదాయ వైద్యం కాదు. ప్రత్యామ్నాయ వైద్యంపై పరిశోధనలు చేయాలి. దీనిపై ప్రజల్లో అవగాహన పెంచడానికి డ్యూరెక్ చేస్తున్న కృషికి అండగా నిలవడానికి మార్తా లూయిస్ రాచరిక విధుల నుంచి బయటకు వచ్చారు ‘‘నా వ్యక్తిగత పనులకి, రాజకుటుంబంలో పోషించే పాత్రకి మధ్య విభజన ఉండాలనే ఈ నిర్ణయం తీసుకున్నా. రాజు హరాల్డ్–5 కూడా ఇందుకు అంగీకరించారు. ప్రిన్సెస్ టైటిల్ మాత్రం నాతోనే ఉంటుంది. ప్రత్యామ్నాయ వైద్యం ప్రాముఖ్యతను ప్రజలకు చెప్ప



డంలో ఎంతో ఆనందముంది’’ అని యువరాణి వెల్లడించారు. మరోవైపు తనని తాను దివ్యశక్తులున్న వ్యక్తిగా చెప్పుకునే డ్యూరెక్‌పై ప్రజల్లో భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరు ఆయన చేసే వైద్య విధానం మంచిదేనని గొప్పగా చెప్పుకుంటే, మరికొందరు తాంత్రికవాది అంటూ కొట్టి పారేస్తున్నారు.

అమెరికాలో ఎవియన్ ఫ్లూ... 5 కోట్ల కోళ్లు బలి

వాషింగ్టన్: అమెరికాలో ఎవియన్ ఫ్లూ అక్షరాలా విలయం సృష్టిస్తోంది. ఈ ఏడాది ఇప్పటిదాకా రికార్డు స్థాయిలో ఏకంగా 5 కోట్ల కోళ్లు, పక్షులను బలి తీసుకుంది! ఇది దేశ చరిత్రలోనే అత్యంత ప్రాణాంతకమైన విపత్తని వ్యవసాయ శాఖ పేర్కొంది. దీని దెబ్బకు దేశవ్యాప్తంగా గుడ్లు, కోడి మాంసం తదితరాల రేట్లు చుక్కలనంటుతున్నాయి. అసలే ద్రవ్యోల్బణంతో అల్లాడుతున్న జనం జేబుకు మరింత చిల్లి పెడుతున్నాయి. హైలీ పాథోజెనిక్ ఎవియన్ ఇన్‌ఫ్లుయెంజా (హెచ్‌పీఏఐ)గా పిలిచే ఈ ఫ్లూ అడవి బాతుల వంటి వాటి వ్యర్థాలు, ఈకల ద్వారా సోకుతుంది. ఇది అమెరికాలో ఫిబ్రవరిలో వెలుగు చూసింది. చూస్తుండగానే కార్చిచ్చులా దేశమంతటా వ్యాపించి ఏకంగా 46 రాష్ట్రాలను చుట్టేసింది. దాంతో ఫ్లూ వ్యాప్తిని అడ్డుకునేందుకు లక్షలు, కోట్ల సంఖ్యలో కోళ్లు, ఇతర పక్షులను చంపేయాల్సి వచ్చింది! 2015లోనూ యూఎస్‌లో ఇలాగే దాదాపు 5 కోట్ల పక్షులు ఫ్లూకు బలయ్యాయి. బ్రిటన్‌తో సహా పలు యూరప్ దేశాల్లో కూడా ఎవియన్ ఫ్లూ



విలయం సృష్టిస్తోంది. ఎంతలా అంటే బ్రిటన్లో పలు సూపర్ మార్కెట్లు ఒక్కో కస్టమర్ ఇన్ని గుడ్లు మాత్రమే కొనాలంటూ రేషన్ పెడుతున్నాయి!

ప్రాథమిక విధులే ప్రాథమ్యం

- వాటిని అంకితభావంతో పాటిద్దాం
- దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేరుద్దాం
- పౌరులకు ప్రధాని మోదీ పిలుపు
- సుప్రీంకోర్టులో రాజ్యాంగదిన వేడుకలు

న్యూఢిల్లీ: ప్రాథమిక విధుల నిర్వహణే పౌరుల ప్రథమ ప్రాథమ్యంగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచించారు. అప్పుడే దేశం ఉన్నత శిఖరాలకు చేరుతుందన్నారు. వాటిని పూర్తి అంకితభావంతో, చిత్తశుద్ధితో పాటించాలని పిలుపునిచ్చారు. నాడు గాంధీ మహాత్ముడు కూడా ఈ మేరకు పిలుపునిచ్చారని గుర్తు చేశారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం సుప్రీంకోర్టులో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. అన్ని రంగాల్లోనూ వృద్ధి పథంలో శరవేగంగా దూసుకుపోతున్న భారత్‌వైపే ప్రపంచమంతా చూస్తోందన్నారు. వచ్చే ఏడాది జీ 20 శిఖరాగ్ర సదస్సుకు భారత్ అధ్యక్షత వహించనుండటాన్ని ప్రపంచ శ్రేయస్సులో మన పాత్రను అందరి ముందుంచేందుకు అతి గొప్ప అవకాశంగా అభివర్ణించారు. ‘‘ప్రపంచం దృష్టిలో దేశ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేసేందుకు మనమంతా కలసికట్టుగా కృషి చేయాలి. ఇది మనందరి బాధ్యత. కేంద్రం అనుసరిస్తున్న ప్రజానుకూల విధానాలు పేదలను, మహిళలను సాధికారత దిశగా నడుపుతున్నాయి. రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రాచీనకాలం నుంచి వస్తున్న విలువలను కొనసాగిస్తూ ప్రజాస్వామ్యానికి మాతృకగా భారత్ అలరారుతోంది. ఈ గుర్తింపును మరింత బలోపేతం చేయాలి’’ అని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యానంతరపు కాలంలో జాతి సాంస్కృతిక, నైతిక భావోద్వేగాలన్నింటినీ మన రాజ్యాంగం అద్భుతంగా అందిపుచ్చుకుందని కొనియాడారు. స్వతంత్ర దేశంగా భారత్ ఎలా మనుగడ సాగిస్తుందోనన్న తొలినాటి అనుమానాలన్నింటినీ పటాపంచలు చేస్తూ భిన్నత్వమే అతి గొప్ప సంపదగా అద్భుత ప్రగతి సాధిస్తూ సాగుతోందన్నారు. ‘‘వందేళ్ల స్వతంత్ర ప్రస్థానం దిశగా భారత్ వడివడిగా



సీజేఐ చంద్రచూడ్‌తో ప్రధాని మోదీ, కేంద్ర న్యాయ మంత్రి రిజిజు

సాగుతోంది. ఇప్పటిదాకా నడిచింది అమృత కాలమైతే రాబోయే పాతికేళ్లను కర్తవ్య కాలంగా నిర్దేశించుకుందాం. ప్రాథమిక విధులను పరిపూర్ణంగా పాటిద్దాం. రాజ్యాంగంతో పాటు అన్ని వ్యవస్థల భవిష్యత్తూ దేశ యువతపైనే ఆధారపడి ఉంది. రాజ్యాంగంపై వారిలో మరింత అవగాహన పెంచాల్సిన అవసరముంది. అప్పుడే సమానత్వం, సాధికారత వంటి ఉన్నత లక్ష్యాలను వారు మరింతగా అర్థం చేసుకుని ఆచరిస్తారు’’ అని చెప్పారు. రాజ్యాంగ పరిషత్తులో మహిళా సభ్యుల పాత్రకు తగిన గుర్తింపు దక్కలేదని ఆవేదన వెలిబుచ్చారు. ‘‘అందులో 15 మంది మహిళలుండేవారు. వారిలో ఒకరైన దాక్షాయణీ వేలాయుధన్ అణగారిన వర్గాల నుంచి వచ్చిన మహిళామణి’’ అని గుర్తు చేశారు. దళితులు, కార్మికులకు సంబంధించి పలు ముఖ్యమైన అంశాలు రాజ్యాంగంలో చోటుచేసుకునేలా ఆమె కృషి చేశారన్నారు.

26/11 మృతులకు నివాళి

2008 నవంబర్ 26న ముంబైపై ఉగ్ర దాడికి 14 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వాటిలో అసువులు బాసిన వారిని మోదీ గుర్తు చేసుకున్నారు. వారికి ఘనంగా నివాళులర్పించారు. ఇ–కోర్టు ప్రాజెక్టులో భాగంగా తీసుకొచ్చిన వర్చువల్ జస్టిస్ క్లాక్, జస్ట్ ఈజ్ మొబైల్ యాప్ 2.0, డిజిటల్ కోర్ట్, ఎస్3వాస్ వంటి సైట్లు తదితరాలను ప్రారంభించారు. వీటి ద్వారా కక్షిదారులు, లాయర్లు, న్యాయవ్యవస్థతో సంబంధమున్న వారికి టెక్నాలజీ ఆధారిత సేవలందించేందుకు వీలు కలగనుంది. వేడుకల్లో కేంద్ర న్యాయ మంత్రి కిరణ్ రిజిజు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, అటార్నీ జనరల్, సొలిసిటర్ జనరల్, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకు కోర్టులు: సీజేఐ

వ్యాజ్యప్రక్రియను మరింత సులభతరం చేసి ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా తీర్చిదిద్దాల్సిన అవసరం చాలా ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. ‘‘అపార వైవిధ్యానికి నిలయమైన భారత్ వంటి అతి పెద్ద దేశంలో న్యాయమందించే వ్యవస్థ ప్రతి పౌరునికీ అందుబాటులో ఉండేలా చూడటమే అతి పెద్ద సవాలు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు అవసరమైన వ్యవస్థాగతమైన సంస్కరణలు చేపట్టడంతో పాటు అధునాతన టెక్నాలజీని మరింతగా వాడుకోవాలి. న్యాయం కోసం ప్రజలు కోర్టు మెట్లెక్కడం కాదు, కోర్టులే వారి చెంతకు చేరే రోజు రావాలి. ఈ దిశగా టెక్నాలజీని న్యాయవ్యవస్థ మరింతగా అందిపుచ్చుకుంటోంది. తద్వారా పనితీరును మరింతగా మెరుగుపరుచుకునేలా కోర్టులను తీర్చిదిద్దుతున్నాం’’ అని వివరించారు. ప్రధాని ప్రారంభించిన ఇ–సైట్లే అందుకు నిదర్శనమన్నారు. ‘‘ఉదాహరణకు నేషనల్ జ్యుడీషియల్ డేటా గ్రిడ్‌లోని సమాచారం వర్చువల్ జస్టిస్ క్లాక్ ద్వారా ప్రజలందరికీ అందుబాటులో ఉంటుంది. జస్ట్ ఈజ్ మొబైల్ యాప్ 2.0 ద్వారా జిల్లా జడ్జిలు తమ కోర్టుల్లో పెండింగ్ కేసులు తదితరాలన్నింటినీ నిరంతరం మొబైల్లో పర్యవేక్షించగలరు’’ అని చెప్పారు. హైబ్రిడ్ విధానం ద్వారా సుప్రీంకోర్టు విచారణలో లాయర్లు దేశంలో ఎక్కడి నుంచైనా పాల్గొంటున్నారని గుర్తు చేశారు.

జడ్జిలపై గురుతర బాధ్యత

ప్రజలందరికీ స్వేచ్ఛ, న్యాయం, సమానత్వాలు అందేలా చూడాలన్న రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పని చేయాల్సిన బాధ్యత జిల్లా జడ్జి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తి దాకా అందరిపైనా ఉందని సీజేఐ అన్నారు. ‘‘ఇది జరగాలంటే న్యాయమూర్తులమంతా మన పనితీరును, మనలో పాతుకుపోయిన దురభిప్రాయాలు, తప్పుడు భావజాలాలను ఎప్పటికప్పుడు ఆత్మశోధన చేసుకుంటుండాలి. భిన్న నేపథ్యాల వ్యక్తుల జీవితానుభవాలకు సంబంధించిన భిన్న దృక్కోణాలను అర్థం చేసుకోనిదే మన పాత్రను సమర్థంగా నిర్వహించలేం’’ అన్నారు.

జిల్లా న్యాయ వ్యవస్థది కీలకపాత్ర

న్యాయం కోసం ప్రజలు తొలుత ఆశ్రయించేది జిల్లా న్యాయవ్యవస్థనేనని సీజేఐ గుర్తు చేశారు. ‘‘అందుకే ఆ వ్యవస్థను బలోపేతం చేయడం, అవసరమైన అన్నిరకాల సాయమూ అందించడం అత్యవసరం. ఉన్నత న్యాయవ్యవస్థకు మితిమీరిన విధేయత చూపే భావజాలం నుంచి జిల్లా న్యాయవ్యవస్థను బయటికి తేవడం చాలా అవసరం’’ అని అభిప్రాయపడ్డారు. ‘‘భిన్న రంగాల వ్యక్తుల తాలూకు అనుభవాన్ని ఒడిసిపట్టి న్యాయవ్యవస్థలో భాగంగా మార్చడం చాలా ముఖ్యం. ఇందుకోసం న్యాయ వృత్తిలో అణగారిన వర్గాలు, మహిళల ప్రాతినిధ్యం మరింత పెరిగేలా చూడటం చాలా అవసరం’’ అని సూచించారు.

క్లుప్తంగా...

ఎక్సైజ్ పాలసీ కేసులో ఈడీ తొలి చార్జ్‌షీటు

న్యూఢిల్లీ: సీబీఐ, ఈడీ దర్యాప్తులు, ఆప్ ముఖ్య నేతల అరెస్టులతో చర్చనీయాంశమైన ఢిల్లీ మద్యం పాలసీ విధానం కేసులో ఈడీ తొలి చార్జ్‌షీటు దాఖలుచేసింది. మనీ లాండరింగ్ చట్టం కింద నమోదైన కేసులో లిక్కర్ వ్యాపారి, ఇండోస్పిరిట్ ప్రమోటర్ సమీర్ మహేంద్రు, మరో ఇద్దరిని నిందితులుగా పేర్కొంటూ శనివారం కోర్టులో చార్జ్‌షీట్ సమర్పించింది. మహేంద్రును సెప్టెంబర్ 27న ఈడీ అరెస్ట్ చేసింది. ఈ ఉదంతంలో ఇటీవలే సీబీఐ తొలి చార్జ్‌షీటు దాఖలుచేసిన విషయం విదితమే.

సంక్షోభంలో రాజ్యాంగం: ఖర్గే

న్యూఢిల్లీ: బీజేపీ పాలనలో రాజ్యాంగ ఉనికే ప్రమాదంలో పడిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే దుయ్యబట్టారు. భారత్ సమాఖ్య దేశంగా ఇంకెంత మాత్రమూ లేదంటూ ‘పెను ప్రమాదంలో భారత రాజ్యాంగం’’ అంటూ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆవేదన వెలిబుచ్చారు. ‘‘బీజేపీ ఎనిమిదేళ్ల పాలనలో నిత్యం హింసాద్వేషాలనే వ్యాప్తి చేస్తూ వచ్చింది. ఫలితంగా నేడు ప్రజల మధ్యేగాక ప్రభుత్వాల మధ్య కూడా సామరస్య వాతావరణం లేని దుస్థితి దాపురించింది. బీజేపీ ప్రభుత్వాన్ని ఆరెస్సెస్ కీలుబొమ్మలా ఆడిస్తోంది. రాజ్యాంగ విలువలన్నింటినీ అధఃపాతాళంలోకి తొక్కేస్తోంది. సమాజ సేవ ముసుగులో విద్వేష వ్యాప్తికి పాల్పడుతోంది’’ అన్నారు.

నలుగురు మావోల ఎన్‌కౌంటర్

బిజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లో బిజాపూర్ జిల్లాలో భద్రతా బలగాలతో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళలు సహా నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. పొమ్రా గ్రామ సమీప అటవీ ప్రాంతంలో శనివారం ఘటన చోటుచేసుకుందని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ తెలిపారు. మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యులు మోహన్ కడ్తి, సుమిత్ర నేతృత్వంలో సుమారు 40 మంది మావోయిస్టులు సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో పొమ్రా–హల్లూర్ అటవీ ప్రాంతంలో బలగాలు గాలింపు చేపట్టాయి. ఎదురుకాల్పుల అనంతరం మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి.

కాంగ్రెస్ అసమర్థత వల్లే గుజరాత్‌లో బీజేపీ: ఒవైసీ

కచ్: కాంగ్రెస్ అసమర్థత కారణంగానే గుజరాత్‌లో బీజేపీ 27 ఏళ్లుగా అధికారంలో ఉందని ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ నిందించారు. కాంగ్రెస్ ఓట్లను చీల్చడానికే ఎంఐఎం ఎన్నికల బరిలోకి దిగిందన్న ప్రచారాన్ని ఖండించారు. బీజేపీ మత రాజకీయాలను ఎదుర్కోవడానికే పోటీ చేస్తున్నామన్నారు.

ఆప్ మీదే జనం ఆశలు: కేజ్రీ


న్యూఢిల్లీ: ప్రజల అభిమానంతో దేశ రాజకీయాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ కొత్త రికార్డులు సృష్టించిందని పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. శనివారం ఆప్ 10వ వ్యవస్థాపక దినం సందర్భంగా ఆయన ట్వీట్ చేశారు. ‘దశాబ్ద కాలంలో కార్యకర్తల కృషి, ప్రజల అపార అభిమానంతో కొత్త చరిత్ర లిఖించాం. నేడు దేశ ప్రజలకు ఆప్ కొత్త ఆశాకిరణంలా మారింది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి జాతీయ పార్టీగా అవతరిస్తాం’’ అన్నారు.

జైలులో జైన్ దిలాసా

సూపరింటెండెంట్‌తోనూ ముచ్చట్లు



న్యూఢిల్లీ: మనీ లాండరింగ్ కేసులో అరెస్టై తిహార్ జైల్లో మసాజ్ చేయించుకుంటూ, టీవీ, ఏసీ, మినరల్ వాటర్, పళ్లు కూరగాయలతో ప్రత్యేక ఆహారం తింటూ గడుపుతున్న ఢిల్లీ మంత్రి, ఆప్ నేత సత్యేంద్ర జైన్ విలాసాలకు సంబంధించి మరో వీడియో బయటికొచ్చింది. జైలు సూపరింటెండెంట్‌ను సైతం జైన్ తన జైలు గదికి పిలిపించుకుని మాటామంతీ జరిపిన వీడియోను బీజేపీ సోషల్ మీడియాలో షేర్ చేసింది.



శనివారం లండన్‌లో ఓ సాంస్కృతిక కార్యక్రమంలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ కుమార్తె అనౌష్క కూచిపూడి నాట్యం. తల్లిదండ్రుల్లాగే ఆమెకూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు అంటే ఎంతగానో మక్కువ.

బ్రిటన్లోకి విదేశీ విద్యార్థుల వలసల కట్టడికి రిషి స్కెచ్!

లండన్: బ్రిటన్‌లోకి విదేశీ విద్యార్థుల రూపంలో పోటెత్తుతున్న వలసల కట్టడికి ప్రధాని రిషి సునాక్ సిద్ధమవుతున్నారు. ఈ మేరకు నిబంధనలను కఠినతరం చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దిగువ శ్రేణి డిగ్రీ చదివేందుకు, డిపెండెంట్లుగా ఉండేందుకు వస్తున్న వారందరినీ నిరోధించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రధాని కార్యాలయ ఉన్నతాధికారి వెల్లడించారని బీబీసీ పేర్కొంది. ‘‘వలసలు బ్రిటన్‌ను వేధిస్తున్నాయి. 2021లో 1,73,000గా ఉన్న వలసలు ఈ ఏడాది 5,04,000కు పెరిగాయి. విదేశీ విద్యార్థుల్లో చైనాను భారతీయులు వెనక్కినెట్టారు. కానీ వీరిని తగ్గిస్తే ఆ సీట్లను బ్రిటన్ వర్సిటీలు స్థానిక విద్యార్థులకు తక్కువ ఫీజుకే ఇవ్వాల్సి ఉంటుంది. అవి భారీ ఆదాయాన్ని కోల్పోతాయి. ఆదాయం కాపాడుకుంటూ, అంతర్జాతీయ విద్యార్థుల్ని తగ్గించుకోవడం సంక్లిష్టమైన అంశం’’ అని సునాక్ అధికార ప్రతినిధి శుక్రవారం అన్నారు. భారత విద్యార్థులు వీసా ముగిసినా బ్రిటన్‌లో తిష్ట వేస్తున్నారన్న హోం మంత్రి సుయెల్లా బ్రేవర్మాన్ వ్యాఖ్యలు దీనికి నేపథ్యంగా భావిస్తున్నారు.

20 లక్షల ఉద్యోగాలు, ఉమ్మడి స్మృతి

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో బీజేపీ హామీలు

గాంధీనగర్: రానున్న గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను అధికార బీజేపీ విడుదల చేసింది. ఉచిత పథకాలను బహిరంగంగానే వ్యతిరేకిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభివృద్ధి ఎజెండాగా మేనిఫెస్టోకు రూపకల్పన చేశారు. నిరుద్యోగం ఈ సారి ఎన్నికల్లో ప్రధాన అంశంగా మారడంతో తాము అధికారంలోకి వస్తే వచ్చే అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఉమ్మడి పౌరస్మృతిని అమలు చేస్తామని, ఉగ్రవాదులు, భారత వ్యతిరేక శక్తుల ఏరివేత కోసం యాంటీ ర్యాడికలైజేషన్ సెల్‌ను ఏర్పాటు చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించింది. గాంధీనగర్‌లోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శనివారం నాడు ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సి.ఆర్. పాటిల్ సమక్షంలో జాతీయ అధ్యక్షుడు జే.పీ. నడ్డా మేనిఫెస్టోను విడుదల చేశారు.



బీజేపీ ఇచ్చిన హామీలివే...

- వచ్చే అయిదేళ్లలో యువతకి 20 లక్షల ఉద్యోగాలు, మహిళలకు లక్షకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు
- పాఠశాలల అభివృద్ధిపై రూ.10 వేల కోట్లు, 20 వేలకుపైగా ప్రభుత్వ స్కూళ్లను స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్‌గా పునరుద్ధరణ
- అమ్మాయిలకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య
- ఐఐటీ తరహాలో నాలుగు గుజరాత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జీఐటీ) ఏర్పాటు
- ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (ఆయుష్మాన్ భారత్) పథకం కింద వార్షిక వ్యయం రెట్టింపు. వైద్య చికిత్స కోసం చేసే ఖర్చు పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు
- రైతు సమస్యల పరిష్కారానికి రూ.10 వేల కోట్లు, సుజలాం సుఫలాం పథకం కింద రూ.25 వేల కోట్లతో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధి, ఆలయాల అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు
- 2036 నాటికి గుజరాత్‌లో ఒలింపిక్స్ నిర్వహణ లక్ష్యంగా గుజరాత్ ఒలింపిక్స్ మిషన్ ప్రారంభం
- రాష్ట్ర ప్రభుత్వం సిఫారసుల మేరకు యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు
- ఉగ్రవాదుల్ని ఏరివేయడానికి, ఉగ్ర ముప్పుల్ని, స్లీపర్ సెల్స్‌ని గుర్తించడానికి యాంటీ రాడికలైజేషన్ సెల్ ఏర్పాటు

పీఎస్‌ఎల్‌వీ ప్రయోగం సక్సెస్

కక్ష్యలోకి తొమ్మిది ఉపగ్రహాలు • తొలిసారిగా రెండు థ్రస్టర్ల వినియోగం

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) విజయవిహారం కొనసాగుతోంది. తిరుపతి జిల్లా సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి శనివారం ఉదయం 11.56కు ప్రయోగించిన 44 మీటర్ల ఎత్తయిన పీఎస్‌ఎల్‌వీ సీ54 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ రాకెట్ 1,117 కేజీల ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ ఓషన్‌శాట్–03(ఈవోఎస్6) సహా మొత్తం 1,171 కేజీల తొమ్మిది ఉపగ్రహాలను నిర్దిష్ట కక్ష్యల్లోకి ప్రవేశపెట్టింది. భిన్న బరువుల ఉపగ్రహాలను వేర్వేరు కక్ష్యల్లోకి చేర్చేందుకు తొలిసారిగా రాకెట్‌లో రెండు ఆర్బిట్ చేంజ్ థ్రస్టర్ల(ఓసీటీ)ను వాడటం విశేషం. ఇస్రోకు సంబంధించి శనివారం నాటి ప్రయోగం షార్ కేంద్రం నుంచి 87వదికాగా, పీఎస్‌ఎల్‌వీ రాకెట్‌తో ఇది 56వ ప్రయోగం కావడం విశేషం. శనివారం స్విట్జర్లాండ్‌కు చెందిన ఆస్ట్రోకాస్ట్ సంస్థకు చెందిన నాలుగు ఉపగ్రహాలు, బెంగళూరుకు చెందిన పిక్సెల్ ఇండియా వారి ఆనంద్ శాటిలైట్, హైదరాబాద్‌కు చెందిన ధృవస్పేస్ వారి కిలోన్నర బరువైన రెండు థైబోల్ట్ ఉపగ్రహాలను కక్ష్యల్లోకి ప్రవేశపెట్టారు. మొదట 742 కి.మీ.ల ఎత్తుకు వెళ్లి అక్కడ ఓషన్‌శాట్‌ను కక్ష్యలో ప్రవేశపెట్టిన తర్వాత కిందకు దిగొచ్చి 516–528 కి.మీ.ల ఎత్తులో విస్తరించిన సన్ సింక్రనస్ ఆర్బిట్‌లో వేర్వేరు స్థాయిల్లో మిగతా వాటిని ప్రవేశపెట్టడం గమనార్హం. ఇందుకోసం వేర్వేరుగా రెండు ఆర్బిట్ ఛేంజ్ థ్రస్టర్లను వాడారు. భారత్–భూటాన్ సంయుక్తంగా తయారుచేసిన ఐఎన్ఎస్–2బీ ఉపగ్రహాన్నీ ఇక్కడి కక్ష్యలోనే ప్రవేశపెట్టారు. ఆస్ట్రోకాస్ట్ ఉపగ్రహాల్లో అమెరికాకు చెందిన స్పేస్‌ఫ్లైట్ వారి పేలోడ్లను వాడారు.

విజయవంతంగా కక్ష్యలోకి: ఇస్రో చైర్మన్


ఓషన్‌శాట్–3 నుసముద్రాల మీద అధ్యయనం కోసం ప్రయోగించామని ఇస్రో చైర్మన్ ఎస్.సోమనాథ్ మీడియాకు చెప్పారు. ‘‘చేపల వేటకు అనువైన ప్రాంతాల గుర్తింపు, భారత తీర, సముద్రప్రాంత భద్రత, తుపాన్ల గమనాలు



తదితరాల కోసం ఓషన్‌శాట్‌ను ప్రయోగించాం. ఇండియా–భూటాన్ సంయుక్తంగా తయారు చేసిన ఐఎన్ఎస్2బీలోని పేలోడ్లు మానవ వనరులు, డిజిటల్ టెక్నాలజీని మరింతగా పెంపొందించుకునేందుకు ఉపయోగపడతాయి. ఉపగ్రహాలన్నీ విజయవంతంగా కక్ష్యల్లోకి చేరాయి’’ అన్నారు. ఐఎన్ఎస్–2బీ ఉపగ్రహ ప్రయోగాన్ని భూటాన్‌కు మన బహుమతిగా విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ అభివర్ణించారు. స్పేస్ సైన్స్ విషయంలో భూటాన్‌కు మరింత సాయమందించేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. మరోసారి ఘనవిజయం సాధించిన ఇస్రో శాస్త్రవేత్తల బృందాన్ని ప్రధాని మోదీ అభినందించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు.

తేల్‌తుంబ్డే విడుదల

ఎల్గార్ పరిషత్ కేసులో అరెస్టయిన విద్యావేత్త, సామాజిక కార్యకర్త ఆనంద్ తేల్‌తుంబ్డే (73) ఎట్టకేలకు జైలు నుంచి శనివారం విడుదలయ్యారు. ఆయనకు బాంబే హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలన్న ఎన్ఐఏ అభ్యర్థనను సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టేసిన నేపథ్యంలో ముంబైలోని తలోజ కేంద్ర కారాగారం నుంచి తుంబ్డే విడుదలయ్యారు. ఆయన రెండున్నరేళ్లుగా జైలులోనే గడిపారు. ఈ కేసులో 16 మందిని ఎన్ఐఏ అరెస్ట్ చేసింది.



చంద్రునిపై పరిశోధన ప్రాజెక్టులో భాగంగా చంద్ర కక్ష్యలో చక్కర్లు కొడుతున్న అమెరికా నాసా సంస్థ ఒరియాన్ క్యాప్సూల్ పక్కగా కనువిందు చేస్తున్న భూమి. ఒరియాన్ కెమెరా కన్ను ఈ ఫొటోను బంధించింది.

బ్రాండ్ మోదీకే పరీక్ష!

గుజరాత్ అంటే మోదీ. మోదీ అంటే గుజరాత్. రాష్ట్రంలో మూడు దశాబ్దాలుగా ఇదే మాట వినిపిస్తోంది. ఆయన పేరే ఓ బ్రాండ్‌గా మారి బీజేపీకి అప్రతిహతంగా అధికారాన్ని అందిస్తోంది. కేజ్రీవాల్ తదితరుల సభల్లోనూ జనం మోదీ నామజపం చేయడం రాష్ట్రంలో ఆయన కరిష్మాకు నిదర్శనం. మరి ఈసారేం జరగనుంది? త్రిముఖ పోరులో మోదీ ఇమేజీ బీజేపీని మరోసారి గట్టెక్కించగలదా? సవాలక్ష సమస్యలతో సతమతమవుతున్న గుజరాతీయులు మళ్లీ మోదీ మంత్రమే జపిస్తారా?

గుజరాత్‌లో 27 ఏళ్ల పాటు అధికారంలో ఉండటంతో నెలకొన్న తీవ్ర వ్యతిరేకత, కాంగ్రెస్, ఆప్ పోటాపోటీ ఉచిత హామీలు కమలనాథుల్ని కలవరపెడుతున్నాయి. కరోనా తాలూకు ఆర్థిక, సామాజిక సమస్యల నుంచి రాష్ట్రం ఇంకా బయట పడలేదు. రాష్ట్రంలో బీజేపీకి బలమైన నాయకులెవరూ లేకపోవడంతో ఈసారి కూడా గెలిపించే బాధ్యత మోదీ భుజస్కంధాలపైనే పడింది. ‘ఈ గుజరాత్ నేనే నిర్మించాను’ నినాదంతో ఎన్నికల్ని ఆయన తన చుట్టూ తిప్పుకుంటున్నారు. డిసెంబర్ 1, 5 రెండు దశల్లో జరిగే పోలింగ్‌కు ఓటర్ స్లిప్పులను స్వయంగా ఇవ్వడానికి మోదీ సన్నాహాలు చేసుకుంటున్నట్టు ప్రచారం జరుగుతోంది. నవంబర్ 28, 29ల్లో, డిసెంబర్ 2–3ల్లో ఆయన ఇంటింటికి వెళ్లి వాటిని పంచుతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీన్ని బ్రహ్మాస్త్రంగా కమలనాథులు భావిస్తున్నారు.

ప్రచారంలో బీజేపీకి ఒకే ఒక్కడు

- ‘సన్నాఫ్ గుజరాత్’ అంటూ ప్రచారం
- ఓటర్లతో వ్యక్తిగత బంధానికి యత్నం

ఇమేజ్ లేని సీఎంలు

మోదీ ప్రధాని అయ్యాక గుజరాత్ సీఎంలుగా చేసిన ఎవరికీ ప్రజల్లో పేరు లేదు. ఆనందీ బెన్ పటేల్ హయాంలో పటీదార్ల ఉద్యమం ఎగిసిపడడం, పటీదార్ అయ్యుండీ ఆమె ఉద్యమాన్ని అణిచే చర్యలకు దిగి సొంత వర్గానికే దూరమయ్యారు. దాంతో విజయ్ రూపానీని సీఎంను చేశారు. కరోనాను ఎదుర్కోలేక ఆయనా దిగిపోయారు. ప్రస్తుత సీఎం భూపేంద్ర పటేల్‌ను రాష్ట్రంలోనే చాలామంది గుర్తు పట్టరంటే అతిశయోక్తి కాదు.

సన్నాఫ్ గుజరాత్

మోదీ ఈసారి ప్రచారంలో ప్రజలతో వ్యక్తిగత భావోద్వేగ బంధానికి ప్రాధాన్యమిస్తున్నారు. ‘నేను మీ కొడుకును. ఆశీర్వదించండి’ అంటూ ఓట్లడుగుతున్నారు. గత ఎన్నికల్లో అధికార వ్యతిరేకత, పటీదార్ల ఉద్యమ ప్రభావం, జీఎస్టీ వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ బీజేపీ 99 స్థానాలతో అధికారం నిలుపుకుందంటే కేవలం మోదీ కార్డుతోనే. అందుకే ఈసారి హిందుత్వ, డబుల్ ఇంజన్ నినాదాలతో పాటు ‘ఇది నేను నిర్మించిన గుజరాత్’, ‘ఇవి గతిని మార్చే ఎన్నికలు’ అంటూ



మోదీ ప్రచారం చేస్తున్నారు. సామూహిక వివాహాల్లో పాల్గొంటూ, ఆదివాసీల్లో కలిసిపోతూ ప్రచారం చేస్తున్నారు.

కీలక సవాళ్లు

మోదీకి ఈసారి సొంత పార్టీ నుంచే అసలు పరీక్ష ఎదురవుతోంది. కాంగ్రెస్ నుంచి వచ్చిన 17 మందికి టికెట్లివ్వడంతో పార్టీలో అసమ్మతి మొదలైంది. కాంగ్రెస్ ముక్త భారత్ అంటూ ఇప్పుడు ఆ పార్టీ వారినే ఇలా అక్కున చేర్చుకోవడమేంటని రెబెల్ నేతలంటున్నారు. కరోనా, చమురు ధరలు, ద్రవ్యోల్బణం తదితరాలతో మోదీ ఇమేజ్ తగ్గుతూ వస్తోంది. ఇండియా టుడే మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వేలో తదుపరి ప్రధానిగా మోదీకి 53% మందే ఓటేశారు. ఒకప్పుడిది 70 శాతానికి పైగా ఉండేది. గుజరాత్‌లో మొత్తం 182 అసెంబ్లీ స్థానాలకు గాను ఏకంగా 2002లో 127 నెగ్గిన బీజేపీ 2007లో 117, 2012లో 116 సీట్లకుకు పరిమితమైంది. 2017లో 99తో సరిపెట్టుకుంది! ఈ పరిస్థితుల్లో 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ హ్యాట్రిక్ కొట్టాలంటే గుజరాత్ ఎన్నికల్లో నెగ్గితీరాలి. అందుకే ఈ ఎన్నికలు ఆయనకు అగ్నిపరీక్షగా మారాయి.

– సాక్షి, నేషనల్ డెస్క్

సాధారణంగా పురుషులతో పోలిస్తే మహిళల్లో మూత్రసంబంధమైన సమస్యలు, యూరినరీ ఇన్ఫెక్షన్లు ఎక్కువ. శరీర నిర్మాణపరంగా వారి మూత్రవ్యవస్థ నిర్మితమైన తీరు వల్ల వారిలో ఈ సమస్యలు, ఇన్ఫెక్షన్లు అధికం. దీనికి తోడు బయటకు వెళ్లి ఆఫీసుల్లో పనిచేసే మహిళల్లో (వర్కింగ్ ఉమెన్)లో... వారికి ఉండే కొన్ని పరిమితుల వల్ల ఇన్ఫెక్షన్లు, మరికొన్ని ఇతర సమస్యలు పెరుగుతాయి. అది ఎందుకో, వాటిని అధిగమించడం ఎలాగో తెలిపే కథనం.

వర్కింగ్ ఉమెన్... యూరినరీ సమస్యలు!



సాధారణ మహిళలైన గృహిణులకూ (హోమ్ మేకర్స్‌కూ), బయటికి వెళ్లి పనిచేసే మహిళలకూ (వర్కింగ్ ఉమెన్‌కూ) కొన్ని తేడాలు ఉంటాయి. వర్కింగ్ ఉమన్ నీళ్లు తక్కువగా తాగడం, అలాగే మూత్రానికి వెళ్లాల్సిన అవసరమొచ్చినా చాలాసేపు ఆపుకోవడం ఈ రెండు పనులూ చాలా ఎక్కువగా చేస్తుంటారు. దాంతో వారిలో కొన్ని సమస్యలు వస్తుంటాయి. అవి... మూత్రంలో

1. ఇన్ఫెక్షన్ (యూరినరీ ఇన్ఫెక్షన్స్),

2. మూత్ర విసర్జనలో సమస్యలు.... ఈ మూత్ర విసర్జన సమస్యలు మళ్లీ రెండు రకాలు. మొదటిది బ్లాడర్ సామర్థ్యం తగ్గి త్వరత్వరగా మూత్రానికి వెళ్లాల్సి రావడం. రెండోది మూత్రం వస్తున్నట్లు అనిపిస్తున్నా విసర్జన సాఫీగా జరగక నొప్పి రావడం. ఇక తక్కువగా నీళ్లు తాగడం వల్ల మూడో సమస్యగా మూత్రపిండాల్లో రాళ్లు కూడా రావచ్చు.

ఎందుకీ సమస్యలు : ● మొదటి కారణం : సాధారణంగా వర్కింగ్ ఉమెన్... మూత్రవిసర్జనను తప్పించుకోడానికి నీళ్లు చాలా తక్కువగా తాగుతుంటారు. నిర్వహణ బాగుండే పెద్ద పెద్ద ఆఫీసులు మినహాయిస్తే చాలా చోట్ల రెస్ట్‌రూమ్స్ బాగుండకపోవడం, కొన్ని చోట్ల మరీ అపరిశుభ్రంగా ఉండటం, శుభ్రం చేసుకోడానికి నీళ్లు అందుబాటులోకి లేకపోవడం, ఉన్నా అవి పరిశుభ్రంగా లేకపోవడం వంటి అనేక కారణాలతో నీళ్లు తక్కువగా తాగుతుంటారు.

● రెండో కారణం : ఇక ఎంతగా మూత్రవిసర్జన చేయాల్సి వచ్చినా రెస్ట్‌రూమ్/బాత్‌రూమ్‌లు బాగుండవనే అభిప్రాయంతో మూత్రవిసర్జనను ఆపుకుంటారు. ఇలా ఎక్కువ సేపు బిగబట్టడం వల్ల బ్లాడర్ సామర్థ్యం తగ్గుతుంది. ఎప్పుడో ఒకసారి ఇలా బిగబట్టడం వల్ల పెద్దగా సమస్యలేవీ రావుగానీ... అదే పని పదేపదే చాలాకాలం పాటు కొనసాగుతున్నప్పుడు మహిళల్లో మూత్రసంబంధమైన సమస్యలొస్తాయి.

ఎలాంటి సమస్యలొస్తాయంటే...

● **మూత్ర సంబంధమైన ఇన్ఫెక్షన్లు :**

మూత్రమార్గంలో వచ్చే ఇన్ఫెక్షన్‌ను 'యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్' (యూటీఐ) అంటారు. ఈ సమస్య ఎలా వస్తుందంటే... శరీరం తనలోని వ్యర్థాలను శుభ్రపరిచాక... వాటిని మూత్రం రూపంలో ఓ కండర నిర్మితమైన బెలూన్ లాంటి బ్లాడర్‌లో నిల్వ ఉంచుతుంది. ఈ బ్లాడర్ చివర స్ఫింక్టర్ అనే కండరాలు ఎప్పుడు బిడితే అప్పుడు మూత్రస్రావం కాకుండా ఆపుతుంటాయి. చాలాసేపటి వరకు (దాదాపు నాలుగ్గంటలకు పైబడి) ఆపుకుంటే... అక్కడ చాలా పరిమాణంలో మూత్రం చాలాసేపు నిల్వ ఉండిపోతుంది. ఇలా దీర్ఘకాలం పాటు నిల్వ ఉంటే బ్యాక్టీరియా వృద్ధిచెంది... దాని కారణంగానే మూత్రంలో ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. కొన్ని సార్లు ఇన్ఫెక్షన్లు మూత్రపిండాలకీ పాకవచ్చు. ఇది కాస్త ప్రమాదకరమైన పరిణామం. మొదటిసారి ఇన్ఫెక్షన్ రావడాన్ని 'ప్రైమరీ ఇన్ఫెక్షన్' అంటారు. అవే ఇన్ఫెక్షన్లు మళ్లీ మళ్లీ వస్తుంటే వాటిని... 'పర్సిస్టెంట్ బ్యాక్టీరియూరియా' లేదా 'రికరెంట్ యూరినరీ ఇన్ఫెక్షన్స్' అని అంటారు. కిడ్నీల్లో వచ్చే ఇన్ఫెక్షన్‌ను

హెల్త్

పైలోనెఫ్రైటిస్ అంటారు. దీన్ని కొంచెం సీరియస్ సమస్యగా పరిగణించాల్సి ఉంటుంది.

లక్షణాలు : మూత్ర విసర్జన సమయంలో మంట, తరచూ విసర్జనకు వెళ్లాలనిపించడం, చలిజ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

నిర్ధారణ పరీక్షలు... సాధారణ మూత్ర సమస్యలకు పెద్దగా పరీక్షలేమీ అవసరం ఉండవు. కానీ సమస్య పదే పదే వస్తుంటే మాత్రం అందుకు కారణాలు నిర్ధారణ చేసుకోవడం కోసం కొన్ని పరీక్షలూ చేయిస్తుంటారు. సాధారణంగా ● సీయూఈ ● యూరిన్ కల్చర్ ● అల్ట్రాసౌండ్ స్కానింగ్ ● సీటీ, ఎమ్మారై, ఎక్స్‌రే (ఐవీయూ, ఎంజీయూజీ లాంటివి) ● సిస్టోస్కోప్ (యూటీఐ) ● అవసరాన్ని బట్టి కొన్ని రక్తపరీక్షలు అవసరమవుతాయి.

చికిత్స : యూరినరీ ఇన్ఫెక్షన్లకు సాధారణంగా నోటి ద్వారా తీసుకునే యాంటీబయాటిక్ మందులతోనూ, అవసరాన్నిబట్టి ఒక్కోసారి అడ్వాన్స్‌డ్ యాంటీబయాటిక్స్ ఇవ్వాల్సి రావచ్చు. సమస్య ముదిరితే ఆసుపత్రిలో అడ్మిట్ చేసి, సమస్యకు అనుగుణంగా చికిత్స ఇస్తుంటారు.



డాక్టర్ లలిత
సీనియర్ కన్సల్టెంట్
యూరో గైనకాలజిస్ట్

మూత్ర పిండాల్లో రాళ్లు

ఇవి అనేక కారణాలతో వచ్చినప్పటికీ వర్కింగ్ ఉమన్‌లో మాత్రం నీళ్లు తక్కువగా తాగడం వల్ల ఇవి వస్తుంటాయి. ఎక్కువగా నీరు తాగని వారిలో వ్యర్థాలు స్ఫటికంలా ఏర్పడటంతో ఇవి వస్తుంటాయి. ఇవి చాలా బాధాకరమైన పరిస్థితినీ, ఇబ్బందిని కలిగిస్తాయి. ఏర్పడ్డ స్ఫటికం సైజును బట్టి రకరకాల చికిత్సలు అవసరం అవుతాయి.

బ్లాడర్ సంబంధిత సమస్యలు

మూత్రం చాలాసేపు ఆపుకునేవారికి ముఖ్యంగా రెండు రకాల సమస్యలొస్తుంటాయి. మొదటిది... యూరినరీ బ్లాడర్ దాదాపు 500 ఎమ్.ఎల్. మూత్రం నిల్వ ఉండే సామర్థ్యంతో ఉంటుంది. అదేపనిగా ఆపుకుంటూ ఉంటే బ్లాడర్ కండరాలు పోను పోనూ తమ నిల్వ సామర్థ్యాన్ని కోల్పోతాయి. అలాంటి పరిస్థితుల్లో ఓ 200 ఎమ్.ఎల్. పరిమాణంలో మూత్రం నిల్వకాగానే మూత్రవిసర్జన ఫీలింగ్ వస్తుంటుంది. ఎంతగా ఆపుకుందామన్నా ఆగక... మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంటుంది. ఇక రెండో రకం సమస్యలో... తరచూ మూత్రాన్ని ఆపుకోవడం అలవాటైపోవడంతో మూత్రాన్ని ఆపేందుకు ఉపయోగపడే స్ఫింక్టర్ కండరాలు గట్టిగా బిగుసుకుపోతాయి. ఈ రెండు రకాల సమస్యల్లో బ్లాడర్ పనితీరు (బ్లాడర్ ఫంక్షన్) తగ్గుతుంది. కొన్నాళ్ల తర్వాత అర్జెంట్‌గా వెళ్లాల్సి రావడం... లేదా కొంతమందిలో యూరిన్ పూర్తిగా ఖాళీ కాకుండా కొంత బ్లాడర్‌లో ఉండిపోవచ్చు. ఈ రకమైన సమస్యను 'డిస్‌ఫంక్షనల్ వాయిడింగ్' అంటారు.

లక్షణాలు : మూత్రం వస్తున్న ఫీలింగ్ కలిగినప్పుడు మూత్రానికి వెళ్తే... స్ఫింక్టర్ కండరాలు బాగా బిగుసుకుపోయి, ఎంతకీ అవి రిలాక్స్ కాకపోవడంతో మూత్ర విసర్జన సమస్యగా మారుతుంది. మూత్రం సాఫీగా... తేలిగ్గా రాదు, మూత్రవిసర్జన సమయంలో తీవ్రమైన నొప్పి, బాధ కలుగుతుంది.

నిర్ధారణ / చికిత్స : బ్లాడర్ ఫంక్షన్ పరీక్షలతో దీన్ని నిర్ధారణ చేసి, దానికి అనుగుణంగా నొప్పిని నివారించే మందులతోనూ, కండరాలను రిలాక్స్ చేసే ఔషధాలతోనూ చికిత్స అందిస్తారు.

వర్కింగ్ ఉమెన్‌లోనే కాదు...



ఈ సమస్యలు కేవలం వర్కింగ్ ఉమెన్‌కే పరిమితం కావు. స్కూలుకు వెళ్లే బాలికల్లోనూ, చాలా ఎక్కువగా ప్రయాణాలు చేయాల్సిన వృత్తుల్లో ఉన్న మహిళల్లోనూ కనిపించవచ్చు.

ఒక కేస్ స్టడీ



ఇటీవలే ఓ మహిళ డాక్టర్ దగ్గరికి వచ్చింది. తాను ఇటీవల చాలా ఎక్కువ సార్లు మూత్రానికి వెళ్లాల్సి వస్తోందనీ, గతంలో ఇలా లేదనీ... తాను వర్కింగ్ ఉమన్ కావడం వల్ల ఇది చాలా ఇబ్బందికరంగా ఉంటోందని ఆమె పేర్కొంది. ఆమె తాలూకు మెడికల్ హిస్టరీని తెలుసుకునే ప్రయత్నంలో డాక్టర్ ఆమెను ఓ ప్రశ్న అడిగారు... ''గతంలో మీరు ఎక్కువగా మూత్రం ఆపుకునేవారా?'' అని. ''అవున''ని సమాధానం. అంతే... డాక్టర్‌గారికి సమస్య ఎందువల్ల వచ్చిందో తెలిసిపోయింది. మొదట్లో చాలా ఎక్కువసేపు మూత్రం ఆపుకోవడం వల్ల ఆమెలో మూత్రాన్ని ఆపుకునే సామర్థ్యం క్రమంగా తగ్గిపోయింది. అందువల్లనే తరచూ మూత్రానికి వెళ్లాల్సి వస్తోందని డాక్టర్ డయాగ్నోజ్ చేశారు. దానికి అనుగుణంగా ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

నివారణ / పరిష్కారాలు :

ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు ఇచ్చే యాంటీ బయాటిక్స్ వంటి చికిత్సల కంటే ఈ సమస్యలకు నివారణ / పరిష్కారాలు కనుగొనడం అవసరం. బయటకు వెళ్లిన మహిళల మూత్రవిసర్జనకు మనదేశంలో అంతగా వసతులు ఉండవు. కాబట్టి నిజానికి ఇది వైద్యసంబంధ సమస్యగా మారే సామాజిక సమస్య. అందుకే ఇది వైద్య సమస్యగా మారక మునుపే నివారణ చర్యలు తీసుకోవడం మేలు. ఈ సమస్యతో తమ దగ్గరికి వచ్చే మహిళలకు కౌన్సెలింగ్ ద్వారా డాక్టర్లు నివారణ చర్యలను సూచిస్తారు. అవి...

● మహిళలకు బయటి బాత్‌రూమ్‌ల పరిశుభ్రత వంటి వాటికి జంకకుండా దేహ జీవక్రియలకు అవసరమైనన్ని నీళ్లు తాగుతుండాలి. ● మరీ తప్పనప్పుడు ఎప్పుడో ఒకసారి మినహా... వస్తున్నట్లు అనిపించగానే మూత్రవిసర్జనకు వెళ్లాల్సిందే. వీలైనంత అనువైన చోట విసర్జన చేస్తుండాల్సిందే. ● మూత్రపిండాల్లో రాళ్లను నివారించడానికి అవి ఏర్పడటానికి కారణమయ్యే ఫాస్ట్‌ఫుడ్, యానిమల్ ప్రోటీన్, చీజ్, చాక్లెట్లు లాంటివి వీలైనంత తక్కువగా తీసుకోవాలి. కొన్ని ఆహారాల కారణంగా కొందరిలో స్ఫటికాలు ఏర్పడే అవకాశాలు ఎక్కువ. అలాంటివారు తమకు సరిపడనివాటిని గుర్తించి, వాటికి దూరంగా ఉండాలి.

మెడి టిప్స్

సిర్రోసిస్ నివారణ ఇలా...

సాధారణంగా వయసు పెరుగుతున్న కొద్దీ... కొంతమంది బరువు కూడా పెరుగుతుంటారు. దేహం బరువు పెరగడం అంటే లోపల కాలేయం బరువు కూడా పెరుగుతోందని గ్రహించాలి. అదెలాగంటే... దేహంలో కొవ్వు పేరుకుంటుందంటే, కాలేయంలోనూ కొవ్వు పెరుగుతోందన్నమాట. ఆ కొవ్వు కణాలు కాలేయంలోని రక్తప్రవాహానికీ అడ్డురావడంవల్ల సిర్రోసిస్ ప్రమాదం పొంచి ఉంటుంది. అలాంటి సందర్భాల్లో కాలేయానికి ఉండే సహజ ఆకృతి, దాని సహజమైన రంగు దెబ్బతిని జిగురు జిగురుగా, పచ్చరంగుకు మారిపోవచ్చు.

సిర్రోసిస్ లక్షణాలు: ● ఒంటిపై భాగంలో రక్తనాళాలు సాలీడు ఆకృతిలో బయటకు కనిపించడం. ● దీర్ఘకాలం పాటు ఆకలి లేకుండా బాగా నీరసంగా, నిస్సత్తువగా అనిపిస్తుండటం. ● పొట్టలో విపరీతంగా గ్యాస్ పేరుకుంటుండటం. ● కళ్లు పసుపురంగుకు మారుతుండటం... ఈ లక్షణాలు కనిపించినప్పుడు డాక్టర్‌ను సంప్రదిస్తే అల్ట్రాసౌండ్ అబ్డామిన్, లివర్‌ఫంక్షన్ టెస్ట్ వంటివి చేసి, సమస్య ఉందా, లేదా అన్నది నిర్ధారణ చేస్తారు.

నివారణ కోసం : ఈ పరిస్థితికి చేరువ కాకుండా... ఆరోగ్యంగా ఉన్నప్పుడే కాలేయం ఆరోగ్యాన్ని పరిరక్షించుకుని, సిర్రోసిస్‌ను నివారించుకునేందుకు చేయాల్సినవి... ● వాకింగ్ వంటి వ్యాయామాలు చేస్తూ బరువును ఎప్పుడూ నియంత్రించుకోవడం. ● ఆల్కహాల్‌కు పూర్తిగా దూరంగా ఉండటం. ● మందులు వాడేటప్పుడు డాక్టర్‌ను సంప్రదించి మాత్రమే తీసుకోవాలి. సొంతవైద్యం, ఓవర్ ద కౌంటర్ మెడిసిన్స్ తీసుకోవడం మానేయాలి. ● అన్ని పోషకాలు ఉండే మంచి సమతులాహారం తీసుకోవడం. ● పోషకాలలో అన్ని విటమిన్లతో పాటు మరీ ముఖ్యంగా విటమిన్-బి కాంప్లెక్స్ ఉండే ఆహార ధాన్యాలను ఎక్కువగా తీసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

పీరియడ్స్‌లో బ్లీడింగ్ ఎక్కువా?

యువతుల్లో, మహిళల్లో కొందరికి ఐదు రోజుల పాటు రక్తస్రావం అవుతూ రక్తం ఎక్కువగా పోతుంటుంది. ఇలా అవుతుందంటే వీళ్లు ఐరన్ మోతాదులను చాలా ఎక్కువగా కోల్పోతుంటారని అర్థం. అందుకే సరైన రీతిలో ఆహారం తీసుకోకపోతే వీళ్లలో తీవ్రమైన రక్తహీనత (అనీమియా) కలగవచ్చు. రక్తం పట్టడం కోసం వీళ్లు తీసుకోవాల్సిన ఆహారాలూ, పాటించాల్సిన జాగ్రత్తలివి...

● ఇనుము ఎక్కువగా ఉండి, సులభంగా జీర్ణమయ్యే పౌష్టికాహారం తీసుకోవాలి. ఈ ఆహారంలోనూ... ● ముదురాకుపచ్చగా ఉండే పాలకూర, బచ్చలి, గోంగూర, తోటకూర వంటి ఆకుకూరలు తినాలి. ● పచ్చి బఠాణీలు, చిక్కుళ్ల వంటి పప్పుదినుసులు తీసుకోవాలి. ● క్యారట్, బీట్‌రూట్ వంటి దుంపలు రక్తం పట్టడానికి బాగా తోడ్పడతాయి. ● మాంసాహారం తీసుకునే వారు కాలేయం, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే అందులోని హీమ్ ఐరన్ వల్ల త్వరగా రక్తంపడుతుంది. ● ఎండు ఖర్జూరం, బాదం వంటి డ్రైఫ్రూట్ తీసుకోవాలి. ● అటుకులు, బెల్లం, పల్లీపట్టీ, తేనె వంటివి తీసుకోవచ్చు. అయితే వీటిని పరిమితంగా తీసుకోవడంతో పాటు, డయాబెటిస్ ఉన్నవారు డాక్టర్ సలహా మేరకు మాత్రమే వాటిని తీసుకోవడం మంచిది.

రక్తహీనత ఎక్కువగా ఉన్నవారు తరచూ కంప్లీట్ బ్లడ్ పిక్చర్ (హీమోగ్రామ్) అనే రక్తపరీక్ష చేయించుకుంటూ తమది స్వల్ప, ఓ మోస్తరు లేదా తీవ్రమైన రక్తహీనతా అన్న విషయం తెలుసుకుని, అది ఏ కారణం వల్ల వచ్చిందో దానికి అవసరమైన చికిత్స తీసుకోవాలి. అలాంటి అవసరం ఉన్నవారు ఐరన్ మాత్రలు, మరీ ఎక్కువ అవసరం ఉన్నవారు రక్తం ఎక్కించుకోవడం వంటి చికిత్సలు తీసుకోవాలి.

కొత్త పరిశోధన

కోవిడ్ వ్యాక్సిన్ ఇచ్చాక... గొంతు క్యాన్సర్ చికిత్స మరింత ప్రభావవంతంగా!



కోవిడ్ సమయంలో వ్యాక్సిన్లు ఇస్తున్నప్పుడు... దాని ప్రభావం నేపథ్యంలో ఇతర చికిత్సలు అంత ప్రభావవంతంగా ఉండవేమోనంటూ అప్పట్లో చాలామంది డాక్టర్లు ఆందోళన వ్యక్తం చేశారు. కానీ కరోనా వ్యాక్సిన్ ఇచ్చాక చేసిన నేసోఫ్యారింజియల్ క్యాన్సర్ అనే ఒక రకం గొంతు క్యాన్సర్ చికిత్స మరింత ప్రభావవంతమైన ఫలితాలను ఇచ్చినట్లు డాక్టర్లు, పరిశోధకులు గుర్తించారు. క్యాన్సర్ చికిత్స మరింత బాగా జరిగేందుకు ఈ వ్యాక్సిన్ డోసులు దోహదం చేసినట్లు గ్రహించారు.

వాస్తవానికి నేసోఫ్యారింజియల్ క్యాన్సర్‌కు యాంటీ పీడీ-1 థెరపీ అనే చికిత్స అందిస్తుంటారు. ఇది పీడీ-1 రిసెప్టార్స్ అనే జీవాణువులను అడ్డుకుంటుంది. ఇలా అడ్డుకోవడం ద్వారా మందు ఇమ్యూన్ కణాలకు స్వేచ్ఛనిస్తుంది. దాంతో ఆ ఇమ్యూన్ కణాలు స్వేచ్ఛగా క్యాన్సర్ గడ్డకు కారణమయ్యే అంశాలపై యుద్ధం చేస్తాయి. ఇలా యాంటీ పీడీ-1 చికిత్స పనిచేస్తుంది.

మనకు కోవిడ్-19 వ్యాక్సిన్ ఇచ్చినప్పుడు... అది మన దేహంలో ఇమ్యూన్ ప్రతిస్పందనలు వచ్చే మార్గాల్లోని (పాత్‌వేస్‌లోని) సిగ్నల్స్‌ను మరింతగా ప్రేరేపిస్తుంది. అలాంటప్పుడు ఆ సిగ్నల్స్ చురుగ్గా పనిచేస్తున్న కారణంగా క్యాన్సర్ చికిత్సకు ఇచ్చే మందులు ఏ విధంగా ప్రతిస్పందిస్తాయోనని డాక్టర్లు తొలుత ఆందోళన చెందారు.

''యాంటీ పీడీ-1 థెరపీకి ఈ వ్యాక్సిన్ అడ్డంకిగా మారవచ్చేమోనని తొలుత మేం భయపడ్డాం. ఎందుకంటే ఈ నేసోఫ్యారింజియల్ క్యాన్సర్ ఏ భాగాన్నైతో ప్రభావితం చేస్తుందో... కరోనా (సార్స్-సీవోవీ-2) కూడా అక్కడే ప్రభావం చూపుతుంది'' అంటూ జర్మనీలోని యూనివర్సిటీ ఆఫ్ బాన్‌కు చెందిన బయో ఇన్‌ఫర్మాటిక్స్ సైంటిస్ట్ జియాన్ లీ ఆందోళన వ్యక్తం చేశారు. ''అయితే వ్యాక్సిన్ తీసుకోని వారితో పోలిస్తే... వ్యాక్సిన్ వేయించుకున్నవారిలో యాంటీ పీడీ-1 ఔషధాలు మరింత సమర్థంగా పనిచేయడం మమ్మల్ని అబ్బురపరచింది'' అంటూ అదే యూనివర్సిటీకి చెందిన ఇమ్యూనాలజిస్ట్ క్రిస్టియన్ కర్ట్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

ఈ పరిశోధక బృందం... నేసోఫ్యారింజియల్ క్యాన్సర్‌తో అక్కడి 23 ఆసుపత్రుల్లోని 1,537 మంది బాధితులపై ఈ అధ్యయనం నిర్వహించారు. వీళ్లలో 373 మంది బాధితులకు క్యాన్సర్ చికిత్సకు ముందు 'సైనో-వ్యాక్' అనే కోవిడ్ వ్యాక్సినేషన్ ఇచ్చారు. ఆశ్చర్యకరంగా ఇలా వ్యాక్సిన్ ఇచ్చిన వారిలో క్యాన్సర్ మందు చాలా సమర్థంగా పనిచేసింది. అంతేకాదు... వారిలో సైడ్‌ఎఫెక్ట్స్ కూడా చాలా తక్కువగా కనిపించాయి.

''ఇది ఎలా జరిగిందో ఇప్పటికైతే మాకు ఇంకా పూర్తిగా తెలియరాలేదు. బహుశా కోవిడ్ వ్యాక్సిన్ ఇచ్చాక... వారికి అందించిన మందుల వల్ల బాధితుల్లోని ఇమ్యూన్ వ్యవస్థ మరింత ప్రేరేపితమై ఉండవచ్చు. దాంతో ఈ ఫలితాలు వచ్చి ఉండవచ్చు'' అని చైనాలోని శాంఘ్లీ యూనివర్సిటీ హాస్పిటల్‌కు చెందిన క్యాన్సర్ పరిశోధకుడు క్వీ మెయ్ అభిప్రాయపడుతున్నారు. యూఎస్, యూకేలలో నేసో ఫేరింజియల్ క్యాన్సర్ కేసులు చాలా తక్కువ. అయితే చైనా వంటి ఆసియా దేశాలతో ఇది ఎక్కువ. ఇక తైవాన్‌లో దీనివల్ల మరణాలూ మరింత ఎక్కువ.

ఇప్పటివరకు కేవలం ఒక రకం కోవిడ్ వ్యాక్సిన్ ఇచ్చిన బాధితులపైనే ఈ పరిశోధన జరిగింది. ఈ విషయమై మరిన్ని పరిశోధనలు జరిగి, అసలు ఈ మెకానిజమ్ ఎలా జరుగుతుందో తెలుసుకోవాల్సి ఉందని పరిశోధకులు పేర్కొంటున్నారు. ఈ పరిశోధన ఫలితాలు 'యానల్స్ ఆఫ్ ఆంకాలజీ' అనే జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

కాలు తరచూ బెణుకుతోందా?

కొందరిలో కాళ్లు, మడమలు, పాదాలు మాటిమాటికీ బెణుకుతుంటాయి. చురుగ్గా ఉండేవారు, బాగా ఆటలాడేవారిలో ఇలా జరుగుతుండటం సాధారణం. 'స్పోర్ట్స్ మెడిసిన్' అనే జర్నల్‌లో విశ్లేషించిన దాన్ని బట్టి ఆటగాళ్లలో వారి 1,000 గంటల ట్రైనింగ్ కార్యక్రమాన్ని పరిశీలించినప్పుడు మడమ బెణకకుండా ఉండే సంఘటనలు చాలా అరుదు. నిజానికి బెణుకు అంటే... కాలి సాధారణ కదలికల సమయంలో పాదంలో నార్మల్‌గా జరిగే సాగుదలకు బదులుగా కొన్ని కీళ్లు లేదా లిగమెంట్లు సాగడం లేదా చిరగడం జరిగితే దాన్ని బెణకడంగా పేర్కొంటారు. దీన్నే ఇంగ్లిష్‌లో 'ఇన్వర్షన్' లేదా 'లాటరల్ యాంకిల్ స్ప్రెయిన్' అంటారు. ఒకసారి బెణికితే... పాదం కదలికల్లో వచ్చిన తేడా కారణంగా మాటిమాటికీ మడమ, పాదాలు, కాళ్లలో బెణుకు వచ్చే ప్రమాదం ఉంది.



మడమలు /పాదాలు /కాళ్లు బెణకడం తరచూ జరుగుతుంటే వారు ఈ కింది జాగ్రత్తలు తీసుకోవాలి.

● మందకొడిగా ఉండేవారిలో ఇలా జరిగే అవకాశాలు ఎక్కువ. అందుకే చురుగ్గా ఉండేందుకు దోహదపడే వ్యాయామాలు చేయాలి. ● బరువు ఎక్కువగా ఉండేవారిలో బెణుకులు ఎక్కువ. అందుకే తమ ఎత్తుకు తగినట్లుగా బరువును నియంత్రించుకోవాలి. ● జీవన నాణ్యత అంతగా బాగుండని వారిలో బెణుకులు ఎక్కువ. అందుకే ప్రతి ఒక్కరూ తమ లోపాలేమిటో గ్రహించి, తమ జీవననాణ్యతను మెరుగుపరచుకోవాలి. ● వ్యాయామం సమయంలో వార్మప్‌లలో ఒకే కాలిని ఉపయోగించి బ్యాలెన్సింగ్ ఎక్సర్‌సైజ్‌లు ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలి. బ్యాలెన్సింగ్ పెరగడం వల్ల తరచూ బెణుకుల బాధ దాదాపుగా తగ్గిపోతుంది. బ్యాలెన్సింగ్‌తో పరోక్షంగా వ్యాయామం చేసే సామర్థ్యం పెరగడంతో దేహం పూర్తి ఆరోగ్యం బాగుపడుతుంది. ఈ బ్యాలెన్సింగ్ కోసం ఒకే కాలిపై నిలబడి ఎదురుగా ఉన్న గోడకు బంతిని కొడుతూ దాన్ని అందుకోవడం, కాళ్ల కింద కదలిపోయే డిస్క్ లేదా బల్ల (వాబ్లింగ్ బోర్డ్) మీద వీలైనంత ఎక్కువ సేపు నిలబడటం ప్రాక్టీస్ చేయడం మంచి ఫలితాలనిస్తాయి.



డాక్టర్ కె. సుధీర్‌రెడ్డి
సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్

క్యాన్సర్లు... తెలుసుకోవాల్సిన నిజాలు

వైద్య విజ్ఞానం ఎంతగానో అభివృద్ధి చెందినా ఇప్పటికీ కొన్ని వ్యాధులకు ఖచ్చితమైన పరిష్కారాన్ని కనుక్కోలేకపోతున్నాం. జీవితకాలాన్ని పొడిగించుకోగలిగిన మనిషి క్యాన్సర్‌కు ఆన్సర్ మాత్రం తెలుసుకోలేకపోతున్నాడు. క్యాన్సర్ అనగానే ఎన్నో సందేహాలు, భయాలు, అనుమానాలు వెంటాడుతుంటాయి. క్యాన్సర్‌పై అవగాహన కోసం అందరూ తెలుసుకోవాల్సిన విషయాలివి...

■ **క్యాన్సర్ లక్షణాలు ఎలా ఉంటాయి?**

క్యాన్సర్ లక్షణాలు ఆ వ్యాధి సోకిన అవయవాన్ని బట్టి మారుతూ ఉంటాయి. వివిధ రకాల క్యాన్సర్‌లలో కనిపించే సాధారణ లక్షణాలు ఇవి... తీవ్రమైన అలసట. జ్వరం, రోగనిరోధక శక్తి తగ్గడం, ఆకలి తగ్గడం, వాంతులు, విరేచనాలు, అకారణంగా బరువు తగ్గడం, రక్తహీనత.

■ **క్యాన్సర్ కణం శరీరంలో ఎక్కడైనా ఉందా అని ముందే తెలుసుకోవచ్చా?**

శరీరం మొత్తంలో క్యాన్సర్ కణం ఎక్కడైనా ఉందా అని ముందే తెలుసుకోడానికి నిర్దిష్టమైన పరీక్ష అయితే లేదు. ఎందుకంటే ఏ అవయవానికి క్యాన్సర్ వచ్చిందని అనుమానిస్తే... దానికి సంబంధించిన పరీక్షలు వేర్వేరుగా ఉంటాయి. వీటిలో బయాప్సీ, ఎఫ్ఎన్ఏ టెస్ట్, బ్లడ్ మార్కర్స్, ఎక్స్-రే, సీటీ స్కాన్, ఎమ్మారై, పెట్ స్కాన్ ఇలా.. అవసరాన్ని బట్టి రకరకాల పరీక్షలు చేస్తుంటారు. ఒక్క సర్వైకల్ క్యాన్సర్‌ను మాత్రం పాప్‌స్మియర్ ద్వారా చాలా ముందుగా గుర్తించవచ్చు.



■ **క్యాన్సర్ రాకుండా వ్యాక్సిన్ లేదా?**

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్)కు కారణం హెచ్‌పీవీ వైరస్ అని తెలుసు కాబట్టి ఇది రాకుండా అమ్మాయిలకు వ్యాక్సిన్ ఉంది. తొమ్మిదేళ్ల నుంచి పెళ్లికాని అమ్మాయిలందరూ (అంటే శృంగార జీవితం ప్రారంభం కాకముందుగా) ఈ వ్యాక్సిన్ తీసుకుంటే ఈ క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుకోవచ్చు. హెపటైటిస్-బి వ్యాక్సిన్ ద్వారా 50% - 60% కాలేయ క్యాన్సర్లను నివారించవచ్చు.

■ **క్యాన్సర్ నివారణ మన చేతుల్లో లేదా?**

సర్వైకల్ క్యాన్సర్‌కు తప్పితే మిగతా ఏ క్యాన్సర్‌కూ ఖచ్చితమైన కారణం తెలియదు కాబట్టి నివారణ మన చేతుల్లో లేనట్టే. అయితే పుష్కలంగా పీచు పదార్థాలు ఉండే ఆహారం, వ్యాయామం, కాలుష్యానికీ, రసాయనాలకూ దూరంగా ఉండటం, పొగతాగడం-ఆల్కహాల్‌కు దూరంగా ఉండటం, తరచూ ఇన్ఫెక్షన్స్ గురికాకుండా చూసుకోవడం ద్వారా వీలైనంతవరకు క్యాన్సర్‌ను నివారించుకోవచ్చు.

■ **క్యాన్సర్స్ వంశపారంపర్యమా?**

ఖచ్చితంగా చెప్పలేం గానీ... రక్తసంబంధీకుల్లో రొమ్ముక్యాన్సర్ ఉన్నప్పుడు... మిగతా వారితో పోలిస్తే... వీళ్లకువచ్చే ముప్పు ఎక్కువ. బీఆర్‌సీఏ-1, బీఆర్‌సీఏ-2 వంటి జీన్ మ్యూటేషన్ పరీక్షల ద్వారా రొమ్ము క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని పసిగట్టవచ్చు.

■ **క్యాన్సర్‌ను కొంతమంది జయిస్తే మరి కొందరు కొద్దిరోజుల్లోనే మరణిస్తారు. ఎందుకని?**

ప్రతి మనిషి ప్రవర్తనలో తేడా ఉన్నట్లే, క్యాన్సర్ కణం ఒక్కొక్కరిలో ఒక్కోలా ప్రవర్తిస్తూ ఉంటుంది. క్యాన్సర్‌ను జయించడం అన్న విషయం దాన్ని ఏ దశలో కనుక్కున్నాం, ఆ క్యాన్సర్ గడ్డకు త్వరగా పాకే గుణం ఉందా లేక సోకిన ప్రాంతానికే పరిమితమయ్యిందా అనే అంశాల మీద ఆధారపడి ఉంటుంది. సర్జరీ, మందులు, చికిత్సప్రక్రియలూ ఆ విషయాల మీదే ఆధారపడి ఉంటాయి. క్యాన్సర్‌ను జయించడంలో త్వరగా గుర్తించడంతో పాటు ఆ గడ్డ తాలూకు స్టేజ్, గ్రేడింగ్ కూడా చాలా ముఖ్యం.

■ **క్యాన్సర్‌కు వయోభేదం లేదా?**

లేదు. ఏ వయసువారిలోనైనా కనిపించవచ్చు. అదృష్టవశాత్తు చిన్నపిల్లల్లో వచ్చే క్యాన్సర్స్ చాలావరకు పూర్తిగా నయం చేయగలిగేవే.

■ **క్యాన్సర్‌ను అదుపులో మాత్రమే ఉంచగలమా? నయం చేయలేమా? చికిత్స సమయంలోనూ, ఆ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలేమిటి?**

క్యాన్సర్ చికిత్సతో వచ్చే దుష్ప్రభావాలను (సైడ్ ఎఫెక్ట్స్‌ను) పరిశోధకులు కొంతవరకు తగ్గించగలిగారు గానీ ఇప్పటికీ అవి ఎంతోకొంత ఉన్నాయి. వైద్యుల సలహాలు పాటించడం, అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండే వైద్యకేంద్రంలోని అనుభవజ్ఞులైన డాక్టర్ దగ్గరికి వెళ్లడం, మనోధైర్యంతో యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఉండటం మంచిది. పథ్యాలు ఏవీ పాటించనక్కర్లేదు. మంచి పోషకాహారం తీసుకోవడం చాలా ముఖ్యం. క్యాన్సర్ కణాలమీదే పనిచేసే కీమోథెరపీ, రేడియోథెరపీలతో పాటు ల్యాపరోస్కోపిక్ పద్ధతిలో చేసే కీ-హోల్ సర్జరీలు కూడా నేడు క్యాన్సర్‌కు చేయగలుగుతున్నారు. సర్జరీ చేశాక రేడియోథెరపీ, కీమో, హార్మోన్ థెరపీ వంటివి ఇచ్చినా లేదా థెరపీ తర్వాత సర్జరీ చేసినా చికిత్స అంతటితో ముగిసిందని అనుకోడానికి లేదు. క్రమం తప్పకుండా చెకప్స్‌కు వెళ్లడం, పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి. మొదటి ఐదేళ్లలో వ్యాధి తిరగబెట్టకపోతే అది మళ్లీ వచ్చే అవకాశాలు తక్కువ. కొంతమందిలో పది, ఇరవై ఏళ్ల తర్వాత వ్యాధి వచ్చిన భాగంలో కాకుండా మరో అవయవంలో వచ్చిన సందర్భాలున్నాయి. కాబట్టి క్యాన్సర్ అదుపులో ఉందంటారుగానీ పూర్తిగా నయమైంది అని చెప్పలేరు. ఒక రొమ్ములో క్యాన్సర్ వచ్చిన వారిలో మరో రొమ్ములోనూ వచ్చే అవకాశాలు ఎక్కువ. కొన్ని రకాల క్యాన్సర్‌లు శరీరంలోని ఒక అవయవం నుంచి ఇంకో అవయవానికి విస్తరించి, మిగతా భాగాలకు వ్యాపించి, ఇతర అవయవాలకూ వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి వాటిని నిర్ధారణ చేసే పరీక్షలను చికిత్స ముగిశాక కూడా చేయించుకుంటూ ఉండాలి.



డా. సీహెచ్. మోహన వంశీ
చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్,
ఒమెగా హాస్పిటల్స్, హైదరాబాద్
ఫోన్ నంబరు 9849022121


వన్షజ్ దేవిక

వన్షజ్, దేవిక, రవీనా పసిడి పంచ్...

ప్రపంచ యూత్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో భారత్‌కు మూడు స్వర్ణ పతకాలు లభించాయి. స్పెయిన్‌లో జరుగుతున్న ఈ మెగా ఈవెంట్‌లో పురుషుల 63.5 కేజీల విభాగంలో హరియాణా కుర్రాడు వన్షజ్... మహిళల 52 కేజీల విభాగంలో పుణే అమ్మాయి దేవిక ఘోర్పడే, 63 కేజీల విభాగంలో రవీనా పసిడి పతకాలు గెలిచారు. ఫైనల్స్‌లో వన్షజ్ 5–0తో దెముర్ కజై (జార్జియా)పై, దేవిక 5–0తో లౌరెన్ మెకీ (ఇంగ్లండ్)పై, రవీనా 4–3తో మేగన్ డెక్లెయిర్ (నెదర్లాండ్స్)పై గెలిచారు. పురుషుల 54 కేజీల ఫైనల్లో ఆశిష్ 1–4తో యుటా సకాయ్ (జపాన్) చేతిలో ఓడిపోయి రజత పతకంతో సరిపెట్టుకున్నాడు.

భారతి
సిమెంట్
అత్యుత్తమ నాణ్యతకు హామీ.

ఆసీస్ నిలిచె...


డ్యూక్

అల్ వాక్రా: ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నీలో నిలవాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు సత్తా చాటుకుంది. ట్యునీషియాతో శనివారం జరిగిన గ్రూప్ 'డి' రెండో లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 1–0తో విజయం సాధించింది. 2010 ప్రపంచకప్ తర్వాత ఆసీస్ ఖాతాలో చేరిన తొలి విజయం ఇదే కావడం గమనార్హం. ఆట 23వ నిమిషంలో క్రెయిగ్ గుడ్విన్ ఎడమ వైపు నుంచి కొట్టిన క్రాస్ షాట్‌ను 'డి' ఏరియా పైభాగంలో మిచెల్ డ్యూక్ హెడర్ షాట్‌తో ట్యునీషియా గోల్‌పోస్ట్‌లోనికి పంపించడంతో ఆస్ట్రేలియా 1–0తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత చివరిదాకా ఆ ఆధిక్యాన్ని కాపాడుకున్న ఆసీస్ మూడు పాయింట్లు సంపాదించింది. పటిష్టమైన డెన్మార్క్ జట్టుతో తొలి మ్యాచ్‌ను 0–0తో 'డ్రా' చేసుకున్న ట్యునీషియా ఈ మ్యాచ్‌లో అడపాదడపా ఆసీస్‌ను ఇబ్బంది పెట్టింది. 41వ నిమిషంలో ట్యునీషియా ఖాతాలో గోల్ చేరేది. కానీ మొహమ్మద్ డ్రాగెర్ కొట్టిన షాట్‌ను డిఫెండర్ హ్యారీ సౌటర్ అడ్డుకోవడంతో ట్యునీషియాకు నిరాశ తప్పలేదు.

మరోవైపు శుక్రవారం అర్ధరాత్రి దాటాక ఇంగ్లండ్, అమెరికా జట్ల మధ్య జరిగిన గ్రూప్ 'బి' లీగ్ మ్యాచ్ 0–0తో 'డ్రా'గా ముగిసింది.

3 ఆరోసారి ప్రపంచకప్‌లో ఆడుతున్న ఆస్ట్రేలియా మూడు విజయాలు అందుకుంది. ఈ మూడు విజయాలు మూడు వేర్వేరు ఖండాలు ఆసియా, యూరోప్, ఆఫ్రికాలకు చెందిన దేశాలపై (2006లో జపాన్‌పై; 2010లో సెర్బియాపై, 2022లో ట్యునీషియాపై) రావడం విశేషం.

గ్రూప్ 'డి' పాయింట్ల పట్టిక

దేశం	ఆ	గె	డ్రా	ఓ	చే.గో.	ఇ.గో.	పా
ఫ్రాన్స్	2	2	0	0	6	2	6
ఆస్ట్రేలియా	2	1	0	1	2	4	3
డెన్మార్క్	2	0	1	1	1	2	1
ట్యునీషియా	2	0	1	1	1	1	1

నోట్: ఆ–ఆడినవి, గె–గెలిచినవి, ఓ–ఓడినవి, చే.గో–చేసిన గోల్స్, ఇ.గో–ఇచ్చిన గోల్స్, పా–పాయింట్లు

అరేబియా ఆట కట్టు!

- 2–0తో పోలాండ్ ఘన విజయం
- ప్రపంచకప్‌లో లెవన్‌డౌస్కీ తొలి గోల్
- కీపర్ జెక్‌జెస్నీ అద్భుత ప్రదర్శన


లెవన్‌డౌస్కీ


అల్ బురాక్ షాట్‌ను అడ్డుకుంటూ...


సలేమ్ కిక్‌ను నిలువరిస్తూ...

దోహా: ప్రపంచకప్ ఫుట్‌బాల్ టోర్నీలో నాలుగు రోజుల క్రితం తొలి మ్యాచ్‌లో అద్భుత ఆటతో ఫేవరెట్ అర్జెంటీనాపై సౌదీ అరేబియా సంచలన విజయం సాధించింది. దేశమంతటా సంబరాలు, జాతీయ సెలవు దినం! అయితే శనివారం పోలాండ్ జట్టు సౌదీని నేలకు దించింది. ఈ గ్రూప్ 'సి' పోరులో పోలాండ్ 2–0 గోల్స్ తేడాతో సౌదీ అరేబియాను ఓడించింది. తొలి మ్యాచ్ తరహాలోనే ఈసారి కూడా ప్రత్యర్థిపై సౌదీ దూకుడు ప్రదర్శించినా... తుది ఫలితం సాధించడంలో మాత్రం విఫలమైంది. పోలాండ్ తరఫున పయొటర్ జెలిన్‌స్కీ (39వ నిమిషం), కెప్టెన్ రాబర్ట్ లెవన్‌డౌస్కీ (82వ నిమిషం) గోల్స్ సాధించారు. గత వరల్డ్‌కప్‌లో ఆడిన మూడు మ్యాచ్‌లలో గోల్ చేయని, తొలి మ్యాచ్‌లో మెక్సికోపై పెనాల్టీని గోల్‌గా మలచడంలో విఫలమైన స్టార్ ప్లేయర్ లెవన్‌డౌస్కీ ప్రపంచ కప్‌లో తన తొలి గోల్ సాధించి భావోద్వేగ పర్యంతమయ్యాడు. స్టేడియంలో దాదాపు 85 శాతం ప్రేక్షకుల మద్దతుతో సౌదీ ఆరంభంలో దూకుడు ప్రదర్శించింది. అయితే గోల్ మాత్రం పోలాండ్‌దే అయింది. లెవన్‌డౌస్కీ ఇచ్చిన పాస్‌తో దూసుకొచ్చిన జెలిన్‌స్కీ నేరుగా కొట్టిన షాట్‌తో పోలాండ్ తొలి అర్ధ భాగంలోనే ఖాతా తెరిచింది. విరామం తర్వాత సౌదీ గోల్ కోసం తీవ్రంగా ప్రయత్నించింది. 60వ నిమిషంలో ఫెరాస్ గోల్ పోస్ట్‌కు చేరువగా వచ్చినా, అదీ విఫల ప్రయత్నమే అయింది. ఆ తర్వాత అరేబియా ఆటగాడు అల్ బురాక్ బంతిని నియంత్రించడంలో విఫలం కావడంతో దానిని అందిపుచ్చుకున్న లెవన్‌డౌస్కీ మెరుపు గోల్‌తో ఆధిక్యం పెంచాడు.

రియల్ హీరో జెక్‌జెస్నీ

పోలాండ్ విజయంలో గోల్ కీపర్ వాజ్‌సిక్ జెక్‌జెస్నీ ఆటనే హైలైట్‌గా నిలిచింది. సౌదీ చేసిన ఐదు ప్రయత్నాలనూ అతను సమర్థంగా అడ్డుకున్నాడు. అన్నింటికి మించి అతని 'డబుల్ సేవ్' వరల్డ్ కప్ అత్యుత్తమ క్షణాల్లో ఒకటిగా నిలిచింది. సలేహ్ అల్ షహరిని పోలాండ్ ఆటగాడు క్రిస్టియానా బీలిక్ దురుసుగా అడ్డుకోవడంతో రిఫరీ 'వీఏఆర్' ద్వారా అరేబియాకు పెనాల్టీ కేటాయించారు. దాంతో గోల్ ఖాయమనిపించింది. అయితే సలేమ్ అల్ దవసరి కొట్టిన కిక్‌ను కుడి వైపునకు డైవ్ చేస్తూ జెక్‌జెస్నీ అద్భుతంగా అడ్డుకున్నాడు. అయితే రీబౌండ్‌లో సౌదీకి మరో అవకాశం వచ్చింది. ఈసారి అల్ బురాక్ కిక్ కొట్టగా వెంటనే పైకి లేచి జెక్‌జెస్నీ బంతిని గోల్ పోస్ట్ మీదుగా పంపించడంలో సఫలమయ్యాడు. అదే చివరకు జట్టును గెలిపించింది. పోలాండ్ తరఫున 68 మ్యాచ్‌లు ఆడిన జెక్‌జెస్నీ తండ్రి మెసీజ్ కూడా గోల్‌కీపర్‌గానే జాతీయ జట్టు తరఫున 7 మ్యాచ్‌లు ఆడాడు.

ప్రిక్వార్టర్ ఫైనల్లో ఫ్రాన్స్

- డెన్మార్క్‌పై 2–1తో విజయం
- రెండు గోల్స్‌తో గెలిపించిన ఎంబాపె


ఎంబాపె

దోహా: వరుసగా రెండో విజయం నమోదు చేసిన డిఫెండింగ్ చాంపియన్ ఫ్రాన్స్ జట్టు గ్రూప్ దశలో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే ప్రపంచకప్‌లో నాకౌట్ బెర్త్‌ను (ప్రిక్వార్టర్ ఫైనల్) ఖరారు చేసుకుంది. డెన్మార్క్ జట్టుతో శనివారం జరిగిన గ్రూప్ 'డి' మ్యాచ్‌లో ఫ్రాన్స్ 2–1 గోల్స్ తేడాతో గెలిచింది. స్టార్ ప్లేయర్ కిలియాన్ ఎంబాపె (61వ, 86వ ని.లో) రెండు గోల్స్ సాధించి ఫ్రాన్స్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. డెన్మార్క్ తరఫున క్రిస్టెన్సన్ (68వ ని.లో) ఏకైక గోల్ చేశాడు. థియో హెర్నాండెజ్ అందించిన పాస్‌ను గోల్‌పోస్ట్‌లోనికి పంపించి తొలి గోల్ సాధించిన ఎంబాపె... గ్రీజ్‌మన్ క్రాస్ షాట్‌ను గాల్లోకి ఎగిరి లక్ష్యానికి చేర్చి రెండో గోల్ చేశాడు.

ప్రపంచకప్‌లో నేడు

జపాన్ X కోస్టారికా
మధ్యాహ్నం గం. 3:30 నుంచి

బెల్జియం X మొరాకో
సాయంత్రం గం. 6:30 నుంచి

క్రొయేషియా X కెనడా
రాత్రి గం. 9:30 నుంచి

జర్మనీ X స్పెయిన్
అర్ధరాత్రి గం. 12:30 నుంచి

స్పోర్ట్స్ 18, జియో సినిమా చానెల్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

సిరీస్ కాపాడుకునేందుకు...

- నేడు న్యూజిలాండ్‌తో భారత్ రెండో వన్డే
- ఉదయం గం. 7 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రత్యక్ష ప్రసారం



హామిల్టన్: న్యూజిలాండ్ గడ్డపై గత పర్యటనలో టి20 సిరీస్ గెలిచిన భారత్ వన్డే సిరీస్‌ను కోల్పోయింది. ఈసారి కూడా టి20 సిరీస్ గెలిచిన ఊపులో వన్డేల్లో అడుగు పెట్టిన టీమిండియా తొలి మ్యాచ్‌ను చేజార్చుకుంది. 306 పరుగులు చేసిన తర్వాత కూడా ఆక్లాండ్‌లో ఓటమి ఎదురైంది. ఇప్పుడు ఇదే తరహా భారీ స్కోర్లకు వేదికైన పిచ్ సెడాన్ పార్క్‌లో ఎదురవుతోంది. ఈ నేపథ్యంలో భారత్ కోలుకొని సిరీస్‌ను మూడో వన్డే వరకు తీసుకెళుతుందా, లేక కివీస్ ఖాతాలో సిరీస్ చేరుతుందా చూడాలి. న్యూజిలాండ్ చేతిలో భారత్ వరుసగా గత 5 వన్డేలు ఓడగా... సొంతగడ్డపై కివీస్ వరుసగా 13 వన్డేలు నెగ్గి జోరు మీదుంది. మ్యాచ్‌కు వర్షం వల్ల అంతరాయం కలిగే అవకాశం ఉంది.

కుల్దీప్‌కు చాన్స్!

తొలి వన్డేలో శిఖర్ ధావన్, గిల్, అయ్యర్ అర్ధ సెంచరీలు చేయగా, సంజు సామ్సన్ కూడా దూకుడుగా ఆడాడు. అయితే ఓపెనర్లు ధావన్, గిల్ మరీ నెమ్మదిగా ఆడటం, పవర్‌ప్లేను సద్వినియోగం చేసుకోకపోవడం భారత్‌ను నష్టపరిచింది. సూర్యకుమార్ వైఫల్యం జట్టును కొంత ఇబ్బంది పెడుతోంది. టి20ల్లో విధ్వంసానికి మారుపేరుగా నిలుస్తున్న అతను వన్డేల్లో మాత్రం రాణించడం లేదు. అవసరమైతే ఆరో బౌలింగ్ ప్రత్యామ్నాయం కోసం సూర్య స్థానంలో దీపక్ హుడాను ఎంపిక చేసే అవకాశం ఉంది. భారీగా పరుగులిచ్చిన శార్దుల్ స్థానంలో దీపక్ చహర్‌కు చాన్స్ దక్కవచ్చు. మరోవైపు లెగ్‌స్పిన్నర్ చహల్ బౌలింగ్‌లో మునుపటి పస కనిపించడం లేదు. అతనికి బదులుగా కుల్దీప్ యాదవ్‌ను ఆడించే ఆలోచనలతో మేనేజ్‌మెంట్ ఉంది.

నీషమ్‌కు చోటు!

విలియమ్సన్ నాయకత్వంలో కివీస్ మంచి ఫామ్‌లో ఉంది. తొలి వన్డేలో ఆ జట్టు ఆధిపత్యం స్పష్టంగా కనిపించింది. ఓపెనింగ్ నుంచి మిడిలార్డర్‌కు మారినా లాథమ్ బ్యాటింగ్‌లో జోరు తగ్గలేదు. ఓపెనర్లు అలెన్, కాన్వే దూకుడుగా ఆడగల సమర్థులు. గాయంతో గత మ్యాచ్‌కు దూరమై ఇప్పుడు కోలుకున్న నీషమ్... ఫిలిప్స్ స్థానంలో జట్టులోకి వస్తాడు.

ఆకాశ్‌దీప్ హ్యాట్రిక్ వృథా



అడిలైడ్: ఆస్ట్రేలియాతో ఐదు మ్యాచ్‌ల హాకీ సిరీస్‌ను భారత పురుషుల జట్టు ఓటమితో ప్రారంభించింది. శనివారం జరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 4–5 గోల్స్ తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయింది. భారత స్టార్ ప్లేయర్ ఆకాశ్‌దీప్ సింగ్ (10వ, 27వ, 59వ ని.లో) మూడు గోల్స్‌తో 'హ్యాట్రిక్' సాధించినా ఫలితం లేకపోయింది. మరో గోల్‌ను కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ (31వ ని.లో) అందించాడు. ఆస్ట్రేలియా తరఫున లాచ్లాన్ షార్ప్ (5వ ని.లో), నాథన్ ఇఫారామ్స్ (21వ ని.లో), టామ్ క్రెయిగ్ (41వ ని.లో) ఒక్కో గోల్ చేయగా... బ్లేక్ గోవర్స్ (57వ, 60వ ని.లో) రెండు గోల్స్ సాధించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు.


హైదరాబాద్ ఎఫ్‌సీ పరాజయం

కోల్‌కతా: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్‌ఎల్)లో డిఫెండింగ్ చాంపియన్ హైదరాబాద్ ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సీ) వరుసగా రెండో ఓటమి చవిచూసింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో ఏటీకే మోహన్ బగాన్ 1–0తో హైదరాబాద్‌ను ఓడించింది. మోహన్ బగాన్ తరఫున 11వ నిమిషంలో బుమూస్ ఏకైక గోల్ సాధించాడు. ప్రస్తుతం హైదరాబాద్ 16 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది.

తెలుగు టైటాన్స్ ఓటమి

సాక్షి, హైదరాబాద్: ప్రొ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ జట్టు ఖాతాలో 16వ పరాజయం చేరింది. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో తెలుగు టైటాన్స్ 28–35తో పుణేరి పల్టన్ చేతిలో ఓటమి చవిచూసింది. టైటాన్స్ తరఫున ఆదర్శ్ తొమ్మిది పాయింట్లతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇప్పటివరకు 18 మ్యాచ్‌లు ఆడిన టైటాన్స్ 15 పాయింట్లతో 12వ ర్యాంక్‌లో ఉంది.


చిరంజీవి


నాగార్జున


మోహన్‌బాబు

సినిమా


బ్రహ్మానందం

కథలు చెబుతా!

ఐదు జంటల కథతో రూపొందిన చిత్రం 'పంచతంత్రం'. అఖిలేష్ వర్ధన్, సృజన్ ఎరబోలు నిర్మించిన ఈ యాంథాలజీకి హర్ష పులిపాక దర్శకుడు. బ్రహ్మానందం, స్వాతి రెడ్డి, సముద్ర ఖని, రాహుల్ విజయ్, శివాత్మిక రాజశేఖర్, నరేష్ అగస్త్య, దివ్య శ్రీపాద, వికాస్ ముప్పల తదితరులు ముఖ్య పాత్రలు చేశారు. డిసెంబర్ 9న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం ఈ సినిమా ట్రైలర్‌ను సోషల్ మీడియా ద్వారా హీరోయిన్ రష్మికా మందన్నా విడుదల చేశారు. ఇక సినిమాలో ఐదు కథలకు బ్రహ్మానందం పాత్ర పంచేంద్రియాలు అని పేరు పెట్టి తన కోణంలో ఆ కథలను చెబుతుంది. ''ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌గా హార్ట్ టచింగ్ ఎమోషన్స్‌తో సినిమా సాగుతుంది'' అని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి సంగీతం: ప్రశాంత్ ఆర్ విహారి – శ్రవణ్ భరద్వాజ్, కెమెరా: రాజ్ కె. నల్లి, సహనిర్మాతలు: రమేష్ వీరగంధం, రవల్లి కళంగి, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ఉషారెడ్డి వవ్వేటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: భువన్ సాలూరు, లైన్ ప్రొడ్యూసర్: సునీత్ పదోల్కర్.

చూపు... రీమేక్ వైపు...

ఒక భాషలో విజయం సాధించిన చిత్రాలు మరో భాషలో రీమేక్ కావడం సాధారణమే. అయితే పాన్ ఇండియా ఫార్ములా వచ్చిన తర్వాత కూడా రీమేక్ మంత్రం వెండితెరపై వినిపిస్తోంది. కొందరు తారలు రీమేక్ చిత్రాలను చేసేందుకు రెడీ అవుతున్నారు. రీమేక్ చిత్రాలవైపు ఓ చూపు చూస్తున్న ఆ స్టార్స్‌పై ఓ లుక్ వేయండి.

మలయాళ హిట్ 'లూసిఫర్' తెలుగు రీమేక్ 'గాడ్‌ఫాదర్'లో ఇటీవల చిరంజీవి నటించిన విషయం తెలిసిందే. మరో రీమేక్ 'భోళా శంకర్'లో కనిపించనున్నారాయన. ఇందులో చిరంజీవి సరసన హీరోయిన్‌గా తమన్నా, చెల్లెలి పాత్రలో కీర్తీ సురేష్ నటిస్తున్నారు. మెహర్ రమేష్ ఈ సినిమాకు దర్శకుడు. 2015లో అజిత్ హీరోగా నటించిన తమిళ సూపర్ హిట్ చిత్రం 'వేదాళం'కు రీమేక్‌గా 'భోళా శంకర్' తెరకెక్కుతోందని తెలిసింది. ఈ సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్‌లో రిలీజ్ చేయాలనుకుంటున్నారు. మరోవైపు మలయాళంలో వచ్చిన సూపర్ హిట్ సైన్స్ ఫిక్షన్ డ్రామా 'ఆండ్రాయిడ్ కుంజప్పన్ వెర్షన్ 5.25' (2019) తెలుగు రీమేక్ రైట్స్‌ను దక్కించుకున్నారు హీరో–నిర్మాత మంచు విష్ణు. మోహన్‌బాబు మెయిన్ లీడ్ రోల్‌లో ఈ సినిమా తెరకెక్కనుందని సమాచారం. అలాగే మరో మలయాళ చిత్రం 'పొరింజు మరియం జోస్' (2019) తెలుగులో రీమేక్ కానుందనే టాక్ వినిపిస్తోంది. ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామాలో నాగార్జున హీరోగా నటించనున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాకి బెజవాడ ప్రసన్నకుమార్ దర్శకత్వం వహిస్తారట. ఇక హీరో పవన్ కల్యాణ్ కెరీర్‌లోని రీమేక్ చిత్రాల్లో తమిళ చిత్రం 'తేరి' కూడా చేరనుందని టాక్.

ఈ సినిమాకు దర్శకుడిగా తొలుత సుజిత్ పేరు వినిపించిన సంగతి తెలిసిందే. ఇక ఇటీవల హిట్ సాధించిన తమిళ చిత్రాల్లో ఒకటైన 'మానాడు' సినిమా తెలుగు రీమేక్ రైట్స్ సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ దగ్గర ఉన్నాయి. ఈ సినిమాలో నాగచైతన్య హీరోగా నటిస్తారని ప్రచారం జరిగినా, ఆ తర్వాత రవితేజ, సిద్ధు జొన్నలగడ్డల పేర్లు తెరపైకి వచ్చాయి. అలాగే సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ ఓ నిర్మాణ భాగస్వామిగా 'లక్కీ కీ' అనే సౌత్ కొరియన్ మూవీ తెలుగు తెరపైకి రానుంది. ఇందులో సమంత ఓ లీడ్ రోల్ చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇంకా మలయాళ హిట్ ఫిల్మ్ 'హెలెన్' తెలుగులో 'బుట్ట బొమ్మ'గా రూపొందుతోంది. అనిఖా సురేంద్రన్ టైటిల్ రోల్ చేస్తున్న ఈ సినిమాలో అర్జున్ దాస్, సూర్య వశిష్ఠ హీరోలుగా నటిస్తున్నారు. శౌరి చంద్రశేఖర్ రమేష్ ఈ సినిమాకు దర్శకుడు. ఇంకా తమిళ హిట్ ఫిల్మ్ ధనుష్ 'కర్ణన్' తెలుగులో రీమేక్ కానున్నట్లు, ఇందులో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా నటించనున్నట్లు వార్తలు ప్రచారంలో ఉన్నాయి.

ఈ చిత్రాలతో పాటు మలయాళ చిత్రాలు 'నాయట్టు', 'డ్రైవింగ్ లైసెన్స్', 'బ్రో డాడీ', తమిళ చిత్రం 'వినోదాయ చిత్తమ్', హిందీ 'డ్రీమ్ గాళ్', 'దే దే ప్యార్ దే' 'బదాయీ దో' వంటివి కూడా తెలుగులో రీమేక్ అయ్యే అవకాశం ఉంది. ఇవే కాదు.. ఈ రీమేక్ జాబితాలో మరికొన్ని చిత్రాలు చేరతాయి.


సమంత

అనిఖా

అందుకే ఆ కథలను రిజెక్ట్ చేశాను

– విష్ణు విశాల్



"సమాజంపై సినిమాల ప్రభావం ఎంతో కొంత ఉంటుందని నమ్ముతాను. అందుకే తప్పకుండా హిట్టవుతాయని నమ్మినప్పటికీ అడల్ట్ కంటెంట్ ఉందని కొన్ని కథలను రిజెక్ట్ చేశాను. నా వరకు మంచి సినిమాలనే ప్రేక్షకులకు అందించాలని ప్రయత్నిస్తుంటాను" అని విష్ణు విశాల్ అన్నారు. విష్ణు విశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మట్టి కుస్తీ'. ఇందులో ఐశ్వర్యా రాజేష్ హీరోయిన్. రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మించిన ఈ సినిమా ఈ నెల 2న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా విష్ణు విశాల్ చెప్పిన విశేషాలు.

- 'మట్టి కుస్తీ'లో స్పోర్ట్స్ అనేది చిన్న భాగం మాత్రమే. భార్యాభర్తల ప్రేమకథే ఈ చిత్రం. పెళ్లయిన తర్వాత భార్యాభర్తలిద్దరూ కొన్ని అంచనాలతో జీవితాలను ప్రారంభిస్తారు. ఆ అంచనాలు నిజం కానప్పుడు ఇగోలు వస్తాయి. ఈ అంశాలతోనే ఈ సినిమా చేశాం. పురుషులు, మహిళలు సమానం అని చెప్పడమే ఈ సినిమా ఉద్దేశం. కేరళలో మట్టి కుస్తీ అనే ఆట ఉంది. ఇందులో హీరోయిన్ కేరళ అమ్మాయి. అందుకే ఈ సినిమాకు 'మట్టి కుస్తీ' అనే టైటిల్ పెట్టాం.
- కోవిడ్ తరవాత సినిమాలు రొటీన్‌గా ఉంటే ప్రేక్షకులు చూడటం లేదు. అందుకే ఈ సినిమాలో కొన్ని సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్‌ను యాడ్ చేశాం. 'వెయ్యి అబద్ధాలు ఆడైనా ఓ పెళ్లి చేయమంటారు.. కానీ రెండు అబద్ధాలు ఆడి ఈ పెళ్లి చేశాం' అనే డైలాగ్ ట్రైలర్‌లో ఉంటుంది. ఆ అబద్ధాలు ఏంటనేది సినిమాలో చూడాలి. కథ రీత్యా ఈ సినిమాలో కబడ్డీ ప్లేయర్‌ను అయిన నేను కుస్తీ ఆట బరిలో దిగుతాను. ఎందుకనేది తెరపైనే చూడాలి.
- నా భార్య గుత్తా జ్వాల (ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి) ఫ్రెండ్ శ్వేత ద్వారా రవితేజగారిని కలిశాను. నా 'ఎఫ్‌ఐఆర్' సినిమాని ఆయన చూసి తెలుగులో సమర్పించారు. ఆ తర్వాత 'మట్టి కుస్తీ' కథ విన్నారు. తెలుగులో నేను, తమిళంలో నువ్వు యాక్ట్ చేద్దామన్నారు. కానీ ఫైనల్‌గా నేను హీరోగా చేస్తే ఆయన నిర్మించారు.
- ఒకప్పుడు తమిళ, మలయాళ సినిమాల గురించి మాట్లాడుకునేవారు. 'బాహుబలి' తర్వాత తెలుగు సినిమాల గురించి ఎక్కువగా, 'కేజీఎఫ్, కాంతార'ల తర్వాత కన్నడ చిత్రాల గురించి మాట్లాడుకుంటున్నాం. రీసెంట్‌గా 'పొన్నియిన్ సెల్వన్'తో మళ్లీ తమిళ సినిమాల గురించిన చర్చ మొదలైంది. సౌత్ సినిమాల గురించి ఎక్కువగా చర్చించుకుంటున్నారు.
- గుత్తా జ్వాల 'రాచ్చసన్' చూసి హిట్ అని చెప్పింది. అదే రిజల్ట్ వచ్చింది. 'మట్టి కుస్తీ' చూసి హిట్ అని చెప్పింది. సో.. ఈ సినిమాపై నమ్మకంతో ఉన్నాం. నేను హీరోగా చేసిన ఓ సినిమాలో ఓ పాటలో నటించింది జ్వాల. అయితే ఇంకెప్పుడూ యాక్ట్ చేయనని చెప్పింది.
- నా తర్వాతి చిత్రం 'మోహన్‌దాస్' చిత్రీకరణలో ఉంది. రజనీకాంత్‌గారితో 'లాల్ సలామ్' చేస్తున్నా. 'రాచ్చసన్' తీసిన రామ్‌కుమార్‌తో ఓ సినిమా ఉంది. నాకు సూపర్ హీరో సినిమాలంటే ఇష్టం. సూపర్ హీరోగా ఓ సినిమా చేయాలని ఉంది.

రవితేజగారు నన్ను పూర్తిగా నమ్మారు. ఇక సినిమాల విడుదల విషయంలో విశాల్ (హీరో)తో నాకు కొన్ని విభేదాలు ఉన్నాయి. అయితే నిర్మాతలుగా ఎవరి టెన్షన్స్ వారికి ఉంటాయి.
- నేను చేసిన 'రాచ్చసన్' సినిమా నుంచి చాలా నేర్చుకున్నాను. ఈ సినిమాకు నేను నిర్మాతను కాకపోయినా బిజినెస్ విషయాలు చూసుకున్నాను. ఈ సినిమా రిలీజ్‌కంటే ముందే హిందీ రీమేక్ రైట్స్ తీసుకున్నాను. నేను తీసుకున్నదాని కన్నా దాదాపు ఏడు రెట్లు ఎక్కువకి హిందీ రైట్స్ అమ్మాను.

తెలుగులో ఈ స్థాయి హిట్‌ని ఊహించలేదు

– ప్రదీప్


ప్రదీప్, ఇవానా

ప్రదీప్ రంగనాథన్ హీరోగా నటించి, దర్శకత్వం వహించిన తమిళ చిత్రం 'లవ్ టుడే'. ఇందులో ఇవాన హీరోయిన్. తమిళంలో ఘనవిజయం సాధించిన ఈ సినిమాను అదే టైటిల్‌తో తెలుగులో నిర్మాత 'దిల్' రాజు ఈ నెల 25న విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ప్రదీప్ మాట్లాడుతూ– ''2019లో దర్శకుడిగా నాకు 'కోమలి' సినిమా చేసే చాన్స్ వచ్చింది. 'జయం' రవిగారు హీరోగా నటించిన ఈ సినిమాకు మంచి స్పందన లభించింది. ఆ తర్వాత మూడేళ్లు స్క్రిప్ట్ వర్క్ చేసి 'లవ్ టుడే' తీశాం. నేను 2007లో 'అప్(ప్పా) చేసిన షార్ట్ ఫిల్మ్‌నే 'లవ్ టుడే' సినిమాగా తీశాం. మొబైల్ ఫోన్ వినియోగించే ప్రతి ఒక్కరూ ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు కాబట్టి ఈ చిత్రం హిట్ అవుతుందని ఊహించాను. అయితే తెలుగు ప్రేక్షకుల నుంచి ఈ స్థాయిలో రెస్పాన్స్ వస్తుందని ఊహించలేదు. 'లవ్ టుడే' ప్రీమియర్ ఇంట్రవెల్ సమయంలో 'దిల్' రాజుగారు ఈ సినిమా సూపర్‌హిట్ అన్నారు. అదే జరిగింది. నన్ను అందరూ ధనుష్‌తో పోల్చుతున్నారంటే నేను సన్నగా ఉండటం వల్ల కాబోలు. ఆయనతో పోల్చడం హ్యాపీగా ఉన్నప్పటికీ అంత అద్భుతమైన నటుడితో నాకు పోలిక పెట్టడం సరైంది కాదనిపిస్తోంది'' అన్నారు. ''లవ్ టుడే'కి మంచి స్పందన రావడం హ్యాపీగా ఉంది'' అన్నారు ఇవాన.

పెళ్ళిచూపులు

ఆదివారం 27-11-2022

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



వైశ్య/Now in India/28/ 5'9"/ MS/ USA/ SWE/ $200K/10Cr/వరుడికి అందమైన వధువు కావలెను. తెలంగాణ వారికి ప్రాధాన్యత. Ph: 9618025641 [HA-14607]

మాదిగ/M.Tech/C.Govt. టాక్స్ Asst. /ఇన్‌కమ్‌టాక్స్ Dept/90,000/-PM/ 5'10"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 8886512010 [HA-14607]

నాయి బ్రాహ్మణ/B.Tech/ Govt. J.E/ ఇరిగేషన్Dept/65,000/-PM/5'10" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9581317506 [HA-14607]

కాపు/36'5'4"/బిజినెస్/ 30,000/- P/m/ సొంత ఇల్లు గల వరునకు 1వ లేదా డైవర్స్ (పిల్లలు లేని) వధువు కావలెను. (అర్జెంట్) Ph: 8919929267 [H-779995]

బెస్త, గంగపుత్ర/ అగ్ని కులక్షత్రియ: B.Tech/ C.Govt. మేనేజర్/ ఆంధ్రాబ్యాంక్/ 70,000/- pm "6" ఎత్తు 28సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [H-9541]

రజక:/ కట్నప్రసక్తి లేదు: M.Tech/ C.Govt. సైంటిస్ట్/ DRDO/ 85,000/- pm, "6" ఎత్తు 28సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [H-9541]

SC హిందు మాదిగ: కట్నప్రసక్తి లేదు: B.Tech/ Govt. సబ్-ఇంజనీర్/ఎలక్ట్రికల్ Dept/ 65,000/- pm, 5'-10" ఎత్తు, 29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9966760501 [H-9541]

2nd మ్యారేజ్/CNB/43Y/5'6"/ MBA/ Business/1 Lk Per month/5Cr Property/Hyd వరుడుకు అందమైన వధువు కావలెను. 9248011114 [H-776370]

కులపట్టింపు లేదు: 2వ పెళ్ళి/ 40yr/ B.Tech, MBA, in USA/ SWE జాబ్ 2,50,000/-(PM) వెరీ ఫెయిర్ వెల్‌సెటిల్డ్ వరుడికి వధువు కావలెను. సంప్ర: Ph: 9959815362 [H-778897]

విడో/ రిటైర్డ్, 65 Years, ఒంటరి ఏ బాధ్యతలు లేని Chittoor జిల్లా వ్యక్తికి మంచి లైఫ్ పార్టనర్ కావలెను. కాంటాక్ట్: 9704624624, 6304826162. [HA-14611]

కాపు/ 45సం॥ 5'7" SBI బ్యాంక్ ఎంప్లాయి, 60,000/- PM. వరునికి తగిన 1వ, 2వ వధువు కావలెను. కుల పట్టింపు లేదు. ఫోన్: 9701605100. [HA-14611]

కాపు/40/5'11"/(Un Married Govt. ఆఫీసర్, 75,000/-PM దృష్టి లోపం) గల వరునికి, వివాహం ఆసక్తమైన 30yrs పై బడిన హిందూ వధువు కావలెను. Ph: 9177904999(Direct No Brokers) [HA-14613]

క్రిస్టియన్ మాల/B.Tech/ C.Govt/ Asst. మేనేజర్/సిండికేట్ బ్యాంక్/70,000/- PM/5'10"ఎత్తు/31 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. Ph: 8374801504 [HA-14613]

యాదవ/ కట్న ప్రసక్తి లేదు/M.Tech/C.Govt. సెక్షన్ ఇంజనీర్/ రైల్వే/ 80,000/- PM, 5'10" ఎత్తు / 30 సం॥ల వరునికి వధువు కావలెను. ఫోన్: 8897389698. [HA-14609]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Cont: K.C. Reddy, Address: 106, A K Enclave, Phase II, 8-2-350, Road No. 3, Banjara Hills (Near Furniture Mall), Hyderabad. Ph: 9849321309 / 9347807015. PLEASE CHECK MY WHATSAPP STATUS. Email: kcreddy43@gmail.com, Facebook.com/kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/B.Tech/MS/H1/USA/1992 /6'/100 K / 15Cr. *BE(VIT) MS/ H1/ USA/ 135K/ 15Cr. * Cont: K.C.Reddy- Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/Australia/PR/1996/6'/95K/25 Cr/3 L/M/Rents. *1994/5'11"/25Cr. * Cont : K.C. Reddy - Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ US Citizen / No Dowry/ B.Tech/MS/USA/1986/5'7"/130K/5Cr. * Cont : K.C. Reddy- Mar-Bereau- Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/ B.Tech / Business / Royal Family/ 1994/5'11"/250Cr. *1988/5' 11" / 100Cr. *1997/6'/300Cr. * Cont: K.C. Reddy- Hyd-Ph: 9347807015

Reddy/ B.Tech / MS / Job / Hyd /1994/ 5'8" / Father Bureaucrat / 200Cr. * Cont: K.C.Reddy, Road No.3, B.Hills- Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/ MBBS/PG/DM/MCH/1993/ 5'10"/ 50Cr. *1994/5'10"/25Cr. *1995/5'10"/ 300 Cr. * 1994/5'9"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/IIT/VIT/BITS/MS/USA. *1994/5'7"/ 230K. *1993/5'8"/400K. *1991/ 5'10"/200K. *1995/6'/200K. *1995/ 6'/140K / 200Cr. * Cont: K.C. Reddy Ph: 9849321309

Reddy/ Business/ B.Tech/ MBA/ Very Handsome Boy/ 1995/ 6'/ Jubli Hills - Hyd/ 100Cr. * Cont : K.C. Reddy, Hyd. Ph:9849321309

Reddy/ B.Tech/ Business/ 1992/ 5'10"/ 300Cr * Cont: K.C. Reddy, Mar-Bureau- Road No. 3, B.Hills- Hyd. Ph:9849321309/ 9347807015

Reddy/B.Tech/Business /1990 /6'/1000 Cr. *1989/5'11"/500Cr. *1992/6'/ 100Cr. *1994/5'9"/250Cr. * Cont: K.C. Reddy- Hyd. Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/USA/Doctors / Citizen. * 1992/ 5'7"/50Cr. *1992/5'4"/50Cr. *1992/ 5'5". *1992 / 5'4". *1991 / 5'5". * 1981 / 5'1". * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/BS/USA/Manager/ (Citizen-USA) Rich Family/ 1996/ 5'6". * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ MBA / 1998/ 5'5" / 100Cr. * 2000/ 5'5"/ 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-B.Hills- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ MS/ INDIA/ 1994/ 5'3"/ 200Cr/ * MBA/ 1988/ 5'3"/ 200Cr * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/MBBS/1998/5'7"/50Cr. *1996/5'8"/40 Cr. *1999/5'4"/200Cr. *1995 / 5'2"/ 50Cr. * PG/1995/ 5'7"/20Cr. *1995/5'5"/50Cr. *1997/ 5'3"/25Cr. * Cont: Ph: 9849321309

Reddy/MBBS/PG. *1994/5'3"/75Cr. *1993/ 5'3"/50Cr. *1990/100Cr. *1993/5'7"/100Cr. *1994/5'4"/50Cr. *1994/5'10"/50Cr. *1996/ 5'4"/50Cr. Cont: K.C. Reddy. Ph: 9849321309

Reddy/B.Tech/ MS/ USA/1997/5'5"/10Cr. *1996/5'8"/15Cr. 1996/5'7"/50Cr. 1990/ 5'8"/100Cr. 1996/5'5"/15Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309/9347807015

Reddy/B.Tech/MS/H1/USA/Most Beautiful/1996/5'9"/100Cr. *1990 / 5'8" / 160K / 100Cr. *1996/5'7"/50Cr. * Cont: K.C. Reddy-Hyd. Ph: 9849321309

Reddy/ MBA/Most Beautiful/(Father Burocrat)/1995/5'5"/70Cr * Cont: K.C. Reddy-Mar-Bureau- Hyd. Ph: 9849321309/9347807015

Reddy/ B.Tech / 1994 / 5'6" / 100Cr * 1995/ 5'8"/ 100Cr. * Cont: K.C. Reddy-Mar-Bureau-Road No.3, B.Hills- Hyd. Ph: 9849321309/ 9347807015 [D-422]

క్రిస్టియన్ మాల/M.Tech/NIT/SWE/. 24 Lakhs PA/, 5'8" ఎత్తు / 28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. ఫోన్: 9989450693. [HA-14609]

యాదవ/ M.Tech/ IIT/Govt. A.E.E./ ఇరిగేషన్, Dept. 80,000/-PM, 5'8" ఎత్తు / 28 సం॥ల వరునికి వధువు కావలెను. కట్న ప్రసక్తి లేదు/ ఫోన్: 9515755529. [HA-14609]

రజక/ కట్న ప్రసక్తి లేదు/CA అకౌంటెంట్/ 80,000/-PM, 5'10"ఎత్తు / 29 సం॥ల వరునికి తగిన వధువు కావలెను. ఫోన్: 7075953400, 7842467951. [HA-14609]

కాపు/ మున్నూరు కాపు, బలిజ/25/ 5'3"/ V. ఫెయిర్ /MBBS, PG, |28 / 5'8" / B.Tech, MS, US |26/ 5'3" /B.Tech, BITS, SWE, Hyd. |34, 5'4", B.Tech, MBA, IIM, SWE 50L P.A. Ph: 9346344474 [HA-14609]

మాల : B.tech., MS (USA), 5'10 / 29 Y/ Very Fair/ 10 Cr. /120K USAలో జాబ్ చేస్తున్న వరునికి కొరకు అర్జంట్‌గా సంప్రదించండి. సెల్ : 81065 01199, 92484 94810. [M-235]

54 / 5'10" Fair ఎడ్యుకేటెడ్ బిజినెస్‌లో స్థిరపడిన అతనికి ఏ బాదరబంది లేని అందమైన చదువుకున్న 45 సం॥ లోపు ఇంట్లో ఉండి పోయే యువతి కావలెను. CNB. ఫోన్ : 80746 87749 [V- 1142672]

SC హిందు మాల/34/5'7"/ B.Tech/ (Mech Eng.)/Pvt Job/40K PM/Hydలో నివాసముంటున్న ఆంధ్ర వరునికి వధువు (SC హిందు మాల) కావలెను. Ph: 8247417743, 7901050357. (నో బ్రోకర్స్) [HA-14576]

కమ్మ/38yrs/MBA/మంచి ఉద్యోగము ఆస్తి కలదు. చదువు, ఆస్తి, కులము పట్టింపులేని వరునికి 2వ మ్యారేజ్ వధువు కావలెను. Ph: 8978609410 [HA-14596]

రెడ్డి/Gr MBBS-Residency 32/ 5'10"/USA & 26/ 5'9"/ B.Tech/ MS/USA/30Cr. Cont: P.P. Reddy. 8332855246 [H-776431]

రెడ్డి/27/5'9"/BBA, Business/ 3Cr P/A/500 Cr & 30/5'10"/B.Tech- Business 6Cr Property. Cont: P.P. Reddy. 8332855246 [H-776431]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి BE, MS, 31, 5' 11", Engineer, 6 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, MBA, 31, 6' 1", SWE, H1, 180 K, 10 Crores. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 8", SWE, USA, 140 K, 20 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 27, 5' 10", 130 K, 30 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BE, 26, 5' 6", 33 L P/A, 10 Crores, Hyd, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 7", SWE, 80 K, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 4", 135 K, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 24, 5' 4", Sr SWE, 9.5L P /A, 8 Crores, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, PGDM, 29, 5' 8", Sr Analyst, 21 L P/A, Hyd. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, MBA, 30, 6' Manager, 140 K, 10 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 31, 5' 11", USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce BE, MS, 29, 5' 9", 350 K, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి USA, BE, MS, 28, 5' 5", Business Analytics, 95 K. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 7", SWE, 170 K, 40 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 30, 5' 8", 40 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce MS, 35, 5' 6", 5 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 98480118 [LETTER]

రెడ్డి/28 / 5'10"/ B.Tech / ONGC Officer & 29/5'10"/B.Tech-Govt. AEE. Cont: P.P. Reddy. 8332855246 [H-776431]

★★

లింగాయత్ /38 సం॥ /5.4'/కాంట్రాక్ట్ బేసిక్ జాబ్ @ Govt. ఎలక్ట్రికల్ Dept. /3.6 LA KHS P.A. / వరునికి తగిన వధువు కావలెను. సంప్ర॥ 9052202422, 9948247178. [A-752344]

డైరెక్ట్‌గా సంప్రదించండి. H:5.8, A:-32, SC మాల, B.Tech EEE గ్రామ సచివాలయం Digital Asst. 30K pm వరునికి తగిన వధువు కావలెను. గుంటూరు. 9515349285 [G-782417]


యాదవ/60years/విడోవర్ పెన్షనర్ /80K/45-53 సం॥ చదువు కున్న OC/BC మహిళ కావలెను. Direct WA 9701320273 [HA-69549]

భీమవరం రాజులు, SBIలో ఉద్యోగం, సొంత ఇల్లు, 48 సం॥, 2వ పెళ్ళి వెల్ సెటిల్డ్ వరునకు మంచి గుణం కలిగిన కుల ప్రసక్తి లేని వధువు కావలెను. డైరెక్ట్: 9573428169 [B-764592]

రెడ్డి : 36Y, 5'9" B.Tech., M.A., 1Lakh. PM, వరునకు కట్నప్రసక్తిలేని రెడ్డి or Any O.C వధువు కావలెను. డైరెక్ట్‌గా సంప్ర॥ వాట్సప్‌నెం. ✆ 98481 87197 [O-786019]

వధువు కావలెను. పెద్ద సంపద మరియు వ్యాపారములో భాగస్వామ్యం కలిగి మోచేతి కర్రల సాయముతో నడుస్తూ, మరే యితర లోపములేని 37 సం॥ ఆర్యవైశ్య అబ్బాయికి వధువు కావలెను. కట్న ప్రసక్తిలేదు. పేద వారైననూ, లేటు మ్యారేజీ వారైననూ, వితంతువులైననూ ఆమోదిస్తాము. పెండ్లి మేమే చేస్తాము. ✆ 94402 66029 [O-755968]

వరుడు కావలెను



Govt. ఎంప్లాయిస్, పెన్షనర్స్, క్లాత్ మర్చంట్స్, కిరాణాషాపు, మెడికల్ షాపు, 1వ, 2వ పెళ్ళి కొరకు, (పిల్లలు ఉన్నా Ok) వధువులకు తగిన Job (or) బిజినెస్ వరులు కావలెను. 9959079026. [A-78]

బ్రాహ్మణ: 47yr/5'5"/ కులపట్టింపు లేదు/ ఫెయిర్/ MA. Bed/Govt ఎంప్లాయీ 80K (pm), & 2 సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం Ok) సంప్ర: Ph: 9703754487 [H-778897]

కుల పట్టింపు లేదు/49yrs/Govt. ఎంప్లాయి/50,000/-PM/Own House గల వధువుకు కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 8179207047 [HA-14607]

కులప్రసక్తి లేదు / విడో /45Y / Govt. Job/ Executive ఇంజనీర్/ National Highways/ 2LP/m/ Own House & Rents/ కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7093880658 [H-779995]

రెండవ పెళ్ళి/విడో/48y/ తిరుపతి/Own House(Rents)Lands Well Settled ఏ బాదరా బందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 8519803423 [H-779995]

కాపు/ విడో/50'5'4"/B.Sc/ Staff Nurse/VRS/50K P/m/ OwnHouse/ మెడికల్ ఏజెన్సీ/ Lands/3LP/m/ కోట్ల ప్రాపర్టీ గల వధువుకు Business చూసుకోగల FC/BC ఇల్లరికం వరుడు కావలెను (ఇల్లరికం Ok) Ph: 7036603281 [H-779995]

విశ్వబ్రాహ్మణ్: B.Tech/ Govt Asst./ ఎగ్జి॥ ఇంజనీర్ / ఇరిగేషన్ Dept / 50,000/- pm, 5'4" ఎత్తు, 25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [H-9541]

క్రిస్టియన్ మాదిగ: 50 లక్షల ఆస్తి, B.Tech/ C Govt. P.O/ SBI బ్యాంక్/75,000/- p.m, 5'-4" ఎత్తు, 24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [H-9541]

OC/50y / విడో / Revenue Job / సొంత స్కూల్ & పెట్రోల్ పంప్/9 ఏకర్స్ ల్యాండ్/ 14 Lac Income/కోట్ల ప్రాపర్టీ గల వధువుకి FC/BC వరుడు కావలెను. Ph: 7416718458 [H-776669]

FC/విడో/60y/Very Fair/ Govt. Retd/ సొంత ఇల్లు/సాంప్రదాయ కుటుంబం గల వధువుకు స్నేహ స్వభావం గల వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. 9063346856 [H-776669]

పద్మశాలి /55y / విడో /ఆయుర్వేద డాక్టర్/సొంత ఇల్లు/ 1L/PM/ పంట పొలాలు కలిగిన వధువుకు కుల, ధన ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 7732008355 [H-776669]

No Caste Bar/1, 2వ /1 కోటి నుండి 100 కోట్ల ప్రాపర్టీ గల వధువులు కలరు. వారికి తగిన వరులు కావలెను. ఇల్లరికం OK త్వరగా చూసుకునే వారికోసం మాత్రమే. Ph: W: 7794960803 [H-776370]

SC మాల హిందు/25/5'4"/B.Tech/ ఇన్ఫోసిస్ సాఫ్ట్‌వేర్/Hyd/60K Per Month చాలా అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. Ph: 9705960270 [H-776370]

కమ్మ/26y/B.Tech/5'3"ఎత్తు/4 కోట్ల స్థిరాస్తి కలిగి పేరెంట్స్ లేని అందమైన ఏకైక వధువుకు అర్జెంట్‌గా వరుడు కావలెను (ఆస్తి కుల పట్టింపు లేదు). Photos whatsapp 9441145961 [H-776370]

రెడ్డి/విడో/58yrs/5'4"/Fair/ బిజినెస్/ ఆంధ్రాలో పొలాలు మంచి సాంప్రదాయ కుటుంబానికి చెందిన వెల్ సెటిల్డ్ ఒంటరి వధువుకు వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. Ph: 7386734478 [H-776669]

2వ పెళ్ళి కులపట్టింపు లేదు: 39yr సెంట్రల్. Govt ఎంప్లాయ్, 2,50,000/- (pm) వెరీ ఫెయిర్, వెల్ సెటిల్డ్ అందమైన వధువుకి వరుడు కావలెను (పిల్లలు ఉన్న OK) సంప్ర: Ph: 9502046384 [H-778897]

రెడ్డి: 35yr/5'4"/ కుల పట్టింపులేదు/ M.A. English/ govt జాబ్ 65k(PM), వెల్ సెటిల్డ్ & సొంత ఇల్లు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: Ph: 8008474869 [H-778897]

రెడ్డి: 42yr/ కుల పట్టింపులేదు/ఫెయిర్ Govt. ఎంప్లాయ్ 1.2lac (pm), వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ & బిజినెస్ & 2సొంత ఇల్లులు కలిగిన అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం OK) సంప్ర: Ph: 7416260458 [H-778897]

రెడ్డి/ 2వ పెళ్లి, 46Y., Govt. ఎంప్లాయి 78000/- Pm. పిల్లలు లేని వధువుకు తగిన వరుడు కావలెను. కుల పట్టింపు లేదు. ఫోన్ : 9848023736. [HA-14611]

రెడ్డి/ విడో/ 45/ 5'6"/ Govt. టీచర్, కోట్ల ఆస్తి గల అందమైన రెడ్డి ఒంటరి వధువుకు తగిన వరుడు కావలెను, వాట్సప్ : Ph: 9347058587. [HA-14611]

రెడ్డి/ విడో/ కుల, ఆస్తి ప్రసక్తి లేదు, A-30, Q: డిగ్రీ బిజినెస్‌లు గల అందమైన వధువుకు వరుడు కావలెను, (ఇల్లరికం OK) సంప్ర. : 9100717575 [HA-14611]

బ్రాహ్మణ/23/5'2"/ఇంటర్. "27/5'3"/ B.Com. "31/5'4"/ఇంటర్. * కట్నాలు ఇవ్వ లేని పేద వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్ OK. వాట్సాప్: 7815999246 [HA-14613]

కమ్మ/విడో / 50Years/ 5'5"/V. ఫెయిర్ / Govt. Job/ సొంత ఇల్లు/రెంట్స్/ 25 ఎకరాల మాగాణి/2 Lakhs. PM గల సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. Ph: 7093717220 [HA-14613]

బ్రాహ్మణ/30/5'2"/B.Com. "34/5'2"/ ఇంటర్. * 38/5'4"/ఇంటర్. "35/5'3"/ B.Tech వధువులకు వరులు కావలెను. జాబ్/బిజినెస్/ పురోహితం OK వాట్సాప్: 7893005879 [HA-14613]

క్రిస్టియన్/ 2వ పెళ్లి, కుల ప్రసక్తి లేదు/ B.Tech/ C.Govt. బ్యాంక్‌క్యాషియర్/ SBI/ 55000PM. 5'4" ఎత్తు/ 33సం॥ల పిల్లలు లేని అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 8374801504. [HA-14609]

వడ్డెర/ ఏకైక కుమార్తె/ B.Tech/ C.Govt. బ్యాంక్ క్లర్క్/ SBI/ 40,000PM. / 5'4" ఎత్తు/ 26సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 9618579861. [HA-14609]

వడ్డెర/ 2వ పెళ్లి/ పిల్లలు లేరు/B.Sc, B.Ed/ Govt. ఎంప్లాయి/ 45000 PM. / 5'4" ఎత్తు/ 28సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 7842467951, 7075953400. [HA-14609]

SC మాల & క్రిస్టియన్ /M.Tech/ (EEE)/ C.Govt. డిప్యూటీ మేనేజర్/SBI/ 65000 PM./ 5'4" ఎత్తు/ 25సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్ : 9676995093. [HA-14609]

యాదవ/కురుమ 30/MBBS/5.4ఎత్తు/ Govt Dr. Hyd Job,29/B.L/5.8/5Cr Property, 25 / B.Tech / 5.3 / S.W/ Vijayawada శ్రీ కృష్ణ. 9849306274 [G-779684]

కమ్మ వెల్ సెటిల్డ్ MCA వధువుకు వరుడు కావలెను. లేట్ మ్యారేజ్, రెండవ, కస్ట్రోబ్ అన్ని కులాలు వారికి పెళ్ళి సంబంధములు చూడబడును.(శ్రీ ధనలక్ష్మి) మధులక్ష్మిమ్యారేజ్ బ్యూరో(R). దేశవ్యాప్తంగా నెట్ వర్క్ కల్గిన సంస్థ H.O ఏలూరు. సంప్ర: 9390767614, B.O.JRG. 9985450777. [P-1169520]

రెడ్డి/రెండవ పెళ్ళి/Bride / 26/5'3"/ M.Tech & 27/5'3"/ MS/USA & MBBS Govt. Dr/ 32/ 5'3"/V.Fair. Cont: P.P.Reddy. 8332855246 [H-776431]

రెడ్డి/Bride/26/5'6"/B.Tech/MS/USA- 200Cr & 27/5'5"/B.Tech/MS/ Australia & 22/ 5'4"/B.Com. Cont : P.P. Reddy. 8332855246 [H-776431]

★★

SC మాల క్రిస్టియన్, వయస్సు 29 సం॥ H.5'7" B.Tech., సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సంవత్సరానికి 11 లక్షలు జీతం వధువుకి వరుడు సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్ కావలెను. ఫోన్ : 77949 11019 [R-1547]

బ్రాహ్మణ, 2nd మేచ్ వయస్సు 45 సం॥, H-5'.3", వధువుకి వరుడు ఓన్లీ గవర్నమెంట్ ఎంప్లాయ్ కావలెను. డైరెక్ట్. ✆ : 96769 82230 [R-1546]

కుల పట్టింపు లేదు /58Y/Widow/ ఆంధ్ర Gvt. RTD/Own House/Rents/ పిల్లలు లేరు, ఏలాంటి బాదర బందీలేని వధువుకు వరుడు కావలెను. 8309675570. [T-1703]

వేదికలు



స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్ అన్ని కులాల వారికి 1వ, 2వ, డైవర్స్, విడో లేట్ వధూవరులకు తగిన సంబంధములు చూడబడును. ఫాస్ట్ సెటిల్‌మెంట్. సంప్ర: 6301414600, 9640609128. [HA-9062]

ఫ్రీ. రిజిస్ట్రేషన్. (అమ్మాయిలకు). అన్ని కులాల వారికి, సాఫ్ట్‌వేర్/డాక్టర్స్/NRI / బిజినెస్ /1st, 2nd, లేటు మ్యారేజెస్ కోసం సంప్ర: శుభం మ్యారేజ్ బ్యూరో. Ph: 9100912476 [HA-14607]

1వ/2వ/లేట్ మ్యారేజెస్ SWE/ డాక్టర్ / Govt Emp, పెన్షనర్లకు అన్నికులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్, వధూవరుల సంబంధాల బుక్‌లెట్ ఇవ్వబడును. Ph: 9110593035 [H-779995]

రజక వివాహ వేదిక (1994)/ డాక్టర్స్/ ఇంజనీర్స్/ Abroad/ USA/ UK/ B.Ed/ Govt Job సంబంధాలకై సంప్రదించండి ఫోన్: 8106303155/ 9391265304. [H-776669]

ఫ్రీ. రిజిస్ట్రేషన్. అన్ని కులముల వారికి Govt/సాఫ్ట్‌వేర్/గెజిటెడ్/MBBS/PG/NRI /PVT/గెజిటెడ్/బిజినెస్/1వ/2వ/లేట్/AP /TS 15 సం॥ Exp. Ph: 9100474440 [HA-28140]

రెండవ పెళ్లి సంబంధాలు మాత్రమే. అన్ని కులాలకు వయస్సుతో నిమిత్తం లేకుండా మంచి పేరు, సాంప్రదాయ పద్ధతి మరియు ఇల్లరికం సంబంధాలు కలవు. Ph:9346631045(A) [H-776370]

ఓన్లీ రెడ్డి/ బ్రాహ్మణ, వైశ్య, డాక్టర్, Govt. NRI, ఇంజనీర్, బిజినెస్, సాఫ్ట్‌వేర్ & మీరు కోరిన పెళ్లి సంబంధాలు చూపబడును. Ph: 8179241956 [HA-14609]

విజయవాడలో వివాహ వేదిక: ది. 18.12.22 అన్ని కులాలు, వ:30+, & ద్వితీయ వివాహముల వారు సంప్ర॥ 8885066147, 8074359820. రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేది: 15-12-2022 [B-1197064]

Registration Free. మీకు తగిన సంబంధాలు ఉంటేనే Subscription తీసుకోండి. 25 సంబంధాలు కేవలం రూ. 500/- మాత్రమే. www.jeelakarrabellam.com, 98497 44707 [G-732]

SC మాల హిందువులకు మాత్రమే. B.Tech/ M.Tech /IAS / IPS / MBBS / MD /MCA/Abroad & Govt Job Holders సంప్ర: శ్రీలక్ష్మి మ్యారేజ్ బ్యూరో సాయిరాం. Ph: 8008988513, 9000919182 [H-784808]

శుభమస్తు మ్యారేజ్ బ్యూరో TM/ Est : 1995, గౌడ, ఈడిగ, శెట్టి బలిజ, 1st/ 2nd పేళ్/విదేశ సంబంధాలకై సం॥ S.రాములు గౌడ్, లింగాల కాంప్లెక్స్, DSNR, Hyd. వ్యవస్థాపకులు: స్వర్గీయ S.శారదాగౌడ్, Ph: 8790890309 [H-776662]

★★

Kalyani Matrimony కాపు, కమ్మ, రెడ్డి, గౌడ వారి ఉన్నతమైన సాంప్రదాయ బద్ధమైన సంబంధము కొరకు వెంటనే సంప్ర: Hyd: 8500747535, విజయవాడ: 9533133969 [H-784750]

మాల (క్రైస్తవ, హిందూ) వివాహ పరిచయ వేదిక 04-12-2022 సా. 5 గం.-8 గం. వరకు, విశాఖ పబ్లిక్ లైబ్రరీలో, B.V.R. కాలేజ్ ఎదురు, విశాఖపట్నంలో జరుగును. కళ్యాణమాల ✆ 94405 45049. [B-1166471]

అధిపతి మ్యారేజ్ బ్యూరో: అన్ని కులాలకు సంబంధాలు కలవు. Dr, 28Y, 5'4", 50L ఆస్తి గల వధువుకు Dr, SWE, US, Govt.జాబ్ వరుడు కావలెను. Cast Nobar, ✆ 97043 78800 [B-764584]

అన్ని కులముల, మతముల వారికి 1వ, 2వ పెళ్ళి సంబంధములు రెండు రోజుల్లో చూడబడును. ముఖ్యముగా : రెడ్డి కులము వారికి. ఫోన్ : 95811 50132, 90301 15013 [V- 9875]

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి పెళ్ళిచూపులు

Combined : 1800/- for 4 Lines 485/- Extra Line | Andhra Pradesh : 1350/- for 4 Lines (Incl. Hyd) 375/- Extra Line
Telangana : 1100/- for 4 Lines (Incl. Hyd) 300/- Extra Line | * Color 25% Extra
గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం.
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

నిజామాబాద్	:99122 20764	తిరుపతి	:99122 20586	తాడేపల్లి గూడెం	:99122 20558
కరీంనగర్	:9705933396	కడప	:99516 02932	రాజమండ్రి	:99122 20358
వరంగల్	:99516 02872	అనంతపూర్	:99122 20718	విజయవాడ	:9912225442
నల్గొండ	:95055 08382	కర్నూల్	:9010825556	గుంటూరు	:99122 20349
మహబూబ్‌నగర్	:99516 02829	శ్రీకాకుళం	:99122 20343	ఒంగోలు	:99122 25431
ఖమ్మం	:99516 02868	విశాఖపట్నం	:99122 20550	నెల్లూరు	: 99516 02861

మరియు మీ దగ్గరలోని సాక్షి ప్రాంతీయ కార్యాలయములలో సంప్రదించండి.

6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, Hyd-34 Ph: 040-23256000 Ext: 6230 / 6235 Cell: 9912225453

బీఎన్‌వైఎస్ కోర్సుల్లో ప్రవేశాల వెబ్‌ఆప్షన్ల నమోదుకు నోటిఫికేషన్

సాక్షి, అమరావతి: బ్యాచలర్ ఆఫ్ న్యూట్రోథెరపీ, యోగిక్ సైన్సెస్(బీఎన్‌వైఎస్) కోర్సుల్లో 2022–23 విద్యా సంవత్సరానికి అడ్మిషన్‌లలో భాగంగా తొలి దశ కౌన్సెలింగ్ వెబ్‌ఆప్షన్ల స్వీకరణకు డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. విద్యార్థులు ఆదివారం ఉదయం 11 గంటల నుంచి ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఆప్షన్‌లను నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. https://ugbnys.ntruhsadmissions.com/ వెబ్‌సైట్ ద్వారా విద్యార్థులు వెబ్‌ఆప్షన్‌లు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఆప్షన్ల నమోదులో సాంకేతిక సమస్యలు తలెత్తినట్టైతే సెల్: 74165 63063, 74162 53073, 90634 00829 94928 18477 నంబర్లలో సంప్రదించాలని రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసరావు తెలిపారు.

నేడు ఆర్జీయూకేటీ తుది విడత కౌన్సెలింగ్

నూజివీడు: రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఆర్జీయూకేటీ) పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీల్లో మిగిలిన సీట్ల భర్తీకి ఆదివారం తుది విడత కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే రెండు విడతలు కౌన్సెలింగ్ నిర్వహించగా, స్పోర్ట్స్ కోటా సీట్లతో కలిపి మొత్తం 145 సీట్లు ఖాళీగా ఉన్నాయి. వీటిని భర్తీ చేసేందుకు గాను యూనివర్సిటీ ఎంపికైన జాబితాతో పాటు వెయిటింగ్ జాబితాను యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో ఉంచడంతో పాటు అభ్యర్థులకు కాల్ లెటర్లు పంపించింది. ఏలూరు జిల్లా నూజివీడు ట్రిపుల్ ఐటీలోని స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్‌లో ఉదయం ఎనిమిది గంటల నుంచి కౌన్సెలింగ్ నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని, అభ్యర్థులు క్యాంపస్‌లోకి రాగానే రిపోర్ట్ చేయాలని అడ్మిషన్ల కన్వీనర్ ఆచార్య ఎస్.ఎస్.ఎస్.వి.గోపాలరాజు తెలిపారు.

ఇక రైతులే డ్రోన్ పైలట్లు

ఈ నెల 28 నుంచి ప్రత్యేక శిక్షణ



కిసాన్ డ్రోన్ ను పరిశీలిస్తున్న డీజీసీఐ బృందం (ఫైల్)

సాక్షి, అమరావతి: రైతు భరోసా కేంద్రాల్లో కిసాన్ డ్రోన్స్ (డ్రోన్స్ అండ్ సెన్సార్ టెక్నాలజీ) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఆర్బీకేలకు కేటాయించే డ్రోన్లను రైతులే నడిపేలా.. రైతు గ్రూపుల్లో డ్రోన్ పైలట్‌గా ఎంపిక చేసిన వారికి ఈ నెల 28వ తేదీ నుంచి శిక్షణకు శ్రీకారం చుడుతోంది. మండలానికి 3 చొప్పున తొలి దశలో 2 వేల ఆర్బీకేల్లో కిసాన్ డ్రోన్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించగా.. తొలిదశలో 1,961 ఆర్బీకేలను గుర్తించారు. వీటిలో ఇప్పటికే 738 ఆర్బీకేల పరిధిలో ఐదుగురు సభ్యులతో రైతు గ్రూపులను ఏర్పాటు చేశారు. మిగిలిన ఆర్బీకేల పరిధిలో డిసెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

డీజీసీఐ నిబంధనల మేరకు శిక్షణ

డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఐ) నిబంధనల మేరకు వ్యవసాయ డ్రోన్ పైలట్‌గా శిక్షణ పొందాలంటే 18–65 ఏళ్ల వయసు కలిగి, వ్యవసాయ డిప్లొమా లేదా వ్యవసాయ ఇంజనీరింగ్ డిప్లొమా లేదా కనీసం ఇంటర్మీడియెట్ తత్సమాన విద్యార్హత కలిగి ఉండాలి. మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో విధిగా పాస్‌పోర్టు కలిగి ఉండాలి. రైతు గ్రూపుల్లో ఈ అర్హతలు కలిగిన వారిని డ్రోన్ పైలట్లుగా ఎంపిక చేశారు. ఇటీవలే వ్యవసాయ, సంప్రదాయ డ్రోన్ పైలట్ శిక్షణ ఇచ్చేందుకు ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా రిమోట్ పైలట్ ట్రైనింగ్ కోర్సు (ఆర్పీటీసీ)కు డీజీసీఐ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నెల 28 నుంచి బ్యాచ్‌కు 20 మంది చొప్పున 12 రోజుల పాటు రైతులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఇందుకోసం ఎన్జీ రంగా వర్సిటీ ప్రత్యేక పాఠ్యప్రణాళికను తయారు చేసింది. 10 ప్రధాన పంటల సాగులో డ్రోన్ల వినియోగంపై విధివిధానాలను రూపొందించింది. 4 రోజులపాటు క్లాస్ రూమ్ సెషన్స్, రెండ్రోజుల పాటు అనుకరణ, అసెంబ్లింగ్, మరమ్మతు, నిర్వహణలపై శిక్షణ ఇస్తారు. 6 రోజుల పాటు ఫీల్డ్‌లో డ్రోన్ నిర్వహణపై ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు. శిక్షణకు ఇద్దరు టెక్నికల్, ఐదుగురు ఫీల్డ్ ఫ్యాకల్టీని సిద్ధం చేశారు. ఇందుకోసం ఒక్కో రైతుకు రూ.17 వేలు ఖర్చవుతుందని అంచనా వేయగా.. ఆ మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. శిక్షణ అనంతరం ఆయా రైతులకు డీజీసీఐ ధ్రువీకరణతో కూడిన సర్టిఫికెట్ కూడా అందజేయనున్నారు.

మార్చిలోగా తొలిదశ కిసాన్ డ్రోన్లు



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంకల్పం మేరకు ఆర్బీకే స్థాయిలో సాధ్యమైనంత త్వరగా కిసాన్ డ్రోన్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. 50 శాతం గ్రూపుల ఎంపిక పూర్తయింది. మిగిలిన గ్రూపుల ఎంపిక సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలిచ్చాం. ఎంపిక చేసిన రైతులకు ఈ నెల 28 నుంచి ఏపీ ఎన్జీ రంగా యూనివర్సిటీ ఆధ్వర్యంలో డ్రోన్ పైలట్ శిక్షణకు శ్రీకారం చుడుతున్నాం. మార్చిలోగా తొలి దశలో నిర్దేశించిన 2వేల ఆర్బీకేల్లో కిసాన్ డ్రోన్స్‌ను అందుబాటులోకి తీసుకు రావాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నాం.

– చేవూరు హరికిరణ్, స్పెషల్ కమిషనర్, వ్యవసాయశాఖ

దశల వారీగా శిక్షణ



వ్యవసాయ, సంప్రదాయ డ్రోన్లపై శిక్షణ ఇచ్చేందుకు ఇటీవలే డీజీసీఐ అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో ఆర్బీకేలకు అనుబంధంగా ఏర్పాటు చేస్తున్న కిసాన్ డ్రోన్స్ కోసం ఎంపిక చేసిన రైతులకు సోమవారం నుంచి శిక్షణ ప్రారంభిస్తున్నాం. బ్యాచ్‌కు 20 మంది చొప్పున దశల వారీగా 2వేల మందికి శిక్షణ ఇస్తాం.

– డాక్టర్ ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి, వీసీ, ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ

ఎక్సలెన్స్ అవార్డు విజేతల ఎంపిక

- ఒక్కో విభాగంలో నలుగురు విద్యార్థుల ఎంపిక
- వివరాలు వెల్లడించిన ఏపీ ఉన్నత విద్యా మండలి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ఉన్నత విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులకు ఏపీ ఉన్నత విద్యామండలి మూడు విభాగాల్లో నిర్వహించిన ఎక్సలెన్స్ అవార్డుల పోటీలో విజేతలను శనివారం ప్రకటించింది. ప్రభావవంతమైన విద్యార్థి అవార్డు, కమ్యూనిటీ సర్వీస్ అవార్డు, బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డులకు విజేతలను ఏపీ ఉన్నత విద్యా మండలి ఎంపిక చేసింది. ఒక్కో విభాగంలో నలుగురు చొప్పున ఎంపికయ్యారు.

అవార్డులకు ఎంపికైన వారు...

ప్రభావవంతమైన విద్యార్థి అవార్డు

మేడిశెట్టి సాయికిరణ్ (ఆంధ్రా లయోలా కళాశాల, విజయవాడ), అన్నపురెడ్డి హర్షిత (లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల, మైలవరం), పొట్నూరు దీపిక (జీఎమ్మార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, విజయనగరం), పార్థా వీఎస్ మణితేజ (లెండి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, జొన్నాడ).

కమ్యూనిటీ సర్వీస్ అవార్డు

కొనసన విశాలతేజ (ఎస్ఐటీ, తాడేపల్లిగూడెం), మేఘన కట్టా (ఆంధ్రా లయోలా కళాశాల, విజయవాడ), వి.శ్రీహర్ష (రఘు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, విశాఖపట్నం), కె.లక్ష్మీదీపికా రెడ్డి (ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల).

బెస్ట్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు

గుడిస ప్రసూన (ఆర్జీయూకేటీ–ఐఐఐటీ ఆర్కే వ్యాలీ), షేక్ ఖాజీపూర్ అజారుద్దీన్ (వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, నంబూరు), ఇప్పిలి పావని (విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ టెక్నాలజీ), బి.ఏంజెలిన్ (సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల, విశాఖపట్నం).

వివక్షతో ట్రాన్స్‌జెండర్ల హక్కులకు విఘాతం

ఏపీ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ బబిత

సాక్షి, అమరావతి: సమాజంలో కొనసాగుతున్న వివక్ష కారణంగా ట్రాన్స్‌జెండర్ల(లింగమార్పిడి) మనుగడ ప్రభావితం కావడంతో పాటు ప్రాథమిక హక్కులను సైతం కోల్పోతున్నారని ఏపీ లీగల్ సర్వీసెస్ అథారిటీ మెంబర్ సెక్రటరీ, న్యాయమూర్తి ఎం.బబిత ఆవేదన వ్యక్తం చేశారు. ట్రాన్స్‌జెండర్ హక్కులపై శనివారం విజయవాడలోని ఓ హోటల్‌లో సదస్సు నిర్వహించారు. వలంటరీ హెల్త్ సర్వీసెస్, ఏపీ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ (ఏపీ శాక్స్), ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. న్యాయమూర్తి బబిత మాట్లాడుతూ.. సమాజంలో ట్రాన్స్‌జెండర్లను మూడో వర్గంగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు చారిత్రక తీర్పునిచ్చిందన్నారు. అయినప్పటికీ ఈ వర్గానికి తమ హక్కులను కాపాడుకునేందుకు చట్టపరమైన మార్గాలపై సరైన అవగాహన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 'లింగమార్పిడి వ్యక్తుల హక్కుల పరిరక్షణ బిల్లు–2019' ప్రకారం విద్య, ఉద్యోగం, గృహం, ఆరోగ్య సంరక్షణతో పాటు అన్ని సేవల్లోనూ వారిపై వివక్షను నిషేధించారని తెలిపారు. తమ హక్కులపై చైతన్యవంతం కావాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు ట్రాన్స్‌జెండర్లు తమ వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. వలంటరీ హెల్త్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ. విజయరామన్, సీనియర్ సిటిజన్స్ అండ్ ట్రాన్స్‌జెండర్స్ సంక్షేమ శాఖ విభాగం నుంచి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

న్యాయవాదులు సమాజానికి సేవ చేయాలి

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గంగారావ్



కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న న్యాయమూర్తి జస్టిస్ ఎం.గంగారావ్

తిరుపతి లీగల్: న్యాయవాదులు సేవా దృక్పథంతో సమాజానికి సేవ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, ఉమ్మడి చిత్తూరు జిల్లా పోర్టుపోలియో జడ్జి జస్టిస్ ఎం.గంగారావ్ తెలిపారు. తిరుపతిలో సీనియర్ న్యాయవాది దివంగత వై.శోభనాద్రి చిత్రపట ఆవిష్కరణను తిరుపతి-రేణిగుంట రోడ్డులోని ఓ హోటల్లో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జస్టిస్ గంగారావ్ మాట్లాడుతూ యువ న్యాయవాదులు వృత్తిపట్ల అంకిత భావంతో పనిచేసినప్పుడే అత్యున్నత స్థానాలకు వెళ్లగలరని చెప్పారు. చట్టాలతో పాటు తాము దాఖలు చేసిన కేసులపై పూర్తి అవగాహన, పట్టు సాధించినప్పుడే కోర్టుల్లో అనుకున్న స్థాయిలో వాదనలు వినిపించ గలరని చెప్పారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్జి బీమారావు, తిరుపతి మూడో అదనపు జిల్లా జడ్జి వై.వీర్రాజు, తిరుపతి న్యాయవాద కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల మందపై చిరుతల దాడి

12 గొర్రెలు మృత్యువాత

చెన్నేకొత్తపల్లి: శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండలం చిన్నమొగలాయిపల్లిలో గొర్రెల మందపై చిరుతలు(నక్కలు) దాడి చేయడంతో 12 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. బాధితుడు బుడ్రా గంగాధర్ తెలిపిన వివరాల మేరకు.. శనివారం సాయంత్రం గ్రామ సమీపంలోని శావాలుగుట్ట వద్ద గొర్రెల మందను కల్లంలో తోలారు. అర్ధరాత్రి రెండు చిరుతలు ఒక్కసారిగా గొర్రెల మందపై దాడి చేశాయి. వాటి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు కాపరులు పరుగులు తీశారు. దీంతో అవి మందలోకి చొరబడి 12 గొర్రెలను చంపేశాయి. రూ. 2లక్షలు విలువ చేసే గొర్రెలు మృతి చెందినట్లు బాధితుడు బుడ్రా గంగాధర్ వాపోయాడు. ఘటనా స్థలాన్ని బుక్కపట్నం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సునంద పరిశీలించారు. కాపరులకు జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని ఆమె తెలిపారు.


ఫోన్ల వినియోగంలో ఢిల్లీదే అగ్రస్థానం

- దేశ రాజధానిలో నూరు జనాభాకు 267.63 ఫోన్ల వాడకం
- 143.38 ఫోన్ల వినియోగంతో రెండో స్థానంలో కోల్‌కత్తా
- ముంబైలో నూరు జనాభాకు 139.95 ఫోన్ల వాడకం
- హిమాచల్ ప్రదేశ్‌లో ప్రతి వంద మందికి 138.44 వినియోగం
- అత్యల్పంగా బిహార్‌లో 52.87 ఫోన్ల వాడకం
- 2022 మార్చి వరకు గణాంకాలను వెల్లడించిన ఆర్‌బీఐ

సాక్షి, అమరావతి: ఫోన్ల వినియోగంలో దేశంలోనే ఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. అక్కడ ప్రతి వంద మందికి 267.63 ఫోన్లు వినియోగిస్తున్నట్టు ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఆ తరువాత కోల్‌కత్తాలో ప్రతి వంద మంది జనాభాకు 143.38 ఫోన్లు వినియోగిస్తుండగా.. ముంబైలో 139.95, హిమాచల్ ప్రదేశ్‌లో 138.44 చొప్పున ఫోన్లు వినియోగంలో ఉన్నాయి. ఈ మేరకు ఆర్‌బీఐ నివేదిక విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం 2022 మార్చి నాటికి దేశంలో ప్రతి వంద మంది జనాభాకు ల్యాండ్ ఫోన్లు, సెల్ ఫోన్లు, ఇతర ఫోన్లు అన్నీ కలిపి 84.87 ఉన్నట్టు స్పష్టమైంది.

ఏపీలో 93.63 వినియోగం

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి వంద మందికి 93.63 ఫోన్లు ఉన్నట్టు ఆర్‌బీఐ నివేదిక వెల్లడించింది. దేశంలోనే అత్యల్పంగా ఫోన్లను వినియోగిస్తున్న రాష్ట్రంగా బిహార్ స్థానం దక్కించుకుంది. అక్కడ ప్రతి వంద మందికి 52.87 ఫోన్లు వినియోగిస్తున్నారు. 2019 నాటికి దేశవ్యాప్తంగా ప్రతి వంద జనాభాకు 90.10 ఫోన్లు ఉండగా.. 2022 మార్చి నాటికి ఆ సంఖ్య 84.87కు తగ్గడం గమనార్హం.



రాజ్యాంగ విలువలు పాటిద్దాం

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య



ప్రతిజ్ఞ చేస్తున్న న్యాయమూర్తులు

పెనమలూరు: రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య అన్నారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం కానూరులోని సిద్ధార్థ లా కాలేజీలో శనివారం ఏపీ యువజన సర్వీసుల శాఖ సహకారంతో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జస్టిస్ జయసూర్య మాట్లాడుతూ పౌరుల హక్కులతో పాటు బాధ్యతలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భారత రాజ్యాంగ విలువలను ప్రజలతో పాటు ప్రభుత్వాలు కూడా పాటించాలని సూచించారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డీఆర్‌కే కృపాసాగర్ మాట్లాడుతూ పౌరులకు, పాలకులకు రాజ్యాంగం మార్గదర్శకమని, దానికి ఎవరూ అతీతులు కారని చెప్పారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతామని విద్యార్థులతో కలిసి న్యాయమూర్తులు ప్రతిజ్ఞ చేశారు. రాజ్యాంగ విలువలపై నిర్వహించిన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. లా కాలేజీకి ప్రకటించిన ఐఎస్‌వో 9001-2015 సర్టిఫికెట్‌ను న్యాయమూర్తులు ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్నుపాటి దివాకర్‌బాబుకు అందజేశారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ అధికంగా ఉంది. క్యూ కంపార్ట్‌మెంట్లు 18 నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 60,157 మంది స్వామిని దర్శించుకోగా, 31,445 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి భక్తులు కానుకల రూపంలో హుండీలో రూ.4 కోట్లు సమర్పించారు. శ్రీవారి దర్శన టోకెన్లు లేని భక్తులకు 24 గంటలు, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి మూడు గంటల సమయం పడుతోంది.



లగేజ్ కౌంటర్ల వద్ద భక్తుల నిరీక్షణ

రాజ్యాంగానికి లోబడి పనిచేయడం నేర్చుకోండి

- యువ న్యాయవాదులకు జస్టిస్ దుర్గాప్రసాదరావు పిలుపు

సాక్షి, అమరావతి: యువ న్యాయవాదులు మన రాజ్యాంగం గొప్పతనాన్ని తెలుసుకుని, దానికి లోబడి పనిచేయడం నేర్చుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉప్మాక దుర్గాప్రసాదరావు పిలుపునిచ్చారు. శనివారం హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన రాజ్యాంగ దినోత్సవాల్లో జస్టిస్ దుర్గాప్రసాదరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువ న్యాయవాదులు అన్ని చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, అందుకు రోజూ కొంత సమయం కేటాయించాలని సూచించారు. వృత్తిలో రాణించాలంటే పరిశోధనాత్మక అధ్యయనానికి ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. రాజ్యాంగం నేర్పిన విలువలకు కట్టుబడి న్యాయవాదులు వృత్తి హుందాతనాన్ని పెంచాలని అన్నారు. మహానుభావులు ఎంతో శ్రమించి రాజ్యాంగాన్ని రచించారని, దాని గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలియచేయాల్సిన అవసరం ఉందని జస్టిస్ దుర్గాప్రసాదరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్ జనరల్ ఎస్.శ్రీరామ్, ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది కాసా జగన్‌మోహన్‌రెడ్డి, న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు పి.నర్సింహమూర్తి, ప్రధాన కార్యదర్శి కోనపల్లి నర్సిరెడ్డి, సంయుక్త కార్యదర్శి దూదేకుల ఖాసింసాహెబ్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దుర్గాప్రసాదరావును సన్మానిస్తున్న న్యాయవాదులు

క్షణికావేశంలో కన్న బిడ్డనే కడతేర్చాడు..

- 3 నెలల చిన్నారిని గోడకేసి కొట్టి చంపిన తండ్రి
- భార్యతో గొడవ.. ఏడుస్తున్న బిడ్డపై కోపం
- శ్రీకాళహస్తిలో దారుణం

శ్రీకాళహస్తి(తిరుపతి): ఓ తండ్రి క్షణికావేశం ముక్కు పచ్చలారని మూడు నెలల చిన్నారి ప్రాణాలను బలి తీసుకొంది. భార్యతో గొడవతో సహనం కోల్పోయిన ఆ తండ్రి.. బిడ్డను గోడకేసి కొట్టడంతో ఆ పసిప్రాణాలు అక్కడికక్కడే గాలిలో కలిసిపోయాయి. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో శనివారం జరిగిన ఈ ఘటన కలకలం రేపింది. శుకబ్రహ్మాశ్రమం సమీపంలోని వాటర్ హౌస్ కాలనీలో భార్యాభర్తలు మునిరాజా, స్వాతి నివాసముంటున్నారు. తాపీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరిది ప్రేమ వివాహం. రెండేళ్ల తర్వాత వీరికి నిఖిల్ పుట్టాడు. ప్రస్తుతం నిఖిల్ వయసు మూడు నెలలు. నాలుగు రోజుల కిందట పిల్లాడికి న్యుమోనియా సోకడంతో తిరుపతిలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించారు. ఇందుకోసం తన బైక్‌ను అమ్మేశాడు. రెండు రోజుల తర్వాత బిడ్డకు మళ్లీ జ్వరం రావడంతో.. నువ్వు ఆస్పత్రిలో సరిగా చూపించలేదంటూ భార్య గొడవకు దిగింది. మరోసారి ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు తన తండ్రి బైక్‌ను తీసుకురాగా.. అప్పటికే వాళ్ల మధ్య విభేదాలుండటంతో ఆ బైక్ ఎక్కేందుకు ఆమె నిరాకరించింది. అంతేగాక తన తల్లిదండ్రుల మీద ఆమె నోరు పారేసుకోవడంతో మునిరాజా సహనం కోల్పోయాడు. అదే సమయంలో బాలుడు గుక్కపట్టి ఏడుస్తుండటంతో మునిరాజా.. బాలుడి కాళ్లు పట్టుకుని తలను గోడకేసి కొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని చిన్నారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాలుడి తండ్రిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్టు వన్ టౌన్ సీఐ అంజుయాదవ్ చెప్పారు.





Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, District Krishna - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, District Krishna - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0863-2512581 Fax: No. 0863-2512584. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

ఆదివారం । 27 । నవంబర్ । 2022



ఘంటసాలకు ఘన నివాళి

విజయవాడ కల్చరల్: విజయవాడలో సినీ గాయకుడు ఘంటసాల శతజయంతి వేడుకలు శనివారం జరిగాయి. హైకోర్టు జడ్జి జస్టిస్ శ్రీనివాస్ ఊటుకూరు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొన్నారు.



పోస్టర్ల ఆవిష్కరణ

మచిలీపట్నం: వేసక్టమీ పక్షోత్సవాల పోస్టర్లను కృష్ణా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జి.గీతాబాయి శనివారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు.

అడ్మిన్ డీసీపీగా సత్తిబాబు



విజయవాడ స్పోర్ట్స్: ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ అడ్మిన్ డీసీపీగా మోకా సత్తిబాబు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఈబీ ఏడీసీపీగా పని చేస్తున్న ఆయనకు నాన్‌కేడర్ ఎస్పీగా రాష్ట్ర హోం శాఖ ఉద్యోగోన్నతి ఇచ్చి డీసీపీగా నియమించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీపీ టి.కె.రాణాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

న్యూస్‌రీల్

కృష్ణా నూతన జేసీగా అపరజితసింగ్ సిన్‌సిన్‌వర్

మహేష్‌కుమార్ రావిరాల బదిలీ



చిలకలపూడి(మచిలీపట్నం): కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ మహేష్‌కుమార్ రావిరాల బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీర్ శర్మ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. నూతన జేసీగా సీసీఎల్ఏ కార్యాలయంలో విజిలెన్స్ జాయింట్ సెక్రటరీగా పని చేస్తున్న డాక్టర్ అపరజితసింగ్ సిన్‌సిన్‌వర్‌ను నియమించారు. మహేష్‌కుమార్‌ను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అడిషనల్ కమిషనర్‌గా నియమించారు. జిల్లాల పునర్విభజన జరిగిన నేపథ్యంలో ఈ యేడాది ఏప్రిల్ నాలుగో తేదీన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేష్‌కుమార్ సమగ్ర రీ సర్వే, జగనన్న కాలనీల్లో లబ్ధిదారుల గృహ నిర్మాణాలు వేగవంతం చేయడం, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

28న జిల్లా స్థాయి సైన్స్ కాంగ్రెస్ పోటీలు

మచిలీపట్నం: కృష్ణా జిల్లా స్థాయి బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్ పోటీలు ఈ నెల 28వ తేదీన కృష్ణా యూనివర్సిటీ ప్రాంగణంలో జరుగుతాయని డీఈఓ తాహెరా సుల్తానా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా ప్రతిభ చూపిన 34 ప్రాజెక్టులను ఎంపిక చేశామని పేర్కొన్నారు. విద్యార్థులకు సైన్స్‌పై అవగాహన కల్పించేలా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని కోరారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులు, వారి గైడ్ టీచర్లు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

4న రెండు జిల్లాల స్విమ్మింగ్ పోటీలు

విజయవాడ స్పోర్ట్స్: కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల స్థాయి స్విమ్మింగ్ పోటీలు డిసెంబర్ నాల్గో తేదీన విజయవాడ గాంధీనగర్‌లోని సర్ విజ్జి మునిసిపల్ కార్పొరేషన్ స్విమ్మింగ్ పూల్‌లో నిర్వహిస్తామని ఎన్టీఆర్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఐ.రమేష్ శనివారం తెలిపారు. స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన క్రీడాకారులు మాత్రమే ఈ పోటీలకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు డిసెంబర్ రెండో తేదీ సాయంత్రం ఆరు గంటల్లోపు పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ పోటీల్లో క్రీడాకారుల ప్రతిభ ఆధారంగా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల జట్లను ఎంపిక చేస్తామని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఏలూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తాయని వివరించారు. మరిన్ని వివరాలకు 79895 34719 నంబరులో సంప్రదించాలని సూచించారు.

రేపు బీఎస్ఎన్ఎల్ కస్టమర్ మీట్

మధురానగర్(విజయవాడసెంట్రల్): వినియోగదారుల సమస్యలను స్వయంగా తెలుసుకుని సత్వరం పరిష్కరించేందుకు ఈ నెల 28వ తేదీన టెలిఫోన్ కస్టమర్ మీట్ నిర్వహిస్తామని బీఎస్ఎన్ఎల్ ఇన్‌చార్జి సబ్ డివిజనల్ ఇంజినీర్ సయ్యద్ ఫిరోజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు వినియోగదారులు తమ సమస్యలను టెలిఫోన్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. విజయవాడ అర్బన్ వినియోగదారులు 0866-2575701, రూరల్ ఈస్ట్ (గన్నవరం, ఉయ్యూరు, గుడివాడ, కైకలూరు, చల్లపల్లి, అవనిగడ్డ, మచిలీపట్నం) వారు 0866-2471122. రూరల్ వెస్ట్ (హనుమాన్ జంక్షన్, నూజివీడు, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట, ఇబ్రహీంపట్నం) వారు 0866-2492422 నంబర్‌కు ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

వ్యర్థానికి అర్థం

- నగరంలో అత్యధికంగా చెత్త ఉత్పత్తి చేసే 363 సంస్థల గుర్తింపు
- ఆ సంస్థల్లో సగటున రోజుకు 50 టన్నుల చెత్త ఉత్పత్తి
- ఆరు కేటగిరీలుగా ఆ సంస్థల విభజన
- డిసెంబర్ నుంచి సొంత కంపోస్టు ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాల్సిందే

ఆరు కేటగిరీలుగా

- కేటగిరీ-1 : బేకరీ, తినుబండారాలు విక్రయించే స్టాళ్లు, హోటళ్లు, మెస్‌లు, రెస్టారెంట్లు
- కేటగిరీ-2 : బార్ అండ్ రెస్టారెంట్లు
- కేటగిరీ-3 : ఆస్పత్రులు, నర్సింగ్ హోంలు
- కేటగిరీ-4 : లాడ్జిలు
- కేటగిరీ-5 : జూవెలరీ షాపులు, మాల్స్, మెగా మాల్స్, షాపింగ్ మాల్స్
- కేటగిరీ-6 : కల్యాణ మండపాలు



బస్‌స్టేషన్ సమీపంలోని ఓ హోటల్‌లో వ్యర్థాల నుంచి ఎరువు తయారుచేసే యంత్రం

పటమట(విజయవాడతూర్పు): జాతీయ స్థాయిలో నిర్వహించే స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తోంది. రోడ్లు, వీధుల శుభ్రతతో పాటు ఇంటింటి నుంచి తడి, పొడి వ్యర్థాలు సేకరించి కంపోస్ట్ (ఎరువు)గా మారుస్తోంది. ఇక నుంచి ఎక్కువ వ్యర్థాలను ఉత్పత్తిచేసే సంస్థలు సొంతగానే కంపోస్టు ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీచేసింది.

డిసెంబర్ నుంచి తప్పనిసరి

నగరంలోని వాణిజ్య సంస్థల నుంచి వచ్చే తడి చెత్త సేకరించి, రవాణా చేసి కంపోస్ట్‌గా మార్చటానికి అధిక మొత్తంలో నిధులను వెచ్చించాల్సి వస్తోంది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ప్రజారోగ్య చట్టం-2016 మేరకు నగరంలో అధిక మొత్తంలో తడిచెత్తను ఉత్పత్తిచేసే (బల్క్ వేస్ట్ జనరేటర్లు) సంస్థలు డిసెంబర్ ఒకటో తేదీ నుంచి తమ వ్యర్థాలతో సొంతగానే కంపోస్టు తయారు చేయాలని ఆదేశించింది. నగరంలోని మూడు సర్కిళ్ల పరిధిలో 50 కిలోలకు పైగా చెత్తను ఉత్పత్తి చేస్తున్న 363 సంస్థలను గుర్తించింది. వాటిని ఆరు కేటగిరీల్లో విభజించింది. ఈ సంస్థల నుంచి రోజుకు సగటున 50.16 టన్నుల తడిచెత్త ఉత్పత్తవుతోంది. తొలివిడతగా 100 కిలోలకు పైన చెత్తను ఉత్పత్తిచేసే సంస్థలకు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఇప్పటికే మూడు దఫాలుగా ఆయా సంస్థలతో అధికారులు సమీక్ష నిర్వహించారు. తొలి విడతగా మూడు సంస్థలు మాత్రమే ఆన్‌సైట్ కంపోస్టు యంత్రాలను కొనుగోలు చేశాయి. మరో 20 మంది వ్యాపారులు ఈ యంత్రాలను ఏర్పాటు చేసుకోవడానికి మొగ్గుచూపారు. ఇప్పటికే పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఈ3 రెస్టారెంట్ ఈ ప్రక్రియ ప్రారంభించింది.

ఆన్‌సైట్ కంపోస్టు తప్పనిసరి



పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరంలో కూడా చెత్త ఉత్పత్తి అధికమవుతోంది. పలు వ్యాపార సంస్థలు అధిక మొత్తంలో తడిచెత్తను ఉత్పత్తి చేస్తున్నాయి. ఇప్పటి వరకు వీఎంసీ ఖర్చుతోనే ఆయా సంస్థల నుంచి నామమాత్రపు యూజర్ చార్జీతో చెత్తసేకరణ, రవాణా, ప్రాసెస్ చేస్తున్నాం. ప్రజారోగ్య చట్టం 2016 అనుసరించి తొలివిడతగా నగరంలో 100 కిలోల కంటే అధిక మొత్తంలో చెత్తను ఉత్పత్తి చేసే సంస్థలు సొంతగా ఆన్‌సైట్ కంపోస్టు యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలి. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి ఈ విధానాన్ని తప్పనిసరి చేశాం.

– డాక్టర్.పి.రత్నావళి, వీఎంసీ ప్రజారోగ్య ప్రధాన అధికారి

ఏఎంఓహెచ్ పరిధి	వార్డులు	50 కిలోల పైబడిన తడిచెత్తను ఉత్పత్తి చేసే సంస్థలు	ఉత్పత్తయ్యే వ్యర్థాలు (టన్నుల్లో)
ఏఎంఓహెచ్-1 (9డివిజన్లు)	32, 34, 37, 46, 47, 48, 50, 53, 54	33	4.41
ఏఎంఓహెచ్-2 (7 డివిజన్లు)	23, 24, 27, 30, 33, 36, 64	78	11.55
ఏఎంఓహెచ్-3 (9డివిజన్లు)	19, 22, 38, 39, 40, 41, 42, 43,46	53	10.11
ఏఎంఓహెచ్-4 (13డివిజన్లు)	1, 3 ,4, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 26	199	24.09

కేడీబీఈసీసీ నూతన కార్యవర్గం

కృష్ణలంక(విజయవాడతూర్పు): కృష్ణా జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ (కేడీబీఈసీసీ) నూతన కార్యవర్గం ఎన్నికైంది. గవర్నర్‌పేట ఎంబీ విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన కేడీబీఈసీసీ ఐదో మహాసభలో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా ఎస్.సుబ్బారావు (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పి.ఆంజనేయులు (బ్యాంక్ ఆఫ్ ఇండియా), వైస్ ప్రెసిడెంట్లుగా కె.చంద్రశేఖర్ (ఇండియన్ బ్యాంక్), కె.కిషోర్ (కేడీసీసీ బ్యాంక్), ఎస్.రాజేశ్వరరావు (కోటక్ మహీంద్ర), పి.సీతారామారావు (జీడీవీ బీఈసీసీ), వై.దుర్గారావు (ఎంటీఎం బీఈసీసీ), బి.రఘురాం(పీఏసీఎస్), కె.ఆనందకిషోర్ (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), సెక్రటరీగా కె.రమేష్‌బాబు (సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా), ట్రెజరర్‌గా కె.సందీప్ (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా)ను ఎన్నుకున్నారు.

ప్రాణాంతకంగా ఇన్‌ఫెక్షన్లు

- అశ్రద్ధ చేస్తే పిల్లల్లో తీవ్ర ప్రభావం
- లివర్, కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం
- ఇంటి ఆహారమే మేలంటున్న వైద్యులు



లబ్బీపేట(విజయవాడతూర్పు): రోడ్డుపై వెళ్తుంటే పానీపూరి బండి కనిపిస్తే చాలు పిల్లలు లొట్టలేసుకుంటూ తినేస్తుంటారు. కానీ వాటిలో వేల రకాల వైరస్, బ్యాక్టీరియాలు ఉంటాయని, వ్యాధులకు కారణం అవుతాయని పిల్లలే కాదు పెద్దలూ గ్రహించడం లేదు. చెరుకు రసం.. చాట్.. ఇలా రోడ్డు పక్కన అశుభ్రమైన వాతావరణంలో విక్రయించే ఆహార పదార్థాలను పిల్లలు ఎక్కువగా తినడం వల్ల పలు రకాల వైరల్ ఇన్‌ఫెక్షన్లకు గురవుతున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. ఇటీవల కాలంలో వైరస్‌ల కారణంగా హెపటైటీస్, టైఫాయిడ్ వంటి వ్యాధులు పిల్లల్లో ఎక్కువగా ప్రబలుతున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇన్‌ఫెక్షన్లను ఏమాత్రం అశ్రద్ధ చేసినా పిల్లల ప్రాణాలకే ప్రమాదమని స్పష్టంచేస్తున్నారు.

పిల్లల్లో సోకుతున్న వ్యాధులు ఇవీ..

పిల్లల్లో కామెర్లు, పాంక్రియాస్ దెబ్బతినడం, కడుపు నొప్పి, వాంతులు, క్రానిక్ డయేరియా, రక్త విరేచనాలు, మలబద్ధకం, లివర్‌కు ఇన్‌ఫెక్షన్లు వంటి వ్యాధులు సాధారణమయ్యాయి. పాంక్రియాస్ ఇన్‌ఫెక్షన్ సోకిన వారిలో తీవ్రమైన కడుపు నొప్పి, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. 25 శాతం మందికి జన్యుపరంగా ఈ సమస్యలు వస్తున్నాయి. మిగిలిన 75 శాతం మంది ఆహారపు అలవాట్లు, ఇన్‌ఫెక్షన్లు, దెబ్బతగలడం, తీసుకునే మందుల వల్ల వచ్చే సైడ్ ఎఫెక్టుల కారణంగా అనారోగ్యం బారినపడుతున్నారని వైద్యులు పేర్కొంటున్నారు.

పెరిగిన ఎలర్జిక్ ఇన్‌ఫెక్షన్లు

ఇటీవల కాలంలో పిల్లలో ఎలర్జిక్ ఇన్‌ఫెక్షన్లు బాగా పెరిగాయని వైద్యులు పేర్కొంటున్నారు. ఇటీవల ఒక పాప శరీరం అంతా ఎలర్జీ వచ్చింది. ఆ పాపకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయగా, తాగుతున్న పాలు సరిపడక మిల్క్ ప్రొటీన్ ఎలర్జీ వచ్చినట్లు నిర్ధారణైంది. ఇలా పిల్లల్లో చాలా మందికి కొన్ని ఆహార పదార్థాలు సరిపడవని, వాటిని గుర్తించకపోవడంతో ఎక్కువ మంది ఎలర్జిక్ ఇన్‌ఫెక్షన్ల బారిన పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఇలా నిత్యం పదుల సంఖ్యలో పిల్లలు ఆస్పత్రులకు క్యూ కడుతున్నారు.

సహజ ఆహారం మేలు

కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు వంటివి పిల్లలకు పెట్టడం ఎంతో మేలు. వీటి వల్ల పిల్లలకు కావాల్సిన పోషకాలు లభించడంతో పాటు, వ్యాధులు సోకకుండా కాపాడవచ్చు. అంతేకాకుండా తినుబండారాలు సైతం ఇంట్లో తయారు చేయించినవే పిల్లలకు పెట్టాలి. బయట కొనుగోలు చేసిన పదార్థాలతో వేల రకాల వైరస్‌లు శరీరంలోకి వెళ్లి ఇన్‌ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉంది. ఈ విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

తాజా ఆహారం మంచిది



పిల్లలకు తాజా ఆహార పదార్థాలు పెట్టాలి. బయట పానీ పూరీ, చాట్ వంటివి తినడం ద్వారా ఇన్‌ఫెక్షన్లు సోకే అవకాశం ఉంది. కల్తీ నీరు, ఆహారంతో డయేరియా, కామెర్లు, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలు తినడమే మేలు. జంక్‌ఫుడ్స్‌కు సైతం పిల్లలను దూరంగా ఉంచాలి. సమతుల పోషకాహారం అందేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

– డాక్టర్ నత్తా శ్రీనివాస విఠల్‌రావు, ప్రిన్సిపాల్, ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల

పిల్లల్లో పెరిగిన జీర్ణకోశ సమస్యలు

ప్రస్తుతం పిల్లల్లో లివర్, పాంక్రియాస్ వంటి సమస్యలు పెరిగాయి. కామెర్లు, పాంక్రియాస్, కడుపులో నొప్పి, వాంతులు అవడం, క్రానిక్ డయేరియా, రక్త విరేచనాలు, లివర్‌లో ఇన్‌ఫెక్షన్లు, ఎదుగుదల సరిగా లేక పోవడం వంటి సమస్యలతో వైద్యులను ఆశ్రయిస్తున్నారు. మరి కొందరిలో ఆకలి మందగిస్తుంది. మరి కొందరికి కొద్దిగా తిన్నా కడుపు నిండినట్లు అనిపిస్తుంది. రోడ్డు పక్కన విక్రయించే తినుబండారాల కారణంగానే ఇటువంటి సమస్యలతో పిల్లలు బాధపడుతున్నారని వైద్యులు పేర్కొంటున్నారు. ఇంట్లో తయారు చేసిన తినుబండారాలతో వైరల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి పిల్లలను కాపాడొచ్చని సూచిస్తున్నారు. కామెర్లు, పాంక్రియాస్ వంటి సమస్యలకు సరైన వైద్యం పొందకుంటే ప్రాణాంతకంగా మారే ప్రమాదం ఉందంటున్నారు.

రాజ్యాంగ విలువలను పరిరక్షించాలి



అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంత్రి మేరుగ నాగార్జున, చిత్రంలో వెలంపల్లి, మల్లాది, రుహుల్లా, అరుణ్‌కుమార్, గౌతంరెడ్డి తదితరులు

మంత్రి మేరుగ నాగార్జున

భవానీపురం(విజయవాడపశ్చిమ): సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలు అన్నింటిలోనూ సమానత్వమే భారత రాజ్యాంగం లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ రూపకల్పన చేసిన భారత దేశ రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యమని పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ నగర ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. మేరుగ నాగార్జున పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశాన్ని ఒకే తాటిపై నడిపిస్తున్నది అంబేడ్కర్ రచించిన రాజ్యాంగమేనని అన్నారు. అంబేడ్కర్ భావజాలంతో పారదర్శక పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గొప్ప అంబేడ్కర్‌వాదిగా నిలిచారని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో పాలకులు సేవకులు మాత్రమేనని, అందుకే తమది ప్రజాప్రభుత్వమని సీఎం జగన్ పేర్కొనడాన్ని గుర్తుచేశారు. ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి వెనుకబడిన వర్గాలకు ప్రత్యేక హక్కులను కల్పించిన అంబేడ్కర్ చిరస్మరణీయుడని కొనియాడారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఏపీ ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ.. రాజ్యాంగం పొందుపరిచిన ప్రతి హక్కులోనూ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తి కనిపిస్తుందన్నారు. ఆ హక్కులను పరిరక్షించుకోల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్‌కుమార్, ఎండీ రుహుల్లా, వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు బొప్పన భవకుమార్, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్, డెప్యూటీ మేయర్లు బెల్లం దుర్గ, అవుతు శైలజ, ఏపీ ఫైబర్ నెట్ చైర్మన్ పి.గౌతంరెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు షేక్ ఆసిఫ్, తోలేటి శ్రీకాంత్, జమల పూర్ణమ్మ, దుర్గగుడి మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, ఎస్సీ కమిషన్ సభ్యుడు కాలే పుల్లారావు, ఎస్సీ సెల్ నగర అధ్యక్షుడు బూదాల శ్రీనివాస్, ఎస్సీ నాయకులు మదిర ప్రభాకర్, లేళ్లపూడి లాజర్, పోలిమెట్ల శరత్‌బాబు, మద్దిరాల కమలాకర్, మంచాల రాజు, మేదర సురేష్, కాటూరి ప్రభాకర్, జార్జి తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా జరుగుతున్నాయని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. దళారీలు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా రైతుభరోసా కేంద్రాల ద్వారా రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేసి, వారికి మద్దతు ధర చెల్లించే ప్రక్రియ చేపట్టినట్లు పేర్కొన్నారు. 267 రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం సేకరిస్తున్నామని వివరించారు. ఇప్పటికే 109 మంది రైతుల వద్ద రూ.2.08 కోట్ల విలువైన 1013 టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోపు రైతుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమచేసేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ (ఎఫ్టీఓ) పూర్తయిన రైతుల బ్యాంక్ ఖాతాల్లో రూ.32 లక్షలు పైగా నగదు జమ చేశామని తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో 1.24 లక్షల టన్నులు ధాన్యం సేకరణ లక్ష్యమని పేర్కొన్నారు. గోనె సంచుల సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని స్పష్టంచేశారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు. నూర్పిడి చేసిన ధాన్యాన్ని ఆరబెట్టి తేమ శాతం 17కు మించకుండా చూడాలన్నారు. మద్దతు ధర చెల్లింపులో రైతులకు ఎటువంటి ఇబ్బందులూ ఉండవని కలెక్టర్ స్పష్టంచేశారు. జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్ నిత్యం ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్షిస్తూ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. రైస్ మిల్లుల వద్ద సమస్యలు తలెత్తకుండా కస్టోడియన్ ఆఫీసర్లను నియమించామన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని, ఇందుకు సంబంధించి జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ ఢిల్లీరావు వివరించారు.

ఎన్‌సీసీ క్యాడెట్‌ల సేవలు అభినందనీయం



ఎన్‌సీసీ విద్యార్థులతో మాట్లాడుతున్న భారత రక్షణ మంత్రిత్వశాఖ కార్యదర్శి గిరిధర్‌అర్మానే

భారత రక్షణ మంత్రిత్వశాఖ కార్యదర్శి గిరిధర్‌అర్మానే

కోనేరుసెంటర్(మచిలీపట్నం): ప్రజల్లో దేశభక్తిని పెంచటంతో పాటు క్రమశిక్షణతో సమాజసేవ చేస్తున్న ఎన్‌సీసీ క్యాడెట్‌ల సేవలు అభినందనీయమని భారత రక్షణ మంత్రిత్వశాఖ కార్యదర్శి గిరిధర్‌అర్మానే కొనియాడారు. ఎన్‌సీసీ డేను పురస్కరించుకుని మచిలీపట్నం 16వ ఏపీ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో శనివారం మంగినపూడిబీచ్‌లో పునీత్‌సాగర్‌అభియాన్ కార్యక్రమం జరిగింది. కృష్ణా జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా, ఎస్పీ పి.జాషువాలతో కలిసి గిరిధర్‌అర్మానే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సముద్రాలు, నది ప్రాంతాల్లో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాల నిషేధంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ కాలుష్యరహిత సమాజానికి ఎన్‌సీసీ క్యాడెట్‌లు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో తాను భాగస్వామిని కావటం సంతోషాన్ని కలిగించిందన్నారు. అనంతరం విద్యార్థులు సముద్రపు ఒడ్డున ప్రదర్శించిన లఘు నాటికను ఆయన తిలకించారు. అనంతరం గిరిధర్‌అర్మానేను కలెక్టర్, ఎస్పీ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ డైరెక్టరేట్ వీఎం డీడీజీ పి.మహేశ్వర్, 16 ఏపీ బెటాలియన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సన్నార్‌సింగ్, డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, బందరు ఆర్డీఓ ఐ.కిషోర్, డీఎస్పీ మాసూం బాషా, స్పెషల్‌బ్రాంచ్ డీఎస్పీ భరత్‌మాతాజీ, తహసీల్దార్ డి.సునీల్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

యన్.టి.ఆర్. జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 93929 17733 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
విజయవాడ వెస్ట్	రూ. 645/-	జగ్గయ్యపేట	రూ. 755/-
విజయవాడ సెంట్రల్	రూ. 645/-	తిరువూరు	రూ. 880/-
విజయవాడ ఈస్ట్	రూ. 725/-	మైలవరం	రూ. 745/-
నందిగామ	రూ. 680/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

ముగిసిన జాతీయ ఫార్మసీ వారోత్సవాలు

లబ్బీపేట(విజయవాడతూర్పు): నగరంలోని సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో వారం రోజుల పాటు నిర్వహించిన 61వ జాతీయ ఫార్మసీ వారోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు డాక్టర్ సి.నాగేశ్వరరావు, కళాశాల కన్వీనర్ చుక్కపల్లి అరుణ్ కుమార్ అతిథులుగా హాజరయ్యారు. వారోత్సవాల్లో శ్వాసకోశ వ్యాధులు, న్యుమోనియాలకు చికిత్సా పద్ధతులు వంటి అంశాలపై అవగాహన కలిగించారు. కళాశాల దత్తత తీసుకున్న గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో విజేతలకు శనివారం అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ.సునీత, కార్యక్రమ సమన్వయకర్తలు డాక్టర్ ఆరీఫా, జె.సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

WANTED
Wanted Tally Operator, Office Staff, Helpers.
Cont : 9963473999.

WANTED
Wanted Tutors to teach BioChemistry & MicroBiology in VIMS College of Medical Lab Technology Patamata, Vijayawada. Qua: M.Sc.MicroBiology or Biochemistry.
Cont : 9948593297

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) | SSC (Staff Selection Commission)
and All other Competitive Exams
Batches on 3-12-2022 (10 am - 1 pm)
Sreedhar's CCE COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Ph 2438383, 2441177, 9392668899
www.sreedharscce.com

బందరు కాలువలో పడి చిన్నారి మృతి

పెనమలూరు: తాడిగడప వద్ద ప్రమాదవశాత్తు చిన్నారి బందరు కాలువలో పడి మృతి చెందింది. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గన్నవరానికి చెందిన హెప్సిబా ఈ నెల 17వ తేదీన పోరంకిలో ఉంటున్న సోదరి వద్దకు తన కుమార్తె మిస్సిప్రియ(7)తో కలిసి వచ్చింది. సోదరి తాడిగడప కార్మికనగర్ వద్దకు రెండు రోజుల క్రితం ఇల్లు మారింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం మిస్సిప్రియ తాడిగడప బందరు కాలువ ఒడ్డున కాలకృత్యాలకు వెళ్లి ప్రమాదవశాత్తు బందరు కాలువలో పడిపోయింది. ఇది చూసి తల్లితో పాటు, స్థానికులు రక్షించే యత్నం చేయగా, అంతలోనే చిన్నారి కాలువలో కొట్టుకుపోయింది. పెనమలూరు వంతెన వద్ద చిన్నారి మృతదేహం దొరికింది. చిన్నారి గన్నవరం ప్రభుత్వ పాఠశాలలో రెండవ తరగతి చదువుతోంది. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేశారు.

గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్

10 కేజీల గంజాయి, బైక్, 3 సెల్ ఫోన్లు స్వాధీనం

గుడివాడరూరల్: అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు గుడివాడ డీఎస్పీ ఎన్.సత్యానందం తెలిపారు. గుడివాడ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడివాడ రైల్వేస్టేషన్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్నారని టూటౌన్ సీఐ బి.తులసీధర్‌కు వచ్చిన సమాచారం మేరకు సీఐ తన సిబ్బందితో దాడి చేశారన్నారు. ఈ దాడిలో గంజాయి విక్రయిస్తున్న బాపులపాడు మండలం అంపాపురం గ్రామానికి చెందిన తుపాకుల నాగరాజు, వీరవల్లి గ్రామం అర్బిట్ కాలనీకి చెందిన వెలిసెల వెంకటేశ్వరరావు అలియాస్ వెంకటేష్, గుడివాడ వాంబే కాలనీకి చెందిన నాయక్ ప్రతాప్ అలియాస్ బుద్ధ ప్రతాప్, గుడివాడ రైలుపేటకు చెందిన కట్టా ప్రభుకుమార్ అనే నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి సుమారు రూ.56 వేల విలువైన 10 కేజీల గంజాయిని, బైక్, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చనున్నట్లు వివరించారు. గంజాయి విక్రయదారులను ఎంతో చాకచక్యంగా పట్టుకున్న సీఐ తులసీధర్, ఎస్ఐలు పి.నాగరాజు, ఎస్.మురళీకృష్ణ, ఏఎస్ఐ ప్రకాష్, పీసీలు బాలకృష్ణ, కుమారస్వామిలను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో సీఐ తులసీధర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

29న ఖో-ఖో జిల్లా జట్ల ఎంపిక

గుడివాడ టౌన్: కృష్ణాజిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-18 జూనియర్ బాల బాలికల ఖో-ఖో జట్లు ఎంపిక ఈ నెల 29న జరుగుతుందని ఖో-ఖో అసోసియేషన్ కృష్ణాజిల్లా కార్యదర్శి మడకా ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మైలవరంలోని ఆర్‌బీ స్కూల్ అకాడమీలో ఉమ్మడి కృష్ణాజిల్లా ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు. 2005 జనవరి 1 అనంతరం జన్మించిన వారు, బరువు, ఎత్తు, వయస్సు మొత్తం 280 పాయింట్‌లు మించకుండా ఉండాలన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఎంపిక సమయానికి క్రీడా ప్రాంగణం వద్దకు చేరుకోవాలన్నారు. ఎంపికైన జట్లకు శిక్షణ ఉంటుందని, డిసెంబర్ 12, 13 తేదీలలో కర్నూలు జిల్లా ఆత్మకూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రము, స్టడీ సర్టిఫికెట్, ఒరిజినల్ ఆధార్ కార్డుతో హాజరుకావాలన్నారు. పూర్తి వివరాలకు 9848245468ను సంప్రదించవలసిందిగా కోరారు.

మహిళల సమగ్రాభివృద్ధికి చేయూత మహిళా మార్ట్

పెనుగంచిప్రోలు: మహిళల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం మండలానికి ఒక మహిళా మార్ట్‌కు రూపకల్పన చేసిందని డీఆర్‌డీఏ జిల్లా పీడీ ఎస్.కిరణ్ కుమార్ తెలిపారు. పెనుగంచిప్రోలులో మార్ట్ ఏర్పాటుకు సంబంధించి శనివారం స్థానిక మునేరు కాజ్‌వే పక్కన దుకాణ సముదాయాన్ని పరిశీలించారు. అనంతరం డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో విస్సన్నపేటలో మహిళా మార్ట్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో మొదటిగా పెనుగంచిప్రోలులో ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డీపీఎం పి.శోభారాణి, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, ఏపీఎం రాజారావు, ఫార్మర్ ఆన్‌లైన్ చైర్మన్ తుర్లపాటి సురేష్, ఎండీ సాయి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

SAKSHI MEDIA GROUP
www.sakshi.com
పదవీ విరమణ శుభాకాంక్షలు


మీ కుటుంబ సభ్యులలో, మీ బంధుమిత్రులలో, మీ సహోద్యోగులలో ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా! అయితే వారికి తీపి గుర్తుగా సాక్షి ద్వారా తెలియజేయండి పదవీ విరమణ శుభాకాంక్షలు...
పద్మ ఆర్కేడ్ బిల్డింగ్, మలబార్ గోల్డ్ ఎదురు రోడ్, రుక్మిణి రైస్‌మిల్ రోడ్, లబ్బీపేట, విజయవాడ
ఫోన్స్ : 99122 25442, 99516 02865
జిల్లా ప్రకటనలపై 15%

విజయవాడ,1 టౌన్ భవానీపురం	9010210386	ఉయ్యూరు - 9010577706	మైలవరం - 9951020399
2 టౌన్, గాంధీనగర్	9010201611	చల్లపల్లి - 9912220545	నందిగామ - 9010223734
మొగల్‌రాజపురం బందరు రోడ్డు	9010131135	గుడివాడ - 9951602865	జగ్గయ్యపేట - 9912220547
		పెడన - 9912220543	మచిలీపట్నం - 9912220543
పటమట పెనమలూరు	9912220539	నూజివీడు - 9912220544	కైకలూరు - 9951602985
		గన్నవరం - 9010210382	తిరువూరు - 9951020399

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

VEHICLE FOR SALE

- Ashok Leyland Oil Tankers. 1) 10 Tyres, 2) 12 Tyres Vehicles is for Sale. Cont : 98491 25474, 98491 64964

EDUCATION

- శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc. ✆ 99493 08940
- ఒకే సం.లో Reg./Distance 10th, Inter,Degree, PG, B.Tech, Dip, Ag, B.Sc, MBA, MCA, ANM, GNM, BSc Nursing, BAMS, BHMS, D/B Pharmacy Lateral Entry Previous Date Adm. ✆ 7032299456

TUITIONS

- Offline / Online / Home Tutions for KG to PG All Subjects. IIT, NEET, Diploma & Engineering Tuitions. Tutors wanted for above ✆ 89191 00063

REAL ESTATE

- గొల్లపూడి, రాయనపాడు, అరిలి, జనచైతన్య, కల్పతరువు మరియే ఇతర వెంచర్లలోనైనా మీ ప్లాట్లు అమ్మదలచిన వారు పూర్తి వివరాలతో సంప్రదించండి. ✆ 83096 51864
- తాడేపల్లి వారధి 2&3 BHK సేల్, మైలవరం చ॥గ॥ 3200/-, 3800/-, 4000/-, కొనిగిరి 532 చ॥గ॥ 2,99,000/- మాత్రమే. స్పాట్ రి॥ వాయిదాలు కలవు. 9032720320
- Hyd Iconic infra గ్రూప్ HMDA లేఔట్ 100 ఫీట్ రోడ్ ఫేసింగ్ @ చౌటుప్పల్ విజయవాడ హైవే 200 ఫీట్ రోడ్ సాగర్ హైవే ఫేసింగ్ DTCP లేఔట్ @ యాచారం ✆ 86869 75977
- బెంజ్‌సర్కిల్‌కి 1.Km లో 137 చ॥గ॥ G+1 ఇల్లు 80L & 190 చ॥గ॥ G+2 ఇల్లు 1.80L & ముస్తాబాద్ ఊళ్ళో గజం 5,200/- VJA సిటీలో 200 గ॥ హైబిడి స్థలాలు కలవు. ✆ 9392785678
- బాలాజీ రియల్ ఎస్టేట్స్: కానూరు పరిసర ప్రాంతాలలో ఇండిపెండెంట్ హౌస్‌లు, 2 BHK, 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. లోన్ సౌకర్యం కలదు ✆ 93477 87259
- గన్నవరంలో ఇళ్ళు, స్థలములు కొనాలన్నా అమ్మాలన్నా & మర్లపాలెం రోడ్డులో 14సెంట్లు, చింతలపేటలో 8సెంట్లు & 6 సెంట్లలో బిల్డింగ్ & 2BHK అపార్ట్‌మెంట్ అమ్మకం. 9440577208

FLAT FOR SALE

- పటమట దర్శిపేట, మర్రిచెట్టు దగ్గర కొదాలి ఎస్టేట్స్ అచ్యుత కుమారి రెసిడెన్సీ డో.నెం. 67-9-7/1, నందు న్యూ 2 B/R ఫ్లాట్స్ 894 sft, 911 sft అమ్మకానికి కలవు. ✆ 94943 98368
- కానూరు: PVP సిద్ధార్థ కాలేజ్ దగ్గర, శ్యామ్ రావ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఎదురుగా, E/F, 2 BHK (1300 S.Ft) ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అమ్మకం. 50 లక్షలు. ✆ 98661 49659
- సీతారామపురం, ఏలూరు రోడ్డు (VJA) Icon Public School ప్రక్కన సాయి కార్తీక్ హైట్స్‌లో 3 BHK ఫ్లాట్ 104 అమ్మకమునకు కలదు. ✆ 94411 95221
- నందమూరి నగర్, వినాయక కాలనీలో 2150 SFT గల 3 BHK డీలక్స్ ఫ్లాట్ కార్ పార్కింగ్, లిఫ్ట్, కబోర్డులు, సీలింగ్‌తో అమ్మకానికి కలదు. ✆ 98498 61576
- కానూరు నవత ఎదురుగా K.C.P. సిద్ధార్థ స్కూల్ రోడ్ చివర శ్రీ సాయి మౌనిక రెసిడెన్సీ నందు 1400 SFT గల 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 79976 64444, 96180 54888

FLATS FOR SALE

3 Bedroom, N/E Facing, 1869 sft, Purnachandra Apartment, SF-201, Near Sivalayam, Moghalrajpuram, VJA
9440 9450 89
9490 2275 20

- సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ, మారుతీ కార్ల షోరూం వెనుక, షిర్డీ సాయి హైట్స్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా ఫుల్లీ ఫర్నిష్డ్ 3 BHK ఫ్లాట్స్ (1430 చ.అ) లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 98492 42413
- 33 లక్షలకే 80% బ్యాంకు లోన్‌తో పాయకాపురంలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 1200 Sft. 2 BHK ఫ్లాట్. వివరాలకు ✆ 70364 67999
- పెనమలూరు హైస్కూల్‌కు దగ్గర్లో న్యూ గ్రూప్ హౌస్ నందు 1070 SFT గల 2 BHK ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. కార్‌పార్కింగ్ సౌకర్యం. ✆ 93976 56669, 75694 67616
- VJA, ఏలూరు రోడ్డు ప్రక్కనే, స్వర్ణ ప్యాలెస్ దగ్గర, ఆంజనేయ టవర్స్, 3rd ఫ్లోర్, N/E కార్నర్, పడమర ఫేస్, ఫుల్లీ ఫర్నిష్డ్ 2BHK ఫ్లాట్ కారు పార్కింగ్‌తో అమ్మకం. ✆ 88851 23459.
- Tech Mahindra, HCL ఎయిర్‌పోర్ట్‌లకు అతి దగ్గర్లో క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్, సూపర్‌మార్కెట్, జిమ్, మొ॥లగు సౌకర్యములతో గేటెడ్ కమ్యూనిటీ నందు 2 & 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. బ్యాంక్‌లోన్ సౌకర్యం. ✆ 91000 83333
- Newly Construction 2BHK, 1 BHK Flats. Durga Estates Vuyyuru. Contact : 98494 49929
- విజయవాడ నున్న హైస్కూల్ ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 3 BHK E/F కారు పార్కింగ్‌తో అమ్మకమునకు కలవు. Contact: 98486 65559
- విజయవాడ మాణిక్యనగర్, మహదేవపురం కాలనీ ప్రక్కన 6వ క్రాస్ రోడ్‌లో గ్రూప్ హౌస్ నందు 3 BHK 2nd ఫ్లోర్ 1440 చ॥అ॥ BPS అప్రూవ్ కారు పార్కింగ్‌తో అమ్మకం. Ph: 9958008790, 9390857739
- "South facing 2 BHK flat having 1100 sq ft plinth area and 100 sq ft car parking in Sector 1 Lotus Land Mark available for sale. Contact number 8332061472. No mediators please."
- 2 BHK Flat for Sale Y.V.Rao Hospital MG Road, Side SS Convention hall Ph:8877906856.

HOUSE FOR SALE

- కానూరు, మురళీనగర్‌లో 150 గజాల్లో గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లు కలిగిన ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 99631 86614.
- సింగ్‌నగర్‌లో 75 గజాలు 3 ఫ్లోర్లు బిల్డింగ్ ఫుల్ కబోర్డ్స్ సీలింగ్, మార్బుల్ ఫ్లోరింగ్ ఫుల్ గ్రిల్స్‌తో 52 లక్షలు. నో బ్రోకర్స్ ✆ 96668 52077
- అయ్యప్పనగర్ ఆర్చి దగ్గరలో 171.6 చ.గ. ఇల్లు మరియు & బ్రిజీ కాలనీలో 300 చ.గ. ఇల్లు అన్ని సౌకర్యములతో SRO రేటు కన్నా తక్కువకు అమ్మబడును. ✆ 99487 23686.

LAND FOR SALE

- Bhavanipuram, Beside Invicon Sri Kovil Apartment, 92 Sq.Yards, 15ft Width, 55 ft Deepth, East Facing. Rs. 42 Lakhs. ✆ 90008 52577
- గుంటూరు జిల్లా గుండిమెడ గ్రామము CRDA పరిధిలోని D నెంబర్ 48 లోని 1.50 ఎకరాలు మరియు D నెంబర్ 128 లోని 0.10 ఎకరాలు భూమి DRT ద్వారా వేలము. సంప్ర : 95054 72472, 94402 01771
- పేరున్న పెద్దకంపెనీలో మైలవరం రోడ్డులో ములగపాడు సిఆర్‌డిఏ చ॥గ 4500/- మరియు ఉయ్యూరులో స్పాట్ & వాయిదాల పద్ధతిలో సంప్ర: 7702927345, 9493859242

- ఇండస్ట్రియల్ ఏరియాకు సంబంధించిన 4 ఎకరాల 50 సెంట్లభూమి అమ్మకానికి కలదు నూజివీడు నుండి విస్సన్నపేట రోడ్డుకి హనుమంతుని గూడెం దగ్గర కలదు సంప్ర: 9490198289

SITE FOR SALE

- గుడివాడ హనుమాన్ జంక్షన్ రోడ్ ఐటిసి పెట్రోల్ బంక్ వెనుక 2178 చ॥గ॥ల స్థలము, గజము ధర : 5300/-గా నిర్ణయించబడి వేలం నందు అమ్మబడును. ఫోన్: 98496 36969, 83415 66289

FARM LAND FOR SALE

- యాదగిరి గుట్ట దగ్గరలో వరంగల్ హైవేను అనుకొని ఫాంలాండ్స్ కలవు. 2, 3, 4, 5 గుంటల అమ్మకం గజం. 5800/- ఫోన్ : 939 3966525, 9963222054, 9849955048.

PROPERTY FOR SALE

- Industrial Sheds 31354sqft in 64251sqft Land with Running industries NearMedchal, Hyderabad are for Sale Ph: 9396665601
- BSNL Housing Society Premium Residential & Commercial Sites Near BLORE Intl Airport on 330 Feet Ring Road Rs: 1100/- SFT, Next to Mini Vidhana Soudha & Gitam University Open for General Public. Call: 9071534000

PLOT FOR SALE

- విజయవాడ యనమలకుదురులోని పడమర ఫేసింగ్ గల 175 చ॥గ॥ (35'x45') స్థలం అమ్మకమునకు కలదు. నో బ్రోకర్స్. సంప్రదించండి. ✆ 95507 80666
- గొల్లపూడి 1 సెంటర్, హైవేకి దగ్గరలో 260 చ॥గ॥ ఖాళీస్థలము ఇండ్లు, అపార్ట్‌మెంట్స్ మధ్య అఫీషియల్ క్లాస్ ఏరియాలో క్లియర్ టైటిల్స్‌తో అమ్మకం ✆ 94924 33953
- VJA, బెంజ్‌సర్కిల్‌కి 10 కి.మీ. దూరంలో CRDA LP No. 16/22 గేటెడ్ కమ్యూనిటీలో ఫ్లాట్స్ & హౌసెస్, విల్లాస్ 80% బ్యాంక్ లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 94404 83810, 97054 33765
- విజయవాడ, ఆగిరిపల్లిలో 100 చ॥గ॥లు + 12 ఎర్రచందనం మొక్కలతో రూ. 4,50,000/- మాత్రమే. 30 &40 అ॥ రోడ్లు, స్పాట్ రిజిస్ట్రేషన్, పంచాయతీ లే అవుట్. ✆ 99128 94567
- రామలింగేశ్వరనగర్(యనమలకుదురు) సాయిబాబా గుడి వెనుక, ముప్పవరపు లక్ష్మీపతి రోడ్ నందు, 206 చదరపు గజముల తూర్పు ఫేస్ స్థలము అమ్మకము (నో బ్రోకర్స్) ✆ 9440766825
- విజయవాడ ముస్తాబాద్‌లో 200 ఫీట్ గ్రీన్ ఫీల్డ్ హైవేకి అతి దగ్గరలో CRDA వెంచర్‌లో ఊరికి అనుకొని ఓపెన్ ప్లాట్స్ ఇండిపెండెంట్ హౌసెస్. గజం 13,500/- LP నెంబర్ ఉంది. లోన్ సౌకర్యం కలదు. ✆ 94909 24647
- సెంటు 2 లక్షలకే మైలవరంలో & సెంటు 7 లక్షలకే నున్నలో తక్షణ ఇంటి నిర్మాణాలకు అనువైన ప్లాట్స్ 33 అ॥// BT రోడ్, వాటర్ ట్యాప్, కరెంట్‌తో ✆ 91771 63333, 93900 42566
- విజయవాడ, కృష్ణలంక, సత్యనారాయణనగర్, 3వ లైన్‌లో 220 చ.గ. స్థలం 42x48 కొలతలు, తూర్పు ఫేస్‌తో అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 98851 83845
- విజయవాడ-నున్న రోడ్డుకి కేవలం 400 మీ॥ దూరంలో నున్న విలేజ్‌లో తక్షణమే ఇల్లు కట్టుకోవడానికి వీలుగా 150, 200 చ॥గ॥ ప్లాట్స్ అమ్మకము. ✆ 83099 39009
- పెద్దపులిపాక ఎన్టీఆర్ నగర్‌లో తూర్పు 2 సెంట్లు + బోరు, పడమర 2 సెంట్లు, తూర్పు, ఉత్తరం 12.5 సెంట్లు + 5 సెంట్లు ఉచితం. 2 BR బిల్డింగ్‌లో అమ్మకం. ✆ 85238 99999, 90148 02639

RENTAL AGENCY

- Prashanti Homes: పోరంకి, తాడిగడప, కానూరు ఏరియాలలో రెంటల్ సర్వీస్ 1999/- మాత్రమే. ప్రాపర్టీ అమ్మటానికి / కొనడానికి Prashanti Homes, పోరంకి.✆ 94416 78478

COMMERCIAL FOR SALE

- ఆటోనగర్ గేట్ బందర్‌రోడ్ దగ్గరలో ఇండస్ట్రియల్ ఎస్టేట్‌నందు 1600 గ॥అ॥ N/S రోడ్లతో 60 sft రోడ్‌లో 3 లక్షల రెంట్స్ వస్తు కమర్షియల్ బిల్డింగ్‌తో సహా అమ్మకం. ✆ 85238 99999, 99660 59999

TO-LET

- VJA, గొల్లపూడి, అయ్యప్పస్వామి గుడి ఎదురుగా ఉన్న గేటెడ్ కమ్యూనిటీలో 3 BHK ఫ్లాట్ (2040 చ.అ.) తూర్పు ఫేసింగ్, కారు పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 98661 59159
- మొగల్‌రాజపురం, జమ్మిచెట్టుసెంటర్, AB టవర్స్‌లో 1st ఫ్లోర్, (F-2), ఆఫీసులకు, గెస్ట్‌హౌస్‌లకు, ఆఫీసు కమ్ రెసిడెన్సీలకు కారు పార్కింగ్‌తో అద్దెకు. ✆ 94408 15409
- నిడమానూరులో న్యూ 3 బెడ్ రూమ్ ఫ్లాట్ 5th ఫ్లోర్‌లో మెష్‌డోర్స్, కబోర్డ్స్, ఫాల్ సీలింగ్ ఉన్నది అద్దెకు కలదు. సంప్రదించండి ✆ 98859 23373.
- పటమట, యాదవుల బజారు, కిలారు వారి వీధి, బందా భవన్ నందు 2 B/R ఇండివిడ్యువల్ ఫ్లాట్ అద్దెకు కలదు. సంప్ర: ✆ 62817 54709, 93934 83147
- బెంజిసర్కిల్, నారా చంద్రబాబు నాయుడు కాలనీలో నారాయణ కాలేజి దగ్గర 1600 Sft 2 BHK, 1st ఫ్లోర్ ఇండివిడ్యువల్ హౌస్‌లో అద్దెకు కలదు. ✆ 98481 28282
- గుంటూరు బైపాస్‌కు 5.Km దూరంలో పుల్లడిగుంట 5వ మైలు నందు 1500 చ॥గ॥ ఆరుగులగల 27 ఫీట్స్ ఎత్తుగల గూడౌన్ బయట 15 లారీలు నిలబడగల గోడౌన్ అద్దెకు కలదు. 9951424412, 8309674682

SALE/ RENT

- 2BHK Flats for Sale / Rent. Hostels / Colleges at Nuzvid. Beside Siddhartha B.Pharmacy College. Floor wise available. ✆ 82478 45697

RENTAL

- Two Storeyed House for Rent IN Kaderaswarpet, 3rd Line Vijayawada Contact: 8639061106
- Commercial for Rent Ground First Floor OPP: RTO Office, Bandar Road, Vijayawada. Contact: 8977906856 .

షాపు అమ్మకం / లీజు

- విజయవాడ, టిక్కిలి రోడ్డులో, DV మానర్ ఎదురుగా, మారుతీ టవర్స్‌లో ఫుల్ ఫర్నిష్డ్ 12x24 కొలతలు గల గ్రౌండ్ ఫ్లోర్ షాపు అమ్మకము/అద్దెకు కలదు. ✆ 94403 37768

LEASE / RENT

- విజయవాడ, సింగ్‌నగర్, డాబాకొట్లు రోడ్డు, గంగానమ్మ గుడి ఎదురు, 1వ, 2వ ఫ్లోర్ & పెంట్ హౌస్ బిల్డింగ్ 1900 చ॥అ॥ ఈశాన్యం కార్నర్ బిట్, అద్దెకు / లీజుకు కలదు ✆ 98492 91570
- విజయవాడ & గుంటూరు నగరములలో మెయిన్ రోడ్‌లో మంచి రన్నింగ్‌లో గల మెడికల్ & ఫ్యాన్సీ షాపులు ఎటాచ్డ్ డాక్టర్ క్లినిక్స్‌తో కలిపి లీజుకు ఇవ్వబడును. ✆ 99851 59141

TO-LET COMMERCIAL

- 1500 sft. Ground Floor with Car Parking Opp. All India Radio, M.G. Road, for Offices, Godowns etc., ✆77990 44455, 92480 44456
- గన్నవరం మం, సూరంపల్లి పోలవరం కెనాల్ బ్రిడ్జి దగ్గర పాలకుర్తి పార్వతీ దేవి కాలేజి రోడ్డులో ఇండస్ట్రియల్‌కు బిల్డింగు & షెడ్డు (11x11 mts) 18 HP కరెంటుతో అద్దెకు కలదు ✆ 98665 28979
- Gurunanak Nagar, 11500 Sft. Parking + 4 Floors with Lift Suitable for Corporate Offices ✆ 94401 74807, 98661 93232

SERVICES

- మన్నికైన మస్కిటో డోర్స్ & విండోస్ మరియు ఉడవర్క్స్, మాడ్యులర్ కిచెన్, సీలింగ్ హ్యాంగర్స్ మొ॥లగు వర్క్స్ చేయబడును. Elite Systems. ✆ 99127 86497
- లైఫ్‌లో సక్సెస్ కావాలనుకునేవారు ఈ రోజు ఉ॥11.00 గం॥లకు విజయవాడ మీటింగ్ హాల్‌లో జరుగు మెగా వెబినార్‌లో పాల్గొనండి. ముందుగా ఫోన్‌చేసి పేరు నమోదు చేసుకున్న 30 మందికి మాత్రమే అవకాశం. సంప్ర॥ 9396625737

FOR SALE

- *సామిల్ లైసెన్స్ అమ్మకమునకు కలదు. * సామిల్ లైసెన్స్ అమ్మకమునకు కలదు. సంప్రదించండి. వెంకట్ ✆ 70133 26028

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999

AGRI BUSINESS

- రొయ్యల చెరువు సప్లిమెంట్స్ - వైట్ గట్, వైట్ స్పాట్, వైబ్రోసిస్, RMS, EHP, లూజులు ఆకలి, బరువు, పెను, నాచు, బురదా, అమ్మోనియా. గోమాత ఓగ్గానిక్స్ : 89784 94227, 73062 19696

OLD AGE HOME

- వరలక్ష్మీ ఓల్డేజ్ హోం & హోం కేర్. మంచాన ఉన్న వృద్ధులను, పేషంట్లను, పెద్దవారిని చూసుకొనుటకు మా ఓల్డేజ్ హోం నందు అన్ని వసతులతో. ✆ 89198 97055, 80742 34443

HEALTH CARE

- శృంగారం పట్ల ఆసక్తి తగ్గిందా? సమస్య ఏదైనా పరిష్కారం ఉంది. డా॥ అశోక్ M.S (Germany) సెక్సాలజిస్ట్ & సెక్స్ థెరపిస్ట్ ✆99126 86399, www.anticlimax.in

READYMADE & TEXTILES

- రేమండ్ ప్యాంట్ బిట్టు 1.20 CM Rs. 600, గిన్ని షర్ట్ బిట్టు 2.25 CM Rs. 400. మద్ది శేషగిరిరావు & కో, 81, వస్త్రలత, విజయవాడ-1. ✆ 94403 68181.

జ్యోతిష్యం

- ఫోన్ ద్వారా ప్రతిరోజు 10-11am అదృష్ట మత నవగ్రహ దైవజ్యోతిష్య శాస్త్ర, నవగ్రహ దైవ వాస్తు శాస్త్ర సలహాలు. ✆ 86880 66126, 9666 552 606.

PEST CONTROL

- Dr. Pest Management Solutions చెదల నివారణలో అనుభవం కలిగిన సంస్థ. ఏలూరు రోడ్డు, కొత్తవంతెన సెంటర్, విజయవాడ. సంప్ర॥ ✆ 99480 93509, 92917 01348

BEAUTY CARE

- Wanted Massage Therapist Experienced & Freshers Salary 20000 to 30000 with Accomodation. Contact No. 9094623623

BEAUTY CARE ITEMS

- బ్యూటీ పౌడర్ క్రీం, harmat బాత్‌సోప్, లేడీస్ రెజర్ ప్రొడక్ట్స్ కొరకు ఆర్థిక స్తోమత కలిగిన బ్యూటీ ఏజెంట్స్, డీలర్స్ కొరకు సంప్ర: 8886487778.

WANTED

- RIDES-TI విజయవాడ APSACS ప్రాజెక్ట్ నందు మేనేజర్‌గా పనిచేయుటకు HIV / AIDS నియంత్రణ కార్యక్రమాలలో అనుభవం, MSW అర్హతగల అభ్యర్థులు కావలెను. ది. 05.12.22వ తేదీ లోపుMail ID: noblenagesh@gmail.com Ph. 98480 43265, ను సంప్రదించండి.
- మీ జీవన శైలిని ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనే సంకల్పం, మీ కలలను, కోరికలను సహకారం చేసుకునే అద్భుత అవకాశం. వ: 25-65 పార్ట్/ఫుల్ టైం M/F కావలెను. ✆ 98853 03838
- హాస్టల్ నందు మహిళా స్వీపర్లు & ప్రముఖ లిఫ్ట్ కాంట్రాక్టర్ వద్ద మెకానికల్ హెల్పర్లు కావలెను. లబ్బీపేట, విజయవాడ. సంప్ర: ✆ 91215 23486, 81064 05292.
- ప్రముఖ కూలర్స్ & A/c Rental కంపెనీకి ఫోన్ కాల్స్ రిసీవ్ చేసుకొనుటకు ఒక లేడీ అసిస్టెంట్ కావలెను. వర్క్ ఫ్రం హోం. సంప్ర: ✆ 90300 44673.
- విజయవాడలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థలో పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, లేడీ టెలీకాలర్స్ & మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 99480 59188
- ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో ఏజెంట్స్ కావలెను. భోజనం, వసతి కలదు. 1% నుండి 30% వరకు కమీషన్ గల వెంచర్స్ కలవు. ✆ 73822 61119, 96664 62777.
- విజయవాడ, కృష్ణాజిల్లా, రాజమండ్రి, భీమవరం చుట్టుప్రక్కల జిల్లాలలో ప్రైవేట్ బ్యాంకులలో ఉద్యోగ అవకాశములు కలవు. Q: 7th to PG. Sal : 10,000/- to 35,000/-. ✆ 73868 79373
- మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ / సాంపిల్ కలెక్షన్ బాయ్, లేడీ రిసెప్షనిస్ట్, PRO/ మార్కెటింగ్ (ఇంటర్/డిగ్రీ) కావలెను. బెంజిసర్కిల్, విజయవాడ. ✆ 98484 78696
- ప్రముఖ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం పని చేయుటకు లేడీ స్టాఫ్ కావలెను. అర్హత: డిగ్రీ, పార్ట్/ఫుల్ టైం, స్పాట్ జాయినింగ్, జీతం: 7 వేలు. సంప్ర॥ ✆ 79955 76757.
- ప్రముఖ ఆటోమొబైల్ షాపులో అకౌంట్ సెక్షన్‌లో పనిచేయుటకు అకౌంటెంట్ M/F కావలెను. జీతం: 15-17 వేలు. సంప్ర॥ ✆ 9949 142 726
- విజయడలోని ఆఫీసు నందు పని చేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, టెలీకాలర్స్, లేడీ హౌస్‌కీపర్స్ కావలెను. సంప్రదించండి ✆ 888 577 4406.
- గంగూరులోని ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు క్యాషియర్ మరియు కిచెన్ సూపర్‌వైజర్ కావలెను. కంప్యూటర్ పరిజ్ఞానం గలవారు సంప్ర ✆ 81436 84343
- Wanted Lecuturers MJM ఒకేషనల్ జూనియర్ కాలేజి, ఆత్కూరు నందు జూనియర్ లెక్చరర్‌గా పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నాము. కోర్సులు : CSE, MLT కావలసిన అర్హత : 1) B.Tech, (CSE, IT Branch), 2) M.Sc., (Bio chemistry) ✆ 89195 81331, 88976 28013, email : bhaskararao.chekurthi@gmail.com
- Wanted 3D Max Operator / Engineer / Architect for Elevations. Send Resume to desicons@hotmail.com
- బజాజ్ ఫ్యాన్స్ & హోమ్ అప్లయన్స్ సర్వీస్ సెంటర్ నందు పనిచేయుటకు అనుభవం గల కంప్యూటర్ ఆపరేటర్ (M/F) కావలెను. గవర్నర్‌పేట. VJA-2 ✆ 94409 90908
- ప్రముఖ కంపెనీలో (Job) పనిచేయుటకు M/F మార్కెటింగ్ చేయుటకు కావలెను. జీతం + ఇన్సెంటివ్స్ కలవు. Q : 10th to డిగ్రీ. ✆ 75695 93669
- అర్జంటుగా సేల్స్‌స్టాఫ్, బాయ్స్ & గర్ల్స్ కావలెను. జీతం : 10,000/- + కమీషన్. రూప ఫర్నిషింగ్, బీసెంట్ రోడ్డు, రామాలయం దగ్గర, విజయవాడ. పర్సనల్‌గా వచ్చి కలువగలరు.
- ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీయందు పనిచేయుటకు మార్కెటింగ్ ఏజంట్స్ / ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వయస్సు, విద్యతో సంబంధము లేదు. మరియు టెలీకాలర్స్ (స్త్రీలుమాత్రమే) కావలెను ✆ 98660 76051
- Wanted Fresh Civil Engineers, DTP Operators and Marketing Promotors. Contact ✆ 98481 28173
- DTP ఆపరేటర్స్ : విజయవాడ మాచవరంలోని శ్రీ అనూ పబ్లికేషన్స్‌కు బుక్ వర్క్ చేయుటకు వెంటనే కావలెను. ✆ 96409 99794
- ప్రముఖ బ్యాంక్ సంస్థలో పనిచేయుటకు లేడీ టెలీకాలర్స్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం : 10K-15K ఇన్సెంటివ్స్. ✆ 91549 15050, 99630 63235
- ఇంటీరియర్ షాపు నందు 18-30 సం॥లోపు వర్కర్లు (పురుషులు) కావలెను. షాపు నెం. 6, CSI కాంప్లెక్స్, Opp: DGP క్యాంపు ఆఫీసు సూర్యారావుపేట, విజయవాడ. ✆ 7402143999.
- షాపులో పనిచేయుటకు లేడీ స్టాఫ్ కావలెను మరియు అనుభవం ఉన్న లేడీ DTP ఆపరేటర్స్ కావలెను. సంప్రదించండి ✆ 94 94 18 34 34.
- Wanted Office Assistant male / female with internet work experience good salary. gupta ✆ 99858 99774
- విజయవాడ, అయోధ్యనగర్‌లోగల చేయూత మానసిక వికలాంగుల శిక్షణా సంస్థలో పని చేయుటకు ఆసక్తిగల ఆయాలు, ఇన్‌ఛార్జి (PG) కావలెను. స్త్రీలకు మాత్రమే. ✆ 94404 21781
- మొక్కల నర్సరీలో పనిచేయుటకు స్త్రీలు & పురుషులు కావలెను. వ: 18-40 సం॥ & Youtube ఛానల్ కోసం ఒక అందమైన స్త్రీ కావలెను. వ: 18-25 సం॥ ✆ 90324 44384
- ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం ఉన్నా, లేకపోయినా పర్వాలేదు. జీతం: 25,000. వివరాలకు ✆ 86863 32023
- పూజిత జాబ్ కన్సల్టెన్సీ: Any Jobs & Any Qly. సెక్యూరిటీ, టెలికా., రిసెప్షనిస్ట్, హెల్పర్స్, ఆఫీస్ బాయ్స్, హౌస్‌కీపింగ్, మా.ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 98668 96601, 8978856384.
- Wanted Service technicians and Manager for Ashok Layland Authorized Industrial Engine Service Dealer. Contact: 8499017199
- సెక్యూరిటీ గార్డులు, ఆయాలు (Male/Female) 8, 12 గం. డ్యూటీ, వ: 45 సం॥లోపు. Qly: 10th Pass/ Fail. ✆ 9490880213, 9490248039.
- లీడింగ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలో మేనేజర్స్‌గా జాబ్ చేయుటకు M/F కావలెను. Q: ఏదైనా డిగ్రీ, వ: 28 yrs అపైన ఫిక్స్‌డ్ జీతం, 25 వేలు-50 వేలు+ఇన్సెంటివ్స్. ✆ 96664 43787
- నెలకు 25,000/- జీతం కమీషన్ సంపాదించే అవకాశం. టెలీకాలర్స్ మార్కెటింగ్ సిబ్బంది కావలెను. ✆ 97042 33991, 94944 95074
- ప్రముఖ కంపెనీలో జాబ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, లీడర్స్ M/F స్టాఫ్ కావలెను. No Exp, అ॥7th-డిగ్రీ, వ: 18-35 సం॥, జీ: 12-30, పెట్రోల్ +సెలవి లే+ఇన్సెంటివ్స్ ✆ 99653 49870, 91825 68967
- ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9058508586
- ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 83329 45498
- ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి మార్కెటింగ్ మేనేజర్స్, డెవలప్‌మెంట్ మేనేజర్స్ కావలెను. Sal + Inc. 25K - 50K + కమీషన్ & ట్రైనింగ్ ఇవ్వబడును. ✆ 99852 84559
- విజయవాడ, భవానీపురంలో గల ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసు నందు అనుభవం గల మేనేజర్, క్లర్క్ కావలెను. సంప్ర: ✆ 99489 16399, 98483 04306
- హ్యాపీహోమ్స్ ట్యూషన్స్‌వారు విజయవాడ నందు అన్ని ఏరియాలలో క్లాస్‌రూమ్ ట్యూషన్ అంటే ట్యుటోరియల్ స్థాపించండి బ్రాంచెస్ ఇవ్వబడును పెట్టుబడి లేదు షేర్ ఇవ్వబడదు. ఆసక్తి గల నిరుద్యోగులు సంప్రదించండి. ఫోన్ : 7036298104
- DTP, Python, M.L. Testing tools, Embeded Systems, SAP (Fico, MM) Android etc., Part Time faculties required ✆ 99664 54645, 99855 57234
- బందర్‌రోడ్‌లోని మాల్స్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ 12 (గం) 17 వేలు సెక్యూరిటీ గార్డ్స్ 8 (గం) 11 వేలు వెంటనే కావలెను. ✆ 73965 52767, 70939 00552
- Wanted Primary Teachers to Teach in an English Medium School at Mudinepalli Eluru dist ✆ 99494 11547, 95020 06580
- వర్క్ ఫ్రం హోం, పార్ట్ టైం జాబ్స్ ఆల్ Age గ్రూప్స్. Female / Male. Contact No: 70958 56636
- ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు ఏజంట్స్‌గా కావలెను. సంప్ర: ✆ 82789 75411
- Work From Home విజయవాడ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు 10th/ఇంటర్/డిగ్రీ అభ్యర్థులు కావలెను. గృహిణులు, స్టూడెంట్స్, రిటైర్ట్ వారు అందరూ అర్హులే. P/T, F/T కలవు. 88865 20724
- ప్రముఖ టూ వీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం + ఇన్సెంటివ్స్. Qlf : 10th, Inter, M/F. ఫోన్ : 77807 02398, 88862 76389
- Female Employees Urgent Requirement in MNC. Salary 10k to 50k depends on X to PG and Experience based. 7997101111
- ప్రముఖ అగ్రో సంస్థ నందు ఇంటి వద్దనే ఉండి జాబ్ చేయుటకు స్త్రీ/పు కావలెను. పార్ట్ టైం స్త్రీలకు ప్రత్యేకంగా.. జీతం: 18000/- జెన్యూన్ జాబ్ మొబైల్ ఫ్రీ. 7842873420
- విజయవాడ: శ్రీనిధి హోంకేర్ నందు 24 గంటలు పనికి ఆయాలు, వార్డు బాయ్స్, బేబి కేర్, ఇంటి/వంట పనికి స్త్రీ/పు కావలెను: జీతం. 15000 - 50000, రూమ్+మీల్స్ ఫ్రీ. ఫోన్ 9515019926, 7989776351
- VIP's ఇంట్లో పేషెంట్ని చూసుకోడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను. ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr, Q:5th - డిగ్రీ, 10-30 వేలు జీతం. ఫ్రీ+రూ ఫ్రీ. Hyd. ఫోన్: 7995374999
- TANMAYEE ఓల్డేజ్ హోమ్, YSR సర్కిల్ వద్ద, పైపుల రోడ్డు, విజయవాడ. సూపర్‌వైజర్, ఆయాలు, వంట మనిషి కావలెను. వయసు 20 నుండి 50 సం. Ph: 9652423559, 7093911010, 9573000987
- లేపాక్షి హెల్త్ కేర్ సర్వీసెస్, వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు కేర్ టేకర్స్ కావలెను. ఫ్రీ వసతి+ భోజనం. Qual: 10th-డిగ్రీ, Age: 20-45. జీతం: 20K. Hyd. Ph: 9640300074.
- Wanted ASM/ Sales Executives (Asm with Team Preffered) for Ayurvedic/ OTC Wellness Co.All Major Town of AP Age No limit Exp in Same Segment Ph: 9866927519.
- Urgent Requirement for Newly Started Recovery Company, For Male Staff Only, Qul: Degree, Age: 35Y, Work-Bank Work, 63053 52979.

FACULTY TEACHERS

- Teachers of English to work in Narsarao Pet, Guntur Dt. Full Time. Must Have Command Over Grammar and Oral Fluency. Whatsapp your CV on 9136391363
- Wanted Experienced NEET/JEE Physics & Chemistry Lecturers, JL for Maths at Bangalore. Best Salary. Whatsapp CV to 9502777895

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురితమయ్యే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. [illegible]

సాక్షి క్లాసిఫైడ్స్
ప్రకటన గోరంత! స్పందన కొండంత!!
ఎన్టీఆర్ జిల్లా : 9912225442
కృష్ణాజిల్లా : 9951602865

సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

విజయవాడ వెస్ట్	విజయవాడ సెంట్రల్	విజయవాడ ఈస్ట్	ఉయ్యూరు, కంకిపాడు
భవానీపురం, విజయవాడ 1టౌన్	గాంధీనగర్, ఎస్.ఎన్. పురం, జిసెంట్‌రోడ్, సూర్యారావుపేట	కృష్ణలంక, మొగల్రాజపురం, గుణదల, బెంజిసర్కిల్, ఆటోనగర్, పెనమలూరు, YSR తాడిగడప మున్సిపాలిటీ	9010577706
7995092112	9505507329	7995092113	గన్నవరం 9010210382

పద్మ ఆర్కేడ్ బిల్డింగ్, రుక్మిణి రైస్‌మిల్‌రోడ్, మలబార్‌గోల్డ్ ఎదురు రోడ్, లబ్బీపేట, విజయవాడ.

ఎన్టీఆర్ జిల్లా + కృష్ణాజిల్లా
నాలుగు లైన్లు రూ. 600/-
ప్రతి అదనపు లైను రూ. 150/-
+ 5% GST
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం

ఆరోగ్యానికి మహా 'యోగ'ం

- యోగాసనాలపై జనం ఆసక్తి
- ఒత్తిడి నుంచి విముక్తి పొందే అవకాశం
- రోగాల తగ్గుదలకు మార్గం

నేటి ఉరుకుల పరుగుల దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. దీని వల్ల అనేక రకాల రోగాల బారిన పడి బాధలు పడుతున్నారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఈ సమస్యతో సతమతమవుతున్నారు. వివిధ అనారోగ్యాలతో జీవనాన్ని కొనసాగిస్తున్న మనకు యోగాలో చక్కటి పరిష్కార మార్గాలున్నాయి. సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన అద్భుత వరంలా మారింది.


పాదాగుష్టధనురాసనం

విజయవాడ స్పోర్ట్స్: మానసిక ఒత్తిడి కారణంగా తలెత్తే రుగ్మతలు నేటి తరానికి పెనుసవాల్‌గా మారాయి. స్మార్ట్ ఫోన్, డెస్కటాప్, ద్విచక్ర వాహనం, కార్లు వినియోగం పెరిగి అత్యధిక శాతం ప్రజలకు శారీరక శ్రమను తగ్గించేశాయి. ఫలితంగా మెడ, నడుం, కీళ్ల నొప్పులు, షుగర్, బీపీతో పాటు అజీర్ణ, మానసిక సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రుల పాలవుతున్నవారు సమాజంలో అధికంగానే ఉన్నారు. సాధారణంగా తలెత్తే అనారోగ్య సమస్యలకు అల్లోపతినే పరిష్కారంగా ప్రజలు భావిస్తున్నారు. కానీ పురాతన కాలంలోనే పూర్వీకులు మనకు అందించిన 'యోగా' ద్వారా లభించే ఆరోగ్య క్షేమాన్ని విస్మరిస్తున్నారు. అంతర, బాహ్యంగా శరీరం ఎదుర్కొనే ప్రతి రుగ్మతకు ఒక్కో యోగాసనాన్ని మన కోసం పొందుపర్చారు. ప్రస్తుతం చిన్నారులు ఎదుర్కొంటున్న ఊబకాయం సమస్యలకు యోగాలో చక్కని పరిష్కారముందని యోగా గురువులు సూచిస్తున్నారు. సృష్టిలో ఉన్న 84 లక్షల జీవరాసుల పేర్లతో 84 లక్షల యోగ క్రియలను ఆది గురువు పరమశివుడు మనకు అందించాడు. క్రీస్తు శకం 13వ శతాబ్దంలో యోగా గురువు సాత్వారామ్ అప్పటి మానవ జీవన ప్రమాణాలకు 84 యోగాసనాలు సరిపోతాయని ఆయన రాసిన హఠయోగ ప్రదీపకలో పొందుపర్చారు. అప్పటి నుంచి ఈ 84 ఆసనాలే నేటికీ ఆచరణలో ఉన్నాయి. అంతర్గత, బాహ్య శరీర శుద్ధి కోసం ఈ ఆసనాలు ఎంతగానో దోహదపడుతున్నాయి. దీంతో పాటు పతంజలి మహర్షి మనకు అందించిన అష్టాంగ యోగ నియమాలు యమ (సామాజిక విలువలు పెంపొందించడం), నియమ (నైతిక విలువలు పెంచేందుకు), ఆసన (స్థిరంగా, సుఖంగా ఉండేందుకు), ప్రాణాయామ (శ్వాస క్రమబద్ధీకరన కోసం), ప్రత్యాహార (ఇంద్రియ నిగ్రహణ కోసం), ధారణ (ఏకాగ్రత కోసం), ధ్యాన (ఏకాగ్రత నిరంతరం కొనసాగేందుకు), సమాధి (స్వరూపం లేకుండా అర్ధ మాత్రంతోనే ధ్యానించేందుకు) నిరంతర సాధన ద్వారా మానసిక ప్రశాంతత, రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు.

నేటి తరానికి మేలు చేసే ఆసనాలు....

ఉత్థాపాదా, నౌకా, ధనురా, భుజంగా, సర్వాంగా, హలా, మత్స్యాయ, చక్రా, సేతబంధ, పశ్చిమోత్త, ఉష్ట్రా, త్రికోణా, వీరభద్రా, వృక్షా ఆసనాలతో పాటు సూర్య సమస్కారాలను క్రమం తప్పకుండా చేస్తే కండరాలు శక్తివంతమై కీళ్ల కదలికలు, జీర్ణ, శ్వాస ప్రక్రియ మెరుగై రోగనిరోధక శక్తి పెరిగి మానసిక ప్రశాంతత చేకూరుతుంది. డయాబెటిస్‌ను అదుపులో ఉంచేందుకు పశ్చిమోత్తానా, వక్రాసనాలు, బీపీ నియంత్రణకు బాలా, అధోముఖ స్వనాశా, అనులోమ విలోమ విలోమ ప్రాణాయామం, గ్యాస్ట్రిక్ సమస్యలకు పవనముక్తా, వజ్రాసనాలు, థైరాయిడ్ సమస్యలకు మత్స్యా, సర్వాంగా, ఉష్ట్రాసనాలు, స్త్రీలు ఎదుర్కొనే సమస్యలకు బద్ధకోణా, ఉపవిష్టకోణా, మలాసనాలు, నడుము నొప్పికి భుంజగా, మార్జాలాసనాలు, పొట్ట, కాళ్లలోని అధిక కొవ్వు తగ్గించేందుకు ఉత్థానపాదా, నౌకా, మానసిక ఆరోగ్యానికి బాలాసానా, పదహస్తసానా, పశ్చిమోత్తాసనా, అనులోమ విలోమ ప్రాణాయామం, కపాలబాతి సాధన చేస్తే మెరుగైన ఫలితాలను సాధిస్తామని యోగా గురువులు చెబుతున్నారు.

రాష్ట్ర, జాతీయ క్రీడా వేదికలపై....

ఈ ఏడాది పలు వయసు విభాగాల్లో జరిగిన రాష్ట్ర, జాతీయ యోగాసన క్రీడా పోటీల్లో ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన 41 మంది క్రీడాకారులు పతకాలు సాధించి కృష్ణా ఖ్యాతిని ఇనుమడింపజేశారు. జాతీయ పోటీల్లో డి.రవికిరణ్ రెండు గోల్డ్, ఒక బ్రౌంజ్, సి.హెచ్.శ్రీసత్య మూడు గోల్డ్, జి.కార్తీ ఒక గోల్డ్, ఒక సిల్వర్, రెండు బ్రౌంజ్, ధీరజ్ శ్రీకృష్ణ ఒక గోల్డ్ పతకం సాధించారు. వీరితో పాటు మరో 37 మంది రాష్ట్ర స్థాయిలో బంగారు పతకాలు సాధించి జాతీయ పోటీలకు ప్రాతినిధ్యం వహించారు.

యోగా సాధనతో ఎంతో మేలు



గతంతో పోల్చితే యోగా సాధన చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. కోవిడ్ తరువాత అత్యధిక శాతం మంది ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతున్నారు. కోవిడ్ సమయంలో జూమ్ ద్వారా ఎంతో మందికి యోగసనాలు నేర్పించి ప్రాణాలు కాపాడాం. ప్రాణాయామం సాధన చేసి కోవిడ్ నుంచి చాలా మంది కోలుకున్నారు. యోగా సాధనతో మానసిక, శారీరక దృఢత్వం సాధించి ఆయుష్షను పెంచుకోవచ్చు. నిరంతర యోగా సాధన ఆరోగ్యానికి మేలు చేయడంతో పాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికలపై గుర్తింపు తీసుకొస్తుంది.

ఎల్.మురళీకృష్ణ, యోగా గురువు,
కృష్ణా జిల్లా యోగాసన స్పోర్ట్స్
అసోసియేషన్ కార్యదర్శి


పద్మవృశ్చికాసనం


పార్శ్వభుజదండాసనం


ఏకపాదరాజకపోతాసనం


హనుమానాసనం

పేదలకు చేరువగా ప్రభుత్వ వైద్య సేవలు

ప్రభుత్వ సలహాదారు అజయ్ కల్లం


స్వచ్ఛంద రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న అజయ్ కల్లం

చల్లపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని మరింత చేరువ చేస్తూ ప్రతి గ్రామంలో వైద్య సేవలు పేదలకు చేరువ చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ కల్లం అన్నారు. శనివారం కృష్ణాజిల్లా చల్లపల్లి మండలంలోని లక్ష్మీపురం గ్రామ శివారు శివరామదుర్గాపురం ఎంపీయూపీ స్కూలులో మాజీ సర్పంచ్ తిరందాసు నాగభూషణం- మాణిక్యమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు ఉచిత మెగా వైద్య శిబిరం, స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, అజయ్ కల్లం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పే బ్యాక్ టు సొసైటీ నినాదంతో స్వగ్రామానికి మేలు చేయాలనే సమున్నత ఆకాంక్షతో ఈ తరహా సేవా కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరుకున్న తిరందాసు కుటుంబ సభ్యులు స్వగ్రామంపై మమకారంతో వైద్య శిబిరం నిర్వహించటం ముదావహం అన్నారు.

విశేష స్పందన..

విశ్రాంత బీహెచ్ఈఎల్ అధికారి తిరందాసు కోటేశ్వరరావు, వ్యాపారవేత్త సత్యన్నారాయణ, విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డాక్టర్ తిరందాసు జయంత్ కుమార్, డాక్టర్ కోరా యాదవ్, డాక్టర్ భూపేష్, డాక్టర్ అడిగోపుల భరత్, డాక్టర్ రత్నశేఖర్ 250 మందికి జనరల్, దంత, నేత్ర వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందచేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చల్లపల్లి సబ్ బ్రాంచ్ వారిచే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా, పెద్ద సంఖ్యలో యువకులు రక్తదానం చేశారు. పట్టాభి రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కె.శివప్రసాద్ సిబ్బందితో కలిసి బ్లడ్ యూనిట్లు సేకరించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా మేనేజర్ భవిరి శంకర్‌నాథ్, తహసీల్దార్ కె.గోపాలకృష్ణ, మాజీ ఎంపీపీ యార్లగడ్డ లంకబాబు, చల్లపల్లి శాఖ చైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, ట్రెజరర్ ఎండీ.ఏ.కె.జిలానీ, సభ్యులు బళ్లా మధు, బెల్లంకొండ గోపీకృష్ణ పాల్గొన్నారు.


చెంగల్రాయుడు, చంద్రబాబుపై చర్యలకు డిమాండ్

వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాజ్యాంగబద్ధ వ్యవస్థలను అపహాస్యం చేసేలా వ్యవహరించిన టీడీపీ మాజీ ఎమ్మెల్సీ చెంగల్రాయుడు, ఆ పార్టీ అధినేత చంద్రబాబుపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ఎన్టీఆర్ జిల్లా, నగర కమిటీలు డిమాండ్ చేశాయి. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ వ్యవస్థలను అపహాస్యం చేస్తున్న టీడీపీ, జనసేన వైఖరిని నిరసిస్తూ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన చేశారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయ ఏఓకు వినతి పత్రం అందజేశారు. వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ ప్రతినిధులు నామాల కోటేశ్వరరావు, బసవారెడ్డి రెడ్డి మాట్లాడుతూ కోర్టులకు తప్పుడు సాక్ష్యాలు ఇవ్వమని చెప్పడం న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీయడమేనన్నారు. చెంగల్రాయుడు వ్యాఖ్యలు పౌరుల నైతిక విలువలను దిగజార్చేవిగా ఉన్నాయని తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో ఉద్దేశపూర్వకంగానే ఆ పార్టీ నేతలు న్యాయవ్యవస్థపై విమర్శలు చేస్తున్నారని చెప్పారు. పోలీసులపై చేసిన వ్యాఖ్యలు అరాచకాన్ని పెంచి పోషించేవిగా ఉన్నాయని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో న్యాయవాదులు నరహరిశెట్టి శ్రీహరి, పి. నిర్మల్ రాజేష్, జి.నాగిరెడ్డి, గవాస్కర్, పిల్లి కృష్ణవేణి, రమణి, వసుందర, గంజి కిరణ్, ఉషా, విఠల్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్విమ్మింగ్ పోటీల్లో క్రీడాకారుల సత్తా


కిరణ్‌మౌనిక


తులసీచైతన్య

విజయవాడ స్పోర్ట్స్: 18వ జాతీయ మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీల్లో విజయవాడ క్రీడాకారులు సత్తా చాటారు. హర్యాణా రాష్ట్రంలోని అంబాలకాంట్‌లో శనివారం జరిగిన పోటీల్లో ఎం.తులసీచైతన్య గోల్డ్(200మీటర్ల ఐఎం), సిల్వర్ (400 మీటర్ల ఫ్రీస్టయిల్), డింపుల్‌కృష్ణ బ్రౌంజ్ (50 మీటర్ల ఫ్రీస్టయిల్), ఎం.కిరణ్‌మౌనిక సిల్వర్ (100 మీటర్ల బటర్‌ఫ్లై) సాధించారు. జాతీయ క్రీడల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను ఎన్టీఆర్ జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఐ.రమేష్ అభినందించారు. ఈ పోటీలు కొనసాగుతున్నాయని, మరి కొన్ని పతకాలు విజయవాడ క్రీడాకారులు సాధించే అవకాశం ఉందన్నారు.

క్లుప్తంగా

కళలతో మనో వికాసం

హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్ ఊటుకూరి


జస్టిస్ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వేదికమీద దేవసేన

విజయవాడ కల్చరల్: కళలు మనో వికాసం కలిగిస్తాయని ఏపీ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస్ ఊటుకూరు అన్నారు. హైదరాబాద్‌కు చెందిన సిద్ధేంద్ర ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఠాగూర్ గ్రంథాలయంలో సినీ సంగీత దర్శకుడు గాయకుడు ఘంటసాల వెంకటేశ్వరరావు శత జయంతి వేడుకలు శనివారం నిర్వహించింది. జ్యోతి వెలిగించి కార్యక్రమాలను ప్రారంభించిన జస్టిస్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఘంటసాల కారణజన్ముడని తెలిపారు. తన స్వరం ద్వారా తెలుగు వారికి తరగని కీర్తిని సంపాదించి పెట్టారని కొనియాడారు. ఆయన పాడిన భక్తి గీతాలు, దేశ భక్తి గీతాలు, భగవద్గీత తెలుగువారు ఉన్నంత వరకు చిరస్థాయిగా నిలిచిపోతాయని చెప్పారు. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ కృష్ణా జిల్లా కళల కాణాచని.. ఎందరో ప్రతిభావంతులు ఇక్కడ జన్మించారన్నారు. ప్రభుత్వం ద్వారా కళాకారుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కళాకారుల సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లైబ్రరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావి శారద, సిద్దేంద్ర ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షురాలు డాక్టర్ దేవసేన, ఘంటసాల అభిమాన సంఘం అధ్యక్షుడు కేవీ రావ్, నిర్మల పాల్గొన్నారు. జస్టిస్ ఊటుకూరి శ్రీనివాస్‌ను సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు సత్కరించారు.

సిట్-అప్స్‌లో సాత్విక్ సంచలనం


తెలుగు బుక్, ఏసియా, ఇండియా బుక్ ఆఫ్ రికార్డుల ధ్రువీకరణ పత్రాలు, పతకాలతో సాత్విక్

- గుంజీలు తీయడంలో రికార్డు బ్రేక్ చేసిన ఎనిమిదేళ్ల విద్యార్థి
- తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, ఇండియా బుక్ ఆఫ్ రికార్డు, ఏసియా బుక్ ఆఫ్ రికార్డులలో స్థానం
- గిన్నీస్ రికార్డు సాధనే ధ్యేయంగా కృషి

మధురానగర్(విజయవాడసెంట్రల్): సాధారణంగా పాఠశాలల్లో విద్యార్థులు ఏదైనా చిన్న తప్పు చేస్తే గుంజీలు తీయాలని గురువులు శిక్ష విధిస్తారు. పది గుంజీలు తీయడానికే పిల్లలు వణికిపోతారు. కాళ్లు నొప్పులంటూ విలవిల్లాడతారు. కానీ తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహంతో నగరానికి చెందిన సాత్విక్ అనే ఎనిమిదేళ్ల విద్యార్థి గుంజీలు తీయడంలో సంచలనం సృష్టించాడు. గుంజీలు తీయడంలో శిక్షణ తీసుకున్నాడు. అతి తక్కువ సమయంలో ఎక్కువ గుంజీలు తీసి.. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డు, ఏసియా బుక్ ఆఫ్ రికార్డులలో చోటు సంపాదించాడు. గిన్నీస్ రికార్డు సాధించటమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాడు. యూట్యూబ్‌లో చూసి.. ఇది కూడా ఒక రకమైన పోటీ అని తెలుసుకుని...ఆ దిశగా ప్రయత్నం చేశాడు. గతంలో ఉన్న రికార్డులను సైతం సాత్విక్ తిరగరాశాడు...

సాత్విక్ చురుకుదనం గుర్తించి....

సాత్విక్ తండ్రి శ్రీహరి సీఐడీ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తుండగా.. తల్లి పుష్పలత గృహిణి. వీరికి చరణ్, సాత్విక్ ఇద్దరు పిల్లలు. తండ్రి ఉద్యోగ రీత్యా రోజూ ఫిట్‌నెస్‌లో భాగంగా దుర్గాపురంలోని వాకర్స్ ట్రాక్‌లో నడక సాధన చేయడానికి వెళ్లేవారు. ఆ సమయంలో తమ కుమారులిద్దరినీ సెలవు రోజుల్లో వెంట తీసుకెళ్లేవారు. అక్కడే సీనియర్ అథ్లెట్ యు. శ్రీనివాస్ వీరికి పరిచయమయ్యారు. చరణ్, సాత్విక్‌లను అథ్లెటిక్స్‌లో శ్రీనివాస్ వద్ద శిక్షణకు చేర్పించారు. చిన్నోడు సాత్విక్ చురుకుదనాన్ని గమనించిన కోచ్ యూట్యూబ్ లో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌కు సంబంధించిన వీడియోలను చూపించారు. ఆ వీడియోల్లో విభిన్నంగా గుంజీలు (సిట్- అప్స్) తీయడం సాత్విక్‌ను ఆకర్షించింది.


సిట్ అప్స్ తీస్తున్న సాత్విక్

దీనిలో కొందరు రికార్డులను కూడా నెలకొల్పారని తెలుసుకొని, తాను కూడా అలాగే చేయాలని నిర్ణయించుకున్నాడు. గుంజీలు తీయడంలోనూ రికార్డులున్నాయనే విషయం తెలిసి తల్లిదండ్రులు సైతం సాత్విక్‌ను ప్రోత్సహించారు.

గత రికార్డులు బద్దలు..

గతంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన రామకృష్ణ (26) గుంజీలు తీయడంలో రికార్డు నెలకొల్పాడు. 52 నిమిషాల వ్యవధిలో 1600 గుంజీలు తీసి రికార్డు కెక్కాడు. దీన్ని అధిగమించాలని ఎనిమిదేళ్ల సాత్విక్ నిర్ణయించుకున్నాడు. దానికి తగ్గట్టుగా సాధన చేశాడు. ఉదయాన్నే సత్యనారాయణపురం రైల్వే మైదానానికి చేరుకుని శారీరక దారుఢ్యంలో శిక్షణ తీసుకున్నాడు. అథ్లెటిక్స్‌లో సాధన చేస్తూనే రోజూ ఉదయం, సాయంత్రం గుంజీలు తేలికగా తీయడం పైనా దృష్టి సారించాడు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ కోసం దరఖాస్తు చేసి స్థానిక ప్రజాప్రతినిధులు, వాకర్స్ క్లబ్ సభ్యుల సమక్షంలో 37 నిమిషాల కాల వ్యవధిలో 1200 గుంజీలు తీశాడు. దీన్ని వీడియోలో చిత్రీకరించడంతో పాటు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ యాజమాన్యం పర్యవేక్షించింది. చిన్నారుల కేటగిరీలో అదే రోజు రికార్డును ధ్రువీకరించింది. అలాగే ఏషియా, ఇండియా బుక్ ఆఫ్ రికార్డుల్లో కూడా సాత్విక్ పేరు నమోదు చేశారు. ఏషియా, ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో సాత్విక్ పేరు నమోదు చేసినట్లుగా సర్టిఫికెట్లు, పతకాలు పంపించారు.

చరిత్ర పుటల్లో కలంకారీ వైభవం..

- ఆ పరిశ్రమకు వెన్నెముకగా నిలిచిన కొండ్రు బ్రదర్స్
- బ్లాకులు తయారీలో అందెవేసిన చేయి
- వేలాది కలంకారీ హ్యాండ్ ప్రింటింగ్ బ్లాకులు రూపకల్పన
- జాతీయ అవార్డులు పొందిన అన్నదమ్ములు
- రేపు ఢిల్లీలో జాతీయ అవార్డు అందుకోనున్న గంగాధర్


బ్లాకులపై డిజైన్లు చెక్కుతున్న కార్మికులు

పెడన: కలంకారీ పేరు వింటే ఎవరికైనా పెడన ఊరు గుర్తుకు రావాల్సిందే. ఆ పరిశ్రమకు వెన్నెముకగా కొండ్రు బ్రదర్స్ గంగాధర్, నరసయ్యలు నిలిచారు. కలంకారీ వైభవానికి వీరిద్దరూ విశేష కృషి చేశారు. చరిత్ర పుటల్లో కలంకారీ నిలిచేలా సేవలు అందించారు. టేకు చెక్కలపై పలు రకాల డిజైన్లు గీసి వాటిని బ్లాకులుగా తీర్చిదిద్దడంలో వీరిది అందెవేసిన చేయి. చెక్కిన, చెక్కించిన డిజైన్లు కొన్ని వేలల్లోనే ఉన్నాయి. కొన్ని డిజైన్లకు ఒక పూట... మరికొన్నింటికి మూడు నెలలుపైగానే సమయం తీసుకున్నాయంటే వీరి కష్టం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చు. వీరి అంకుఠిత దీక్షను గుర్తించి కేంద్ర ప్రభుత్వం అవార్డులను సైతం అందించింది. గతంలో రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా నరసయ్య, గంగాధర్ అవార్డులు అందుకోగా తాజాగా గంగాధర్ జాతీయ శిల్పగురు అవార్డుకు ఎంపికయ్యారు. గత ఏడాది ఈ అవార్డుకు ఎంపిక చేయగా ఈ నెల 28న ఢిల్లీలో గంగాధర్ దానిని అందుకోనున్నారు.

కొండ్రు బ్రదర్స్ కుటుంబ నేపథ్యం ఇదీ....

వీరు పుట్టింది...పెరిగింది నిజామాబాద్ జిల్లా దిల్‌గల్. కుటుంబం అంతా రాజకీయాలు...ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డవారే. అయితే వీరిద్దరు మాత్రం పెదనాన్న నుంచి వృత్తిని నేర్చుకుని హైదరాబాద్‌లో హ్యాండ్ బ్లాకుల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేసుకున్నారు. పెడన నుంచి ఎక్కువగా గిరాకీ వస్తుండటంతో అక్కడే పరిశ్రమ పెట్టుకుంటే బాగుంటుందని భావించి 1986-87లో ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. అప్పటి నుంచి పలు రకాల డిజైన్లుతో బ్లాకులు తయారు చేస్తూ ఆకట్టుకున్నారు. కలంకారీ పండు డిజైన్‌కు 2005లో అప్పటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా జాతీయస్థాయి అవార్డును అందుకున్నారు. మామిడి పండు, ఆర్చి, స్తంభం వంటి బ్లాకులకు కూడా మెరిట్ అవార్డులు వచ్చాయి. 1998 నుంచి 2001 వరకు రూపొందించిన డిజైన్ బ్లాకులకు గాను 2002లో అవార్డులు ప్రకటించగా 2005లో అందుకున్నారు. వీరి కళను గుర్తించిన కేంద్ర ప్రభుత్వ డెవలప్‌మెంటు హ్యాండీ క్రాఫ్ట్ కమిషనర్ శిక్షణ కేంద్రాన్ని కూడా 2002లో ఏర్పాటు చేసింది. ఐదారు సంవత్సరాలు ఈ శిక్షణ కేంద్రంలో సుమారు వంద మంది శిక్షణ పొందారు.


శిల్పగురుకు ఎంపికైన ఆర్చి డిజైన్

తాజాగా శిల్ప గురుకు ఎంపిక..

శిల్పగురు అవార్డును ఈ నెల 28న ఢిల్లీలో కొండ్రు గంగాధర్ అందుకోవడానికి వెళ్లారు. వీరు రూపొందించిన మామిడి పండు, ఆర్చి డిజైన్ బ్లాకులను తయారు చేసినందుకు గంగాధర్‌ను అవార్డుకు ఎంపిక చేశారు. కేంద్ర ప్రభుత్వ జాతీయ హస్తకళల అభివృద్ధి సంస్థ అవార్డుకు ఎంపిక చేసింది. రాష్ట్రపతి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకోనున్నారు.

ట్రీ ఆఫ్ లైఫ్‌కు మంచి స్పందన

పట్టణానికి చెందిన కలంకారీ హ్యాండ్ ప్రింటింగ్ వ్యాపారి పిచ్చుక శ్రీనివాసరావు ట్రీ ఆఫ్ లైఫ్ డిజైన్‌కు సంబంధించిన బ్లాకులు తయారు చేయాల్సిందిగా కోరడంతో 233 బ్లాకులతో డిజైన్ రూపొందించారు. ఒకసారి రూపొందించగా ఫెయిల్ అయ్యారు. అయినా పట్టువదలని విక్రమార్కులు వలే మళ్లీ రూపొందించి చక్కని డిజైన్‌తో బ్లాకులను రూపొందించారు.


శిల్పగురు అవార్డుకు ఎంపికైన మామిడి పండు డిజైన్

టేకు చెక్క ముక్కలపై డిజైన్లు....

రాజమండ్రి నుంచి టేకు తీసుకొచ్చి డిజైన్లుకు సరిపడా ముక్కలను చేస్తారు. ఆ చెక్క ముక్కలపై అన్నదమ్ములైన గంగాధర్, నరసయ్యలు డిజైన్లు గీస్తారు. అలా గీసిన వాటిని ఏ విధంగా చెక్కాలో సిబ్బందికి చూపించి చెక్కిస్తుంటారు. ఈ విధంగా చెక్కిన బ్లాకులను నీటిని పీల్చుకోకుండా వారం రోజులు పాటు వంట నూనెలో నానబెట్టిన తర్వాత వినియోగదారులైన కలంకారీ హ్యాండ్ ప్రింటింగ్ వ్యాపారులకు విక్రయిస్తారు. కొన్ని సందర్భాల్లో సొంతంగా తయారు చేసిన బ్లాకులతో పాటు వ్యాపారులు సూచించిన వాటిని కూడా వివిధ డిజైన్లుగా రూపొందించి బ్లాకులను తయారు చేస్తుంటారు.



మళ్లీ పూర్వ వైభవం



చేతి వృత్తులు బాగా తగ్గిపోయినా అక్కడక్కడ సజీవంగానే ఉన్నాయి. ఒకప్పుడు పెడనలో మంచి గిరాకీ ఉండేది. కరోనా వల్ల కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పుడిప్పుడే మళ్లీ పూర్వ వైభవం వస్తుంది. ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాం. కలంకారీ హ్యాండ్ ప్రింటింగ్ బ్లాకులు కోసం ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా మా వద్దకు వస్తున్నారు.

కొండ్రు నరసయ్య,
జాతీయ అవార్డు గ్రహీత, పెడన

చేతి వృత్తులకు న్యాయం



చేతి వృత్తులకు న్యాయం చేయాలనే సంకల్పంతోనే మేం ఈ వృత్తిలోనే కొనసాగుతున్నాం. జాతీయ అవార్డులకు ఎంపికవ్వడం చాలా కష్టంగా ఉండేది. అవార్డుకు ఎంపికైన వారిని క్షేత్రస్థాయిలో పలువురు ఉన్నతాధికారులు స్వయంగా వచ్చి పరిశీలించి ఎంపిక చేయడంతో చాలా సంతోషం వేసింది. ఈ నెల 28 న ఢిల్లీలో శిల్పగురు అవార్డు అందుకోనున్నా.

కొండ్రు గంగాధర్, శిల్పగురు అవార్డుకు
ఎంపికైన డిజైన్ రూపకర్త, పెడన

రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించాలి

జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్ కుమార్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): డిసెంబర్ ఒకటో తేదీలోగా రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీలు తప్పనిసరిగా అందించాలని జాయింట్ కలెక్టర్ శ్రీవాస్ నుపూర్ అజయ్ కోరారు. కలెక్టరేట్‌లో రెవెన్యూ, పౌరసరఫరాలు, రైస్ మిల్లర్ల ప్రతినిధులతో ధాన్యం కొనుగోలుపై శనివారం ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ముమ్మరంగా ధాన్యం కొనుగోలుకు రైస్‌మిల్లర్లు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో 17 రైస్ మిల్లులను గుర్తించామని చెప్పారు. వీటిలో కొన్ని మిల్లులకు సంబంధించి బ్యాంకు గ్యారెంటీలు అందాయని, మిగిలిన వారు త్వరగా అందించాలని కోరారు. మిల్లుల వద్ద నియమించిన కస్టోడియన్ అధికారులు ఎప్పటికప్పుడు ఆలస్యం లేకుండా ధాన్యాన్ని అన్‌లోడ్ (దిగుమతి) చేయించాలని పేర్కొన్నారు. వాహనాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రం నుంచి మిల్లు వరకు అయిన రవాణా వ్యయాన్ని కూడా రైతులకు చెలిస్తామని స్పష్టం చేశారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా మిల్లర్లు సహకరించాలని తెలిపారు. డీటీసీ పురేంద్ర, పౌరసరఫరా శాఖ జిల్లా మేనేజర్ శివరామమూర్తి, డీఎస్‌ఓ పి.కోమలి పద్మ, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే జగనన్న లక్ష్యం



లిఫ్ట్ ఇరిగేషన్‌ని ప్రారంభిస్తున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే రమేష్‌బాబు

- బందరు ఎంపీ బాలశౌరి
- ఘంటసాల మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రారంభం

ఘంటసాల(అవనిగడ్డ): రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అందిస్తున్నారని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అన్నారు. కృష్ణాజిల్లా ఘంటసాల మండల పరిధిలోని దాలిపర్రులో భీమనది చానల్‌పై రూ.19 లక్షలు ఎంపీ నిధులతో చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్‌ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో రూ.5 కోట్లు అంచనాలతో రెండుచోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ చేపడతామని చెప్పి రైతులను మోసం చేసిందన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ఈ సమస్యను తన దృష్టికి తీసుకురాగా రూ.19 లక్షలతో రెండు లిఫ్ట్ ఇరిగేషన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు బాగుంటేనే అందరం బాగుంటామని అందుకే రైతు సంక్షేమంకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. ఈ పథకం వల్ల దాలిపర్రు, లంకపల్లి, మాజేరు, పూషడం, యండకుదురులో 2,600 ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో ఇప్పటి వరకూ రూ.2.65 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్టు ఎంపీ తెలిపారు. రూ.260 కోట్లతో జలజీవన్ మిషన్ పథకం ద్వారా అవనిగడ్డ నియోజకవర్గంలోరూ.260 కోట్లతో చేపట్టే పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీటి సమస్యను పరిష్కరించినందుకు ఎంపీ బాలశౌరికి కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ ఎస్.తిరుమలరావు, దివి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, జడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, వైఎస్ ఎంపీపీ కుంపటి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

3 నుంచి నూతన వ్యవసాయ సాంకేతికతపై సదస్సు

గుంటూరు రూరల్: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో డిసెంబర్ 3వ తేదీ నుంచి 5వరకు నగర శివారుల్లోని లాంఫాం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో నూతన వ్యవసాయ సాంకేతికత–2022 సదస్సును నిర్వహించనున్నట్లు విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ ఎ.విష్ణువర్ధన్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ, ఉద్యాన, అనుబంధశాఖలు, వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిశోధన సంస్థల సహకారం, ప్రభుత్వ సహకారంతో, విశ్వవిద్యాలయం పరిధిలోని 33 పరిశోధనా స్థానాలు, 13 కృషి విజ్ఞాన కేంద్రాలు, 13 ఏరువాక కేంద్రాలు, సుమారు 150 ప్రైవేటు సంస్థలు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నాయన్నారు. విత్తనాలు, ఎరువులు, కలుపు మందులు, శిలీంద్రనాశనులు, తెగుళ్ల మందులు, పురుగు మందులు, యంత్రాలు, పరికరాలు, పనిముట్లు, వంటి స్టాల్స్‌ను సాధనాల సంస్థల సహకారంతో నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రతి రోజు సుమారు 40 వేల మంది రైతులు, విద్యార్థులు, మహిళా రైతులు, వ్యవసాయంలోని ఇతర భాగాస్వాములు పాల్గొంటారన్నారు.

ప్రగతి పథం.. ప్రకృతి సేద్యం

- ప్రకృతి సాగును ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం
- తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం
- అన్ని రకాల పంటల సాగుకు ఆమోదం
- ఉత్పత్తుల విక్రయాలకు మార్క్‌ఫెడ్ సహకారం
- ప్రజల ఆరోగ్యంతో పాటు భూమి ఆరోగ్యానికి దోహదం



రాష్ట్ర రైతుసాధికారిత సంస్థ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్‌తో కలిసి కొత్తపాలెంలో ప్రకృతి సాగు పంటల్ని సందర్శించిన ఐక్యరాజ్యసమితి పర్యావరణ విభాగం అధిపతి పవన్ సుఖ్‌దేవ్ (ఫైల్)



ప్రకృతి పద్ధతిలో సాగుచేస్తున్న కాకర్ల, వంగ, స్వీట్‌కార్న్ తదితర మిశ్రమ పంటలు

యడ్లపాడు: ప్రజల ఆరోగ్యంతో పాటు భూమి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రకృతి సేద్యం దోహదపడుతుంది. అందుకే ప్రకృతి వ్యవసాయ విధానానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. రైతులు సేంద్రియ సాగు దిశగా పయనించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పలు ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఎరువులు, పురుగు మందులు, రసాయనాలకు దూరంగా..ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా..రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తోంది. ఫలితంగా ప్రకృతి పంటలకు..వంటకాలకు అంతటా ఇప్పుడు మంచి గిరాకీ లభిస్తుంది. పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయాన్ని (జడ్‌బీఎన్ఎఫ్) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమల్లోకి తెచ్చినా.. ప్రకృతి వ్యవసాయంలో ఏపీ దేశంలోనే ముందంజలో ఉంది. ఈశాన్య రాష్ట్రమైన మేఘాలయ రూరల్ లైవ్లీహుడ్ సొసైటీతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున రైతు సాధికార సంస్థ మధ్య తాజాగా కుదిరిన త్రైపాక్షిక అవగాహన ఒప్పందమే ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. అటు రైతులకు, వ్యాపారులకు, ప్రజలకు మేలు కలిగించే ఈ సాగుపై కేంద్రంతో పాటు పలు రాష్ట్రాలు ఎంతో ఆసక్తి చూపుతున్నాయి.

పల్నాడు జిల్లాలో ఇలా..

2016న రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం పల్నాడు జిల్లాలో ప్రారంభమైంది. వ్యవసాయ, ఉద్యాన పంటలన్నీ ఈ విధానంలో సాగు చేస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలోని 278 గ్రామ పంచాయతీల్లో 24,725 మంది రైతులు 26,386 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ఇవిగాక రైతుసాధికార సంస్థ, సెర్ఫ్ సంయుక్తంగా మరో 158 ఎకరాల్లో ఈ విధానం సాగు అమలవుతోంది. వీటిలో అత్యధికంగా వాణిజ్య పంట ప్రత్తి, ఉద్యాన పంట మిరప ఉన్నాయి. గ్రామాల్లోని మహిళా సంఘాల సభ్యులు తమ ఇంటి ఖాళీప్రదేశాల్లో కిచెన్ గార్డెన్ వేయించేలా చైతన్యం చేస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో ఇందుకోసం 13 రకాల విత్తనాల కిట్లను అందించడంతో ప్రస్తుతం 3,650 ఎకరాల్లో కిచెన్ గార్డెన్స్ సాగవుతుంది.

నేరుగా విక్రయాలకు చర్యలు..

మార్క్‌ఫెడ్, టీటీడీ ఆధ్వర్యంలో మార్కెటింగ్ వసతులు కల్పించేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను టీటీడీతోపాటు మరో 11 దేవస్థానాల్లో ఉపయోగించే అవకాశం ఉందని ఏపీసీఎన్ఎఫ్ అధికారులు చెబుతున్నారు. ఈ విధానంతో సాగైన వరి, పెసర, మినుము, శనగ, పంటలకు ప్రభుత్వం మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తోంది. భవిష్యత్తులో మరో తొమ్మిది రకాల పంటలు నేరుగా విక్రయించే అవకాశం కల్పించేదిశగా చర్యలు చేపడుతుంది. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా టీటీడీతో పాటు వివిధ దేవస్థానాల వారే కొనుగోలు చేయడం వలన రైతులకు మంచి గిట్టుబాటు ధర తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది.

రసాయన సాగుతో సమస్యలు...

విచక్షణా రహితంగా పంటలపై రసాయనాల వినియోగం ప్రాణికోటిని ప్రమాదపుటంచుల్లోకి నెడుతోంది. రసాయన అవశేషాలున్న ఉత్పత్తులను తినడం వల్ల అనేక జన్యుపరమైన సమస్యలు మనుషుల్లో తలెత్తుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే భూమి నిస్సారం కావడంతో పాటు ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుంది.

ఖర్చు తగ్గి.. ఆదాయం పెరిగింది



2016 నుంచి సేంద్రియ సేద్యం చేస్తున్నా. అరటి, బొప్పాయి, పూలతోటలు, ఆకుకూరలు, కూరగాయాల తోటల్ని సాగు చేశాను. ఈ సాగుకు, రసాయనిక పద్ధతులకు వ్యత్యాసం పెట్టుబడి తగ్గి ఉత్పత్తుల్లో నాణ్యత ఉంటుంది. సహజ ఘన, జీవామృతాల వినియోగంతో పంట తెగుళ్ల నిర్మూలనతో పాటు భూసారం పెరుగుతోంది. సేంద్రియ ఉత్పత్తుల్ని మార్కెట్ వ్యాపారులే క్షేత్రానికే వచ్చి కొంటున్నారు. పూలు మార్కెట్‌కు తీసుకెళ్లడం ఆలస్యమైనా వీటికే ప్రాధాన్యమిస్తున్నారు. ప్రస్తుతం దిగుబడి, మార్కెట్ ధర ఒకటే ఉన్నా..సేంద్రియ సాగుకు పెట్టుబడి తక్కువ కాబట్టి మంచి గిట్టుబాటు లభించినట్లేకదా!

– కొండెబోయిన వెంకటేశ్వరరావు, రైతు కొత్తపాలెం

అందరి చూపు ప్రకృతి వ్యవసాయం వైపు..



ప్రపంచం అంతా ప్రకృతి వ్యవసాయం వైపు చూస్తోంది. విదేశీయులు సైతం మనరాష్ట్రంలోని సేంద్రియ సాగును క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్నారు. ఈ విధానం అవలంభించే రైతులు ఆనందంగా ఉన్నారు. పంటసాగు ముందు 29 రకాల కిట్ విత్తనాలతో సాగు చేస్తే కచ్చితంగా నాణ్యమైన అధిక దిగబడులు వస్తాయి. ఆర్‌బీకేల ద్వారా మార్క్‌ఫెడ్ సహకారంతో 12 రకాల పంట ప్రకృతి సాగు ఉత్పతుల్ని కొనుగోలుకు కార్యచరణ చేశాం. ప్రస్తుతం కంది, శనగ, వరి, మినుము, పెసలు, బెల్లం చెరుకు వంటివి కొనుగోలు చేస్తున్నారు. వీటికి కనీస మద్దతు ధరకన్నా 10శాతం, మార్కెట్ ధరకంటే 15శాతం అధికం.

కె.అమలకుమారి, ప్రకృతి వ్యవసాయ విభాగం పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్

క్లుప్తంగా

స్కేటింగ్‌లో రాణిస్తున్న మంగళగిరి యువతి

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన రజని



అవ్వారు రజని

మంగళగిరి: నగరంలోని రాజీవ్ గృహకల్పలో నివాసం ఉంటున్న యువతి స్కేటింగ్‌లో ఒక విభాగమైన స్కేట్ బోర్డులో రాణిస్తుంది. డిసెంబరు 16వ తేదీ నుంచి 22వ తేదీవరకు బెంగళూరులో జరగనున్న జాతీయస్థాయి స్కేట్ బోర్డు పోటీలకు ఎంపికైంది. యువతి అవ్వారు రజని వీటీజేఎం అండ్ ఐవీటీఆర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసింది. తండ్రి జానకిరామ్ పెయింటర్ కాగా తల్లి ఎన్నారై వైద్యశాలలో హౌస్‌కీపర్‌గా పనిచేస్తుంది. పోలీస్ ఉద్యోగంలో చేరి ఉన్నత స్థాయికి చేరుకుని ప్రజాసేవ చేయాలన్నదే లక్ష్యంగా రజనీ పేర్కొన్నారు. స్కేటింగ్ కోచ్ అబ్దుల్ సహకారంతో స్కేటింగ్ నేర్చుకున్న రజని రోలర్, స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఆర్ఎస్ఎఫ్ఐ) నిర్వహించిన బోర్డింగ్‌లో ఇప్పటికే అనేక పతకాలను సాధించింది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో హిందూపూర్‌లో జరిగిన జిల్లాస్థాయి స్కేట్ బోర్డింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. నవంబరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో వెండి పతకం సాధించిన రజని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది. ప్రస్తుతం బెంగళూరులో జరగనున్న నేషనల్ రోలర్ స్కేటింగ్ చాంపియన్ షిప్ (ఎన్ఆర్‌సీఎస్) పోటీల్లో పాల్గొనేందుకు ఈ నెల 28వ తేదీ రజని బయలుదేరనుండగా, జాతీయ స్థాయిలో రాణించి మంగళగిరి ఖ్యాతిని రజని ఇనుమడింపజేయాలని కోరుకుంటున్నారు.

ఏఎన్‌యూలో ఏపీ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్



వెయిట్ లిఫ్టింగ్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో శనివారం 9వ ఆంధ్రప్రదేశ్ యూత్, జూనియర్, సీనియర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలు జరిగాయి. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హాల్‌లో జరిగిన ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె.సూర్యనారాయణ, కార్యదర్శి బి.వెంకటరామయ్య, ఏఎన్‌యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య పి.జాన్సన్, అర్జున అవార్డు గ్రహీత నీలశెట్టి లక్ష్మి, ఏపీ జిమ్నాస్టిక్స్ అసోసియేషన్ కార్యదర్శి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. పోటీలలో 13 ఉమ్మడి జిల్లాల నుంచి వెయిట్ లిఫ్టర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే బీసీల అభివృద్ధి

- డిసెంబర్ 8 నుంచి గ్రామస్థాయిలో బీసీ చైతన్య యాత్రలు
- రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు



మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకట రమణారావు

రేపల్లె రూరల్: దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయపరంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాజ్యసభ సభ్యుడు, బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. మండలంలోని మోర్తోట గ్రామంలో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వినియోగించుకున్నాయన్నారు. బీసీల అభివృద్ధికి తపిస్తున్న వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో గడచిన మూడున్నర సంవత్సరాల కాలంలో వివిధ సంక్షేమ పథకాలకు రూ.లక్షా, 72వేల కోట్లు ఖర్చు చేయగా అందులో బీసీలకే రూ.70వేల కోట్ల ఖర్చు చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా బీసీవర్గాలకు 56 కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి ఉన్నత పదవులను కట్టబెట్టారన్నారు. గత ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అమలు చేశారని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో చంద్రబాబునాయుడు ఆయన బృందం బీసీలను మోసగించేందుకు బీసీ జపం చేస్తున్నారన్నారు. గ్రామస్థాయిలో వార్డు మెంబరు నుంచి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, రాజ్యసభ వరకు బీసీవర్గాలను పంపి వారిపై ఉన్న ప్రేమను ముఖ్యమంత్రి చాటుకున్నారన్నారు. బీసీ వర్గాలకు జరిగిన మేలును గ్రామస్థాయి నుంచి వివరించేందుకు డిసెంబరు 8 నుంచి గ్రామస్థాయి పర్యటనలు చేపట్టేందుకు కార్యచరణను సిద్ధం చేశామన్నారు. బీసీ చైతన్యయాత్రలో బీసీ వర్గాలకు చెందిన వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్‌లు, మంత్రులు, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలలతో పాటు ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొని బీసీలను చైతన్యపరుస్తారన్నారు. బీసీ నాయకులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంకు అండగా నిలవాలని కోరారు.

భారతరత్న అంబేడ్కర్‌ను స్మరించుకోవాలి..

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బాటలు వేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి మోపిదేవి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నారని అన్నారు. వైఎస్సార్ సీపీ రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు, జిల్లా కార్యదర్శి గరికపాటి భానుకోటి, జడ్పీటీసీ బొర్రా శ్రీనివాసరావు, సర్పంచి కృష్ణవేణి, ఎంపీటీసీ సభ్యులు మేడికొండ సుధాకర చంద్రహాసరావు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎడ్ల బండ లాగుడు పోటీలు

సేద్యం విభాగంలో ఇర్లపాడు ఎడ్ల జతకు ప్రథమ బహుమతి



ఎడ్ల యజమానిని సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: పల్నాటి వీరారాధన ఉత్సవాల సందర్భంగా జరుగుతున్న జాతీయస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలలో భాగంగా శనివారం సేద్యం విభాగం (న్యూకేటగిరి)లో పోటీలు జరిగాయి. ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎడ్ల జతల యజమానులను సన్మానించి షీల్డ్‌లు బహూకరించారు. సేద్యం విభాగంలో ప్రథమ బహుమతిని పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామానికి చెందిన మంగు రమాదేవి ఎడ్లజత కైవసం చేసుకున్నాయి. ద్వితీయ బహుమతిని ప్రకాశం జిల్లా కురిచేడు మండలం కాటంవారిపల్లె గ్రామానికి చెందిన కాటం పెద్దిరెడ్డి ఎడ్ల జత, ద్వితీయ బహుమతిని పల్నాడు జిల్లా మండల కేంద్రమైన దుర్గికి చెందిన కటకం వెంకటేశ్వర్లు ఎడ్ల జత గెలుచుకున్నాయి. నాల్గవ స్థానంలో తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన సుంకి సురేంద్రరెడ్డి (ఏఎస్‌పీ) ఎడ్ల జత, ఐదవ స్థానంలో ప్రకాశం జిల్లా దర్శికి చెందిన గానుగపంట అనూషరెడ్డి ఎడ్లజత, ఆరో స్థానంలో ప్రకాశం జిల్లా నాగులుప్పాడు మండలం మద్దిరాల ముప్పాళ్ల గ్రామానికి చెందిన పుచ్చకాయల శేషాద్రిచౌదరి ఎడ్ల జత, ఏడో స్థానంలో పల్నాడు జిల్లా అమరావతి మండలం జిడుగు గ్రామానికి చెందిన బండి సాహిత్ శ్రీభవన్ ఎడ్లజత, ఎనిమిదో స్థానంలో కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం పెద్ద ఓగిరాల గ్రామానికి చెందిన బొమ్మారెడ్డి రవికాంత్‌రెడ్డి ఎడ్ల జత నిలిచాయి. ఈ ఎనిమిది జతల యజమానులకు నగదు బహుమతులతో పాటు షీల్డ్‌లను నిర్వాహకులు బహూకరించారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ మండల, పట్టణ కార్యవర్గాలు పోటీలను నిర్వహిస్తున్నాయి. పోటీలు 28వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

రైతన్నకు ప్రభుత్వం అండ

- ఈనెల 28న సున్నా వడ్డీ చెల్లింపులు
- 2020 రబీ, 2021 ఖరీఫ్‌లో సకాలంలో చెల్లించిన 12 వేలమంది రైతులకి లబ్ధి
- రూ. 3.1 కోట్ల లబ్ధి
- గతంలో చంద్రబాబు చెల్లించని బకాయిలు కూడా చెల్లింపు
- 2032 మందికి రూ1.99 కోట్లు నీలం, గులాబ్ తుపాన్ల నష్టపరిహారం
- గత నెలలో అధిక వర్షాలకు నష్టపోయిన రైతులకు కూడా బీమా
- 462 మందికి రూ.37 లక్షలు చెల్లింపు
- ఆర్‌బీకేల్లో జాబితాలు



సాక్షి ప్రతినిధి, గుంటూరు: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని మరోమారు రుజువైంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. గత ప్రభుత్వ హయాంలో కూడా తుపాన్ల సమయంలో నష్టపోయిన రైతులకు వివిధ సాకులు చూపి నష్టపరిహారం ఇవ్వని రైతులకు కూడా నష్ట పరిహారం మంజూరు చేసింది. ఈ మొత్తాలు ఈ నెల 28వ తేదీన రైతుల ఖాతాలలో జమకానున్నాయి. 2022 ఖరీఫ్‌లో అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న రైతులకు సీజన్ ముగియకముందే ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరు చేయడం ఈ ప్రభుత్వానికే చెల్లింది. ఈ నిర్ణయాల పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుంది. మరోవైపు సున్నావడ్డీ రుణాలను కూడా విడుదల చేయనుంది. రుణాలు తీసుకుని సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు సున్నావడ్డీ రుణాల కింద వారు చెల్లించిన వడ్డీని రైతుల ఖాతాలలో జమచేయనుంది. 2020–21 రబీ సీజన్‌కు సంబంధించి జిల్లావ్యాప్తంగా ఏడు వేల మంది రైతులకు సుమారు రూ.1.90కోట్లు, 2021–22 సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు గాను ఐదు వేల మంది రైతులకు రూ.1.40 కోట్లు చెల్లించనున్నారు.

టీడీపీ ప్రభుత్వ హయాంలో దెబ్బతిన్న పంటలకు సైతం..

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వచ్చిన నీలం, గులాబ్ తుపాన్ల సమయంలో చేబ్రోలు, పొన్నూరు, పెదకాకాని, గుంటూరు రూరల్, కాకుమాను, పెదనందిపాడు, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, దుగ్గిరాల, మంగళగిరి, తాడేపల్లి, కొల్లిపర, తెనాలి మండలాల్లోని పలు గ్రామాల రైతులు తీవ్రంగా పంటలు నష్టపోయారు. వీరిలో కొంతమందికి నష్టపరిహారం వచ్చినా వివిధ కారణాలు చూపించి చెల్లించలేదు. ఇప్పుడు వారందరి వివరాలు సేకరించి 2032 మందికి రూ.199.79 లక్షల నష్టపరిహారం చెల్లించనున్నారు.

ఆర్బీకేలలో రైతుల వివరాలు...

అంతేకాకుండా గత నెలలో కురిసిన అధిక వర్షాలకు ప్రత్తిపాడు, మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల్లోని ఫిరంగిపురం, తాడేపల్లి, మంగళగిరి, వట్టిచెరుకూరు మండలాల్లో వివిధ పంటలు దెబ్బతిన్న సంగతి తెలిసిందే. దీనిపై జిల్లా యంత్రాంగం పంటనష్టం అంచనాలు రూపొందించింది. జిల్లాలో 372 ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు నిర్ధారించారు. 462 మంది రైతులకు సుమారు రూ.37.87 లక్షల వరకూ ఇన్‌పుట్ సబ్సిడీ అందనుంది. వీరి వివరాలను ఆయా గ్రామాల్లోని ఆర్‌బీకేలలో అందుబాటులో ఉంచారు. దీనిపై సోషల్ ఆడిట్ నిర్వహించి ఇంకా ఎవరైనా నష్టపోయిన రైతులు ఉంటే వారిని కూడా ఈ జాబితాలో చేరుస్తారు.

28న రైతుల ఖాతాల్లో నగదు జమ...



2020–21 రబీ సీజన్, 2021–22 ఖరీఫ్ సీజన్‌లో లక్ష రూపాయలు వరకు పంట రుణాలు తీసుకుని సకాలంలో బ్యాంకులకు చెల్లించిన రైతులకు ఈ నెల 28వ తేదీన వడ్డీ రాయితీ నగదు ఖాతాల్లో జమ కానుంది. టీడీపీ ప్రభుత్వ హయాంలో సంభవించిన నీలం తుపాను, గులాబ్ తుపానుల వల్ల పంటలు నష్టపోయిన కొంత మంది రైతులకు మాత్రమే ఆ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది. పరిహారం దక్కని 2032 మంది రైతులకు సుమారు రూ.2 కోట్లు జమ కానుంది. అక్టోబర్‌లో కురిసిన అధిక వర్షాలకు పంటలు నష్టపోయిన 462 మంది రైతులకు కూడా సుమారు రూ.37.87 లక్షలు వారి ఖాతాల్లో నగదు జమ చేయనుంది. జాబితాలను రైతు భరోసా కేంద్రాల్లో ఉంచడం జరిగింది.

–నున్న వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి, గుంటూరు జిల్లా

అంబరాన్నంటిన సాంస్కృతిక సంబరం

విజ్ఞాన మందిరంలో ఘనంగా ముగిసిన జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలు



కళాకారులకు ప్రశంసాపత్రాలను అందించిన పీడీ నారాయణ, టూరిజం అధికారి నాయుడమ్మ

పాత గుంటూరు: గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సాంస్కృతిక సంబరాలు అంబరాన్నంటాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి, సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాల్లో భాగంగా శనివారం వివిధ జిల్లాలకు చెందిన కళాకారులు నృత్య ప్రదర్శనలు చేశారు. ఉదయం నుంచి కళాకారులు వివిధ విభాగాల్లో చేసిన నృత్య ప్రదర్శనలు ఆద్యంతం అలరించాయి. ఈ పోటీలలో జోనల్ పరిధిలోని గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, ప్రకాశం, పల్నాడు జిల్లాలకు చెందిన కళాకారులు పాల్గొని తమ ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం, జానపద నృత్యాలు, కోలాటాలు, చెక్క భజనలు, బుట్టబొమ్మలు, కాళికా వేషాలు, పులి వేషాలు, తప్పెటగుళ్లు, వంటి సాంప్రదాయ కళా ప్రదర్శనలతో విజ్ఞాన మందిరం హోరెత్తింది. నృత్యాలు డప్పులు, వాయిద్య దరువులు, సంగీతాలాపనలు, ప్రేక్షకులను కళా ప్రపంచంలో ఓలలాడించాయి. మూడు రోజుల పాటు ఈ సంప్రదాయ కళల సంబరం కనులపండువగా సాగింది. న్యాయ నిర్ణేతలుగా ఉమామహేశ్వర పాత్రుడు, డాక్టర్ వి.రామకృష్ణ, కేవీ అనంత శయనం, డాక్టర్ చిట్టినేని శివ కోటేశ్వరరావు బాబ్జి వ్యవహరించారు. శాఖ డైరెక్టర్ ఆర్. మల్లికార్జునరావు, అధికారులు పర్యవేక్షించారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.నారాయణ, టూరిజం శాఖ జిల్లా అధికారి నాయుడమ్మ, ప్రభుత్వ సంగీత పాఠశాల ప్రిన్సిపాల్ హరిబాబు పాల్గొని నృత్యాలలో ప్రతిభ కనబరిచిన కళాకారులకు ప్రశంసా పత్రాలను అందించి, అభినందించారు.

జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాల విజేతలు..

జగనన్న స్వర్ణోత్సవ సాంస్కృతిక సంబరాలను పురస్కరించుకుని రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో గుంటూరు వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో మూడు రోజుల పాటు నిర్వహించిన జోనల్ స్థాయి పోటీల్లో నృత్య ప్రదర్శనలు ఇచ్చిన కళాకారులకు ప్రభుత్వం మొదటి బహుమతులను ప్రకటించింది. గాత్రం, కర్ణాటక సంగీతంలో ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన ఎం.శివానంద యశ్విని, లలిత సంగీతంలో ఎస్.ఉమామహేశ్వరరావులకు సోలో ప్రదర్శలో ఒక్కొక్కరికి రూ.10 వేలు, భరతనాట్యంలో ఉప్పలపాటి కృష్ణ స్నేహ, పోతిని గాయత్రికు సోలో ప్రదర్శనకు రూ.10 వేలు, గాత్రం జానపద సంగీతంలో పల్నాడుకు చెందిన టి.వెంకట కృష్ణారావుకు సోలో విభాగంలో రూ. 10 వేలు, గుంటూరుకు చెందిన శ్రీ తనయ సంజన, శ్రీ శృతి సమన్వికు కూచిపూడి సోలో విభాగంలో ఒక్కొక్కరికి రూ. 10 వేలు, జానపద నృత్యంలో ఒ.లహరి సాయి, జి.జ్ఞానఆశ్రితలకు సోలో విభాగంలో ఒక్కొక్కరికి రూ. 10 వేలు, కృష్ణ జిల్లాకు చెందిన జి.మౌనమాధవికు ఆంధ్ర నాట్యం సోలో విభాగంలో రూ. 10 వేలు, ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన ఎల్.సుస్మిత బృందానికి కూచిపూడిలో రూ. 25 వేలు, బుట్టబొమ్మలులో ఎ.గోపి బృందంకు రూ. 25 వేలు, చెక్క భజనలో భవ్య బృందంకు రూ. 25 వేలు, కృష్ణాకు చెందిన సిహెచ్. శ్రీనివాసుడు బృందానికి డప్పులో రూ. 25 వేలు, గుంటూరుకు చెందిన జి. రమా ప్రసాద్, బృందంకు పగటి వేషాలుకు రూ. 25 వేలు, లంబాడిలో భువన బృందానికి రూ. 25 వేలు, ఎస్ సత్తెమ్మ బృందానికి బుర్ర కథలో రూ. 25 వేలు మొదటి బహుమతిగా అందుకోనున్నారు.

భూరక్ష పథకంతో భూసమస్యలకు పరిష్కారం

జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు

రేపల్లె: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంతో భూ సమస్యలు పూర్తిగా పరిష్కారం అవుతాయని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని శ్రీ సీతారామ కల్యాణ మండపంలో శనివారం సచివాలయ, సర్వేసిబ్బందికి ఏర్పాటు చేసిన డివిజనల్ లెవెల్ రీసర్వే వర్కుషాప్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రీసర్వే కార్యక్రమంలో భూ కొలతలు అత్యంత అధునాతన పద్ధతిలో జరగనున్నాయని, దీనితో ఎప్పటినుంచో ఉన్న పలు సమస్యలకు పరిష్కారాలు దొరకనున్నాయని తెలిపారు. రీసర్వే ద్వారా భూరికార్డులను ప్రక్షాళన చేసి ప్రతి భూకమతానికి విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించి రికార్డులను సురక్షితంగా, వివాద రహితంగా రూపొందిస్తుందన్నారు. ఆర్డీఓ జగన్నాధం పార్థసారథి, డివిజన్ పరిధిలోని తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, మండల సర్వేయర్లు, మండల రెవిన్యూ ఇనిస్పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



క్యాన్సర్‌పై అవగాహన సదస్సును ప్రారంభిస్తున్న డీసీపీ ప్రశాంతి

విజయవాడ స్పోర్ట్స్: విజయవాడలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో మహిళలకు వచ్చే క్యాన్సర్‌పై శనివారం అవగాహన సదస్సును నిర్వహించారు. అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ (క్యాన్సర్ ఆస్పత్రి) ఆంకాలజిస్ట్ డాక్టర్ పి.అనీల ఈ కార్యక్రమంలో పాల్గొని పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వర్తిస్తున్న మహిళలకు అవగాహన కల్పించి, పలు జాగ్రత్తలను వివరించారు. అనంతరం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 40 సంవత్సరాలు దాటిన మహిళా పోలీసు సిబ్బందికి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను గుర్తించే పాప్‌స్మీయర్ పరీక్షలను నిర్వహించారు. తొలుత ఈ కార్యక్రమాన్ని డీసీపీ మేరీప్రశాంతి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏడీసీపీ పి.వెంకటరత్నం పాల్గొన్నారు.

గుర్తుల కేటాయింపు



అభ్యర్థులకు కేటాయించిన గుర్తులు

పటమట(విజయవాడతూర్పు): ది విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సంఘం పాలక వర్గ ఎన్నికల్లో శనివారం నామినేషన్ల ఉపసంహరణ జరిగింది. మొత్తం 38 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ఒక్కరి నామినేషన్ పరిశీలనతో తిరస్కరణకు గురైందని ఎన్నికల అధికారి, రిటైర్డ్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కో–ఆపరేటివ్ సొసైటీస్ ఎంజే ఏసుదాసు తెలిపారు. శనివారం సాయంత్రం అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు పేర్కొన్నారు.

ఉచిత హోమియో శిబిరానికి అనూహ్య స్పందన

లబ్బీపేట(విజయవాడతూర్పు): టిక్కిల్ రోడ్డులోని అనంత్ డైమండ్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా 200 మందికి పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా అనంత్ డైమండ్స్ అధినేత జాస్తి వెంకట భానుప్రకాష్ మాట్లాడుతూ ప్రతి నెలా చివరి శనివారం వేర్వేరు ప్రాంతాల్లో ఉచిత హోమియో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ తమ్మినేని రాజ్యలక్ష్మి, డాక్టర్ బిల్లా పూర్ణచంద్రరావు, డాక్టర్ కోనా వీరబ్రహ్మంలు వైద్య పరీక్షలు నిర్వహించారు. జాస్తి వెంకట భానుప్రకాష్, ఇందిరారాణి, బాబూరావు పాల్గొన్నారు.

స్టెల్లా కళాశాలలో జాయ్ ఆఫ్ షేరింగ్



కళాశాల గ్రౌండ్స్‌లో నిర్వహించిన క్రిస్మస్ ఫెట్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పటమట(విజయవాడతూర్పు): స్టెల్లా కళాశాల్లో క్రిస్మస్ ఫెట్ సందర్భంగా శనివారం జాయ్ ఆఫ్ షేరింగ్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జసింత క్వాడ్రస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమకున్న ధనంలో కొంతమేరకు పేదలకు సాయం చేయాలన్నారు. క్రిస్మస్ సందర్భంగా ప్రతి కుటుంబం సంతోషాలతో, సేవాభావంతో ఉండాలన్నారు. ఈ సందర్భంగా బ్లోయింగ్ క్యాండిల్స్, క్యారమ్స్, బెస్ట్ ఫ్రెండ్స్, కాయిన్‌గేమ్స్‌తోపాటు పసందైన ఉత్తర, దక్షిణ భారతదేశ వంటకాలను ప్రదర్శించారు.

29న జాబ్‌మేళా

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఉమ్మడి కృష్ణా జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగాలు చూపించేందుకు ఈ నెల 29వ తేదీన జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఎన్టీఆర్ జిల్లా అధికారి పి.నరేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా మెకానికల్, బీటెక్ (మెకానికల్), ఐటీఐ, డిగ్రీ, ఎంబీఏ (హెచ్ఆర్), బీ–కాం(ట్యాలీ) విద్యార్హతతో పాటుగా 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు ఈ జాబ్‌మేళాలో పాల్గొనడానికి అర్హులని పేర్కొన్నారు. అర్హతలుండి, ఆసక్తి ఉన్న వారు మంగళవారం ఉదయం 10 గంటలలోగా apssdc.in వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలు నమోదు చేసుకున్న యువతీ యువకులు విజయవాడ బెంజ్‌సర్కిల్ సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మంగళవారం జరిగే జాబ్‌మేళాకు ఒరిజినల్ విద్యార్హతా పత్రాలతో హాజరు కావాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 77996 69907, 98496 90830లో సంప్రదించాలని ఆయన కోరారు.





ఆత్మీయ అభినందనలు

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం జరిగిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయ అభినందనలు తెలుపుతున్న వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జి దేవినేని అవినాష్, కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు. -సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

మేధోశక్తికి చదరంగం దోహదం

నగర మేయర్ భాగ్యలక్ష్మి



చెస్ పోటీలను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న మేయర్ భాగ్యలక్ష్మి

విజయవాడ స్పోర్ట్స్: మేధో శక్తిని పెంచేందుకు చదరంగం క్రీడ దోహదపడుతుందని విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. పటమట టీచర్స్ కాలనీలోని ఫన్‌టైమ్స్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి సీనియర్ ఓపెన్ చెస్ చాంపియన్‌షిప్‌ను శనివారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. చెస్ సాధన వల్ల అన్ని రంగాల్లోనూ రాణించడం సులభతరమవుతుందన్నారు. మహిళలు తప్పకుండా చెస్ సాధనం చేయాలని సూచించారు. క్రీడాకారులకు ఉత్తేజాన్ని నింపేలా పోటీలను నిర్వహిస్తున్న ఫన్‌టైమ్స్, ది విజయవాడ చెస్ అసోసియేషన్ ప్రతినిధులను ఆమె అభినందించారు. అనంతరం మేయర్ భాగ్యలక్ష్మిని ఫన్‌టైమ్స్ కార్యదర్శి చిరుమామిళ్ల గిరిజాశంకరవరప్రసాద్, ఉపాధ్యక్షులు వేమూరి సాంబశివరావు, సూరపనేని స్వరూపరాణి, కోశాధికారి దాసరి హరికృష్ణ, చెస్ అసోసియేషన్ కార్యదర్శి మందుల రాజీవ్ ఘనంగా సత్కరించారు.

సత్తా చాటుతున్న జిల్లా క్రీడాకారులు

26 జిల్లాల నుంచి 160 మంది క్రీడాకారులు ఈ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రెండు రోజుల పాటు ఏడు రౌండ్లలో ఈ పోటీలు జరుగుతాయి. శనివారం సాయంత్రానికి మూడోవ రౌండ్ ముగిసే నాటికి నెల్లూరు జిల్లా క్రీడాకారుడు మారుతీమోహన్‌పై ఉమ్మడి కృష్ణాజిల్లా టాప్ సీడ్ క్రీడాకారుడు జూలూరు ఆక్షిత్ గెలుపొందారు. కృష్ణాజిల్లా రెండో సీడ్ క్రీడాకారుడు శ్రీనివాసరావు, గుంటూరు జిల్లా క్రీడాకారుడు దుర్వేష్‌తో డ్రా చేశాడు. కృష్ణాజిల్లా మూడో సీడ్ క్రీడాకారిణి లాస్య గుంటూరు క్రీడాకారుడు కుమారస్వామిపై గెలిచింది.

దేశానికి దిక్సూచి రాజ్యాంగం

సిద్ధార్థ వైద్య కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి



అంబేడ్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దేవినేని అవినాష్

లబ్బీపేట(విజయవాడతూర్పు): భారత రాజ్యాంగం దేశానికి దశ, దిశ దిక్సూచి లాంటిదని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ డి రాజ్యలక్ష్మి అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్ధార్థ వైద్య కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్తా శ్రీనివాస విఠల్‌రావు రాజ్యాంగ దినోత్సవ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించిన మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశానికి పటిష్టమైన, ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని అందించారన్నారు. డాక్టర్ విఠల్‌రావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పాలకులకు, అధికారులకు మార్గాన్ని చూపుతుందన్నారు. కార్యక్రమంలో వెలగా జోషి, అనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ టి.సూర్యశ్రీ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని గౌరవించి నడుచుకోవాలి

గుణదల (విజయవాడ తూర్పు): భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ గౌరవ భావాన్ని కలిగి ఉండాలని అధికార భాషా సంఘం చైర్మన్ పి విజయబాబు తెలిపారు. ఆంధ్ర లయోల కళాశాలలో జాతీయ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం శనివారం జరిగింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శామ్యూల్ దయాకర్, డాక్టర్ సరిత, కృష్ణారావు పాల్గొన్నారు.

జనశిక్షణ సంస్థాన్ ఆవరణలో..

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 ప్రకారం జీవనోపాధి పొందడంలో స్త్రీ, పురుషులకు సమానమైన హక్కులు, సమాన పనికి సమాన వేతనం పొందే హక్కులు ఉన్నాయని ప్రొఫెసర్, డాక్టర్ ఎంసీ.దాస్ చెప్పారు. స్థానిక రావి చెట్టు సెంటర్‌లోని జనశిక్షణ సంస్థాన్ ఆవరణలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం సదస్సు జరిగింది. జనశిక్షణ సంస్థాన్ డైరెక్టర్ పూరిమ పాల్గొన్నారు.

రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన ఉండాలి

గుణదల (విజయవాడ తూర్పు): భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్ అన్నారు. గుణదలలోని ఆయన కార్యాలయంలో శనివారం రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం లభించాయని తెలిపారు. మానవ హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి నడుచుకోవాలన్నారు. సాంఘిక అసమానతలు లేకుండా సమసమాజ నిర్మాణం కోసం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కృషి చేశారన్నారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, బార్ కౌన్సిల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్, కార్పొరేటర్లు కలపాల అంబేడ్కర్, భీమిశెట్టి ప్రవల్లిక, వియ్యపు అమర్‌నాథ్ పాల్గొన్నారు.

రాజ్యాంగంతో ప్రతి పౌరుడికీ రక్షణ

పటమట(విజయవాడతూర్పు): రాజ్యాంగం దేశంలోని ప్రతిపౌరుడికీ హక్కులను, రక్షణకు కల్పిస్తుందని పటమట గ్రంథాలయ అధికారి కోళ్లపల్లి మధుసూదనరావు అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శనివారం గ్రంథాలయంలో ఆయన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రంథాలయ సిబ్బంది అనురాధ పాల్గొన్నారు.

పోలీస్ కమిషనరేట్‌లో..



సభలో మాట్లాడుతున్న డాక్టర్ రాజ్యలక్ష్మి



డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పోలీస్ కమిషనర్ టి.కె.రాణా

విజయవాడ స్పోర్ట్స్: రాజ్యాంగ దినోత్సవం ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్‌లో శనివారం ఘనంగా జరిగింది. డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటానికి పోలీస్ కమిషనర్ టి.కె.రాణా పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. రాజ్యాంగ పరిషత్ సభ్యులు రూపొందించిన రాజ్యాంగం శాసనంగా 1949 నవంబర్ 26వ తేదీన అమలులోకి వచ్చిందన్నారు. దీన్ని పురస్కరించుకుని ప్రతి ఏడాదీ నవంబర్ 26వ తేదీన దేశ వ్యాప్తంగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. భారత రాజ్యాంగాన్ని ప్రజా భాగస్వామ్యంగా స్వీకరించి ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. అనంతరం పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీసీపీలు విశాల్‌గున్ని, మోకా సత్తిబాబు, కొల్లి శ్రీనివాసరావు, ఏడీసీపీలు లక్ష్మీపతి, పి.వెంకటరత్నం, కార్యాలయ ఏఓ రంగారావు పాల్గొన్నారు.

చిన్నారుల కోసం రాజీవ్ గాంధీ పార్కుకు ఉచిత యాత్ర



రాజీవ్‌గాంధీ పార్కులో సిటిజన్ పర్సెప్షన్ సర్వే ర్యాలీ నిర్వహిస్తున్న వీఎంసీ అధికారులు, చిన్నారులు

పటమట(విజయవాడతూర్పు): కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈజ్ ఆఫ్ లివింగ్ ఇండెక్స్– 2022 సిటిజన్ పర్సెప్షన్ సర్వేలో భాగంగా విజయవాడ నగరపాలక సంస్థ శనివారం శ్రీ కృష్ణ చైతన్య విద్యావిహార్ (ఎస్‌కేసీవీ)చిల్డ్రన్స్ ట్రస్ట్ చిన్నారుల కోసం రాజీవ్ గాంధీ పార్కుకు ఉచిత యాత్రను నిర్వహించింది. ఈ సందర్భంగా వీఎంసీ అదనపు కమిషనర్(ప్రాజెక్ట్) కె.వి సత్యవతి మాట్లాడుతూ సిటిజన్ పర్సెప్షన్ సర్వే అన్ని వర్గాల ప్రజలకు దగ్గరవుతుందన్నారు. గతంలో వీఎంసీ ట్రాన్స్‌జెండర్లతో వినూత్న కార్యాచరణను అమలు చేసిందని, ఎస్‌కేసీవీ చిల్డ్రన్స్ ట్రస్ట్ నుంచి అనాథలు, ఒంటరి తల్లిదండ్రుల పిల్లలతో నగరంలోని రాబోయే యోధులకు ఉల్లసకరమైన సాయంత్రాన్ని అందిస్తున్నామన్నారు. కార్పొరేషన్ ఈ వినూత్న ప్రయత్నం ద్వారా పిల్లలు తమను తాము ఉన్నతులుగా తీర్చిదిద్దుకునేందుకు సహకరిస్తుందన్నారు. చిన్నారుల్లో 'మన నగరం – మన దేశం' అనే భావనను కల్పిస్తుందన్నారు.

టీడీపీ నాయకులవి చిల్లర రాజకీయాలు



విలేకరులతో మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ

గుణదల(విజయవాడ తూర్పు): ప్రజా క్షేత్రంలో వైఎస్సార్ సీపీ తూర్పు ఇన్‌చార్జి దేవినేని అవినాష్‌కు పెరుగుతున్న జనాదరణకు ఓర్చుకోలేక టీడీపీ నాయకులు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని డిప్యూటీ మేయర్ బె బెల్లం దుర్గ పేర్కొన్నారు. గుణదలలోని వైఎస్సార్ సీపీ తూర్పు కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇటీవల తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తన అనుచరులు కలిసి దేవినేని అవినాష్‌పై దుష్ప్రచారానికి తెరతీస్తున్నారని తెలిపారు. దేవినేని అవినాష్ చిన్న వయసులోనే రాజకీయంగా ఎదగుతున్నాడనే దురాలోచనతో అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. టీడీపీ హయాంలో సెక్స్ రాకెట్, కాల్ మనీ కేసులలో ప్రధాన సూత్రధారులుగా ఉన్న నాయకులు అవినాష్‌ను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజా సమస్యలు గాలికొదిలేసి రాష్ట్రాన్ని దోచుకుతిన్న నాయకులు చేస్తున్న దుష్ప్రచారం ప్రజలు గమనిస్తున్నారన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ చేస్తున్న అరాచకాలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. మహిళలతో అనుచితంగా ప్రవర్తించే ధోరణిలో గద్దే ముందుకు సాగుతున్నారని దుయ్యబట్టారు. జనంలో గద్దేకు దేహశుద్ధి తప్పదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో రాజకీయ ఎత్తుగడలలో భాగంగా టీడీపీ, జనసేన నాయకులు తెరవెనుక రాజకీయాలు చేస్తున్నారని వివరించారు. జనసేన నాయకుడు పోతిన మహేష్ సైతం టీడీపీ నాయకులతో చేతులు కలిపి అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఆయా నాయకులు హద్దుల్లో ఉండకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. సమావేశంలో కార్పొరేటర్లు కలపాల అంబేడ్కర్, వియ్యపు అమర్‌నాథ్, తంగిరాల రామిరెడ్డి, రెహానా నాహిద్ పాల్గొన్నారు.

పాల పదార్థాలతో ఆరోగ్యం



సైకిల్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న అహ్మద్‌బాబు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): పాల పదార్థాలను తీసుకోవడంతో యువత ఆరోగ్యాన్ని పొందవచ్చని ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల కమిషనర్ అహ్మద్ బాబు పేర్కొన్నారు. జాతీయ పాల దినోత్సవం సందర్భంగా శనివారం పీబీ సిద్ధార్థ కళాశాల సైకిల్ క్లబ్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని అహ్మద్ బాబు జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాలను తాగడం వల్ల శరీరానికి మంచి పోషకాలు అందుతాయన్నారు. రైతులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం అమూల్ డెయిరీతో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. కళాశాల ఆవరణ నుంచి మొదలైన సైకిల్ ర్యాలీ గుణదల, బీఆర్‌టీఎస్ రోడ్డు, విశాలాంధ్ర రోడ్డు, మొగల్రాజపురం మీదుగా కళాశాల వద్ద ముగిసింది. కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్, సిద్ధార్థ కళాశాల స్టూడెంట్ క్లబ్స్ కో–ఆర్డినేటర్ ఐ.వెంకటేశ్వరరావు, అమూల్ సంస్థ ప్రతినిధులు ర్యాలీలో పాల్గొన్నారు.

సీఐటీయూ సెంట్రల్ సిటీ నూతన కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న సీఐటీయూ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి సుధాకర్

కృష్ణలంక(విజయవాడతూర్పు): ప్రభుత్వ రంగ సంస్థలు, శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ సెంట్రల్ సిటీ ప్రధాన కార్యదర్శి ఎం.వి.సుధాకర్ డిమాండ్ చేశారు. గవర్నర్‌పేటలోని బాలోత్సవ్ భవన్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఐటీయూ సెంట్రల్ సిటీ 17వ మహాసభలు విజయవంతంగా జరిగాయన్నారు. 160 రంగాలకు చెందిన 160 మంది ప్రతి నిధులు చర్చల్లో పాల్గొని తమ రంగాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించినట్లు పేర్కొన్నారు. అనంతరం మహాసభ 15 మందిని ఆఫీస్ బేరర్స్, 21 మంది కమిటీ సభ్యులతో కూడిన 63 మంది కౌన్సిల్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కె.దుర్గారావు, ఎం.వి.సుధాకర్, కోశాధికారిగా వై.సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా ఎం.సీతారాములు, ఎం.డేవిడ్, ఎం.వి.రమణ, బి.గోవింద్, టి.తిరుపతమ్మ, సహాయ కార్యదర్శులుగా ఎం.బాబూరావు, టి.ప్రవీణ్, మురళీ, గజలక్ష్మి, హనుమంతరావు ఎన్నికయ్యారని తెలిపారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ



ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినులు

పటమట(విజయవాడతూర్పు): భారతీయ విజ్ఞాన మండలి, (విజ్ఞాన భారతి ఏపీ చాప్టర్) ఆధ్వర్యంలో నిర్వహించిన కౌషల్ ఆన్‌లైన్ క్విజ్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చూపారని పటమట కొమ్మా సీతారామయ్య (కేఎస్ఆర్) జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం పద్మ తెలిపారు. ఈ నెల 10వ తేదీన ఆన్‌లైన్‌లో 'సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్'పై నిర్వహించిన ఈ పోటీల్లో తమ పాఠశాలలో పదోతరగతి విద్యార్థిని వై.నాగ తేజస్విని, తొమ్మిదో తరగతి విద్యార్థిని ఎండీ తస్నీం అనన్యాల్, ఎనిమిదో తరగతి విద్యార్థిని పి. దేవి హర్షిత టీం జిల్లాలో ప్రథమస్థానం సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులను అభినందించారు.

సిద్దార్థలో కేక్ మిక్సింగ్ వేడుకలు



సిద్దార్థ హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్‌లో కేక్ మిక్సింగ్ చేస్తున్న దృశ్యం

లబ్బీపేట(విజయవాడతూర్పు): క్రిస్మస్‌ను పురస్కరించుకుని సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్‌లో శనివారం కేక్ మిక్సింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల డ్రైఫ్రూట్స్, నట్స్‌ను విస్కీ, రమ్, జిన్‌తో మిక్స్ చేశారు. హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ అరవింద్‌బాబు మాట్లాడుతూ ఇలా మిక్స్ చేసిన మిశ్రమాన్ని క్రిస్మస్ ముందురోజు కేక్‌గా తయారు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిద్దార్థ అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, అకడమిక్ కో–ఆర్డినేటర్ ఎల్‌కే మోహన్‌రావు, మహిళా కళాశాల డైరెక్టర్ టి.విజయలక్ష్మి, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచంట సునీత, వివిధ హోటళ్ల హెచ్ఆర్ మేనేజర్లు పాల్గొన్నారు.

మహిళతో అసభ్యకర ప్రవర్తన

కేసు నమోదు చేసిన పోలీసులు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): మహిళ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిపై కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు కథనం మేరకు కంసాలిపేటకు చెందిన పి. శ్రీలక్ష్మీ వార్డు వలంటరీగా విధులు నిర్వహిస్తోంది. శ్రీలక్ష్మీ భర్త నాగేంద్రబాబు హైదరాబాద్‌లో కానిస్టేబుల్‌గా ఉద్యోగం చేస్తుంటాడు. ఈ నెల 23వ తేదీన శ్రీలక్ష్మీ వార్డులో లబ్ధిదారులతో మాట్లాడుతుండగా, అదే ప్రాంతానికి చెందిన గోగులమూడి నెహ్రూ అసభ్యకరంగా మాట్లాడుతుండటంతో అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు ప్రయత్నించింది. దీంతో నెహ్రూ శ్రీలక్ష్మీ చేయి పట్టుకుని అసభ్యకరంగా ప్రవర్తించడంతో విషయం తెలుసుకున్న ఆమె భర్త అక్కడికి చేరుకోవడంతో గొడవ జరిగింది. దీంతో జరిగిన ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

కౌంటర్ కేసు నమోదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): రైల్వే ఉద్యోగిపై దాడికి పాల్పడిన ఘటనపై కొత్తపేట పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు కంసాలిపేటకు చెందిన గోగులమూడి నెహ్రూ రైల్వేలో ఉద్యోగం చేస్తుంటాడు. అదే ప్రాంతానికి చెందిన వలంటీర్ శ్రీలక్ష్మీ కుటుంబం నెహ్రూతో పరిచయం ఉంది. శ్రీలక్ష్మీ భర్త నాగేంద్రబాబు బ్యాంక్ లోన్ తీసుకునేందుకు నెహ్రూను సూరిటీ పెట్టమని కోరగా అందుకు నిరాకరించాడు. ఇది మనస్సులో పెట్టుకున్న శ్రీలక్ష్మీ భర్త నాగేంద్రబాబు ఈ నెల 23వ తేదీ నెహ్రూతో గొడవ పడి ముఖంపైన, మెడపైన ఇష్టానుసారంగా కొట్టాడు. దీంతో గాయాల పాలన నెహ్రూ రైల్వే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఘటనపై బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

సేఫ్‌కేర్ సెంటర్స్ కాన్సెప్ట్‌పై సదస్సు




సదస్సులో మాట్లాడుతున్న ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి

లబ్బీపేట(విజయవాడతూర్పు): ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో కొత్తగా ప్రవేశ పెడుతున్న సేఫ్‌కేర్ సెంటర్స్ కాన్సెప్ట్‌పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్త ప్రభుత్వాస్పత్రి ప్రాంగణంలో నిర్వహించిన ఈ సదస్సులో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.సౌభాగ్యలక్ష్మి మాట్లాడుతూ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి చేపడుతున్న కార్యక్రమాలు హెచ్ఐవీ ఎయిడ్స్ నివారణలో ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటాయన్నారు. ప్రభుత్వాస్పత్రిలో ఉచితంగా హెచ్ఐవీ పరీక్ష, ఏఆర్‌టీ మందులు ఇవ్వడంతో పాటు, వైరల్‌లోడ్, సీడీ4 పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ సేఫ్‌కేర్ సెంటర్స్ కాన్సెప్ట్‌ను వివరించారు. కార్యక్రమంలో మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ వెంకటకృష్ణ, ఆర్ఎంఓ డాక్టర్లు శోభ, దుర్గాప్రసాద్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

హక్కులపై అవగాహన పెంచుకోవాలి

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): సమాజంలోని ప్రతి ఒక్కరూ హక్కుల గురించి తెలుసుకోవాలని ఏపీ హైకోర్టులోని డెప్యూటీ సాలిసిటర్ ఎన్. హరినాథ్ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. హరినాథ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ భారతదేశంలో ఉందన్నారు. కోట్లాది మంది ప్రజలు, మతాలు, కులాలు, భాషలు ఉన్నా అందరినీ కలిపి ముందుకు నడిపేది భారత రాజ్యాంగానికి ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను అందించారు. కళాశాల కార్యదర్శి పీ లక్ష్మణస్వామి, ప్రిన్సి పాల్ డాక్టర్ జే లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.






ఏలూరు జిల్లా గోపన్నపాలెంలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి


శ్రీకాకుళంలో లబ్ధిదారులకు కరపత్రాలను అందజేస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు


ప్రకాశం జిల్లా శ్రీరంగాపురంలో పథకాల లబ్ధి బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో వృద్ధురాలికి సంక్షేమ పథకాల లబ్ధిని చెబుతున్న ఎమ్మెల్యే బిజేంద్రారెడ్డి

మన ప్రభుత్వం

రోడ్ల కోతకు 'ఎఫ్‌డీఆర్'తో చెక్

- ఎఫ్‌డీఆర్ సాంకేతికతతో రోడ్ల నిర్మాణం
- ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో..

సాక్షి, అమరావతి: నదీపరివాహక ప్రాంతాల్లో దశాబ్దాలుగా వేధిస్తున్న రోడ్ల కోతకు రాష్ట్ర ప్రభుత్వం ముగింపు పలకనుంది. అందుకోసం ఫుల్ డెప్త్ రిక్లమేషన్ (ఎఫ్‌డీఆర్) టెక్నాలజీతో రోడ్లు నిర్మించాలని నిర్ణయించింది. మెత్తటి నేలల్లో రోడ్లు నిర్మిస్తున్నా.. వర్షాలు పడినా, వరదలు వచ్చినా నదీతీర ప్రాంతాల్లో రోడ్లు కోతకు గురవుతున్నాయి. ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో దశాబ్దాలుగా ఈ సమస్య వేధిస్తోంది. ఈ జిల్లాల్లో నల్లరేగడి నేలలు ఎక్కువగా ఉండటమే అందుకు కారణం. ఈ సమస్యను గుర్తించినప్పటికీ గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. సాధారణ పరిజ్ఞానంతో రోడ్లు నిర్మిస్తూ తమ అనుయాయులైన కాంట్రాక్టర్లకు ప్రయోజనం కల్పించింది. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మెత్తటి నేలల్లో కూడా పటిష్టమైన రోడ్లు నిర్మించాలని స్పష్టం చేసింది. ప్రస్తుతం రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ (ఆర్‌డీసీ) రాష్ట్రంలో మొదటిదశ కింద చేపట్టిన రోడ్ల పునరుద్ధరణ పనుల్లో ఎఫ్‌డీఆర్ సాంకేతికతతో రోడ్లు నిర్మించాలని నిర్ణయించింది. రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టుగా తూర్పు గోదావరి జిల్లాలోని గోపాలపురం నియోజకవర్గంలో గజ్జరం నుంచి హుకుంపేట వరకు 7.50 కిలోమీటర్ల మేర ఎఫ్‌డీఆర్ టెక్నాలజీతో రోడ్డు నిర్మించారు. ఆ రోడ్డును పరిశీలించిన సీఐఆర్ నిపుణులు సంతృప్తి వ్యక్తం చేశారు.

వెయ్యి కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం

ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎఫ్‌డీఆర్ టెక్నాలజీతో వెయ్యి కిలోమీటర్ల మేర రోడ్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. అందులో ఆర్ అండ్ బీ శాఖకు చెందిన 500 కిలోమీటర్ల రోడ్లు, పంచాయతీరాజ్ శాఖకు చెందిన 500 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. కిలోమీటరుకు సింగిల్ లైన్ అయితే రూ.80 లక్షలు, డబుల్ లైన్ అయితే రూ.1.40 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. యాన్యుటీ విధానంలో ఈ రోడ్లు నిర్మిస్తారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ చేపట్టి నిర్మాణ పనులు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఎఫ్‌డీఆర్ టెక్నాలజీ అంటే..

మెత్తటి నేలలపై ఉన్న పాత రోడ్లను 300 మిల్లీ మీటర్ల లోతువరకు తొలగిస్తారు. సిమెంట్, ఎమ్యుల్షన్ అనే ప్రత్యేక ఎడెటివ్ రసాయనంతో చేసిన మిశ్రమాన్ని రోడ్డు, గ్రానైట్ వ్యర్థాల మిక్స్‌లతో కలిపి రోడ్లు నిర్మిస్తారు. ఈ రోడ్లు 15 ఏళ్లపాటు నాణ్యతతో ఉంటాయి. దీంతో పాటు ఎఫ్‌డీఆర్ టెక్నాలజీ పర్యావరణ హితమైనదని కూడా కావడం విశేషం.

టీడీపీ, జనసేనలపై లాయర్ల ఆగ్రహావేశాలు

- న్యాయమూర్తుల బదిలీలపై వ్యాఖ్యలకు మండిపాటు
- రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసన ప్రదర్శనలు
- ఎక్కడికక్కడ కలెక్టరేట్‌లలో వినతిపత్రాల అందజేత
- టీడీపీ మాజీ ఎమ్మెల్సీ చెంగల్రాయుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్


గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో న్యాయవాదుల ధర్నా

సాక్షి నెట్‌వర్క్: హైకోర్టులో న్యాయమూర్తుల బదిలీలపై విమర్శలు చేస్తూ వాటిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆపాదిస్తూ విధులను బహిష్కరించడం గర్హనీయమని రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్‌కు చెందిన న్యాయవాదులు ఆక్షేపించారు. ఇద్దరు జడ్జీల బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేస్తే టీడీపీ మాజీ ఎమ్మెల్సీ చెంగల్రాయుడు దీనికి రాజకీయం ఆపాదించడంపై వారు ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తూ శనివారం అనేక జిల్లాల్లో నిరసన ర్యాలీలు నిర్వహించారు. న్యాయ వ్యవస్థకు కళంకం తెచ్చేలా వ్యవహరిస్తున్న దుష్టచతుష్టయం కుతంత్రాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎక్కడికక్కడ వినతిపత్రాలు ఇచ్చారు. రాజ్యాంగాన్ని, వ్యవస్థలను అపహాస్యం చేస్తున్న టీడీపీ, జనసేన పార్టీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఒంగోలులో ర్యాలీ నిర్వహించారు. ఏలూరు కలెక్టరేట్ వద్ద కూడా పెద్ద సంఖ్యలో న్యాయవాదులు నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపట్టి టీడీపీ, జనసేన పార్టీల కుట్రలు, కుతంత్రాలను ఎండగట్టారు. మాజీ ఎమ్మెల్సీ చెంగల్రాయుడుపై చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లూరులోనూ న్యాయవాదులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. టీడీపీ, జనసేన తీరును నిరసిస్తూ కాకినాడలో మంత్రి దాడిశెట్టి రాజా సమక్షంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక గుంటూరు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించిన న్యాయవాదులు 'రాజ్యాంగ పరిరక్షణకు దుష్టశక్తుల ఆట కట్టిద్దాం' అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. ఎన్టీఆర్ జిల్లా, నగర కమిటీ ప్రతినిధులు విజయవాడలోనూ నిరసన ప్రదర్శన నిర్వహించి కోర్టులకు తప్పుడు సాక్ష్యాలు ఇవ్వమని చెప్పడం న్యాయవ్యవస్థ గౌరవాన్ని దెబ్బతీయడమేనన్నారు. మరోవైపు.. కోర్టుల్లో న్యాయమూర్తుల బదిలీలపై కూడా విమర్శలు చేస్తూ వాటిని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆపాదిస్తూ విధులను బహిష్కరించడం తగదంటూ శ్రీకాకుళంలోనూ న్యాయవాదులు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. అనంతరం చెంగల్రాయుడుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ శ్రీకేష్ బి.లాఠకర్‌కు వినతిపత్రం అందించారు. చంద్రబాబు లాంటి వ్యక్తి చివరకు న్యాయవ్యవస్థలో బదిలీలను కూడా తన స్వార్థానికి వాడుకోవడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని పలువురు లాయర్లు విమర్శించారు.



విజయవాడ కలెక్టరేట్ వద్ద వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ సభ్యుల నిరసన

● తెలంగాణ

బీజాపూర్ జిల్లాలో ఎదురుకాల్పులు

నలుగురు మావోయిస్టుల మృతి

చర్ల: తెలంగాణ సరిహద్దు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో శనివారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. వచ్చే నెల 2 నుంచి మావోయిస్టు పార్టీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వారోత్సవాలను నిర్వహించాలని ఇటీవల మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈ అంశమై బీజాపూర్ జిల్లా మిర్తూర్ పోలీస్‌స్టేషన్ పరిధి పోమ్రా అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తూ వారోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు చేస్తున్నారన్న సమాచారంతో డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, సీఆర్పీఎఫ్ బలగాలు శుక్రవారం నుంచి కూంబింగ్ చేపట్టాయి. ఈక్రమంలో శనివారం ఉదయం 7.30 గంటలకు పోలీసు బలగాలకు తారసపడిన మావోయిస్టులు పారిపోతూ కాల్పులు మొదలుపెట్టారు. దీంతో పోలీసులు కూడా ఎదురుకాల్పులు జరిపారు. 15 నిమిషాల పాటు సాగిన ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా.. ఇదే ఘటనలో మరో ఇద్దరు మావోయిస్టులు కూడా మృతి చెందినట్లు తెలుస్తోంది. అయితే, మృతదేహాలను మావోయిస్టులు తీసుకెళ్లినట్లుగా ఆనవాళ్ల ఆధారంగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఇక ఘటనా ప్రాంతం నుంచి నలుగురు మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఒక 303, ఒక 315 రైఫిల్, పెద్దఎత్తున మందుగుండు సామగ్రి, విప్లవ సాహిత్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎదురుకాల్పుల నుంచి మావోయిస్టు పార్టీకి చెందిన డివిజనల్ కమిటీ సభ్యులు మోహన్ కడ్తి, సుమిత్రతో పాటు ఎల్‌ఓఎస్ మెంబర్ తప్పించుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అలాగే అదనపు బలగాల సాయంతో కూంబింగ్ ఆపరేషన్ ముమ్మరం చేశారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు కూడా ఉండగా వీరెవరనేది ఆచూకీ తెలియరాలేదు. దీంతో మృతదేహాలను బీజాపూర్ జిల్లా కేంద్రానికి తరలించారు.

యూట్యూబ్ చానల్స్‌పై చర్యలు తీసుకోండి

సైబర్‌క్రైం పోలీసులకు సినీనటులు నరేశ్, పవిత్రాలోకేశ్ ఫిర్యాదు



హిమాయత్‌నగర్ (హైదరాబాద్): తమ వైవాహిక జీవితానికి సంబంధించి కొందరు యూట్యూబ్ చానల్స్ వాళ్లు ఇష్టానుసారంగా ప్రచారం చేస్తున్నారని సినీ నటులు నరేశ్, పవిత్రాలోకేశ్ హైదరాబాద్ సిటీ సైబర్‌క్రైం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు ఏసీపీ కేవీఎం ప్రసాద్‌ను శనివారం కలసి పలు యూట్యూబ్ చానల్స్‌పై ఫిర్యాదు చేశారు. ఆయా యూట్యూబ్ చానల్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తమ జీవితంలో ఉన్నది లేనట్టు, లేనిది ఉన్నట్లు చిత్రీకరిస్తున్న 'ఇమండి టాక్స్' అనే యూట్యూబ్ చానల్‌తో పాటు మరికొన్ని చానల్స్ అసత్య ప్రచారాలను టెలికాస్ట్ చేస్తున్నాయని వారు తెలిపారు. కొన్ని నెలలుగా ఇదే అసత్య ప్రచారాన్ని ఆ చానల్స్ కొనసాగిస్తున్నాయన్నారు. వెంటనే ఆ వీడియోలను డిలీట్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నరేశ్, పవిత్ర పోలీసులను కోరారు.

తెలంగాణ సీఎల్పీ నేతతో ఏపీపీసీసీ చీఫ్ భేటీ

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ కాంగ్రెస్ శాసనసభ పక్షనేత మల్లు భట్టి విక్రమార్కతో ఆంధ్రప్రదేశ్ పీసీసీ నూతన అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు భేటీ అయ్యారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని భట్టి నివాసంలో రుద్రరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన ఏపీ పీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన సందర్భంగా రుద్రరాజును.. భట్టి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాల గురించి చర్చించారు.

పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి శ్రావణికి రూ.2 లక్షల ఆర్థిక సాయం

న్యూజిల్యాండ్‌లో జరిగే పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక


పవర్ లిఫ్టింగ్ క్రీడాకారిణి శ్రావణికి రూ.2 లక్షల చెక్కును అందిస్తున్న ప్రిన్సిపాల్ రమేష్

విజయవాడ స్పోర్ట్స్: కామన్వెల్త్ పవర్‌లిఫ్టింగ్ పోటీలకు హాజరవుతున్న ఎస్.మణిశ్రావణికి పీబీ సిద్ధార్థ ఆర్ట్స్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రమేష్ రూ. 2 లక్షలను వితరణగా ఇచ్చారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన పవర్ లిఫ్టింగ్ జాతీయ పోటీల 84 కేజీల విభాగంలో శ్రావణి సత్తా చాటి బంగారు పతకం సాధించి జాతీయ జట్టుకు ఎంపికైంది. డిసెంబర్ నాల్గో తేదీ వరకు న్యూజిల్యాండ్‌లో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు శ్రావణి హాజరవుతుంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శ్రావణికి రూ.2 లక్షల చెక్కును కళాశాలలో శనివారం అందజేశారు. కామన్వెల్త్ క్రీడల్లో జిల్లా, రాష్ట్ర, దేశ ఖ్యాతిని ఇనుమడింపజేసేలా పతకం సాధించాలని కళాశాల డైరెక్టర్ వేమూరి బాబురావు, డీన్ ఆచార్య రాజేష్ సి జంపాల, పీడీ ఎ.చినబాబు ఆకాంక్షించి శ్రావణికి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా మార్ట్‌లు

- మండల కేంద్రాల్లో సరుకుల దుకాణాలు
- స్వయం సహాయక సంఘాల మహిళల నిర్వహణ
- కృష్ణా జిల్లాలో తొలిదశలో అవనిగడ్డ, పెడనలో ఏర్పాటు


డ్వాక్రా మార్ట్‌లు ఇలా...

మచిలీపట్నంటౌన్: డ్వాక్రా మహిళలు మరింత ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో కృష్ణా జిల్లాలోని ప్రతి మండలంలో మహిళామార్ట్‌లు ఏర్పాటు చేసే దిశగా వైఎస్సార్ క్రాంతి పథం అధికారులు ప్రణాళిక సిద్ధం చేశారు. కార్పొరేట్ కంపెనీలు నిర్వహిస్తున్న మాల్స్‌లో కంటే తక్కువ ధరలకు సరుకులను ప్రజలకు అందించేందుకు డ్వాక్రా మహిళలను సన్నద్ధం చేస్తున్నారు. జిల్లాలో 31,289 పైగా పొదుపు సంఘాలు ఉండగా ఇందులో 3.20 లక్షల మంది సభ్యులు ఉన్నారు. ఒక్కొక్కరి నుంచి షేర్ క్యాపిటల్‌గా రూ.200 సేకరించి ఈ నిధులతో ప్రతి మండలంలో మహిళా మార్ట్‌లు ఏర్పాటు చేయనున్నారు. ఈ మార్ట్‌లలో అన్ని రకాల నిత్యావసర సరుకులు విక్రయించనున్నారు. కార్పొరేట్ కంపెనీలు నిర్వహిస్తున్న పెద్ద మాల్స్‌లానే వీటిని ఆకర్షణీయంగా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఆదేశాల మేరకు ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈ మార్ట్‌లను ఏర్పాటు చేస్తున్నారు. కృష్ణా జిల్లాలో పొదుపు సంఘాల మహిళల ద్వారా మహిళా మార్ట్‌లను ఏర్పాటు చేసేందుకు గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. తొలుత కృష్ణా జిల్లాలో ఐదు ప్రాంతాల్లో ఈ మార్ట్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. వీటిలో ఈ నెలాఖరులోగా అవనిగడ్డ, పెడనలలో మార్ట్‌లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అవనిగడ్డలో షాపును అద్దెకు తీసుకుని ఏర్పాటు చేస్తున్నారు. పెడనలో షాపు ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నారు. డిసెంబర్‌లోపు గుడివాడ, ఉయ్యూరు, కంకిపాడులలో మార్ట్‌లను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

అన్ని మండలాల్లో ఏర్పాటుకు చర్యలు....

2023 మార్చి నెలలోపు జిల్లాలోని అన్ని మండలాల్లో మార్ట్‌లను ఏర్పాటు చేయనున్నట్లు చెబుతున్నారు. పొదుపు గ్రూపులకు సంబంధించి గ్రామస్థాయిలో గ్రామ సంఘాలు, మండల స్థాయిలో మండల సమాఖ్యలు వీటన్నింటిని సమన్వయం చేసేందుకు జిల్లాస్థాయిలో జిల్లా సమాఖ్య పనిచేస్తుంది. వీటి ఆధ్వర్యంలో ఈ మార్ట్‌లను నిర్వహించనున్నారు. వచ్చే ఆదాయాన్ని జిల్లాలోని పొదుపు మహిళలందరికీ డివిడెండ్ రూపంలో పంచనున్నారు. ఈ మార్ట్‌లలో ఎక్కువగా పొదుపు సంఘాల సభ్యులు తయారుచేస్తున్న ఉత్పత్తులతో పాటు అన్ని రకాల నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచనున్నారు. డ్వాక్రా మహిళలు స్త్రీనిధి, కమ్యూనిటీ, ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ వంటి వాటి ద్వారా రుణాలు పొంది జిల్లాలో వివిధ రకాల యూనిట్లను ఇప్పటికే నిర్వహిస్తున్నారు. వారు తయారు చేస్తున్న ఉత్పత్తులకు వినియోగదారుల నుంచి మంచి ఆదరణ ఉంటోంది. ఈ నేపథ్యంలో వారు తయారుచేసిన ఉత్పత్తులతో పాటు బడా కంపెనీల ఉత్పత్తులను కూడా ఎక్కువ మొత్తంలో సేకరించి మహిళా మార్ట్‌ల ద్వారా వినియోగదారులకు తక్కువ ధరకే అందుబాటులోకి తేనున్నారు. బడా కంపెనీల నుంచి వచ్చే సరుకులపై 5 శాతం తక్కువ ధరకు సరుకులను విక్రయించనున్నారు. ఐకేపీ, డీఆర్‌డీఏ అధికారులను ఇతర జిల్లాల్లో ఇప్పటికే ప్రారంభమైన మహిళా మార్ట్‌లను పరిశీలించేందుకు ప్రభుత్వం పంపింది.

మహిళల ఆర్థిక స్వావలంబనకే..



జిల్లాలోని డ్వాక్రా మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా పయనించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా మార్ట్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. దీనిలో భాగంగానే తొలిదశలో అవనిగడ్డ, పెడనలలో ఏర్పాటు చేస్తున్నాం. సరుకుల విక్రయం ద్వారా వచ్చే లాభాలను మహిళలందరికీ డివిడెండ్ రూపంలో ప్రతి ఏడాది అందజేస్తాం.

– పీఎస్ఆర్ ప్రసాద్, డీఆర్డీఏ పీడీ

మహానుభావుల త్యాగఫలమే నేటి మన స్వేచ్ఛ

జిల్లా అడిషనల్ ఎస్పీ రామాంజనేయులు


ప్రతిజ్ఞ చేస్తున్న ఏఎస్పీ రామాంజనేయులు, డీఎస్పీ భరత్‌మాతాజీ తదితరులు

కోనేరుసెంటర్: ఎంతో మంది మహానుభావుల త్యాగఫలం కారణంగానే నేడు మనమంతా స్వేచ్ఛా వాయువులు పీల్చగలుగుతున్నామని జిల్లా అడిషనల్ ఎస్పీ ఎస్.వెంకటరామాంజనేయులు అన్నారు. 73వ రాజ్యాంగ దినోత్సవాన్ని శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీతో పాటు ఇతర అధికారులు రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ పరాయి పాలన నుంచి విముక్తి పొంది ప్రపంచంలోనే అతి పెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని కలిగినది మన భారతదేశమన్నారు. భారతీయులుగా మనమంతా గర్వించాల్సిన విషయమన్నారు. స్థాయీ భేదం లేకుండా ప్రతి ఒక్కరి సేచ్ఛకు ప్రాథమిక హక్కులు కల్పిస్తూ బడుగు, బలహీన వర్గాలను దృష్టిలో పెట్టుకుని ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం నేడు ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవటం గర్వించాల్సిన విషయమని చెప్పారు. అంతటి గొప్ప వ్యక్తిని స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అలాగే రాజ్యాంగ పరిరక్షణలో పోలీసుశాఖ పాత్ర అత్యంత ముఖ్యమైనదన్నారు. అందులో భాగంగా పోలీసులు సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రాథమిక హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల రక్షణలో బాధ్యతాయుతమైన పాత్ర పోషించటం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం భారత రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామంటూ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. స్పెషల్‌బ్రాంచ్ డీఎస్పీ భరత్‌మాతాజీ, సీఐ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ సీఐ రామకృష్ణ, ఏఆర్, పోలీసు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ అభినందనలు



విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయ అభినందనలు తెలుపుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక.

–సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ

బ్యాంకుల ప్రైవేటీకరణ తిప్పికొట్టాలి

ఏఐబీఈఏ జాతీయ కార్యదర్శి బి.ఎస్ రాంబాబు



సభలో మాట్లాడుతున్న ఏఐబీఈఏ జాతీయ కార్యదర్శి రాంబాబు

కృష్ణలంక(విజయవాడతూర్పు): ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ యత్నాలను తిప్పికొట్టాలని అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం (ఏఐబీఈఏ) జాతీయ కార్యదర్శి బీఎస్ రాంబాబు పిలుపునిచ్చారు. గవర్నర్‌పేటలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో కృష్ణా జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ 5వ మహాసభలు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కేవీ రంగారావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాంబాబు మాట్లాడుతూ బ్యాంకులను ప్రైవేటుపరం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐబీఈఏ చేపట్టిన సమ్మెలు, పోరాటాల ఫలితంగా ప్రభుత్వం ఇంతవరకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టలేదన్నారు. డిసెంబర్ 7 నుంచి పార్లమెంటు సమావేశాలు జరగబోతున్నాయని, బ్యాంకుల ప్రైవేటీకరణకు ప్రభుత్వం ప్రయత్నిస్తే బ్యాంకు ఉద్యోగులు ఎటువంటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని తెలిపారు. గత మూడు దశాబ్దాలకు పైగా బ్యాంకులను ప్రైవేటుపరం కాకుండా కాపాడుటకు బ్యాంకు ఉద్యోగులు ఎనలేని త్యాగాలు చేశారని చెప్పారు. వివిధ సందర్భాల్లో 52 రోజులు సమ్మె చేశారని గుర్తు చేశారు. బ్యాంకులను పట్టి పీడిస్తున్న నిజమైన సమస్య బ్యాంకులలో పేరుకుపోతున్న పారు బకాయిలు మాత్రమేనని స్పష్టం చేశారు. గత 10 సంవత్సరాల్లో దాదాపు రూ.10 లక్షల కోట్లు రుణాలు రద్దు చేశారన్నారు. ఇందులో ప్రైవేట్, కార్పొరేట్ సంస్థల మొండి బకాయిలే ఎక్కువని వివరించారు. బ్యాంకు రుణాలను ఉద్దేశపూర్వకంగా ఎగవేసే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వారు ఎటువంటి పదవి చేపట్టడానికైనా అనర్హులుగా ప్రకటించే చట్టాలు చేయాలని కోరారు. ప్రస్తుతం బ్యాంకుల్లో ఒప్పందాల ఉల్లంఘన, కార్మిక చట్టాలను, కోర్టు తీర్పులను అతిక్రమించడం నిత్యకృత్యమైందన్నారు. గత 25 ఏళ్లుగా బ్యాంకు ఉద్యోగులకు ఎనలేని సేవ చేస్తున్న కృష్ణా జిల్లా బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ నాయకత్వాన్ని, సభ్యులను అభినందించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా, కార్మికులకు వ్యతిరేకంగా పెనుమార్పులు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి రాబోయే ఎన్నికల్లో కార్మిక లోకం సత్తా చాటాలని కోరారు. ఏపీ, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు టి.రవీంద్రనాథ్, సమన్వయ కమిటీ కార్యదర్శి వై.శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు.

అభివృద్ధి పనుల పర్యవేక్షణకు స్పెషలాఫీసర్ల నియామకం

గాంధీనగర్(విజయవాడసెంట్రల): జిల్లాలో అభివృద్ధి పనులను పర్యవేక్షించి, త్వరితగతిన పూర్తిచేసేందుకు మండలానికో స్పెషలాఫీసర్‌ను నియమించామని కలెక్టర్ ఢిల్లీరావు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనులను మండల స్థాయి అధికారులతో సమన్వయం చేసుకొని మరింత వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. పేదలకు ఇళ్ల నిర్మాణం, మన బడి నాడు–నేడు, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, గోడౌన్లు, ఏఎంసీయూ, బీఎంసీయూల నిర్మాణాలతో పాటు ఇతర పనులను స్పెషలాఫీసర్లు పర్యవేక్షిస్తారన్నారు. క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షించి పూర్తిచేసేందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు.

మండల స్పెషల్ ఆఫీసర్లు వీరే.....

- ఏ కొండూరు- నాగమల్లిక, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్
- చందర్లపాడు- ఎన్వీ. విశాలాక్షి, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్
- జి. కొండూరు – సిహెచ్.లక్ష్మీ దుర్గ, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్
- గంపలగూడెం–బి.నాగరాజు, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్
- ఇబ్రహీంపట్నం- డాక్టర్ పీవీ రమేష్ కుమార్, డిస్ట్రిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్
- జగ్గయ్యపేట – పి. బాలాజీ కుమార్, జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్
- కంచికచర్ల –జి.ఉమాదేవి, జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ మైలవరం–సూర్యనారాయణ, కార్మిక శాఖ డెప్యూటీ కమిషనర్
- నందిగామ- రామ్ కుమార్, డిజేబుల్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్, పెనుగంచిప్రోలు–ఎన్.సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ సెరికల్చర్ ఆఫీసర్ రెడ్డిగూడెం–ఎం. రుక్మాంగదయ్య, డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్
- తిరువూరు – శివరామమూర్తి, డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై మేనేజర్
- వత్సవాయి – యు. శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ యూత్ వెల్ఫేర్ ఆఫీసర్
- వీరులపాడు – పీఎం సుభాని, ఏపీఎంఐపీ ప్రాజెక్ట్ డైరెక్టర్
- విస్సన్నపేట- ఏ నాగరాజు, డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ఆఫీసర్
- విజయవాడ రూరల్ – ఎం. విజయభారతి, డిస్ట్రిక్ అగ్రికల్చర్ ఆఫీసర్